ఈమెయి సత్ప్రబంధము లవే యొకనూటికి మించియున్న వు
ద్దామయశుల్ కవీందుర్యిలు నెదన్ ముద మొందఁగ నెందు నేటికిన్.

మ॥ తనసాహిత్యము గానభంగులు కవిత్వపౌఢిమల్ ధీరు లెం
దు నపూర్వంబు లటంచు మెచ్చుఁగ వరేణ్యుండైన శ్రీ శిష్టు కృ
ష్ణుని గృష్ణుఁ మును గృష్ణుఁ డట్లు కొలిచెఁ గోరాడరాముండు శి
ష్యునకుఁ సద్గురుమూ ర్తికిఁ గలిగె సద్యోగంబునఁ బండితుల్.

శా॥ రామస్వామిబుధుండు "హింగు" కులపారావారనీహారకృ
స్తోముం డాధ్యుఁడు మంత్రిదీక్షల నగస్త్యుం డంబికాపాదపూ
జామాహాత్మ్యవిధురంధరత్వమున నిచ్చల్ దఁ గటాక్షింపఁగా
శ్రీ మాతాకృతి "రామచంద్రకవి" కాంచెన్ నిత్యయోగంబునఁ.

మ॥ అతిశాంతుండు మహామహుండు ముని "యోగానందనాథుండు" సా
ధితసర్వార్థుఁడు దేశికాంఘ్రియుగళీ భక్తికోవిదుఁ డై లంగనా
యతుఁ డేకాంతుఁడు రామచంద్రి పఁచకోశాన్వేహి "నాగేశుఁ" డ
ప్రతిమం డుత్తముఁ డాద్యయోగిజనసంభావ్యుం డవతరించుఁ డహో.

శా॥ బాలోన్మత్త పిశాచవర్తనములఁ బ్రిజ్ఞాత్వముం డాచి దృ
గ్జాలంబుఁ దుది లక్ష్యమం దునిచి జాగర్తిన్నిదర్శించి కొం చు నా
భీలంబౌ భవవారిధిం గడిచి, యీ విశ్వంబ తానై మహా
లీలఁ మా గురుదేశికుం డలరె నిర్లిప్తాగ్రగణ్యుం డనఁ. ౨౨

శా॥ కారుల్ కత్తులు, కత్తెరల్ గొని తనుఁ గారించుచుఁ గండలఁ
జీరఁ, నైద్యు లదేరినో యనుచుని శ్చింతంబుగాఁ బండె నే
ధీరుం డట్లులు మూయకుండ నదియుఁ దీరంగ జాగేలొకో
ప్రారంభింపుడటన్న యీ ఘనుఁడె యోగానందనాథుం డహో? ౨౩

ఉ॥ పాయక "మంత్రవాది"దివిభాస్కరు సద్గురునాథు "సూర్యనా
రాయణశాస్త్రి" నర్థి వినినంతనె వ్యాకరణంబు సర్వముఁ
దోయిటఁ బట్టి తాఁవెఁగద తోయధిఁ గుంభజుసట్టు లట్టులే
ధీయుతుఁ డెల్ల శాస్త్రములఁ దేలె నహీశుఁడు పూర్వసంస్కృతిఁ.

చ॥ జనకుని రామచంద్రకవిచందునిగ్రంథము లచ్చు గూర్చె వ్యా
ఖ్యను రచియించెఁ గొన్నిటికిఁ గావ్యములట్టులఁ జెప్పె భాష్యముల్

మనవియు నాస లే కొనులమార్గము పోక యహీశదేశికుం
డనితరసాధ్యమైన పదమందు నెడ ముదమొందె నెందునున్. ౨౫

గీ॥ అల్లగోవిందునకు శంకరార్యునట్లు,
భువిని నాగేశునకు నాగభూషణుండు
శిష్యుఁడై వెలుఁగొందె విశేషకాంతి
నెల్లదెసలందు రాజయోగీశుఁ డనఁగ. ౨౬

గీ॥ తాను నాగేశ్వరుం డంట తనకు నాగ
భూషణుండు శిష్యుఁ డెందు నీ పొందుగలదె
తనకు గురుమూర్తి గునకుఁ దాను భూష
ణంబుగా నొకఁ డైరి జగఁబునందు. ౨౭

సీ॥ అల్ల పాలావగ్ధులాన్వయాంభోరాశి
కమృతాంశుఁడై యెన్వఁ డవతరించె
వెలనాటికులమణి వేంకటరత్నాధ
రామరుం డెవ్వని కయ్యెఁ దండ్రి
శ్రీలలామంబు మహాలక్ష్మి యెవ్వానిఁ
గపుపారఁ గాంచి భక్తతతి కిచ్చె
సత్యనారాయణ సహజన్ముఁడై యేని
కాభాష్య మెఱిఁగె బాల్యమ్మునందె
గీ॥ సోదరీమణి వేంకటసుబ్బమాంబ
బావ గంగాధరుం డేని బాంధవమున
నంతవారైరి జగమున నతఁడె ''నాగ
భూషణ'' గురుం డనంబఱు భువనమందు.

చ॥ దిన మొక విద్యగాగ మును దేశికునొద్ద నెఱుంగనేర్చు వె
న్నుని యవతారమే యని తనుం గొనియాడఁ గుశాగ్రబుద్ధులం
దని వినువీధిఁ బట్టి గురుతత్త్వము గాంచెను ''కృష్ణభూషణుం'',
డనితరసాధ్యమైన లవణాబ్ధిఁ దరింపఁడె వాయుపుత్రుఁడున్. ౨౯

చ॥ చదువు మనంగఁ దా జదువు సద్గురుమూర్తికి నిచ్చిపట్టినన్
జదువుట మానఁ డా ఘనుఁడు; నమ్మిక మెట్టిదొ దేశికేందుఁడున్

జదివితె మేలు మీ ల్పయిన సాగఁగ నిమ్మను నభ్యనుజ్ఞనే
చదువులఁ బాదుకొల్పెదరు చాతుర్విలమానసమందు సద్గురుల్. ౩౦

శా॥ ఏదో దగ్గఱతోర్పివ యుండవలెఁ గానీ కాని-చో శాస్త్రముల్
భేదింపంగలఁ డెట్లు బాలకుఁడు నిర్భీకుండు శ్రీకంఠు నే
వాదంబందున గెల్చు సీతనిపరిభావం బద్దిరా యంచు స
ద్వాదుల్ మెత్తురు కృష్ణభూషణుఁడు తత్త్వంబున్ బ్రసంగింపుచోన్.

ఉ॥ అడ్డమహంబె శాస్త్రముల నడ్డులు గడ్డులు లే వదెందు నా
యడ్డముతీరె నా, తెలివె యాత్మఁ డనన్ గురుమూర్తి తోడనే
గుడ్డను జోలెఁ గట్టుకొని కొంకక భైక్ష్యముఁ బూని భాష్యమే
యడ్డములేక జుట్టుకొనె నద్దిర కృష్ణవిభూషణుం డహో. ౩-౨

చ॥ పలుకు లవన్ని మంత్రిములు వాక్యము లన్నియు భాష్యపాఠముల్
సలిపెడు వన్ని లీల లగు సద్గురుమూర్తి శివుండె యం చహో
కొలిచెను కృష్ణభూషణుఁడు కోటికి నొక్కని కిట్టి భక్తి లే
దిలఁ గలిపేళలం దనుచు వృద్ధులు తన్నొనియాడ గోష్ఠులన్. ౩౩

ఉ॥ తాను శివోహ మనొక్కనుచుఁ దత్పరతన్ గురు డింట నుండ నెం
తేని పరిమాణబుద్ధి గుడి కేగుచుఁ దా శివరాత్రివేళ మా
ర్గాన గురున్ భజించి తన కాయయు గప్పురమందె పెట్టి యై
క్యానుభవంబు నొందిన మహాత్ముఁడు పన్నగభూషణుం డహో. ౩౪

ఉ॥ లౌకికమైన లాభమె ఫలంబగు విద్యల కంచు నెంచుచున్
బ్రాకటమైనభక్తి, పరిణిపాతము, పరిశ్నయు, సేవ, లేకయే
చేకొని భాష్యముల్ చదువు శిష్యులు చెప్పఁగ సిద్ధమౌ బుధా
నీకము సద్గురుం డెడ గణింపఁడు తత్త్వము దానఁ గానమిన్. ౩౫

శా॥ ఏ రామల్ సరివత్తురే! విభుఁడు తానే తా విభుండే యనన్
ధారాళంబుగ సర్వధర్మములలోఁ దాదాత్మ్యమున్ దాల్చి "నీ
తారామాంబిక" యున్న నాల్గుదినముల్ ధన్యాత్మ యైపోయె న
య్యాశే! మొక్కెద గీర్తికాయ గురుజాయన్ ధీరగేయన్ సదా.

ఉ॥ ద్వాదశవర్షముల్ ఘనతపం బొనరించుచు సద్గుణంబు స
మ్మోదముతోడ సోదరునిఁ బూన్చి గృహంబునఁ దాఁ ద్రిదండియై
పోదు సటంచు నుండగనె, పోయెను దమ్ముఁడు నీశ్వరేచ్ఛ యే
మాదిరివారి నెట్టెటుల మార్చదు తాను స్వతంత్రి యాటచేన్.

ఉ॥ కొంపమునింగె నంచుఁ దలకొట్టుక యేడ్చెడు తల్లి దన్నుశా
సింపఁగ, సద్గురూక్తి నది సిద్ధముగా గణియించి, యొండుచ
ర్చింపక "సుప్రసన్నమ"ను జోకొని గాంచె సుతద్వయంబుఁ దీ
ర్పింపఁ బితృఋణమున్ గుహుఁడు పెద్దలమాటలు పాటిచేయుచున్.32

ఉ॥ "రాముఁడు" "సోముఁడున్" హరిపరంబగు వేరులటంచు నుంచెఁ ద
న్నామము లాత్మజాతులకు నాగవిభూషణుఁ డన్వహంబు శ్రీ
రామపదామృతంబును నిరంతరమున్ జవిగొంచు సన్యమున్
మామకమంచు నెంచఁ డనుమానము నొందఁడు నుంచు దండిగన్.

మ॥ అమృతాసందుఁడు యోగి, నిస్పృహుఁడు,ధీరాగ్రుండు,శిష్టుండు,దృ
శ్యము సశ్యం బగుసంచు దానిపయి విశ్వాసంబు చేయండు, బ్ర
హ్మముగాఁ జూచును సర్వమున్, శిశువునే నర్చించు శ్రీకృష్ణుఁగా
శమసంపన్నుఁడు లక్షణంబులకు లక్ష్యంబౌర సద్యోష్ఠిలోన్. ౪౦



శ్రీముదమృతానందనాథ జయంత్యుత్సవమునకు రు 116 లు విరాళ మొసంగిన
జటప్రోలురాణి ఇనుగంటి సరస్వతీదేవిగారికిఁ గృతజ్ఞతతో సమర్పించిన

ప ద్య త్ర య ము

గీ॥ శ్రవణమాత్రాన సద్గుణరాజి నెఱిఁగి
ధర్మసంస్థానములకు సత్కార మిట్లు
సలుపఁజాలిన రాణు లీ జగతిఁ గలరె
సాధ్వి నిను గంటి శ్రీ సరస్వతిని గంటి.

మ॥ అసిధారానశ్రితచర్య నూనిన యసూర్యంపశ్య వో వాణి! యె
ట్లసమానంబగు విద్యనేర్చితివొ కవ్యత్రేసరుల్ మెచ్చ నల్
దెసలన్ నీదగు కావ్యకన్య కడుఁ గీర్తిందెచ్చె నో యమ్మ! నీ
దనుతుల్ సింగపుఁబిల్ల లార్యజన సంస్తుత్యంబు నీ శీలమున్.

ఉ॥ భారతవిద్యకుం గళకుఁ బొదులఁల్పు త్రిలింగపీఠికిఁ
దూరమునుండి విస్కలినె నూటపదాఱలు నీయఁజాల్ జమిం
దారిణి వో సరస్వతి గుణగ్రహణంబసదే యదేకదా
వేరును బెంపుఁదెచ్చుఁ బృథివిఁ బృథ్వీపతిజాతికంతకున్.

శ్రీమదమృతానందనాథ పారితోషిక ప్రదానము రు 116 లు

(1941 వ సం॥ జయంతి)

సహజపాండిత్య సంగీత చక్రవర్తి

శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారి

ప రి చ యం

ఉ॥ ఆదిమభట్టవంశమణివై, హరికీర్తనసేయువారిలో
నాదిమమూర్తివై సుకవి వౌదు పరీవీణుఁడ వౌదు తెల్గుసం
దాదిమభాష, నాంధ్రమున యానసభాష స్వతంత్రిఁజూదు నీ
మాదిరి నీదె నీ కిల సమానునిఁ గాన జగాన ధీమణీ!

ఉ॥ చాక్షుషమైన యజ్ఞమని సత్కవి చెప్పెను మున్ను పుండరీ
కాక్షుని సచ్చరిత్రము సభాంగణమందున నృత్యయుక్తిఁ బ్ర
త్యక్షముగాఁగఁ జూపుట, మహాత్ముఁడ వీవొకరుండగాక త
ద్దీక్షితుఁ డెవ్వఁ డీక్షితి, నుతింతును సార్థకదాసనామునిన్.

మ॥ లివతో డెబ్బదియెన్మిదేండ్లకు మహాలీల సభావేదిఁ దాం
డవకేళిఁ హరిఁ బ్రస్తుతింతువఁట స్వాంతం బుల్లసిల్లంగ నిఁ
స్తవముల్ సల్పుటచేతనే 'విదుష ఆత్మత్వా' త్తఁట శ్రీహరి
స్తవముల్ సల్పిన పుణ్య మబ్బుఁగద విద్వద్వంద్య! నారాయణా!

శ్రీ భాస్యాయ నమః

శ్రీకృష్ణస్తవరాజము

౧

చ॥ అడవులు తోటలుక్ బయళు లావులు దూడలు, కృష్ణ! చల్దులున్
బుసతలు నంకకోలలును, బూరలు, దాసులు, డొంక లేఖులున్
గడు బ్రియమంచు నెల్లెడఁ బగల్ దిరుగాడెము సంజవేళ ని
న్నడగనరా దిఁకెన్నటికి నార్యుల సాధుల బాధ దీర్తువో. ౧

ఉ॥ ఖలఁగాచి దుష్టులను శిక్షయొనర్చెదనంట కృష్ణ! మా
కష్టముగానవే? పరమ కారుణికుండవు పెచ్చుమీఱ నా
భ్రష్టులఁ గానవే సుజన పద్ధతి నుద్ధతిఁ దోర్తువారికిన్.
బుష్టి ఘటిల్లు, పాపములు పూర్తిగఁ బండవు? నీవు నిండవా?. ౨

మ॥ నినుఁ బూజించిన ధర్మపుత్రు సభలో నిందించు నా చైద్యునిన్
గనుమన్ జక్రిముఁ బంపునా డెటోఁగె నా దుష్టాళి నీస్త్వమో
ననజాక్షా! నిను నమ్మి పాండుసుతు లాపన్నుల్ జయమ్మొందినా
రనఁగా నచ్చెపునంది మెచ్చెదవు కృష్ణా! నీ పదంబుల్ జనుల్. ౩

మ॥ జననంబొదిగ ధర్మమూర్తివయి కృష్ణా! రాముఁడై, నాఁడు దు
ష్టనికాయంబును గూల్చి, యన్నిటఁ నిశిష్టభోక్తవు మాలించి, రా
ణ్మునినై లోకులకై సతీమణి వనిన్ బోఁదోలి వేసారి య
జ్ఞమున్ సమ్మక నేఁడు గోగణములన్ సాకంగ మేకొంటివే. ౪

మ॥ మునుల, సాధుజనమ్ములన్, గల నిజస్మున్ గండెఁ మూర్ఖుల్ నదీ
తనయుండే గొనియాడఁ జైద్యునకు దుర్దైనంబు గాకేమి న
చ్చెను బోగాలము మూర్ఖ ముంపునరకున్ శ్రీకృష్ణుఁ దిట్టంగ? బం
ధుని గుర్తింతురె దేవు నేనియు దురుక్తుల్ నల్కు దుష్టాత్మకుల్. ౫

ఉ॥ భూర్భువరాదిలోకములఁ బుట్టగఁజేసి భరించు ని న్నసం
దర్భుఁడు, తోడబుట్టువనితామణిఁ బోలె, యెఱుంగఁడయ్యె వై
దర్భుఁడు తల్లి తోడయి యథార్థ మెఱుంగఁడు కంసుఁ డెన్నఁడో
నర్భకు లెఱ్ఱిఱుంగఁ గల రంబుజనాభ ! భవత్ప్రభావమున్. ౬

పట్టిఁ పట్టునఁ నిలిచి, ఁంచిన యట్టుల నంగి యెవ్వనిఁ
గొట్టు మనంగఁ గొట్టి దిపుకోటిని గూల్చిఁ వంశమంచుఁ జే
పట్టితి కృష్ణ ! యమ్మురళిఁ బాడెద వ్రూచుచు ముద్దుఁగొంచు; నె
ప్పట్టుపఁ లాలఁంబునకుఁ బొత్తులు శిక్షకు లొంగువారలే.

ఉ॥ భాఁముఁ భారమయ్యె మదిఁ బట్టఁగఁ జాలను కృష్ణ ! ఁన్ను నీ
గోపుల మందలోఁ నొక గోపుగ నేలుఁము; నీ కరంబులన్
మోవిని వేణుపమునఁ మోపుము, కాంచనచేల! ఁన్ను నీ
పాఁరణ మొమ్మునర్చి భవబాధల బొమ్మ మెసేని మాఁవా! ౮

ఉ॥ గోపకులంబు గోపులును గొల్లత ఁంబును జూచువారు సాం
దీపనియొద్ద నీ చదువు తీరు నెఱుంగరు, రాసలీలలో
గోపిక కొక్క మూర్తినయి కూఁచుచు నాఁటలెంతొ గాని, నీ
రూపము విశ్వరూప మని రూఢినెఱుంగరు ఁందఁందనా ! ౯

చ॥ కడుపునఁ గన్న దేవకిని గాదని నీవు యశోద బిడ్డనై
గడపితి బాల్యమున్, వలచుకాంతలఁ గా దని, శాంతమూర్తులై
యడవులనుండు సాధువులయం దనురాగము నీకుఁ గృష్ణ ! నీ
యడుగుల జాడ గోపికలకా, ఋషకాదులకా, యెఱుంగనౌ. ౧౦

ఉ॥ కీర్తి నిచ్చి చేసితివి కృష్ణ ! కిరీటికి సాయ, మంచు నీ
నేపుపా వాని చేసిడియొ నిక్కము నెవ్వఁ డెఱుంగు నిద్దఱున్
జేరిచొ జయం బనిరి సిద్ధులు, గిట్టనివార లెంతగా
దూరిన దానికిం దగు గతుల్ గుమునం దొరకొందు రంతయే. ౧౧

మ॥ అభిధానంబు సమాన మెవ్వరికి కృష్ణా! నీకు ఁవ్వార్నిపై
నభిమానంబు సమంబ, యట్ల యగుఁగాదా వంటయింటన్ మహా
సభలోఁ గావవె, పోనివే సకలవిశ్వంబున్ బ్రిదర్శించి నా
డభయం బీయవె సైంధవుం దునుము నాఁ డైక్యంబు రూపింపవే.

౨

శా॥ విష్ణుం డీవఁట యేమెఱుంగఁగలమే వేర్పల్లెలో గొల్లలున్
కృష్ణా ! కృష్ణ ! యటంచు లోకమన నీవేయంచు ధ్యానించుచున్

దృష్ణల్ దీరఁగ నాడి పాడుచును బ్రీతిఁ నీవ యైనారనఁ
గృష్ణా ! యుల్లము పల్లవించుఁగద మమ్మేలాగు రక్షించెదో. ౧౩

ఉ॥ వెన్నల, వెన్నలఁ, బసుల, వేతల, వేణుల, గొల్ల పల్లెలఁ
గన్ననిఁ గనఁ గలుగు నాకని, వారల వెంటనంటి, నిఁ
గన్నటు పొంగెదఁ, మఱిగికాక, నినుఁ మునులేని గానలే
రెన్నఁడు నిన్నుఁగాంతు ననియే మది, వెన్నుఁడ ! దాసురాలికిఁ.

ఉ॥ గీతలఁ జెప్పి కీర్తి ననికిఁ దగువానిఁగఁ జేసినావు; సం
గీతముఁ బాడి గోపికలఁ గేర్పుల తేపును మాపుఁ గృష్ణ ! సం
ప్రీతులఁ జేసినావు; బహురీతుల నీతులఁ గారవేందు సం
పాతముఁ బన్ని నా, వవనిభారము డింపఁగఁ, బోవ ధీరులఁ. ౧౫

ఉ॥ నమ్మినవారిఁ బోర్చుట యనన్ వ్రతమో యదునాథ ! నీకు; చ
క్రిమ్ముననుబట్టి నీపతినఁగాదని భీష్ముని మాట నిల్పినా
నమ్మకచెల్ల ! యాశ్రితులకై యెనరింపనిదేది, నిఁ యశో
దమ్మ యదెంత ఘన్నెమున నక్కునఁ జేరిచి ముద్దు లాడెనో. ౧౬

చ॥ యమునిలు సొచ్చినట్టి తనయాళినిఁ దెచ్చి యొసంగి బ్రాహ్మణో
త్తముఁ బరితృప్తుఁ జేసితి, పృథాసుతు పౌత్త్రుని గర్భమంద శ
స్త్రము గొని రక్ష నేసితి శరన్నిశలందున గోపికాళి డిం
దములను జల్ల జేసితివి తామరసేక్షణ ! జాణ వన్నిటఁ. ౧౭

మ॥ యమునాతీర మరుత్కిశోరముల రమ్యంబౌ నికుంజంబులఁ
బ్రిమదారత్నములఁ మహర్షులను బ్రీహ్వానంద సందోహ సాం
దమహాబ్ధిఁ దరియింపఁజేసిన పరంధాముఁ సుధానాము వేం
గమ హృత్తోరవసోము నా మదిని సంకల్పించి మేలెంచెదఁ. ౧౮

ఉ॥ ఎక్కడఁదెత్తు నే యమున నెక్కడ దెత్తును గోపికాళి నీ
మక్కువగల్లు కేర్పులను మాధవ మాధని యన్న వెన్నఁబోల్
చొక్కపు మానసం బొకఁడె చూడఁగ నాకడనున్న దిత్తునో
చక్కని నల్లనయ్య ! యిదె సర్వ మటంచుఁ బరిగ్రహింపుమా !

ఉ॥ అంబర మైతి నీకుఁ గనకాంబర నేఁ గనకమ్మనౌట లో
నం బురుషో త్తమాకృతి గనంబడు దీన కనంగనట్ట సువ
ర్ణంబె కనంబడున్ పయికి నాకును నీకును గాక దీని త
త్త్వంబు నెఱుంగఁబోలదు సదా ననుఁ నీ మెయిఁదాల్చిపోవుమా.

శా॥ నీకుం బుట్టువు గల్గు పుణ్యదివసమే నీ జేజపత్నీక్షణా
నాకుం బుట్టువు నిచ్చి సద్గురుని ద్వన్నామాంకసదూచ్ఛు న
స్తోకప్రీతి ఘటించి బోధము పరిబుద్ధుల్ మెచ్చ వాగ్వయించితో
శ్రీకృష్ణా నతతోషణా నిను మదిఁ జింతింతు సశాంతమున్. ౨౧

ఉ॥ నీ కమనీయ విగ్రహము, నీ కరుణార్ద్ర విలోకనంబు న
స్తోక విభూతి గోపికలతోడుత నాదిమ దంపతీ రసో
ద్రేకము జీవు లాత్మ గను రీతులు నీతులు బోధచేయు లో
కైక సుపోషణా! పరమనాస్తికభీషణ! నందతోషణా! ౨౨

శ్రీ కృష్ణావతార తత్త్వము

చ॥ చెలువుఁడనై నిజాంగనల చిత్తము విత్తము చూరఁగొన్న నీ
బలు కత లెల్ల లోకములఁ బాటలు పద్దెము లై చెలంగినట్ట
వల దన కెంతవారును భవస్తవనజాలము సన్నుతింతు భీ
ష్ములు సనకాదియోగులు వశుఁ డశమా? నిను నెన్న వెన్నుఁడా.

కం॥పిల్లలతోఁ దల్లులతో। గొల్లలతో నాలతోడ గొంతికొసకుతో
నల్లనిసామి నటించిన। దెల్ల భాగవతమయ్యె నెల్లరుఁ దనియఁ.

ఉ॥ దాగిపది నిగ్గుఁదేల్చితి, పృథాసుతు నిల్పితి; వాని పుత్రికిఁ
బాపితి, ధర్మపుత్రినకుఁ బట్టము గట్టితి, గుగ్డివానికిన్
జూపితి విశ్వరూప మనుచున్ మతి భీష్మునిఁ బోర్చి తంచు నో
గోపకుమార! భారతమగుం గద నీ చరితంబుఁ దవ్విసిన్. ౨౫

శా॥ రాసక్రీడయు రాజసూయమును సంగ్రామోర్వియున్ సైకతం
బో సామీ! సమ మాట తెల్లముగ నీ యుల్లం బెఱుంగంగ జాల్
దాసుం డెవ్వఁడొ వెన్న లిచ్చుకొని గొల్లల్ మున్నుఁగొండాడె మొ కృ
ష్ణా! సొమ్మేల కడుంగడుం బ్రియము నా స్వాంతంబు నీకిచ్చితిన్.

శా॥నందానందకరుండవయ్యు సకలానందానుసంధాతవై
బృందారణ్యములన్ జరించియును సద్బృందంబు డెందంబులం
దుం దీపింతువు నిత్యమున్ వ్రజవధూదోర్వల్లులన్ జిక్కియున్
బందంబుల్ విడిపించు వేల్పువట కృష్ణా! దేవకీనందనా! 27

శా॥కంసధ్వంసకరంబులౌ కరములన్ గాళిందితీరంబునన్
హంసీయానల మానసంబులకు సన్న్యాసంబుఁ గల్పింపఁగా
వంశీనాదముఁ బర్వఁజేయుదఁట పర్వంబందు మాడెందముల్
సంసారంబున ముస్కకుండునటు కృష్ణా! మమ్ము రక్షింపవే. 28

ఉ॥ రమ్మని వాసినట్టి జవరాలి విరాళి నెఱింగి కృష్ణ! కే
ల్దమ్మి నొసంగినావు; సతి డాసిపది భంగమునంది పిల్వ వ
స్త్రమ్ము లొసంగినావు; రణరంగమున న్నరుఁ డార్తిఁగుందఁ ద
త్త్వమ్ము నొసంగినావు, సరి, ధ్యానమె చాలును దాసురాలికిన్.

చ॥ నరునకు నాకు నాకులకు 'నా' యని నిన్ దలఁజేరువారికిన్
గురుఁ డగుచుండు వండుచి నిను గొల్లలు గోలలు మానితల్లజుల్
కరమనుర క్తి గొల్తురఁటగా? నిను నించుక కొంచకేమి నీ
పరమరహస్య మందఱు కుపాస్యుఁడవై తివి నందనందనా! 30

మ॥ ఎలయన్ నిన్ మునుగోరు సంయములకున్ శృంగార సన్న్యాసదీ
క్షల నిప్పించి యహర్నిశంబును భవత్సాన్నిధ్యముల్ ధ్యానముల్
గలుగం జేసితి సర్వభూతములఁ గృష్ణబ్రహ్మసాయుజ్యముల్
వెలయంజేసితి నందగోకులములన్ నీ రేజపత్రేక్షణా. 31

మ॥ చదువో, సంధ్యయొ, సామొ, యోగమొ, తుదిన్ సంగీతమో మానమో
యెదియే నొక్కటి పూర్ణదీక్షగొని మానీందుల్ నినుంజేరినా
రెదియున్నేరని వెట్టిగొల్లలకు నో కృష్ణా! భవత్తత్త్వముల్
విదితంబుం బొనరించు నీ దయకు నువ్విళ్ళూరు భక్తాళులున్. 32

మ॥ అహమున్ డించినగాని చేరొనవు కృష్ణా, శత్రులన్ మిత్రులన్
సహజన్మండని సంగడీఁ డనుచుఁ బక్షంబూన విల్లాలినే

స్పృహ జాలిం గన వింక శాత్రివులపై నేముండు? నేరైనని
న్నహహా! చచ్చియె చేరఁగానలయు దేహభ్రాంతులక్ వీఁకచున్.

శా॥ నిన్నుఁ నమ్ముచు సన్యముఁ విడుచువానిం గానఁగాఁ బోనఁగా
మున్నీవిచ్చిన మాట నమ్మకయె లోభుల్ పొరుషంబూని యె
న్నెన్నేఁ జేయఁగఁ జింతసేయుము రహో కృష్ణా! నరుం బోలువాఁ
డు న్నేరం డొరు సుద్దు లేమిటికి నాఁ నేఁకు ని న్వీడిఁ. 3౪

ఉ॥ సాదనలేని సిద్ధియును, సద్గురుసేవలులేని విద్దె, సం
పాదనలేని భోగము, తపంబు వినా భగవత్ప్రసాదముఁ,
వాదములేని గెల్పు, కదనంబువినా బహురాజ్యలాభముల్
వేదఁలేని మోదము భువిం గనరాదుగ నందనందనా. 3౫

ఉ॥ వెన్నల కంగలార్చి రను వెన్నునివేపక లూరకబ్బునే
వెన్నెలనా ర్గుంది రను వెన్నునిరాసము లూరకబ్బునే
యన్నియు వీడినారను పరాత్మని చేఁక యూరకబ్బునే
యిన్నియటంచు నెన్నఁదగునే యిల భక్తపదం బలంతియే. 3౬

తే॥ గీ॥ వెతల నెన్నేని పడె మున్ను వెంగమాంబ
చిక్కు లెన్నేనిపడె మున్ను సక్కుబాయి
గోరములఁ బడదే మున్ను ధీర మీర
కృష్ణసాయుజ్య మొందినా రెన్నియైన. 3౭

తే॥ గీ॥ ఒక్కరాతిరియె జసనంబు నందినాము
బాదరాయణ సంబంధ బాంధవంబు
గలదు పై పెచ్చు మనకు నో జలజనయన !
కనకమను నన్నుఁ బోరివు మో కనకచేల ! 3౮

తే॥ గీ॥ అన్ని రూపంబులనుదాల్చి యెన్ని కొన్న
నెందు నే లంకె లేక యానందమున్న
నందనందను వేఱు యెన్నంగలేమిఁ
గాదె యవతారములయందు గణనలేదు. 3౯

ఉండి లేనట్లు బ్రహ్మాండ మయుండు నొకఁడె
లేకయున్నట్లు తోఁచు నీ లీల జగము
కనఁగ రెండుగనుండి యొక్కండెయాటఁ
దనదు తత్త్వంబుఁగాఁ దెల్పి ధన్యతముల
భక్తవరులను జేయంగఁ బ్రబలినాఁడు
కృష్ణవేషంబుఁదాల్చి శ్రీకృష్ణమూర్తి. ౮౦

క॥ మధురాపురీవిహారీ
మధుకైటభహారి శౌరి మాధవ నృహరీ
మధు మధురసుచ శ్రీసా
సుధాకర కలాప భూరి శోభాలహరీ. ౮౧

క॥ నిన్నుఁడ నఁ మునులందఱుఁ
బన్నుగ సద్భక్తి నిన్ను భజియింపంగా
వెన్నల దొంగిలు లీలొక్కో !
మున్నా శ్రీరాధ్ని నున్న మురవీ నీకున్. ౮౨

క॥ ఏవిధి నున్నను శ్రీహరి
పీనసి పరమార్థదృష్టి నెంచు బుధులకున్
గైవల్యమొసఁగి వారల
చే విజ్ఞానంబు గలుగఁజేయఁగఁ బ్రీజకే. ౮౩

క॥ మాధవా ! సురేశ ! మధుసూదనా ! హరీ !
వేదవేద్య ! నరద ! వేంకటేశ
పంచవిషయములఁ బ్రిపంచంబుఁ గ్లాంచి
యాత్మ నిన్నుఁగాంతు సభన కృష్ణ ! ౮౪

క॥ నందానందవివర్ధను
నిందీవరవర్ణ నింద్యదేశు ననీశున్
గంధర్వజనకునిన్ గో
విందుని భక్తిఁ గొలుతు శ్రితబృందారకునిన్. ౮౫

గీ॥ కృష్ణ నిన్నుఁబోలఁ గృష్ణచేలం బన్న
యతనిఁబోలఁగఁ గనకాంబరంబు
నీవుఁ దాల్చుచుండ జీవుల కెవ్వండు
పొందఁదగిన వాఁడొ బోధపఱుపె? ౪౬

గీ॥ ఒకరాత్రిక్ జన్మించితి
మికదా నాయందుఁ గరుణ మేలొనఁగూర్చ
వికచాబ్జనయన! తగు నెపు
డకలంకస్థితిని నిల్పుమా నను గురుల.. ౪౭

కం॥ శివదం శాంతిద ముత్తమ
మనధీతశతుల్లోక మానందద మా
త్మవిదాం శరణం యదుపుం
గవ! తనచరణం భజామి కనకాభరణం. ౪౮

కం॥ అంధఃసంసారాంధౌ
బాంధనహిత మోహబద్ధ పాపీ తు కృపా
సింధుమ్ విస్మృత్య సకల
బంధుమ్ త్వామ్ కృష్ణ పతతి పాహి తతో మామ్. ౪౯

కం॥ మమతాహంకృతిరహితా
విమలానందకలితాశ్చ విజ్ఞానయుతాః
కమలేశ మివ కృపాబ్ధిమ్
సమరసభరితా విశంతి సరిత స్సరళాః. ౫౦

కం॥ శరణాగతరక్షణత
త్పరపురుషో త్తమ రమాధవ కృపాంభోధే
గురురూప విశ్వదీపక
శరణం భవహరణ మేవ చరణం తవ మే. ౫౧

శ్లో॥ కృష్ణాయ కృష్ణ రూపాయ
కృష్ణచేలానుజాయచ

కృష్ణా కృష్ణాష్టముఖ్యాయ
కృష్ణాస్తుత్యాయ తే నమః. ౫౯

విదితసకలసారం వేదవేదాంతవేద్యం
మదనజనక మాద్యం మామకం దేశికేంద్రం
సదయ హృదయమిత్రం సాధుసంతాన చైత్రం
ముదితవదన మీశం పుష్పవన్నేత్రి మీడే. ౫౩

మంగళం కృష్ణవేషాయ మధుకైటభహారిణే
వేదవేదాంతవేద్యాయ భక్తచిత్తాపహారిణే. ౫౪

శా॥ శ్రీరాధారమణీమణీ నయసవాసీ! శ్రీధరా! యోగి హృ
న్నీరేజాప్త! వ్రజాంగనాంగణలసన్నిత్యోత్సవా! నిన్నుఁ గ
న్నారం గాంచుచునుంట యన్న దె కడున్ ధన్యత్వమం చెంచుచు
న్నారల్ ధీరులు నాకునేల పెఱుచింతల్? దీనచింతామణీ! ౫౫

ఉ॥ అన్నియు సున్నఁజేసెద వనన్యముగా నినుఁగొల్చుపొంచె నీ
కన్న జగంబునందు గలదా మఱియొండు? జగన్నివాస! మా
కన్నలు దమ్ము లమ్మలు పిఱియల్ పిఱియులంచుఁ దలంచి వారిపైఁ
గన్నులు పెట్టుకొంట సినుఁ గాంచకయుంటకె కాంచనాంబరా. ౫౬

ఉ॥ ఎవ్వరిభక్తి వారి దెవరేమియొనర్చిరి క్రీడికంచె నా
మవ్వపుమూర్తియైన యభిమన్యుని మంటలఁగల్పి తండ్రికిన్
గవ్వముక్రింద మజ్జగను కంతము నింపితె తాపమార నీ
వెవ్వరి కే మొనర్చితివి కృష్ణ నినున్ నెఱనమ్మువారికిన్. ౫౭

ఉ॥ ఇంతగ నేను దెల్పితి నదెంతగ నెక్కొనో వీనికిన్ బరీ
క్షింతు నటంచు దుర్మతుఁడొకో కృష్ణ కిరీటికి నేకపుత్రి, మా
యింతువు సూర్యకాంతి; వధియింతువు సైంధవుఁబోరిలోన గె
ల్పింతు వపాండవంబ యనివింతువు మంతువు పౌత్రి వింతగన్.

ఉ॥ సాయము చేయువాఁడెవఁడు శార్ఙ్గధరా! భువి మాకు, నీకు నా
త్మీయులమాట నిల్తుమెటొ ధీరత నేరెటు చేసిరేని నీ

మాయగనెంచి దాని నొకమాత్రిగ నెట్టి భవత్స్వరూపమే
యేయెడఁ జూచుచుండెదము కృష్ణ! భవాంబుధిఁ దేలియాడుచున్.

మ॥ చెలినై, చుట్టమనై, గురుండవగుచుఁ జేసట్లు దేవేళ ని
చ్చలు నిన్నొల్చు సుభక్తకోటి నని విశ్వాసంబుతో నెట్టి వా
రలమోమాటము జూడకుండుదుము మాపత్ప్రార్థ లుంకింప న
న్యులు మా కౌదురె పార్థసారథి! యసన్యుల్ గారె నీవారహో!

ఉ॥ ఎవ్వరి కెవ్వరౌదు రెటకేగునొ కంబముతోడఁ జెప్పనే
దివ్వె సమస్తము కలుగు దీరును నీ జఠరంబునందనన్
దవ్వని దాపటం చెద వ్యర్థ ముదము గననేల ? నీ ముడి
బువ్వగ నన్ను నిల్పుచుఁ బ్రిబోధ మొసంగుము నందనందనా ?

ఉ॥ పోవదు రాదు విశ్వమున మున్పును నేఁడొకఁడే విధిం బడే
జీవుఁడు చూచి వేడ్కపడుఁ జింతిలు సద్గురమూర్తి బోధ స
ద్భావనము గల్గ జిత్రము ప్రపంచము నీవయి తోఁచు నా యహం
భావముఁ బాపి సర్వమి భవన్మయముం బొనరింపు మాత్మవా.౬౨

ఉ॥ పుట్టితి సద్గురుండును బ్రిబోధమొసంగెను దాను నాత్మలోఁ
గట్టిగ నిల్పుమేగడియఁ గాయ మపాయము నొందునో సదా
యిట్టుల నిల్చె నెవ్వనికిఁ గృష్ణ ప్రమాదము మృత్యువందు రె
ప్పట్టున దానివాత మము బాఱగనీక యనుగ్రహింపుమా. ౬౩

---

14. క వి తా ను భ వ ము

(9—1—37)

క॥ కవితానుభవముగలదే
కవులకు సరసులకుఁదక్కఁ గలవారల కీ
భువిఁ గవియె బ్రహ్మమగు ను
న్నచువా రగుదు రౌర! బ్రిహ్మజ్ఞానుల్. ౧

క॥ కవియన ఋషి, ఋషిబ్రహ్మము,
కవియన ఘూకవియుఁ గవియె, కాకవి కవియాఁ;
గవులనఁగ నుంమరెందఱో;
కవియనఁ దత్త్వంబుఁ దెలియఁగలవాఁ డొకఁడే. ౨

మ॥ అవియే సస్తువు లొక్కపాకమున రుచ్యంబౌ; నవే వండ వా
చవిగా వొక్కరిచేత; వాక్కులవె విశ్వశ్రేయమా కావ్యమా
గవికూర్పన్; గుకవుల్ పొనర్చెదరు దుష్కావ్యమ్ము లవ్వాననే
కవిచేఁబడి యెట్టిలోహములు చొక్కంబైన బంగారమా. ౩

ఉ॥ భూవిభుఁడయ్యె నొక్కకవి, భూమినిదున్నె నొకండు, భూపసం
భావితుఁడయ్యె నొక్కకవి పార్థివుఁదిట్టె నొకండొకండు వా
గ్దేవిని రాణిఁజేసె నొకధీరుఁడు శత్రులఁబొమ్మఁదోలె నే
త్రోవలఁ దప్పులుల్ గవివముల్ జనఁజాలుదు రీతులాటచే. ౪

సీ॥ పోతుటీఁగకునేనిఁ బోరాని యంతఃపు
రమునేని నేర్చు వర్ణనమునేయ
నరవిప్రభాభేద్యమా గుహావృత్తు లూ
హింపఁగా నేర్చు వర్ణింపనేర్చు
నీశుతోనైన భూమీశుతోనైన జం
కక యున్నమాట పల్కంగనేర్చు
రంగులతో వ్రాయరాని సోయగములు
నింపైన నుడులఁ జిత్రింపనేర్చు

గీ॥ నవ్వునవ్వించు నరుల నానందజలధి
ముంచితేల్చును నవరసమ్ములను సతత
మాప్తవాక్యము బోధించు నాదరమునఁ
గవికిఁజాలిన మిత్రుండు కలఁడె? జగతి. ౫

15. ఆంధ్ర ప్రబోధము

పచ్చయ్యప్ప కళాశాలలో వాఙ్మయ సమితి కధ్యక్షత వహించినప్పుడు

21—2—1937

శా॥ భాసిల్లున్ బురి నెన్ని యేనియును వాక్ప్రౌఢత్వముంగూర్ప భా
షా సంఘంబులు తెల్గువారికిఁ గళాశాలాను బంధంబు లై;
వాసిం బచ్చయయప్పశాలగనె విద్వత్పూజ కవ్వారిగా
ధీసంపన్నుల సత్ప్రసంగముల సంధింపన్ బ్రియత్నించుటన్. ౧

ఉ॥ సందియ మెందు దీరునదె శాస్త్రము; ధ్యానము సేయదేని నా
నందముగల్గు మంత్రిమది; "నాయది నే ననుమాట పోల దీ
యందఱనున్న యాత్మయొకఁడన్నదె తత్త్వము; ధైర్యమిచ్చు వా
నిం దగు దేశికుండనఁగ; నిక్కమదే యెది యొక్కఁడో సదా. ౨

శా॥ హృద్యంబై నది యాంధ్రిభాష విన వాగీశుల్ కవుల్ సత్కవుల్
విద్యారణ్యుఁడు, రాయ లిర్వురు జగద్విఖ్యాత విద్వత్ప్రభుల్
సద్యోగీంద్రికృతుల్ తరంగములగున్ సంగీత; మీ విశ్వమం
దాద్యం బాంధ్రిలభూమి శ్రీనగము శేషాద్రిందర్శిమం దుంచుటన్.

ఉ॥ విత్తన మెంతయైన నటవృక్షము పెద్దదిగాదె? బాలకుల్
విత్తులవంటివారు; పెనువృక్షము లై ఫలియింతు రెంతగా
సత్తువసేయ నంతగఁ బ్రశస్త కవీశుల దోహదంబుచే
నుత్తమధర్మవేత్త లగుచుందురు కొందఱుమాత్రి ముర్విలో. ౪

చ॥ చదివిన దేదియైనఁ దమ సత్త్వమె వ్యక్తులు వెల్వరింతు; పూ
రిఁదినియు జంతువుల్ వెలువరించును గాదె పృథగ్గుణంబు లా
పదలయినన్ స్వధర్మమును బాయరు ధీరులు! బాలభక్తుల
భ్యుదయముఁ బొందఁ జేసి మునుధ్రివుండును దాసవడింభకుండునున్.

ఉ॥ కాలము దేశమున్ దెలియఁగా వివరించుటకంటె సత్కవీం
ద్రాళి వచించువాక్యముల యందలి భావములన్ గ్రహించి స

చ్చీలముదాల్చి డెందమునఁ జింతలమాని సుఖించుటొప్పునో
బాలకులార ! వట్టివి చవాకు లవాకు లికేల ? గోలకా ? ౬

క॥ కాలంబుమాతె నిపు డను
కూలంబులు లేవటంచు గొణిగెద రధముల్
శీలముగల భక్తుల కే
వేళన్ సిద్ధంబు సిద్ధి విజ్ఞులసేవ్య. ౭

మ॥ చదువుల్ నేర్చుట భుక్తికా ? తినుటచే సార్థక్యముం జెందునే
బ్రిదుకుల్ ? తిండికిలేక యెవ్వఁడయినన్ బ్రాణంబుఁ గోల్పోయెనే
బ్రిదుకంగాఁ దిని సర్వసంశయములం బ్రిజ్ఞాసి ఖండించి యా
పదలన్ ధైర్యముఁదాల్చి యార్యులనఁగా నర్థిల్లుఁ డాంధ్రుల్ ప్రభన్.

మ॥ చదువుల్ నేర్వరె ! సంపదం బొదలరే ! సౌఖ్యంబు లాసింపరే !
కదనవైభవమఁ జూపరే ! కనిరె చొక్కంబైన యానందమున్ ?
మదిఁ బూఁబోడులుపూరుషుల్ కొఱఁతలున్ మార్మ్రోములై యుండుటే
కద శేషించెఁ బ్రితీచి ! పాశ్చాత్యుల విజ్ఞానంబే శాంతంబిడున్. ౯

క॥ ఆచదువులు నానుడులు పో
తీచీ పద్ధతుల నేర్చి తీరిన వేళన్
బ్రాచీ పాశ్చీనము ల
ర్వాచీనుల కెక్కఁజేయు భాషాసమితుల్. ౧౦

ఉ॥ పండితుఁడన్న మున్ను భయభాషలలోనన యన్న మాటె; ధీ
రుం డిరుభాషలందుఁ జతురుండయి, మూలమునందు నర్థముల్
మెండుగఁ దెల్పు నెల్లరకు; నేటికి మూలముఁ జాలులేని యు
ద్దండుల దండకంబులె పరిధానములై విలసిల్లు నెల్లెడన్. ౧౧

ఉ॥ సూరులు మున్ బ్రిధానపరిశోధనఁజేసి తరించినారహో !
శూరుల కపరిధాన పరిశోధన సాధనయూట, నేటికే
దారియులేని వింతలు, కతల్, బ్రికటించుచు, ధీరులౌచు ను
న్నా రెటువంటివారలు ననారత మేరనువారు లేమిచే్. ౧౨

ఉ॥ భావము భక్తి లేకయె పరిబంధములెవ్వఁడు వారిసె? వాసి, ముం
దేవొ, పిఱుందనేవొ, గరిహియింపఁగ సాక్ష్యములున్న మేలెగా!
యేవియులేనియప్డు, మదికెట్టులఁ దోఁచి ననట్లువారిసి, త
ద్భావమెఱుంగ; కేటికి వృథాబుధులొందుదు రీ మనోవ్యథల్? ౧౩

ఉ॥ వీండనుమాట మాతరిమున వెక్కసకు సన్నయభట్టు నెట్టి, చో
డుం డొకరుండు ముందున కెటుల్ చను నట్లులు రాసినాఁడు భ
క్తుండు, బుధుండు, చోడుఁడు, నుతుల్ గొన నర్హుఁడు గాడె? యేటికీ
దండుగవారిత? గరిందపరత త్త్వవిచారణఁజేయఁ జెల్లదే? ౧౪

ఉ॥ ఆగరిహ మూను దానిని సమర్థనముం బొనరింప నేవియో
పరిగరిహశూన్యవాక్యములఁ బల్కుచు; నొల్లని శిష్టిపాళిపై
విగరిహముం బొనర్చెడు పరీవీణులమాటలె చెల్లుఁగాని య
వ్యగ్రతఁ దత్త్వనిష్ఠఁ గొనునట్టి మహాత్ములపల్కు చెల్లునే? ౧౫

మంచిమాటలు

రాజధానీకళాశాలలో విద్యార్థులకు జెప్పినవి.

20—7—39

గీ॥ మాటఁబోలు మాట మాటకు మాటకు
నెంచిచూడ భేద మెంతొకలదు,
మాటలందు మంచి మాటలు వేరగు
మంచిమాట లెఱిఁగి మహిమఁ గనుఁడు. ౧

గీ॥ మనసులోనఁ గలదు మంచియుఁ జెడ్డయు
మంచివాని కెల్ల మంచి యగును
చెడ్డవానికెల్లఁ జెడ్డగనే తోఁచు
నెంచకుంటకంటె మంచి లేదు. ౨

గీ॥ మంచి చెట్టుకన్న మంచిగఁ దోఁచును
మంచి చెడ్డ, చెడ్డ మంచి, యగును
హితము మంచి, ప్రియమ దెంచంగఁ జెడ్డయౌ
మంచివాఁడు హితము మఱుగువాఁడు.

గీ॥ మాట వెన్నఁబోలు, మనసు పాషాణంబు
మాట కత్తియైన, మనసు వెన్న
మంచివారలట్లు మించకు లుందురు
మంచి నెఱుఁగు బుద్ధిమంతుఁ డెవఁడో. ౪

గీ॥ ఎంత యెఱుఁపు, పొంక మెంతయూ ముసిడికి
నాల్కమీఁద బెట్ట సరకముగద
పైన మంచిఁ జూపి భ్రమపెట్టు నెన్నియో
మంచి నెఱుఁగ నట్టిమాట కాదు. ౫

గీ॥ సాధుభాషఁ జేయు శస్త్రంబు చెడ్డయూఁ
గంతి గోయునట్టికత్తి మంచి
చేతలందు లేదు చెడ్డయు మంచియు
చిత్తమందుఁ గలదు చెడ్డ, మంచి. ౬

గీ॥ మెత్తనైన వెన్న మేలంకుఁ, మేకులు
మెత్తనైన వాని మేలటండెఁ!
బట్ట మెత్తనైన బండయు మెత్తన
యైన మంచి యగునె యరసిచూడ. ౭

గీ॥ మంచిది భారతవర్షము
మంచివి గంగాదినదులు మలయాదిగిరుల్
మంచిది వేదము శాస్త్రము
మంచివి చౌషష్టికళలు మనత్వంబున్. ౮

గీ॥ మంచివారలు మనకవుల్ మనవికావ్య
నాటకాదులు మంచివి నాఁకైమైన
యాంధ్రగీర్వాణములు మంచి నవనిలోన
మనము మనజాతి, తెలివియు మంచి వండుఁ. ౯

గీ॥ మంచి మంచి యన్నమాటలు మేలౌనె
మంచిగుణము లలవరించుకొనక

ఎన్న నేటి కురక యేనాటిమంచి ? యీ
మంచి యెంత కలదు మనకు నేఁడు! ౧౦

గీ॥ కళయెు శిల్పమె కవితయో కార్యదీక్ష
ప్రాని తీరికవేళల మానసమున
కంద మాఁందఁ మోసటు లభ్యసింప
రాదె విద్యార్థు లూరక రచ్చలేల? ౧౧

గీ॥ వట్టి దేశాభిమానముల్ గిట్ట వెందు
దేశవిద్యలు కళలు సందేహమెడలి
బుద్ధినుంతులు నేరిచి సిద్ధిఁగాంచి
వి త్తసము భూమిలో నిల్వఁబెట్టవలయు. ౧౨

గీ॥ నేర్వలేక యున్న నేర్చినవారల
నెంచి గౌరవించు కెంతో మంచి
మంచి మాటకన్న మంచినీ రన్నంబు
గలుగఁజేసి వారి నిలుపు మంచి. ౧౩

గీ॥ బ్రీమకనిచ్చి వారి పాండిత్యమును శిష్య
కోటి కొసఁగు నీలుఁగూర్చి యేర్చి
పెద్దసభలలోన విద్దెలు నేర్చిన
వాఁడ బూ ఁనేయఁలయు నేఁడు. ౧౪

గీ॥ కన్నులున్న నేమి గర్వింపమున్ననేమి
కర్త కర్మ క్రియయుఁ గ్రుడ్డినేమి?
నెలుఁగులేకొంత తెలియఁజాలని యట్లు
గురుఁడు లేక తెలిసికొనఁ దరంబె. ౧౫

గీ॥ ఆంగ్లవిద్యనేర్చి యాంగ్లరాజన్యులఁ
గొలిచి యెట్టి ఘనతఁ గొనిన యేనిఁ
దెలుఁగు సంస్కృతంబుఁ గలనైన మఱువక
మహిమ గాంచు కెంతో మంచిమాట. ౧౬

17. వార్థా విద్యా విధానము

1939

క॥ కుక్షింభరిత్వ మొల్లక
యక్షరత శ్వంబు నాశ్రితౌఘంబునకుఁ
శిక్షించి చెప్పు గురుఁడే
సాక్షాచ్ఛివుఁ డనఁగఁ జెల్లు సందియ మేగా? ౧

మ॥ కలుగంజేయును మంచిభావములు; వీఁకం బెంచు; శాస్త్రంబుచే
విలయంబుం బొనరించువాసనల; సద్విజ్ఞానులంజేయు శి
ష్యుల; మూర్తిత్రయసూప్యుఁడై గురుఁడు సర్వోత్కృష్టుఁడై యుంఘను
జ్జ్వలమా తన్మతి భక్తితో నెఱిఁగి; విశ్వశ్రేయముం గాంచనే. ౨

మ॥ కలయం దున్ని పొలంబు సిద్ధముగఁ, జక్కఁ విత్తనాల్ చల్లి వె
గ్గలపఁ కల్పును దీసి, చీడలను దొల్గంజేసి, పండించి, పం
దులపాల్సేయక జ్ఞానసస్యమును ముందుంగొల్చు శిష్యాళి యా
కలిదీర్ఘ గురుకర్షకుం డిడెడు వీఁక సర్వకాలంబులన్. ౩

శా॥ ఆనందాప్తికి హేతుభూతములు విద్యల్, సత్కళల్, శిల్పముల్
దానం గాదొకో? త్రాళ్ళరంగులను సత్కావ్యమ్ములం బాటలఁ
నానాభంగులఁ గర్మభూమిని జగన్నాథుం బ్రశంసించినా
'రేనాఁడెవ్వఁడు దేనఁ దేలునొ'? యటుం చెంతోకృపఁ నేర్పరుల్. ౪

శా॥ పిండప్తికి సర్వధర్మములు లోపింపంగఁ గాకంబులై
యుండంగా ఫలమేమి? సింగములకోహో! పర్ణముల్ దింట మే
లండ్రే? లేడికి మాంసపుష్టిఁము సేయఁవచ్చునే శౌర్య? మె
వ్వం డో ధర్మముచేయఁబూనె నది తీర్పఁ బ్రాణ మర్పింపనే. ౫

శా॥ స్వర్థల్ మానినఁ గాననో సకల తత్త్వం బెన్న దేశాలకుఁ
వార్థుల్ దాటిచనఁ గనంగలరె సర్వజ్ఞత్వమున్? వేద్యస
ర్వార్థప్తిపకులైన పెద్దల యభిప్తియంబు లర్థింప కీ
వార్థాపద్ధతులేల ? యిప్పటివె లేవా ? దుష్టదై వాప్తముల్. ౬

శా॥ దుంగం దా విడనాడి యెత్తుకొన మొద్దుం దాన నెద్దేని మీ
లుం గండ్రి మది? జేసికై యెవఁడు చాలున్ వేదమో! శాస్త్రమో!
సంగాతం బలదాని కాతనికి శస్త్రంబౌ గళాకాశలం
బుం గుర్వంతికమందుఁ బూర్వులిటు సంపూర్ణంబుగాఁ గాంచరే. ౭

చ॥ కుశలతఁబొసి యెల్లరును గూలిజనంబుగ మార సత్కళల్
యశముఁదొఱంగెయంత్రిముల యార్భటిదిక్కులు మ్రోసె నేర్పుకాం
డ్రిశసము లేక కుందెద రహో! గృహబంధము సళ్ళ నొంటిఁగా
వశులయి దుఃఖసంతతి కపారభవాంబుధి మున్గుచుండరే? ౮

శ్రీ

కింకవీంద్రి ఘటాపంచాననాది బిరుదాంచితులయిన
బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులవారికై రచించిన

స మా శ్వా స ప ద్య ము లు

చ॥ చదివి సమస్తముం దెలిసి సత్కవిసింహుఁడవంచు నెల్లెడన్
విదితుఁడనైతి; వేంకటకవీ! సృపులెల్లరు నిన్నుఁ గొల్చి సం
పదల నొసంగినారు; లసమాసము నీదుచరిత్ర మేమిటన్;
గొదువ యొకింతలేదని నినున్ విధిచూడఁగ లేకపోయెఁగా. ౧

చ॥ పరమసఖున్ మహాకవినిఁ బ్రాణసమానునిఁ బాపె మున్నహో!
తిరుపతిశాస్త్రి; నీవు కవిధీరుఁడ వన్నది నిక్కమాటచే;
వరమతివై భరించితివి వంత రవంత కొఱంతలేక సు
స్థిరకవితాధురంధరతచే జగమేలెద విట్టి నీపయిన్
గరుణ యొకింతలేక కులకాంతను బాపెఁగదా విధాతృఁడున్. ౨

శా॥ నీ యర్ధాంగి మహానుభావ సుఖివై నీవుండ నీయుందటన్
బోయెన్ బుత్రులఁ బుత్రికల్ గని మహామోదంబుతో, నిత్యమా
కాయంబుల్? మనమందు నిల్పుమిఁక సక్కంజూక్కు; నాతండెపో
ధ్యేయుండైనను గేయుఁడైన గతియేదీ యొండు వానిన్వినా. 3

శ్రీ

తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సందేశము

కింకవీంద్ర ఘటాపంచానన

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారిని

పచ్చయప్ప కాలేజిలో జెన్నపుర్యాంధ్రులు 1116 లచే బహూకరించినప్పుడు

చ॥ తిరుమల శ్రీనివాసవినుతిం బొగడొందినపీఠి మిద్ది శ్రీ
తిరుపతి వేంకటేశ వినుతిం బొగడొందినవారు మీరు నేఁ
డిరువుగ నొక్కసూపముననే యిట దక్కిన వేంకటేశుతోఁ
దిరుపతినిఁ భజించుట యదృష్టము కాదె బుధాళి కీసభఁ. ౧

చ॥ తిరుపతివేంకటేశ్వరులధీరత దేశమునందు నెందునేఁ
స్థిరముగ నిల్చియుండుట పరిసిద్ధము నేటికి వేంకటేశుఁడే
వరదుఁడు, లోకసమ్మతుఁ డు, పండితపామరసేవ్యుఁ డీతనిఁ
గురుఁ డనుకొంచు సత్కృతులకుఁ దగి రెందఱొ సత్కవీశ్వరుల్. ౨

ఉ॥ మానసమునుండు, మాన్యుఁ, డవమానితకింకవిలోకుఁ డుత్తమ
స్థానసమర్చనీయుఁ డవతంసుఁడుపో సకలాళి, కచ్యుత
స్థాన మలంకరించు కవిచంద్రుఁడు వేంకటశాస్త్రి, కైతకుఁ
మానము, వీనికిఁ ధర సమానము గాన మహీనుఁ డన్నిటఁ. ౩

ఉ॥ దేశికునాజ్ఞ నిద్దఱిలఁ దిర్పతివేంకటులై కవీంద్రులై
దేశికులై కవీంద్రులకు దిగ్విజయం బొనరించినారు నేఁ
డీశుఁడవై యొకండవె వహింతువు పెంతు కవిత్వరాజ్య మా
శ్రీశుకటాక్ష మూతగొని శ్రీపతి వేంకటశాస్త్రిధీమణీ. ౪

గీ॥ తిరుపతికి వేంకటేశున కరయ వస్తు
భేద మావంతయేనియు లేదుగాని
అంద అనుకొనుమాట నే నాఁడుదాన
వేంకటేశునిమూర్తివై వేడ్క పర్జికు. ౫

గీ॥ కవితఁ జెప్పంగవలెనె వేంకటకవీశుఁ
డలరఁజేయును వట్టిమాటలకె సభల
భావములు తేటమాటలఁ బలుకనలెనె
సరసులఁ గఱుంచు పద్యంబు చదివినంత. ౬

చ॥ కవులయి కైతగట్టి నృపకాండమునుఁ దనియించి యెట్టులో
నవనిఁ జరించు వ్యక్తులకు నంతకు నంతియ కాక తక్కునే
పరివిమలదీక్షఁ దత్త్వముఁ బ్రిబంధములందునఁ దేటమాటలఁ
జవు లొదవంగ వ్రాయు కవిచందుల కబ్బు మహత్త్వసంపదల్. ౭

ఉ॥ నాడెము తగ్గుచున్నయది నాటికినాఁడు సభాంతరమ్ములఁ
గూడెడివారికిఁ గవులకుఁ రసికాళికి గ్రింథపాళికిఁ
వేఱుకఁ బుట్టఁజేయఁదె! కవిప్రవరుల్ భవబాధఁ బాపుచుఁ
గీర్తిఁగ నీ జగాన విహరించుట నేర్పు ప్రబంధరాజమున్. ౮

ఉ॥ వ్యాసునియంత వాని హృదయంబున శాంతి ఘటింపదాయె దు
ర్వాసుని యంతవాని మనమందునఁ దాలిమి లేకపోయె నే
బాసలు వ్రాతనేర్పులు, ప్రభావము లేటికి? నెట్టిశీల మ
భ్యాసము చేయఁ బూర్ణశశి మబ్బునొ దానిని దెల్పుఁడీ కవుల్. ౯

ఉ॥ రాఁదగినంత వచ్చెను దిరంబగు వన్నె కవీంద్ర! నీవు ని
ష్ఖేదపదంబున న్నిలిచి కీర్తికి నెక్కుసు పూర్తియాట స
ద్వాదివి గమ్మ పద్యములఁ దత్త్వము దెల్పుము సాధుగోష్ఠిపై
మోదము గూర్పుమీ ప్రజకు మోదము నొందుచునుండుమీవునున్.

ఉ॥ వేంకటశాస్త్రిఖక్కి యని విశ్రుతమౌ సకలాంధ్రభూమి నే
ణాంకదివాకరంబుగఁ బ్రిహర్ష మెలర్పఁగఁ బద్యధోరణుల్
జంకును గొంకులేని కవిచందుల కెల్లను మేలుబంతియో
కింకవిరాజమత్తగజకేసరి నీ సరిలేరు ధారుణిన్. ౧౧

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సందేశము

బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కవిసార్వభౌము

శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారిని

విజయవాడలో రూ 1116 లచే సమ్మానించి శ్రీవారికి గజారోహణోత్సవము

చేసిన సందర్భమునఁ జెప్పిన

వి జ య తా రా వ ళి

ఉ॥ భాగ్య మసంగ నీ విజయవాడది, శ్రీపద కృష్ణమూర్తినిఁ
యోగ్యుని, శాస్త్రిఁతి, నైదికు, మహోన్నతు, సాత్యవతేయతుల్యునిఁ
వాగ్యజనప్రవీణు, బుధవందితు, సత్కవిసార్వభౌము, ధీ
రాగ్ర్యుఁ దిలింగవీపుని మహాసభ నర్చనసేయఁగల్గుటఁ. ౧

ఉ॥ చేయనిరాజధానిగఁ బ్రసిద్ధిగనెఁ బెజవాడ యియ్యుపా
ధ్యాయనరేణ్యుఁడైన కవితల్లజుఁ డెల్ల తిలింగభూమి క
గీర్యుఁడు, సార్వభౌముఁడు పరికృష్టము మీ బహుమాన మిష్టఁజే
రాయలె యుండెనేని తన రాజ్యమునఁ సగ మిచ్చి మెచ్చుఁడే. ౨

ఉ॥ పెద్దన కెంతఁజేసె పృథ్వీపతి కృష్ణుఁడు, కృష్ణమూర్తి కీ
పెద్దచరిత్రి కేమిడినఁ బెద్దగు? భోజుఁడు రాణ్మహేంద్రుఁడున్
దద్దయుఁ జేయఁజాలరనఁ దక్కిన బక్కల మెట్లు నేర్తు, మీ
కొద్దియె ము న్గుచేలుసటుకుల్ బలెఁ దా గ్రహియించుఁగావుతఁ. ౩

ఉ॥ ముష్కరకాలమందుఁ గవిపూజలు నీ బెజవాడ సల్పుటల్
దుష్కరమైననుఁ గనకచుర్లకృపఁ నెఱవేర్చి నేటి కా
విష్కరణం బొనర్చె నిటువేయును నూటపదార్లు వత్సరుల్
పుష్కలమైన గౌరవము పొంపిరివో నిడి కృష్ణమూర్తికిఁ. ౪

శా॥ దేవబ్రాహ్మణపూజనంబులకె పృథ్వీపాలురైనాఁడు మ
న్నా వంశంబులఁ జిక్కియున్న దొర లీయ్యాంధ్రానసిం జిక్కుభూ
దేవశ్రేష్ఠుల వేల్పులఁ మనుచు కీర్తిఁ గోరి యౌచిత్యముఁ
గావంగాఁదగు సంతతం బదియె ధన్యత్వంబగుఁ వారికిఁ. ౫

ఉ॥ పండితపూజ యన్న నెది పైఁబడునో యని తప్పకొన్న నా
ఖండలుఁడైన నేమికొఱగాఁ డతఁడు, డూఁగెడు విద్యలందుఁ జూ
పం డెవఁ డాదరం బతనిభాగ్య మభాగ్యము, వానికన్న వ్య
ర్థుం డిల లేఁడు, వాఁడు ధనదుం డగునేనియు దాత గానిచో. ౬

ఉ॥ వీసము కల్లగా దది కవిపరివేద్యుఁడు కృష్ణమూర్తి తా
వ్యాసుఁడుగా జనించి యిసుమంతయు వీడక తెల్లుబాసలో
వాసెను భారతంబును సెబాసన వేల్పులు వీనికెవ్వరుఁ
జేసెడి దేమి సత్త్వమున సిద్ధి సమగ్రము గొన్న వానికిఁ. ౭

ఉ॥ పూజ్యుల కెల్లఁ బూజ్యుఁడు, పరిబుద్ధుఁడు, సిద్ధుఁడు, సత్కవిత్వసా
మ్రాజ్య ధురంధరుండు బహుమాన్యుఁడు కాఁడని పల్కువాఁడపో
త్యాజ్యుఁడు ధర్మపుత్రుఁ డిడ కాగెనె యర్హ్యము కృష్ణమూర్తికిఁ?
వ్యాజ్యములేల వాగ్విత్తులకుఁ బండితగౌరవమె శ్లాఘ్యమగునో. ౮

శా॥ స్వాధ్యాయంబది శ్లోకరూపమున వ్యాసప్రోక్తమైయుండ న
ధ్యాధ్యాయంబుల చెండుతొమ్మిదుల హృద్యంబైన పద్యంబులఁ
విధ్వల్లంఘనలేక వాసి తనపావిత్ర్యంబుఁ జూపఁ మహో
పాధ్యాయాఖ్యను గృష్ణమూర్తికవి సంపాదించె సామాన్యమే! ౯

ఉ॥ వేదమునందు నున్న దె కవిపరివరుల్ ఋషికల్పు లౌచు స
మ్మోదము పుట్టవాసియుమరు పోఁతములఁ బహుకల్పశాస్త్ర ము
ర్యాదలెఱింగి భారతము వాసిన శ్రీపదకృష్ణశాస్త్రికిఁ
రాదనునంట శాస్త్ర మొకవాసియసకాఁ డనువార మీరసఁ. ౧౦

చ॥ కవులకు శాస్త్రముల్ కళలు గల్గును పుట్టుకఁ బుట్టపుట్టు వె
య్యెవి చదువంగనయ్యెను గవీశుఁడు మంత్రిబలంబె యూతఁగా
భువి దివి నంతయుం దెలిసి పూర్ణత గాంచుచు నాదికావ్యముఁ
జవు లొదవఁ లిఖింపఁడె పరిశస్తులు దానికి వ్యాఖ్య వాసియఁ. ౧౧

శా॥ పాండిత్యంబు పరిమాణబుద్ధియె యగుఁ బ్రజ్ఞానసంపత్తి భ
క్తుండై పొందనుగాక శాస్త్రములఁ గైకోవచ్చునే కీడికిఁ

బెండ్డైపోవదె గాండివం బొకట ముక్ విపార్థమై యేకల
వ్యుండుక్ బొండవమధ్యముక్ గెలువఁడే యోహో గురూపా స్తిచే.

ఉ॥ చిక్కిన పెద్దలిద్దఱె ప్రసిద్ధులు సిద్ధులు తెల్లుభూమి కం
దొక్కరి నొక్కరేమన నహో మన వేంకటకృష్ణశాస్త్రిలక్
మొక్కినలెక్ మనూత్మలఁ బ్రబుద్ధు లదెంతటివారు వారికిక్
దక్కువె యెవ్వరేమన యథార్థముఁ జాటెద నాత్మతృప్తికై. ౧౩

చ॥ అలసిరి దేశనాయకు లహార్నిశముక్ వ్యవహారబాధలక్
గల బలముం జలం బుసుగఁ గాన్యమొ కల్పమొ వారెఱుంగ తీ
తెలుఁగులఁ బ్రోవఁగా సుకవిధీరులు మీరలుగాక తక్కొరుల్
గలరొకొ యాపదుద్ధరణకై బలగంబులఁగూర్చు డెల్లరుక్. ౧౪

శా॥ మీరల్ వ్రాయు మహాప్రబంధములపేర్మిక్ నిల్పు శిష్యాళియున్
మీరల్ చూపినదారిఁబట్టి మదిలో నిత్యంబు సన్మార్గ సం
చారంబుం గొను భక్తబృందము భవిష్యన్నాస్తికగామ్య దు
ష్ప్రారంభంబులలోఁ నణంగ కెటొ నిల్పంజూడుఁడీ స్వస్థితిక్. ౧౫

ఉ॥ తారకులౌదు రిక్కలిని దత్త్వమెఱింగిన సత్కవీశ్వరుల్
ధీరులు మీరు ధర్మము ప్రతిష్ఠ యొనర్పుఁడు దీక్షఁబూని సం
చారముచేసి సల్పుఁడు ప్రచారము వాక్కుల వర్తనంబులన్
మీర లుపేక్ష సేయ ననినిక్ దెనుఁగుల్ గనఁబోదు రెవ్వరిక్? ౧౬

ఉ॥ నందలువేలు సత్కవు లవారితసత్త్వులు మిమ్ము మీ ప్రభక్
ముందర నుంచుకొంచు బలముక్ యశముంగొని యాంధ్రభూమి కా
నందము పంచిపెట్టుదురు నాఁడెము వీడక శిష్టసమ్మతం
బందమునైన గ్రంథముల నాశ భయంబును వీడి వేడుకక్. ౧౭

ఉ॥ కొంకును జంకులే కెవియొ గోఁకెడు కాకవిమూకలెల్ల మా
వేంకటశాస్త్రి కొంతబిగివీడిన బాసలవాసు నంచు ని
శ్శంకతఁ బల్కువాఁడయ్య మీకు సహాన మూనకుఁడయ్య మీకు స
క్కింకవిరాజమత్తగజకేసరి కెంతటి యంతరంబొకో. ౧౮

ఉ॥ కుట్టలతోడ నాడుపలుకుల్ వలె వేంకటశాస్త్రి గార్వ్యపుఁ
వెట్టిగలట్టిబొట్టియల వేడుకకై యటులాసనేఁడహో
మిట్టును బల్లముఁ దెలిసి మింటఁ జరించెడుదంటయైన నా
కట్టికి నీడులేఁడు విలుకాఁ డెదురాడెడువాఁ డ దేడనో. ౧౯

ఉ॥ ఎవ్వరిసత్త్వ మేరెఱుఁగ రిద్దఱి సత్త్వమెఱుంగు లోక మా
మువ్వుర గన్నయన్న యిటు బొమ్మలయాటలనాడుచుండఁగా
నెవ్వగ నవ్వులేల జననిఁ మనమిత్తటి వేడుకొంద మీ
చివ్వలమాన్పి యెప్పటటు సేయఁగ వేంకటకృష్ణశాస్త్రిలఁ. ౨౦

ఉ॥ ఇద్దఱి నింతఁ జేసెఁ బరమేశ్వరి దానికి మీర లేలొకో
తద్దయు వాదులాడుట వృథా యిఁకఁ జాలును జాలుఁ జాల్మహో
పద్దశనొందియున్నది ప్రభావముఁ గోల్పడి యార్యవిద్య మీ
రిద్దఱు నిష్ఠఁ బూని పరమేష్ఠిఁ బ్రతిష్ఠయొనర్పుఁ డెల్లెడఁ. ౨౧

ఉ॥ శిష్టులలోన వాదయిసఁ జేసెడి దేమిఁక ధర్మరాజుతో
నిష్టతముండు పార్థున కొకింత య దెంతకుఁ దెచ్చె మైత్రితో
షష్టులు సప్తతుల్ గడచి స్వాంతము శాంతికిఁ దార్చువేళలో
భ్రిష్టులు తుష్టినొందఁ దగవా ? యిటు ధీరులు పోరు సల్పఁగఁ.

చ॥ ఒకని కొకప్డు కల్గును మహోన్నతి యొక్కని కింకొకప్పుడో
నొకనికి నొక్కకారణ మికొక్కని కింకొక కారణం బగుఁ
కకవికలేల యీశ్వరుఁడె కారణ మో కవులార ! దేశ మా
రక యుడికింప కీర్గురుపరంపర నిల్పుఁము త్వద్దృష్టితోఁ. ౨౩

ఉ॥ ఐదుగు రేము వారు శతమూదు రొరుల్ మము మూఁకొన్న మే
మూదుము నూటయైదుగుర మన్నయుధిష్ఠిరువాక్యమూదుచుఁ
వేదము శాస్త్రముం గళ కవిప్రవరుల్ గడు డయ్యువేళ నీ
వాదము మాని వాని నిలుపంజనుఁ డయ్య కవీశ్వరేశ్వరుల్. ౨౪

ఉ॥ శ్రీనగకాసనంబునను జెంచెత చెప్పినదారిఁ బట్టి నేఁ
బోసను బ్రాజ్ఞుఁడుంకునె? ప్రభుండును బోయఁడు చెప్పెనంచుఁదా

మానునె మంచిదారి? బహుమాన్యులు మీరలు నేను నీశ్వర
ధ్యానము సేయువేళ మదిఁ దట్టిన దిట్టుల విన్నవించితిఁ. 77

శా॥ స్వస్థానంబున వేషభాషలన నుత్సాహంబు తగ్గించునే
ప్రస్థానంబు లవేల యాంధ్రులయశఃపాగల్భ్య మెక్కఁగ హిం
దూస్థానంబున సర్వభాషలను నుద్యోగింపుఁడీ పాడఁగఁ
స్వస్థాయిఁ విడనాడ నేరయిన స్వాస్థ్యంబుఁ గనఁజాలిరే. 78

సీ॥ ఆంధ్రనాయకులు సర్వారంభములయందు
భరతవర్షంబునఁ బ్రబలునాఁడు
ఆంధ్రేతిహాసంబు లానందమున విన
భూజనుల్ గుంపులై మూఁగునాఁడు
ఆంధ్రమహాకవీంద్రాళి నూరేగింప
ఛప్పన్న దేశముల్ సాఁగునాఁడు
ఆంధ్రవిజ్ఞానబీజాంకురంబుల నిల్పు
పీఠంబు జగమున వెలుఁగునాఁడు

ఆంధ్రకేతన మెల్లెడ నాడునాఁడు
నాఁడనఁగనేల యన్నియు నేఁడె కూడు
నాత్మపౌరుష మూలంబ మనుచు నమ్మి
నాంధ్రనామంబు నిల్పుఁడీ యాంధ్రులార! 79

శ్రీ రా మ.

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలిఙ్గ మహావిద్యాపీఠమున
శ్రీ కొప్పరపు సోదర కవులకు
ఆశుకవి 'సామ్రాట్' బిరుదముతో సన్మానించు సందర్భమున

21. ప ద్య మా ల

ఉ॥ ఎందుగుణంబుగల్గు; నది యీశ్వర తత్త్వ మటం చెఱిఁగి, యీ
నందము నొందుచుండెడు మనంబులు గల్గిన మాకుఁ గొప్పరా
ఖ్యం గసుఁరారి యాశుగ మహాశుగవేగముతోడఁ బద్యముల్
వందలు వేలుఁ జెప్పు కవివర్యులధాటి ముదం బొసంగదే? ౧

ఉ॥ ఆంధ్రికవిత్వమందు సకలావనిభాషల నెందులేని ని
ర్బంధము లుంట నిక్కము పరిబంధములందున నెందునేని వా
గ్బంధములే కొకించుకయుఁ; బొఱును సత్కవితాపరివాహముల్
బంధురమై ఫలంబొసఁగఁ బాఠకమానసభూము లెల్లెడన్. ౨

ఉ॥ పూరుషపుంగవుల్ గవులు బుణ్యయశోవిభవాభిరాము ల
వ్వారల యాశుధారకుఁ బ్రపంచమునందున సాటిలేదు సం
చారముఁజేసి రెల్లెడఁ బ్రచారముఁజేసిరి భూమిపాల స
త్కారముఁబొందినార లధికారము బీరము మీఱఁ బేరిమిన్. ౩

ఉ॥ ఊహకు మించినట్టిది రయోద్ధతి మీకవనంబునందు సం
దేహము లేదు దాని కడె దీటనవచ్చుఁ గవీంద్రులార! మీ
సాహస మేరికిం గలదె? సర్వవిదగ్రణులందు నెందు వా
ర్వాహులభంగిఁ బద్దెము లవారణ నెల్లెడఁ జల్లుచుండ్రిగో? ౪

చ॥ యతియఁట! పాసమంట! శమమా నివి యేలని? మాని వీలుగా
గతి యొకఁ డున్నఁ జాలునని కైతలు గట్టఁగఁ బూను కాకవి
పరితతిని; గొప్పరంపుకవి వారిదవాగ్ఝరిముంచి తేల్చి స
ద్గతి మతి ప్రాసముఁ యతియుఁ గల్గఁగ జేయు నటంచు నెంచెదన్.

చ॥ 'అభినయమట్లు లాశుకవితార్కటి యప్పటి కప్డు మోదముఁ
సభికుల కిచ్చు' నం చిలఁ బ్రశస్తికి నెక్కఁగఁ జాటినార లీ

యుభయులు గొప్పరంపుకవు లుద్ధతు లౌచు నపూర్వవైఖరిన్
బ్రిభువుల మోల్చి మిక్కిలి పరిభవంబని రాంధ్రిజగంబు నెల్లెడన్. ౬

చ॥ 'అడిదమువారి ధార' యను ఖ్యాతి జగంబున విస్తరిల్లె ము
'గడియకు నూరుపద్దెములు గంటము లేక రచింతు' రన్న య
న్నుడి నిజ మంచుఁ గొప్పరఘునుల్ వినిపించిరి నూర్ల పద్యముల్
కసుఁబొగడంగరాదె గుణగౌరవముం గల యద్వితీయులన్? ౭

తే॥ ఉఱుము సెలయేఱుఁ గలసిన యొప్పుఁ జూపు;
శ్రుతియు సన్నాయి మేళమూగతి సెలంగు
శుకపికంబులు జతఁగూయు చొప్పు దోఁచుఁ
గొప్పరపువారి కవనంబు గొప్పధార. ౮

చ॥ కవనమె జీవనంబుగ నఖండసుధామధుకోక్తిధారలన్
భువనము నింపి సద్ధృదయముల్ వికసింపఁగఁ జేయు దీక్షకున్
సవనము లెన్నియైన నిలఁ జాలునె? శ్రీలగునట్టివారి సం
స్తవనము సేయునట్టి విబుధప్రికరంబున కెల్ల కాలమున్. ౯

ఉ॥ కాలము చిత్రివై ఖరినిఁ గాలుచునున్నది నేఁడు? వేదశా
స్త్రాలకు భూసురాళికి ధరాస్థలి మేలు లభించు వీలు సం
ఘాల సభాంతరాళములఁ గానఁగ రాదొకయింతయేని వా
చాలురు క్షుద్రసిద్ధులకు సర్వబలంబును నిర్వహించుటన్. ౧౦

ఉ॥ లేరనరాదు కార్య మవలీలగఁ జేయఁగఁజాలు వారలున్
లేరనరాదు దాన మవలీలగఁ జేయఁగఁజాలువారలున్
లేరనరాదు విద్యలఁ జలింపని నిష్ఠల నేర్చువార లీ
ధారుణిఁ బారమార్థికులఁ దన్పెడు ధీరులు గానరారుగా. ౧౧

ఉ॥ చిల్లులుఁ గల్గుఁబో! కవుల చేతుల భూతలనాథు లిచ్చు నా
చిల్లరరూక లప్పుడ నశించును వారికి! నిత్యమంగళం
బెల్లపు డిచ్చువాఁడు పరమేశ్వరుఁ డొక్కఁడె! వానిమాని యీ
కల్ల జగంబు నెప్డు కవికాండము నమ్మగలేదు నెమ్మదిన్. ౧౨

చ॥ కనకముఁ జిత్రలేఖనము, గానము, శిల్పము, వాగ్విలాసముఁ
భువనవిమోహనంబు లయి పొల్చుట నిక్కమె కాని వాని వా
స్తవమగుసిద్ధి తత్త్వపరతం గనుఁటే! మును సన్మునీశ్వరుల్
పవిమలతత్త్వ మేకడలఁ బాడిరి! వ్రాసిరి! తూళ్ళ రంగులన్. ౧౩

ఉ॥ ఆయువుగల్గునంతవఱ కందఱుఁ దిందురు; కట్టుకొందు; రా
యాయువు దీఱినంత క్షణమైన మనంగలవారమే? యశ:
కాయము నిత్య మీయసునికాయముఁ, గాయ మపాయవంతమున్
దేయము ధ్యేయముఁ, సుకవిధీరులు దెల్పుఁడు! సారవాక్కులన్.

ఉ॥ జీవన మెట్టులో సలుపు చింతల వంతలఁ జిక్కి, యెంతయుఁ
భావము భ్రష్టమై చనఁ, బ్రభావముఁ గోల్పడు; నేటివారికిఁ
దేవుఁడునుఁ, గుటుంబమును, మదిం గనరా రిక సట్టివారికిఁ
జీవముఁ బోసి, నిల్పఁ గవిసింహులధర్మము గుర్తెఱుంగుఁడీ. ౧౫

ఉ॥ కర్మము చాలమిఁ, భరతఖండమునందుఁ గ్రమక్రమంబుగా
ధర్మము తగ్గుచుండె, వివిధంబులు మోహములందుఁ జిక్కుటఁ
శర్మముఁ గోలుపోయిరి ప్రజల్; సుకవీశ్వరవాక్కదొక్కఁడే
నర్మము రక్ష సేయ బుధవర్గము మానసము ప్రాణ మిత్తఱిఁ. ౧౬

ఉ॥ మూమిడి నీడఁ గోరి, మతిమంతుఁడు పెంచునె? పండ్లకై గదా!
ధీమహితుండు పెంచు; గురుదేవులు, దేవులు, గల్లు సత్తపో
భూమిని బుట్టినందులకుఁ బొందఁగఁ దగ్గ ఫలంబునొంద; కే
మేమియుఁ గాని చాయలకు నిట్టటుధావన సేయఁ జెల్లునే? ౧౭

శా॥ లోకానుగ్రహకాంక్ష చేతఁ గవులుఁ లోకంబులో సంచరిం
త్రే కానీ! తమకై చరింతు రని బుద్ధిం దల్పగానౌనె? యు
ద్రేకం బాత్మ జనించినప్పుడు మహోదీరత్వముం బూని; సు
శ్లోకంబౌ నుపదేశ సంతతిని బూరింతుర్గదా దిక్కులన్. ౧౮

శా॥ నాకుం జూడఁగ సత్కవీశ్వరులె యీనాఁడెన్ని యో సత్కృతుల్
చేకోఁదగ్గ మనీషులంచు మదిఁదోఁచెన్ వారలే ధీరులై
శ్రీకై వల్యము వాఙ్మయంబునన నిర్మింపంగ శక్తుల్ గదా!
చీకాకౌను జగంబు సత్కవు లుపేక్షింపంగ నానాఁటికిఁ, ౧౯

క॥ శాస్త్రములు నేర్చుఘనులకు
వస్త్రము, నన్నంబు వెతకవలసెఁగదా! యీ
భస్త్రిక్ వాయువు నిల్పఁగ
నిస్త్రైగుణ్యుల భరించు నిపుణుండేఁడీ? ౨౦

క॥ దేశముఁ, గాలముఁ, బాత్రము
వీసముఁ గనిపెట్టు సద్వివేకం బకటా!
లేశముఁ గానఁగరాదు నృ
థా! శ్రమ మగు సత్కవులకు ధరణిం దిరుఁగన్. ౨౧

ఉ॥ కావ్యము వాణికిఁ ముఖము, కన్నులు తత్త్వమటంచుఁబల్కి మం
తవ్యముఁ దత్త్వవేత్తలు మనంబున కెక్కఁగ బోధఁజేయఁ జి
త్తవ్యధఁజేయు పొత్తములు తత్త్వవిహీనము లెన్ని యేని శ్రో
తవ్యములంచుఁ బంతురు వృథాగద! యచ్చున? మూఁకమెచ్చఁగాఁ.

చ॥ చదివిననబ్బఁబోదు; పలుశాస్త్రములం గసు నభ్యసించినన్
గుదురదు పూర్వపుణ్యమునకుఁ దగు లక్ష్యము వీరలిర్వురుఁ
మదిఁగలియఁ శరీరములుమాత్రము వేరుగఁ గానుపింతురే! సం
పదసుమి! యిట్టి మైత్రితలఁపఁ భువిఁదమ్మునఁ కన్న కేనియుఁ. ౨౩

ఉ॥ సూరులు కొప్పరంపు కవిసోదరు లాదరమొప్పఁగా సభా
స్థారుల మానసంబుల ముదంబు జనింపఁగఁజేసి; గొప్ప స
త్కారముఁగాంచి యాంధ్రజనతావినుతుల్ గడియించి; మించియు
న్నారలు చెన్నపట్టణమునఁ సమమౌనటు నాడునేఁడునుఁ. ౨౪

ఉ॥ పెద్దల పీఠమీయది కవిప్రవరుల్ ధరఁ గొప్పరాఖ్య మీ
రిద్దఱు సోదరుల్ ప్రణుతికెక్కితి రిక్కడ మాకుఁదగ్గ వీ
పద్దెములిచ్చి మెచ్చి మిముఁ బ్రస్తుతిసేయుట సుప్రసన్నులై
కొద్దిగ నెంచ కిద్ది గయికొండు మనంబున నిండుప్రీతితోఁ. ౨౫

శా॥ మాకుందోఁచెను మీకు నాశుకవిసామ్రాడాఖ్యఁ గల్పింప; సు
శ్లోకుల్! కొప్పరపుంగవుల్! వినుఁడు! మీచొప్పారయఁ దీనికిఁ
మీకంకెఁ దగువారులేరు ప్రభువుల్ నెమ్మిఁ బ్రజల్ మెచ్చఁగా
లోకంబందునఁ దొంటికంకె విలసిల్లుంగాత! మీ కైతముల్. ౨౬

ఆమంచర్ల కృష్ణారావుగారు

తి. శ్రీ. తిరు. మ. పీఠము సందర్శింప వచ్చినపుడు కవయిత్రి చెప్పిన

22. ప ద్య ర త్న ము లు

(7—5—1939)

శా॥ ఆమంచర్ల కులాబ్ధి చంద్రిమ తిరులింగాఖ్యక మహావిద్యకుఁ
భూమిఁ స్థైర్యము కూర్చు పీఠమిది మీబోంట్లందు మేలెంచ నెం
దేమేమున్నవి విద్యలున్ గళలు నెందెవ్వార లత్యుత్తముల్
బ్రేమఁ వారికి వారి సంతతికిఁ గీర్తిం బెంపుఁ గల్పింపుచున్. ౧

చ॥ స్థిరతరకీర్తి సింహపురి సింహమ శ్రీయుత కృష్ణరాయ! ముఁ
వరసభలఁ బ్రజల్ శుభమునఁ వెలయంగ నొనర్చి తెన్నో నేఁ
డరయుఁ గలిప్రభావమున నంతకు నంతకు నంత మొందు నీ
వరకళ లిద్ధరఁ నిలుచు పద్ధతి చూచుమ నేఁడు శ్రద్ధతోఁ. ౨

ఉ॥ మంచియుఁ జెడ్డయుఁ గనక మందికొలంది చరించి కొంపలన్
ముంచుచు సంప్రదాయముల నూతన శాస్త్రము దేశమెల్లెడన్
నించుచుఁ గీర్తిఁగాంచెదరు నిక్కము గాంచఁగలట్టి ధీరులే
కొంచెమె కృష్ణరాయ! యెటుకూడును మేలు స్వదేశ విద్యకున్. ౩

ఉ॥ పట్టఁగఁ జాలరెవ్వరుఁ బ్రవాహముసం బడిపోవు వానినిఁ
బట్టదు పెద్దవారికిఁ బ్రభావము చాలదు కోరువారి కిం
కెట్టులొ వి త్తనాలయిన నీ భరతావని నిల్పులేరిఁకఁ
దిట్టలొ కృష్ణరాయ మదినిఁ దలఁపోయుము కార్యసిద్ధికిఁ. ౪

శా॥ నెల్లూర్మండల మెల్లఁ బీఠమున మన్నింపంబడెఁ నేఁడు మా
యుల్లంబందున నెల్ల పూజ్యులను నెల్లూర్వారి ధ్యానించియే
యుల్లాసంబున నీకు స్వాగతము నోహో! కూర్తు మాంధ్రావనిఁ
జల్లుండెల్లెడ వి త్తనంబులను శాస్త్రంబుల్ కళల్ పండఁగఁ. ౫

23. శ్రీ అబ్బరాజు హనుమంతరాయ శర్మగారి సన్మానసందర్భమున నధ్యక్షత వహించినప్పుడు (11—4—40)

క॥ వరవిజయవాడ హనుమం
త రాయ కవిశేఖరునకు నల్వారిలోఁ బె
ద్దతికమ్మ నిచ్చి మెచ్చుట
సరసులకున్ సజ్జనులకు సంతోషమగున్. ౧

క॥ దీక్షితశిష్యుఁడు దీక్షితుఁ
డక్షరకుశలుండు పాకయాజి కవినుతుం
డక్షీణపద్యరచనా
దక్షుం డీ సుజను బుధులదరిఁ బొగడఁదగున్. ౨

క॥ కవిలక్షణంబు లివి కా
కవిలక్షణము లని తెలియఁగల విబుధులకే
సువిదితము కవులభేదము
భువి నితరులు పక్షపాతమునఁ దెలియుదురే. ౩

క॥ నవరసములు కవినోట
బ్రవిమలమోదం బొసంగు రసికుల కెల్లన్
భువి ఖేదమోదదము లవి
అవురా! కవిసృష్టి బ్రహ్మకైనఁ దెలియునే? ౪

గీ॥ చదివి చదివి యగును సర్వజ్ఞుఁ డొక్కండు
చదువకయె యొసఁగు సకల మొకఁడు
చదువు జపములేక వదనంబుఁ దెఱచెడు
కవులు కవులె దాన గవులు గవులె. ౫

గీ॥ కవులు శపియింప దీవింపఁ గలిగినారు
కవులు శాసింప శిక్షింపఁగలిగినారు
కవులు వర్ణింప రంజింపఁ గలిగినారు
ధీరకవివరుల్ తారకుల్ గారె ప్రజకు. ౬

గీ॥ పుణ్యమును పురుషార్థంబుఁ బొందకుండ
పణ్యమా పరభావపరిపంచ మెల్ల
బంధమున నల్ల నయ్యది ప్రతిభ యగునె?
ప్రతిభకలవారి నియతికిఁ బ్రతిభయెగాన. ౭

గీ॥ పొలము పాటలు రుచియించుఁ బొలములోనఁ
బడవపాటలు రుచియించుఁ బడవలోన
దంపుపాటలు రుచియించు దంపుసాగ
సభ్యములుగాక పోయిన సరసములవి. ౮

గీ॥ బీళ్ళపచ్చిక కంటికిఁ బ్రియముఁగూర్చు
గడ్డిమోపులు సభలలో గారవింతెరి
కుసుమముల తావు లింపగు కొమ్మలందు
సభల సభ్యులమెడలలో శౌరితలను. ౯

గీ॥ 'గౌతమవ్యాసశేషులగణన యేమి?
సరససాహిత్యసిద్ధుల సరస' ననియె
మున్ను బండితరాయఁ డన్నన్న నేటి
"కేమి చదువక వచ్చు సాహిత్య"మంచు. ౧౦

గీ॥ యశము నర్థంబు నిడు వ్యవహార మెఱుక
పఱచు నశుభము లన్నింటి భంగపరచు
అప్పుడే కూర్చు నానంద మన్ని తెలుపు
మనసుఁ గరగించి కావ్యంబు మగువఁబోలి. ౧౧

గీ॥ తీపి చేపుటయేగాని తెలుపరాదు
కావ్యమందురు కొందఱు నవ్యకవులు
గుబులు పుట్టించి యురికించు గురియలేక
పాడు గీతాలు తాలేరి వేడుక కగు. ౧౨

గీ॥ తీపిమాటన బుద్ధులు దెలుపఁదగును
తీపితో భక్తి నేర్పనె దేవునందు

తీపితోఁ బతిభక్తినిఁ దెలుపనౌను
తెంపులకు నేల గీతాల సొంపు లకట! ౧౩

గీ॥ కట్టలో నది పొంగుచు గాక యొకటఁ
దటినిదై పాఱు సతతంబుఁ దరులపడుమ
వానవెల్లువ లెల్లెడ వఱదఁ బొటి
ముంచు నన్నింటి నేరికి మోదమొసఁగు? ౧౪

---

24. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠమున రాజగోపాలాచారిగారి యధ్యక్షతక్రింద జరిగిన సభలో

(20—6—40)

చ॥ ఎవరిది వారి కింపగుచు నీ యిల వేయివిధాలు వెట్టి వా
స్తవమగు వేదశాస్త్రములు సత్కళలున్ రసవత్ప్రబంధముల్
సవనము లాశ్రమంబులును సద్గురుబోధము సాధుసేవలుఁ
నవవిధభక్తులుఁ గడుఘనంబులు మా కొరుసుద్దు లేటికిఁ. ౧

చ॥ తిరుపతి వేంకటేశ్వరుఁడె దేశికసూక్తి త్రిలింగపీఠముఁ
బరమపవిత్రధర్మములఁ బాలనచేయఁ బ్రతిష్ఠచేసెనో
వరమతులార! యివ్విజయవాటిక నేటికి రాజధానియై
స్థిరముగ నొప్పు దానికిఁ బ్రసిద్ధియు సిద్ధియు సిద్ధమేగదా. ౨

మ॥ కులధర్మంబులు నిర్వహించుటయు జంకున్ మాని శ్రీసద్గురూ
క్తులఁ బాలించుట వేదవాక్కులన యుక్తుల్ మాని కేల్మోడ్చు టు
జ్వలమౌ బ్రహ్మముపాస్య మంటయు సదాచారంబులౌ మాకు ని
క్కలిలో వేంకటనాయకుం డొకఁడె నిక్కంబైన దిక్కారయన్. 3

మ॥ బ్రదుకంజాలక చావఁజాల కెటు లీ ప్రాణంబు లెడ్డేగునో
యదియుంగానక మానఁజాల కెది చేయంజాల కెందేని మం
చిదియే గానక దేవులాడుఁగద యీ జీవుం డహంకారముఁ
మదిఁ బూనుఁ మమకారమూను బుధులఁ మన్నింపఁ డెన్నండునుఁ.

ఉ॥ వేదముఁ గాదనుఁ బుధుల వెట్టులనుఁ గురుదేవనిందకుఁ
మోదము గాంచుఁ బెద్దల ఘనుండయి దిద్దును దోస మెంచు వ్యా
సాదుల నార్యధర్మ మపహాస్య మొనర్చెను నేఁ డొకండు దు
ర్వాదము నా స్తికత్వ మపవాదము తోడుగ నెంతో వేడుకఁ. ౫

శా॥ మింటం బొరిన నీట దూరినను భూమిఁ గెల్చి తా నేలినఁ
గెంటంజాలునె కాలునిఁ హరి నెదఁ గీర్తించి సంసారపుఁ
దంటాలన్ గడవంగ నేర్చునతఁడే ధన్యుం డదేనాటికిఁ
ఘంటానాదము లోలె వేద మది మోగ్రఁ జంక నింకేటికిఁ. ౬

ఉ॥ పీనుఁగుపెంటలౌచుఁ బృథివీతల మెంతయుఁ గంపుకొట్టినఁ
గానరు మానవుల్ శుభముగా మనుమార్గ మహింకరించుటన్
మానరు దుష్టమార్గములు మాధవపాదసరోజపూజపై
మానస మూన రీ దురభిమానులు మూఢు లెఱుంగ నేర్తురే? ౭

మ॥ మనకుఁ లేదని వారి కున్నదనుచుఁ మావార లగ్గింతు రా
ఘనతఁ జూడమె నేఁడు మాడుఁగద లోకం బంత సంగ్రామభూ
మిని గ్రామంబుల నాండ్రిబిడ్డలను బల్మిం జంపుటే యోగ్యమా
పనిగాఁ దోఁచెడు ధర్మమోక్షములఁ దల్పఁ నచ్చునే యచ్చటఁ.

ఉ॥ ఆసురసంపదల్ పరిబల నా సురసంపద లెల్లఁ గల్లఁగాఁ
జేసిరి చేయుచుండి రిఁకఁ జిల్లరయోజన లెన్నో చేయుచుఁ
భూసురులే; కలిపరిభవముల్ వికృతుల్ చెలరేఁగ విత్తనాల్
చేసినఁజాలు సత్కళలఁ, జిక్కినఁ దక్కిన వేదశాస్త్రముల్. ౯

మ॥ పెరుమాళ్ళన్నను బెద్దలన్నఁ బరమప్రీతిఁ దదీయార్చనల్
జరుపంగావలె వేదశాస్త్రముల విశ్వాసంబుతో భక్తితో
సరహస్యంబుగ నేర్వఁగావలెను సంసారంబుబో సార మా
హరినామం బని నమ్మఁగావలెను దేహప్రీతిఁ బోనాడుచుఁ. ౧౦

---

25. వావిళ్ల త్రిలింగరజతోత్సవసంచికకు

(6—2—41)

శా॥ భాషోద్ధారక ధర్మదీక్ష యది శ్రీవాగ్దేవి మీ కిచ్చి సం
తోషంబొందుఁ ద్రిలింగదేశమున కాపుల్ మీరె! గ్రంథాకృతిఁ
భూషల్ ధీసులచేతులం దమరు మీ పుణ్యంబునంగాదె? యో
భాషోద్ధారక వేంకటేశ్వర సుధీవంశాబ్ధి చంద్రాకృతీ! ౧

శా॥ రామస్వామి భవద్గురుండు తొలి గీర్వాణంబునం దాంధ్రమం
దామూలాగ్రము గ్రంథసంతతిని దా నచ్చొత్తి మేల్చేసె నీ
వా మార్గంబునఁ దండ్రి మించితి! బుధపారంభములో నిల్పఁగాఁ
బ్రేమంజేసెద వెంతొ సాయ మది కీర్తింపందగున్ సర్వథా. ౨

ఉ॥ ఆస్తికులైన వారల సమాదరణంబునఁ బ్రోత్సహించుచున్
నాస్తికదుష్ప్రచారము సణంతువు భారతధర్మబోధనన్
స్వస్తి యొనర్తు వాంధ్రులకు వారము వారము నీ "త్రిలింగలో"
వాస్తవతత్త్వబోధసుల వార్తను వర్తన సుగ్గడింపుమా. 3

ఉ॥ చిల్లర పొత్తములో సరకుసేయక పండితసత్కవీంద్రసం
ఫుల్లముఖారవిందములఁ బుట్టిన పుస్తకరాజి లోకమం
దెల్లెడ నింతు నీకు సరియే పృథివీశులు వేంకటేశ! వా
విళ్ళ గృహప్రదీపమ! కవిప్రవరుల్ నిను నెంతు రెంతయున్. ౪

ఉ॥ సామ్యుఁడ వౌదు వాంధ్రకవిచంద్రుల కీవు సఖుండ వెందునన్
సామ్యములేని శీలము సనాతనధర్మహితైకభావ మ
గ్రామ్యము నీ ప్రచార ముపకారము నైజము నీకు ధాత్రిలో
రమ్యము నీ చరిత్ర బుధరాజి నుతింపఁగఁ బెంపుఁ గాంచుమా! ౫

———

26. వావిళ్ళ త్రిలింగ రజతోత్సవము

(14—8—1941)

మ॥ ఒకనూఱేండ్లు త్రిలింగదేశమున కెంతో చేయు వావిళ్ళవా
రికి సత్కారముసేయఁ బెద్ద లిటు సంప్రీతిన్ సభన్ గూడినా
రుకదా! "కెల్కారు" నాయకత్వమున ధీరుల్ ధీరు మన్నింప లె
క్క కువచ్చున్ గుణగౌరవం బిచట నిక్కంబయ్యె నీనాఁ డహో. ౧

శా॥ ఏరాజన్యులు పోషిదిచేసి రని వీ రీకృత్యముల్ సేయు చు
న్నా రవ్వారికి గ్రంథరాజములపైన్ జూపులే దట్టిచో
నౌరా! వావిళవేంకటేశ్వరుఁడు ధైర్యం బూని సద్గ్రంథముల్
ధారాళంబుగ నచ్చుగూర్చుఁ దన సద్వంశస్వధర్మంబుగ్. ౨

ఉ॥ అట్టలఁ గాగితాలఁ గల యందము డెందము విందుఁగూర్పలో
నెట్టులనుండు నద్ది కవియే యెఱుఁగం డదె మేలటందు రె
ప్పట్టుల నొండ్లొకళ్ళకయి పాడుదు రెంతయు మెచ్చుకొంచుఁ జ
ప్పట్టులగొట్ట సభ్యులు ప్రభావకవిత్వమహత్త్వ మల్పమే. 3

క॥ సీమం బించుక లేని సి
సీమాలకుపోను * మానినీదూషణకున్
గ్రామీణవాక్కులకు సం
గ్రామాలకు నకట పత్రికలు పుట్టెనోకో! ౪

గీ॥ కొండచిలువగాక కోడెతాచునుగాక
యాదిశేషునటు సహస్రముఖము
లలర మీ త్రిలింగ యాంధ్రరంగమునందు
నాడుకొనును ధర్మ మన్నిగతుల. ౫

---

*విడియాకుల చట్టములు మొదలగునవి మానము గల మానినులకు దూషణము. అట్టిచో బత్రికలు నిలుపుదు రనుట.

27. "దివ్యవాణి" ప్రకాశము

(19—2—41)

క॥ సవ్యంబై కవివరసం
స్తవ్యంబై ధర్మకర్మతత్పరంబై
శాస్త్రవ్యంబై బుధజనులకు
భవ్యంబౌ "దివ్యవాణి"పలుకుల్ దెసలన్. ౧

క॥ భువి జీవకోటి కిక్కలిం
గవులే తారకులు వట్టికళనళ మేలా
కవి దివ్యవాణి పలుకన్
జవులూర శుభంబు కలుగు సమయము వచ్చెన్. ౨

క॥ దివ్యంబు వేదవాక్కగు
దివ్యము ఋషివాక్కు మఱియు దేశికసూక్తుల్
దివ్యములు శాస్త్రవాక్కుల్
దివ్యంబులు "దివ్యవాణి" తెలుపున్ వానిన్. ౩

క॥ సవ్యం బపసవ్యంబున్
భవ్యంబు నభవ్య మెఱుఁగఁ బలుకుఁగద ! కా
ర్తవ్యంబు మఱచువేళన్
నవ్యంబగు "దివ్యవాణి" నాలుగు దెసలన్. ౪

గీ॥ "దివ్యవాణి" పలుకు దెసలెల్ల వినఁబడె
దేశదేవభక్తి దేశికోక్తి
వేదశాస్త్రరక్తి విద్యలనాసక్తి
నాంధ్రదేశమందు నమరఁజేయు. ౫

28. విజయనగరము

వేదవిజ్ఞానవర్ధనీ పరిషత్తున స్వాగత సందర్భమున

(15—6—41)

శా॥ తాతావంశకళాపరిపూర్ణుఁ డురుశబ్దబ్రహ్మ తత్త్వార్థవి
ద్యాతంత్రజ్ఞత నాగభూషణు త్రిలింగాభిఖ్యతారాయణ్ణై
ఖ్యాతుండయ్యె గురుప్రసాదమున లోకంబందు నాతండు సం
ప్రీతిక్ బిల్వఁగ జూడఁగంటి మిముఁ గీర్తిం గంటి మీ సత్కృపన్.

శా॥ భీమాచార్యుఁడు సంగమేశ్వరుఁడు తృప్తిక్ గాశి కృష్ణుండు నెం
తో మైత్రిక్ నడపింతురేని యెడఁ దన్నిన్ "మూలరామప్రియా"
ఖ్యామర్యాదను జీరె సద్గురుఁడు నా కాన్యూర్తి కృష్ణుండె ముం
దా మా యింటికి వచ్చి పిల్చె ననుఁ వాత్సల్యంబు దీపింపఁగన్. ౨

శా॥ ఎంతేఁ బండిన గుట్టమై తయినఁగాదే యేనుఁ గీపట్టణం
బెంతేఁ దగ్గియు రాజచిహ్నములతో నీ నాటికిన్ మించు శ్రీ
మంతుల్ స్థాపకు లెల్ల విద్యలకు మీ మధ్యంబునందున్న వా
రంతర్వాణి లహో! విజేనగరమాహాత్మ్యంబు సామాన్యమే. 3

ఉ॥ మున్ను దిగిలింగపీఠమునఁ బూజల నందిన పండితేందుగిలన్
గన్నులఁ గాంచి సంతసముఁ గాంచితి నేఁ డిట జ్ఞానబీజముల్
గొన్నిటినైన నిల్వ ననుకూలత గూర్పుఁ డటంచు సద్గురుం
డన్నది ముఖ్యధర్మము దయన్ బుధు లయ్యది నిర్వహింపుఁడీ. ౪

చ॥ బ్రతుకఁగలేక యెవ్విధినో ప్రాణము దీసికొనంగఁ బూనుట
న్నది యిపు డాంగ్లవిద్యలఁ గనంబడఁ దొల్లిటి సంస్కృతంబునున్
జదివినవారు శాంతముగ సత్త్వముతో బ్రదుకంగనేర్చి సం
పద యని యుబ్బ రాపదల మాన్పఁడ రాంతరదృష్టిఁ బొల్చుచున్.

చ॥ సరసము సంస్కృతం బది పరిశిష్టము భారతవర్షమందు ని
ర్భరముగ నుండు పండితులపాలిటి కల్పక మద్ది తోర్పిసి సం
బరమున హింది నేర్చు మనవారలు బాలుఁ రాజ్యకాంక్షఁ దొం
దరపడుటంతె కాక యది ధర్మమ? తత్త్వమ? యాంధ్రజాతికిన్. ౬

ఉ॥ ఆయువు నెట్టో నెట్ట ఘనమా! పశుపక్షి సరీసృపంబులుఁ
బాయవు నైజధర్మము శుభప్రదవైదికధర్మపద్ధతిన్
దోయియుఁ గాయచింతనముతోఁ బరమార్థము నీడవీడు ట
న్యాయము సాధులార! కనరా! వినరా! పరరాజ్యవృత్తములు. ౭

ఉ॥ ఓపిక లేనివారిఁ దమ కోపినయట్టులఁ జేయనిచ్చియే
చూపిరి ధర్మసూత్రములు స్థూలము సూక్ష్మము రెండుత్రోవలుఁ
బాపురె! నేఁడు తోఁపు మనవారలు శూరులు ధర్మరూపముఁ
మాపఁగ దీక్షఁబూని రణమాతృము జంకక పెద్దవారికిఁ. ౮

ఉ॥ దేశము బాస వేసము విధించెను నన్నయ మున్న నేటికే
బాసను వేస మూనెదఁగా నిల్కఁ వశంబొకో! వీలువెంబడిఁ
వేసము వేసినన్ మది "నివృత్తిసి" మానని ధీరచిత్తు ల
గ్గేసను లాత్మబంధులు ధరిత్రి భరింతురి స్వధర్మ మిక్కలిన్. ౯

ఉ॥ నైదికవేష మూనియును శాలుర కన్యము నేర్పి యర్థసం
పాదనసేయువారిఁ గని భాగ్యము పండె నటంచుఁ బొంగి యీ
మాదిరి చేసిపెట్టిరి సుమా మన ధర్మము పోయెఁ బోయె నఁ
వాదము నేయువారె పరితివాములు సవ్వఁగ నేమనం దగున్. ౧౦

మ॥ పరదృష్టిఁ స్వమతమ్మునుఁ గనుట సంభావ్యమ్ము గా దందునఁ
బరమార్థంబును గాస కెట్టెటులొ దుర్వ్యాఖ్యానముల్ సేయు లే
కరులం గాంచి విముగ్ధులో జనులు చుల్కఁజూతు రాత్మీయులో
గురులఁ శిష్యుల మానసంబులకు సంక్షోభంబుఁ గల్పించుచుఁ. ౧౧

ఉ॥ మాటలె వేదశాస్త్రముల మార్గము పెంప భరింప వట్టి కా
మాటము లెన్నిగల్గవు కుమార్గములందుఁ? బ్రిమాణబుద్ధి నా
నాటికిఁ దగ్గ నొక్కఁడు గనంబడఁ డొక్కెఁ డధీరుఁ డక్కటా
యేటికి నేటికయ్యె నెదురీదుట పిన్నలు పెద్ద లాటచేఁ. ౧౨

---

29. శ్రీ వావిలికొలను సుబ్బారావుగారి నిర్యాణము

ఉ॥ ధీరుఁడు; సత్కవిత్వగురుదీక్షితుఁ; డారయ గోలుకొండ వ్యా
పారి కులావతంసుఁడు; పరిబంధకృపగ్రణి; శిష్టసమ్మతా
చారుఁడు; భక్తిశీలుఁడు; పరిచార విచార పరాత్మధర్మ వి
స్తారుఁడు; వాసుదాసుఁడు; పరిశస్తయశస్తనుఁడయ్యె నయ్యయో.

చ॥ పరమహితుండు, బాంధవుఁడు, భక్తవరుండు, మహానుభావుఁడున్
హరిభజనైక తత్పరుఁడు, నాంధ్రిమహాకవిశేఖరుండు, స
ద్గురుఁడు కళాధురంధరులకుం; బ్రతి యేరిక సుబ్బరాయధీ
వరునకు నాతఁ డాదికవి వార్తకుఁ జాలిన మూర్తియౌఁగదా. ౭

చ॥ తలఁపును వాక్ప్రవర్తనము తథ్యమొకంపుగ వాసుదాసుఁ డా
ర్యులు పొగడంగ నియ్యెల మహోజ్వలుఁడై బుషివర్తనుండనై
వెలిఁగె నటుండఁగావలదె విద్యలనేరిచి నేర్పు భూజనం
బుల కొక లక్ష్యమట్లు లదివో కవినవ్యుల కిచ్చు గణ్యతన్. ౩

ఉ॥ మున్మరమైన తాపమున ముంచుచుఁ దేల్చు భవమ్ముతోన నో
యమ్మ పనే మిఁకన్ మనమునందు హరిన్ భజియింపుమమ్మ వెం
గమ్మనుబోలె యోగినివి గమ్మ లిఖింపఁగదమ్మ భక్తికా
వ్యమ్ములనాంధ్రిమందుఁ గనకమ్మ యటంచనె మున్ననాఁడు బా
ల్యమ్మున వాసుదాసుఁడు మహాత్ముఁడు వాని నుతింపఁ జెల్లదే. ౪

చ॥ సముఁడయి వాసనాత్రయ విసర్జనముం బొసరించి మించి యు
త్తముఁడయి చిప్పఁజేతఁగొని ధర్మము నాశ్రిమయోగ్యమున్ వహిం
చి ముదముతోఁ బ్రచారమును జేసి సమస్తము ధారపోసి ని
త్యమగుపదంబు వాసుకవితల్లజుఁ డొందెఁ దరించె సంసృతిన్. ౫

30. రవీంద్రు నస్తమయము
[7—8—41]

ఆంధ్రిమహాసభ త్రీశాఖ సభలో జెప్పినవి

గీ॥ 'అలరవీంద్రుండు గనలేనియది కవీంద్రుఁ
డెఱుఁగఁజాలెను' నంచు దేవేంద్రసుతుఁడు
భూసురేంద్రుండు, సత్కళాభాసురుండు
ఘనరవీంద్రకవీంద్రుండు గనని దేది? ౧

గీ॥ ఎలుఁగు మిన్నంటఁ బలుకు సురేంద్రనాథు
నెలమిఁ బొడంగ వినిరి రవీంద్రనాథు
నంగదేశీయు లవ్వారిభాగ్య మేము
విశ్వభారతి విఖ్యాతి వెలసినాఁగు. ౨

గీ॥ భరతభారతి మానసాబ్జ మకరంద
పాన పరసతుల్లెయుండ భారతీయు
లెల్లకడలందుఁ జల్లె రవీంద్రగంధ
వాహుఁ డద్దానఁగల సౌరభంబునెల్ల. ౩

గీ॥ రవి రవినిఁ జేరె ముక్కోడై రాహుబాధ
లేనివాఁ డీ రవీంద్రుండు వీని కస్త
మయము లేదెందుఁ బ్రాక్పశ్చిమముల సమత
వేయికరముల సతతము వెలయుచుండు. ౪

గీ॥ కోకిలంబొకో! యితఁడు వాల్మీకి యగునొ
యెలుఁగు మధురంబు నాకృతి ఋషినిబోలు
సరససంగీతసాహిత్యసామరస్య
మితనియం దుంట వాణి రవీంద్రుఁడేమొ. ౫

చ॥ పలుకకయున్న నా మొగమె పర్వముఁజూడఁగ, మాటలాడినన్
బలుకువెలంది పల్కినటు భావము రంజిలుఁ, బొటపాడినన్
దలిరులుబుట్టు మోక్షపలకుఁ దాపసయోగ్యము నీ నికేతనం
బలవియె? నిన్ను నెన్నఁగ మహాకవిచంద్ర! రవీంద్ర! యేరికిన్. ౬

31. కావ్యపరమార్థము

(రాజా రంగయ్యప్పారావుగారి కళాశాలలో)

7—11—39

గీ॥ పలుకు వెలఁదికి మొగము కావ్యంబటందు
రమృతలోచనము లగు వేదాంత మంపు
ఋషులె యుత్తములైన కవీంద్రులండు
కవులె తారకులందు రిక్కలి నరులకు. ౧

గీ॥ ప్రభుని శాసనమటు వేదవాక్కులండు
మఱి పురాణము చెలికాని మాటలండు
సరసరీతుల గుణముల వరునిఁ దేల్చు
కాంత కెనవచ్చు నెందు సత్కావ్యమంపు. ౨

32. భ్రమరాంబా మల్లేశ్వరపుస్తక భాండాగార ప్రశంస

(బెజవాడ, 3-9-1940)

శా॥ భక్తి శ్రద్ధలు తగ్గె వేదములపైఁ బ్రామాణ్యముల్ తగ్గె నా
సక్తుల్ హెచ్చెఁ బరప్రబంధములపై శాస్త్రాలపై నెట్టులో
యుక్తుల్ పన్నుచు భుక్తిగూర్చికొనుటే యుద్యోగమా నొక్కటన్
భుక్తిన్ ముక్తిని గూర్చుపద్ధతులపై మోదంబెటుల్ గల్గునో!

ఉ॥ హంగగు గ్రంథరాజముల నన్నిటిఁ బొత్తులుగాఁగ బీరువా
లం గరముంచి దాని నొక లైబ్రరియందురుగాని దానిలో
నం గలదేదో తేల్పఁగల నైపుణిగల్గిన వారి సంగతిన్
సంగతులన్ని బోఁపడు నవ్యపురాతన రీతు లెంతయున్ ౩

మ॥ చదువంజాలిన వార లే కొలఁదియో సాహిత్యమున్ గల్గు వా
రు దయన్ దక్కినవారికిన్ దెలుప వారున్ విజ్ఞులై నిల్తు రా
పదలందున్ గడు ధైర్యమూని యదివో పాండిత్య మెట్టెట్టులో
చదువన్ వ్రాయనుగాము పత్రికల హాస్యగ్రంథరాజంబులన్. ౪

గీ॥ భావముల వెల్లడింపంగ భాషవుట్టె
దోషములులేక పల్కు వైదుష్యమంఁదు
నియమములు లేక పల్కుట నేర్పుకాదు
శుద్ధమగు వాక్కు మనుజు విశుద్ధుఁజేయు. ౪

గీ॥ జాతిరతనాలు వెలుఁగొందు సానదీరి
కదను నేర్చిన గుత్తాలు ఖ్యాతిఁగాంచు
చదువులను నేర్చి మనుజులు, సామునేర్చి
వీరులును, లోకమం దెంతో వెలయుచుండ్రు. ౫

గీ॥ మెఱుఁగులకునేమి కనుఁడయ్య మేల్మి యొరసి
చొక్కచూడక మేలైన సరకుఁగొనుఁదు
నీటు చూడక జనులలో నీతిఁ గనుఁడు
అట్టలకునేమి ? కనుఁదు లో సర్థగరిమ. ౬

---

33. దోమా వేంకటస్వామిగుప్తకుఁ గవిరత్న బిరుద మొసగు నపుడు

శా॥ ధీరుం డొక్కఁడు జాజిలిందెలిపి కీర్తిన్ గాంచినాఁ డత్తులా
ధారున్ మీరలెఱుంగరే యతనిపంథం బోయి యెంతెంత వ్యా
పారంబుల్ నడపించినన్ మది బరబ్రహ్మంబును న్నిల్పి సం
సారంబుం దరియింపవచ్చునని వైశ్యశ్రేష్ఠు లూహింపుఁడీ.

శా॥ కోమట్లందునఁ బేరుగాంచె నొకమాఘుఁ డందు రెన్నండొ? యీ
దోమా వేంకటసామిగుప్త కెన యెందుం గందుమే? సద్గురుల్
బ్రేమన్ జూడ వధానకౌశలముఁ బేర్మిం జూపి, పౌరాణికుం
డై మాన్యత్వము గాంచె నీతఁడగు వైశ్యశ్రేష్ఠుఁ డీనాఁటికిన్.

మ॥ కులధర్మంబును నిర్వహింపుఁడని మీకుంజెప్పఁగానేల ? యి
క్కలిలో వేదము, శాస్త్రముల్ గళల సాకల్యమ్ము మీరుగాకెవ్వ రే
గలరే ! పండితులన్ గవీశ్వరుల సత్కారమ్ము గావించి శ్రీ
లలనాలాలితులైన పుణ్యమును నిల్వంబెట్టుఁడీ శ్రేష్ఠులై.

34. వైద్యరాజ దంటు సుబ్బావధానిగారి పండితరాయ బిరుద ప్రశంస

(10—11—1940)

క॥ ఎటుచూచిన నటుపోవుచు
నిటునటు చూడకయె తెచ్చిరింతకు దేశం
బిటుపైన నెటుల సేమము
ఘటింపఁజేయుటయొ యనుట కలదె యొకనికిఁ. ౧

క॥ మెడలుపడ నడుఁగులెత్తుక
పడిపడి చూచితివికాదె పడమటిశ్రీ నీ
యెడిలోన నేమిపడెనో
కొడుకా యను భరతమాతకుయి వినఁబడదా. ౨

క॥ ముక్కులు మూసుక యుక్కిరి
బిక్కిరియై కనులఁ జెవులఁ బిడుగులు పడఁగా
బొక్కల దూరుట మేలే
ముక్కంటిం గెలుచ ముక్కుమూయఁ డొకండుఁ. ౩

క॥ సలుగురు పదుగురు వేవురు
తెలిసియొ తెలియకయొ పోస్రు తెఱఁగునఁ బోవఁ
సులు వేటికి నెమరీదం
గల ధీరతగల్గు నీశుకరుణ నొకనికిఁ. ౪

క॥ విద్యల విత్తముసేయక
విద్యల విత్తనముసేయు వెతచే సుఖముఁ
విద్యావంతులఁ గూర్చుచు
నుద్యోగము సేయు రెంత యొప్పుఁ గలిలోఁ. ౫

క॥ తనవారని, తానని, నె
మ్మనమునఁ దలఁపకయె మాయమర్మమెఱుఁగ కొ
క్కని లెక్కసేయకే దే
వునిగా దేశికుని గొల్చు బుద్ధి యలఁతియే. ౬

క॥ ఈశుండని, ధర్మంబని,
దేశంబని, శాస్త్రమంచు దేశికుఁడం చా
వేశంబున లేశంబే
యూశయు లేకుండ మెలఁగు టది యెవ్వనికైనన్. ౭

క॥ అవధానులు కవిధీరుం
డవు ఘనవైద్యుండు సాధు సంతోష్ణుఁడుఁ బ్ర
సవపండితరాయుండుఁ
భువి సకలులపాలికల్పభూజం బగుతన్. ౮

---

35. దేశోద్ధారక విశ్వదాత కా॥ నాగేశ్వరరాయుని

ఆ యు రా రో గ్య ప రి శ ం ప

20—2—37

శ శి క ళా ప ద్య మా ల

శా॥ కాశీనాథునివారు వైవులును భక్తశ్రేష్ఠులుఁ గారె ? నా
గేశా ! విశ్వపదంబు నీకు నిడె నెంతే బ్రీతి విశ్వేశ్వరుం;
డీశుండైతివి సర్వతంత్రములలో నీవిఁ భువిఁ నీవకా ?
దేశోద్ధారకుఁడంచు మించితివి కీర్తిఁ; నీకు దీర్ఘాయువౌ. ౧

చ॥ అలయక విశ్వదాత వయి; యస్వహముఁ సకలోపకారకం
బుల నొనరించుచుఁ; నిముసముఁ వృథగాఁ జననీవు; నీకునెం
జిలియును వేకియుఁ గలుగఁజేయఁగనౌనె విధాత ? యీ పతం
జలియును హాయి నీ కిడఁగఁ జల్పఁడె ప్రార్థన వేయిమోములన్? ౨

చ॥ తమ యవివేకముండెలిసి; తామె నిలింపులు నీకు హాయి వే
గమ సమకూర్చినా; రుపమగల్గునె యొండ్లకు నీకు ? నీదు చి
త్తము పలుకుల్ క్రియల్ శివపదంబుల కర్పణమాట; నీసమీ
పమునకు రాఁగ జంకు సమవర్తియుఁ గాలగశైకభూషణా ! ౩

మ॥ నమకమ్ముక్ జమకమ్ములఁ జెప్పుచు మహోన్మాసంబుతోఁ రుద్రునిక్
విమలంబైన స్వరమ్ముతోఁ ద్విజులు సంప్రీతిక్ భజింపంగ; నీ
దుమదిం బుట్టు మహాపరిమోద మని విందుఁ; శైవుఁడై పుట్టి; ధ
ర్మము నిక్కాలమునందు నెవ్వఁ డిటు నిర్వర్తించు? నాగేశ్వరా! ౪

ఉ॥ ఆపదలం దహీశ! మనమందున నెయ్యది నిల్పు నద్దియే
లోపలిస్థాయి యందుఁ కవులున్, నిను మెచ్చఁగఁ గాలకాలుఁడే
నీపయిఁ బ్రీతితోఁ నిలిచి నిల్పె నినున్ భువి సాధురక్షకై
శ్రీపుల భూపుల న్నుడువఁజెల్లునె సాటికి నీకు మాటికిక్. ౫

శా॥ మీమాత్రింబును ధర్మమార్గములఁ బ్రేమింపంగ లేనట్టి వా
రే మర్యాదల నొల్ల కెట్టితఱి నొక్కించేని శంకింప కా
గాముల్ చూడక సిద్ధపద్ధతులఁ బోకాకొనటుల్ చేయుచుం
ద్రేమందున్? మఱి వేఱు మందుగలదే యీ మందులక్ దిద్దఁగన్. ౬

మ॥ చదువుల్ సంధ్యలు పోయె, వేదములునున్ శాస్త్రమ్ములుఁ బోయె నా
పదలందున్ ముదిమిన్ స్వధర్మమున సద్భావంబుఁ బుట్టంగ వాఁ
డెదియుఁ జేయఁగలేక చింతిలుఁ గదా యెం తేని స్వాంతమ్మునం
దదియున్ స్వానుభవైకగోచరము గాదా నేఁడు? నాగేశ్వరా! ౭

మ॥ కులమున్ గోత్రిము శౌచమున్ దయయుఁ దక్కుంగల్గు సద్ధర్మముల్
గలుగన్ భారతజాతికిన్ గలుగు నిక్కంబైన జీవం బహో!
విలయంబున్ మఱివానికే బలిమిఁ గావింపంగ, జీవింప జీ
వులు లేవే యెటులెట్లు పొట్టకొరకై పుట్టంగఁ బోవన్ భువిక్. ౮

ఉ॥ ఎందఱు నెందఱుం గన మహీనుల మానుల? నేమియైరి వా
రందఱు? శాంతిలేకయకదా జగమందుఁ బ్రవృత్తిమాని? రా
చందము ధీరచిత్తులగు సాధుల కెన్నఁడురాదు సద్గురూ
క్తిం దెలివొంది కాంతు కృతకృత్యత సాంబునిభృత్యభృత్యులై.

ఉ॥ దేశము, భాషయుక్, ప్రజయు, దేవుఁడు దేశికుఁడంచు లేక; యీ
వేశముతోడ నేఁడు పదవీగ్రహణంబున కెందఱెంద రా

భాసపు దేశభక్తినిఁ బ్రభం గనుచుండరు నీ వెఱుంగ? నా
గేశ! బుధుండు తెఱ్ఱు నొక యించుక నాకి; వ్రతంబు వీడునే? ౧౦

చ॥ ఒక పదియేండ్లు చన్న గుఱు తుండదు, భారతజాతి కీ ధర
సకలము నేకమా సకట సంద్రమునందు మునింగినట్లు నా
యకు లిది గాంచలేక వ్యసహారమె పల్కుచుఁ, గోతిపట్టుగా
నొకటొక టే మునుంగఁ గనుచుందురు ముం దెఱుఁగంగ నేరమిన్. ౧౧

ఉ॥ ఈ వొకనుండ! వొక్కరుఁడవే! సుమి! నేటికి నాంధ్రభూమిలో
భావము విప్పిచెప్పఁదగువాఁడవు తక్కిన నాయకోత్తముల్
పోవు పథంబు నే నెఱుఁగ! లోపముఁ బాపి; భవాబ్ధి దాటఁగా
నావగ నుండఁగాఁ దగు ఘసంబగు విద్యలఁ బ్రోవు మాస్థతో ౧౨

శా॥ నీహారోగాక మఱేమితో నసఁదగున్? నీ కన్న మాకున్న ప్ర
ఖ్యాతుం డెవ్వఁడు నేత? నిక్కముగ వక్కాణింతు నాగేశ్వరా!.
జాతిప్రీతి, స్వవేష భాషలను విశ్వాసంబు, చొషట్టివి
ద్యాతంత్రంబులకున్, భక్తి పరతత్వంబందు నాంధ్రత్వమా. ౧౩

ఉ॥ పెద్దల బోధముల్ పెడచెవిం బడుచుండును బిల్లకాయ; కా
పద్దశలందు నయ్యదియెపట్టు భవాంబుధి తేలియాడఁగాఁ
దద్దయు మించినప్పుడు వృధాయగునంచుఁ; బ్రబుద్ధు లెప్పుడున్
బుద్దులు చెప్పచుందురు, ముముక్షుల కాపదఁ బాప నోపిక. ౧౪

ఉ॥ ఆయువు దీర్ఘమై! భగవదాజ్ఞను నీవు బలంబుఁ దేజమున్
శ్రీయును దాల్చి; చిత్తమున శ్రీపరమేశ్వరుఁ బాదుకొల్పి నీ
కాయముతో స్వధర్మమున కై యెది యెయ్యది చేయవచ్చునో;
చేయు మవన్నియున్ యశముఁ జెందు మనన్యవిధాన మూనుచున్.

ఉ॥ దేశమునందు నెన్నరి మదిన్ నిను నెట్టులఁ జూచిరేని నా
గేశకలాపసేవకుఁడ వీవని భావనసేయుదాన నా
గేశ! గతుల్ స్థితుల్ కలి నవెట్టుల మాఱినఁ; గొండగుర్తులన్
లేశము దారితప్పక చలింపక ధీరుఁడు చేరుఁ బారమున్. ౧౬

---

36. రా ధా కృ ష్ణ పం డి తు ని కు

హంసవిజయము బంపునపుడు రచించినవి

19—11—34

క॥ మేధావికి నాంధ్రజగ
దోబ్ధాచార్యునకు బూర్వపుణ్యోదయసం
సాధిత సద్యోగునకున్
రాధాకృష్ణార్యునకు వినతి నిటు వినుతున్ ౧

మ॥ సకలోర్విం జరియించి వేత్తల ప్రశంసల్ గాంచి యాధ్యాత్మవి
ద్యకు వ్యాఖ్యాతనయం బ్రసిద్ధిగని హృద్యంబైన వాగ్ధోరణిన్
సకలస్వాంతము లుల్లసిల్లగ నుపన్యాసంబు గావించు వ్య
క్తికి నీ కెవ్వరు సాటి? హంసవిజయోక్తిన్ వే వివర్ణింపగన్ ౨

ఉ॥ కూలికి వ్రాయలే దొరులకోసము లేశము నాసజేసి భూ
పాలుర వేడలే దిక శుభాసనిపించుకొనంగ గాదు క
వ్యాలకుగాదు హంసవిజయమ్మున నే బ్రకటింతు దేశదే
శాలకు గర్మభూమిగల సద్గురుబోధము జ్ఞానసౌఖ్యమున్. ౩

క॥ తెలివిగలవాడ వొరులం
దెలియంగలవాడ వెల్ల ధీమంతులకున్
దెలుపగలవాడ వనుచున్
దొలిపలుకును వ్రాయగోరుదును నిను సనఘా ౪

చ॥ గురుమథనంబునంబడి యకుంఠితభక్త్యనిలప్రధూతమై
గురుతరమైన తేజమునగూర్చిన నాటకదీపమున్ భవ
త్కరమున నెత్తిచూపుమని కాంక్షయొనర్చెద లోకమంత కీ
వురుతరవిక్రమంబున మహోన్నతపీఠిగ జరించుచుండుటన్ ౫

37. రాధాకృష్ణయ్యగారి హంసవిజయాభిప్రాయముపై

22—3—35

గీ॥ హంసవిజయంబుఁ జదివి నీ వంపినట్టి
యాంగ్లపత్రిక భక్తితో నందికొంటిఁ
దలఁపఁ బైమూఁతలే గాక తాత్పర్యకులకు
భాష లొక యాఁకయే లోని భావ మరయ ౧

ఉ॥ తప్పదు నీకు హంసజయతత్త్వము లోకమునందుఁ జాటఁగాఁ ?
దప్పుకొనంగఁ జూడకుము ధర్మసుగాదది యాంధ్రదేశమం
దొప్పుగనున్న సద్గుణసూక్తులనాఁ జెము, లోకమంతకుఁ
గుప్పఁగ నాంగ్లభాష సరికూర్చెద నీ కయి! తత్త్వకోవిదా! ౨

ఉ॥ సంగరవీంద్రనాథుని ప్రబంధముసందలి తత్త్వమెల్ల ; నీ
కుం గనవచ్చె ; నిచ్చలును క్షోణితలంబునఁ దత్త్వగోష్ఠులం
దుం గడుమన్ననల్ గను బుధుండవు; నీ దగు మాతృభాషలో
సం గల మత్ప్రబంధములనాఁ జెముఁ దేల్చుట నీ కసర్వమే ? ౩

శా॥ మోమోటంబున కిచ్చు పత్రికలు సమ్మోదంబునుం గూర్ప; వౌఁ
గామల్ దెల్పఁగలట్టి పెద్దలు పరీక్షల్ సల్పి ; యేమన్ననుఁ
జేమంబౌఁ గృతికర్తకుఁ గృతికి ; నీ చిత్తంబు దుష్కాలమం
దీమాత్రంబగు ధర్మదీక్ష దగదే యిప్పట్ల మీ బోంట్లకుఁ. ౪

---

38. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యా పీఠపక్షమున
శ్రీయుత సర్ రాధాకృష్ణ పండితులకుఁ గవితిలక కుటీరమున
స మ్మా న ము

14—1—36

క॥ సర్వేపల్లికులంబున, సర్వారాధ్యుండు పుట్టె సకలజనులకున్!
పూర్వాపరఖండంబుల, నిర్వాణము బోధసేయు నేర్పరి; కలిలోన్.

మ॥ తమలోఁ గల్గిన పెద్దవారలకుఁ బాఠ్యాన్యంబుఁ గల్పించి; లో
కము నెల్లం బ్రకటించుచుండ్రు గద! పెక్కండ్రిక్కటా! యాంధ్రదే

శమునం దన్యుల గొప్పఁజేయుటయె నిచ్చల్ గాంతు మీ భావదా
స్యమునున్ వీడి, తెనుంగు లన్నిటను బ్రౌఢ స్యమ్ము నొందందగున్.

ఉ॥ తే రది యాంధ్రవిశ్వకళ; ధీరుఁడు కృష్ణబు ధేందు; డారయన్
సారథి; రెండుపక్షము లనందగుఁ బూర్వము బశ్చిమంబునున్
భారతుఁడౌఁ గిరీటి యరివర్గము జ్ఞానఖరాసిచేత సం
హారముఁజేయఁగాఁ దగు మహార్థముఁ బల్కెఁ గు నూత్నగీతలన్. ౬

ఉ॥ ఆంతరతత్త్వమిచ్చటి మహాత్ములు నిర్ణయముం బొనర్చి; రం
డాంతరపండితాళిపయి నాస లవేల? మనోగతాజ్ఞతా
ధ్వాంతముఁ బాప సద్గురుపథంబు వెలుంగఁ; దిగిలించఁ దేశము,
దెంతయు భ్రాంతి నిట్లు సటులేల చరింపఁ? డ్యజింప స్వీయులన్. ౭

ఉ॥ అంతటిదానఁ గాను జగ మంత యెఱింగిన మీకుఁ దెల్ప శ్రీ
మంతులు, బ్రహ్మవిద్వరుల మాన్యులు, ధన్యులు, మీరలో వర
స్వాంత మెఱుంగనేర్తురు శుభస్థితి భక్తుల కీయఁగల్గు వే
దాంతముఁ దాల్చుపీఠ మిది ధర్మముసెందగఁ బ్రోచునేయుఁడీ ౮

---

39. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సందేశము

(తత్త్వాచార్యులుగా "ఆక్సుఫర్డ్"సకుఁ బోవునపుడు)

కం॥ బోధింపఁగఁ దత్త్వము నం
భోధులు దరయించి; సీమఁ బోయెడి నీకో
రాధాకృష్ణాచార్యా!
మోదవుని యనుగ్రహమున మంగళము లగున్. ౧

శా॥ నీ వేతెంచు పథంబునందు శుభమా! నీవారికిఁ జేమమా!
నీవిద్యార్థుల కెల్ల భద్రమగు సందేహంబులం బాపి స
ద్భావంబుం గలిగింపు విజ్ఞులకు నా పాశ్చాత్యదేశంబులఁ
శ్రీవాణీకరుణాకటాక్షమున వాసిం గాంచు నీబోధముల్. ౨

శా॥ "వాచారంభణమాత్రమే యగును ద త్త్వం"బన్న లోకోక్తి మా
పాచీదేశమునందుఁ జెల్లదు; మహా త్త్వం బంది భక్తాళి య
వ్వాచాతీతుని జీవరూప పరమబ్రహ్మంబు నిక్కంబుగా
నాచార్యోక్తిని నిల్చి చూతురు; యన్నా ! చాటుమా యెల్లెడ.

శా॥ వీదీ తేలక; యర్థకామములు నెంతే మున్గుచుఁ దేలుచుఁ;
మోదంబందఁగ లేని దేశములకుఁ మోక్షప్రదంబైన స
ద్వేదాంతంబును దెల్పఁబోదగునటే ! నీ విజ్ఞాన మేమందు ? సం
పాదింపంగదె ; యాంధ్రభారతికి విశ్వశ్లాఘ్య మాహాత్మ్యమున్. ౪

శా॥ నీ కుద్యోగము పెద్దదైన దనుచుఁ నీవారిసంతోషము
మో ! కానీ ! సకలాంధ్రలోకమున కోహో! కల్గు సమ్మోదమా
నాకంబంటఁగ బెత్తెడే యెడమునుమ్మా ! యిట్టి నీవారికిఁ
లోకఖ్యాతిగ నాంధ్రుఁ డీపని యటఁ ఘోషింపుమా ! గోష్ఠులఁ.

ఉ॥ మోడయినిల్చె భూరుహము మూలములం దినుచుండెఁ గీటముల్
చీడలుపట్టె శాఖలకుఁ జిక్కులకే కఱవయ్యెఁ గోతులుఁ
బాడొనరించుఁ బిండెలఁ బ్రభంజనుఁ డూచెడుఁ గాండ మింతకుఁ
వాడని పూలవాసనల వాడలవాడలఁ బర్వఁజేయుమా ! ౬

ఉ॥ ఆదర మింతలేక విపదంబుధి మున్గుచుఁ దేలుచున్న యీ
వేదములం దదంగముల వేత్తల సాధుల సత్కవీశులఁ
నీదు హృదంతరాళమున నిల్పుము వారు భవన్మఖంబునఁ
గాదె ? పరిసిద్ధి కెక్కెదరు కంటికిఁ గానఁగరానినీమలఁ. ౭

చ॥ అవసరమందు నాంధ్రమున నందఱకుం దెలియంగఁ జెప్పినఁ;
బ్రవిమల సంస్కృతంబును స్వభాషను వీడకుమయ్య ! నీకు నీ
వివిధసపర్యలఁ జలుపువీరలు నీదగు ప్రీతినిధ్యముఁ
స్వవిషయకీర్తిగాఁ దలఁచి; సంతసమందుచు నున్నవారహో ! ౮

ఉ॥ జంకఁబనేమి ? జన్మమున సద్గుసమిత్రదయార్ద్రదృష్టులఁ
బంకముఁ బాసి; హంసల సమాగమముం గని; తీర్థవాసముఁ

గొంకకసల్పి; యెత్తతినిఁ గుంకక; పైఁబయిఁ దేలియాడుచుఁ;
బంకజమట్టు లుండఁ గలపాఱ్ఱులు పాఱ్చుచు లటంచుఁ జాటుమా!

సీ॥ ఆవేశమేగాని యధికార ముండదు
పాఱ్తినిధ్యముఁ బూనువాఁ డొకట;
నధికార ముండిన నవకాశమది కల్ల
దెంతటి వేత్తలకేని నొకట!
నవకాశముండిన నది యదృష్టము లేమి
ధీరులక్కై నను బేరు రామ
ఇన్నిగల్గిన యేని నున్నచోటనెగాని
వ్యాపింపలేరు పఱిపంచ మెల్ల

గీ॥ సకలసద్గుణములు నీకు సంకీర్ణమించె
సత్కవీశుల దీవనల్ సఫలములుగ
సాధు బుధజనసేవచే శాశ్వతముగఁ
బోయి రావయ్య! జయమొంది బుధవరేణ్య! ౧౦

---

40. శ్రీ రాధాకృష్ణ బుధేందుని పుత్రిక

శకుంతలా పరిణయ సందర్భమున

4—5—1936

క॥ నూతనము నీదు సౌధము
నూతన ముద్యోగలబ్ధి నూతనశుభ మీ
కూఁతురు పెండ్లి యు సౌఖ్య
వ్రాతంబగు నూతనముగ రాధాకృష్ణా! ౧

చ॥ మనమున సంశయించె బుధమండన కణ్వుఁ డహా! గృహస్థులే
యనువున నిల్తురో? సుతల నల్లురయిండ్లకు నూతనంబుగా
ననిపెడువేళ నంచుఁ దనయాకృతి నీవుగ నీ శకుంతలా
వనితయుఁ బుట్టి సాధుగృహావర్తన సంతస మల్పఁ బోలెడిన్. ౨

శా॥ నీ కేమున్నది కీర్తికాక జగతిన్? ధీవర్య! యర్థాంగివై
నీకున్ సర్వముఁ గూర్చు నీ గృహమునన్ నిత్యోత్సవం బబ్బఁగా
సాఁకున్ నీదగు బంధుసంతతిని నీ సంతానమున్ సౌఖ్యమున్
శ్రీ కామేశ్వరి నీ యదృష్టము! పురంధ్రీరత్నమా నారయన్. ౩

మ॥ ఎలమిన్ యోగి ధనుర్ధరుండు నగుచున్ గృష్ణార్జునుల్ భిన్నులై
రలనాఁ డిర్వురు నేఁటి కొక్కఁడయి నీ యాకారమున్ దాల్చి యి
ట్టులఁ బెండ్లిండ్లని పేరఁటంబు లని సూచిన్ గేహమందుండి చూ
పుల శుశ్రూషణసందు నిల్పెదరు నీ పుణ్యంబు రాధాపతీ! ౪

ఉ॥ ఆంధ్రుల కాంధ్రపండితుల కాంధ్రకవీశుల కాంధ్రవాణి కి
య్యాంధ్రులసచ్చరిత్రమున కాంధ్రులవ్యక్తికి నాంధ్రశక్తి కీ
యాంధ్రులతత్వసంపదకు నాంధ్రుల కీ జగమందు నెందు నీ
రంధ్రియశంబుఁ దెత్తు వని వాయుటకా కిటు మాటికేటికిన్? ౫

---

41. జయపురాధీశ్వర విక్రమదేవవర్మ పరిభునకు హంస విజయము పంపునట్టిసందర్భము

క॥ అవధారు! జయపురేశ్వర!
భవదాస్థానంబు దుర్లభంబగు రాధా
ధవనామబుధవరేణ్యుని
యవిరళకృప నీకు వినుతు హంసవిజయమున్. ౧

క॥ మముఁబోటి కవుల గొడనలు
మమతన్ వినుసట్టిరాజు మహిఁ గలఁడే? వి
క్రమదేవ కవిసుధాంశుని
నుమ జయపురి నిల్పె బుధులయుల్లము లలరన్. ౨

క॥ ఋషివర్తనులకు సచ్ఛే
ముషి గలవారలకు, భక్తపుంగవులకు స
ద్విషయమును హంసనాటక
మిషమునఁ బల్కితిని హరిని మెప్పింప; నృపా! ౩

క॥ రాధాకృష్ణాచార్యుఁడు
మేధావియుఁ దత్ప్రభునుఁ డమేయపదవికిఁ
సాధనమగు నానాటక
బోధము విని; మదినిఁ బొంగి; పూర్ణప్రీతిఁ. ౪

చ॥ తొలిపలుకేను వాగ్యుటొక దొడ్డది గాదిఁక, భారతాసనిన్
గల నృపకోటి కెల్లను శిఖామణి ; శ్రీజయపూరు నాయకుం;
డలఘు కవిత్వతత్త్వనిధి; యాతఁడు విక్రమదేవవర్మ ని
స్తుల భవదీయ సత్కృతికి శోభను గూర్చునటంచుఁ దెల్పఁగఁ. ౫

క॥ తెంపున నా నాటకమున్
బంపితిఁ దత్సభను జదువఁ బండితరాజా
లింపంగ నుత్సహించుట
కింపై యుండుటయ కాదె ? కృతికి ఫలంబౌ ! ౬

మ॥ గురుపుత్రుండు,సతీర్థ్యుఁడున్,హితుఁడు,నాకున్ మాన్యుఁడున్,భారతీ
నరివస్యాకుశలుండు, రాజసభలన్ భవ్యుండు దంట్వస్వయం
భరణుం డీ యవధాని మత్కృతిని భూపా ! నీ సభన్ విన్పుఁ దాఁ
బరమోత్సాహముతోడఁ బాడుచు, మహాప్రౌఢుల్ ప్రమోదింపఁగన్.

క॥ ఆ కుశలనటులన్ మున్ వా
ల్మీకులకై పోలె; లీల మేదిని సభలన్
నాకృతుల భక్తిఁ బాడన్;
శ్రీకృష్ణగురుండు నేసె శ్రీ యవధానిన్. ౮

గీ॥ కవనములకేమి ? యెన్నైనఁ గట్టవచ్చుఁ
బరమపురుషునిపై భక్తిఁ బ్రబలఁజేయు
పాత్తములు వాగ్యు టది పూర్వపుణ్యఫలము !
కమ్రసద్గుణజాల ! విక్రమనృపాల ! ౯

చ॥ కవు లన బ్రహ్మముం దెలియఁగల్గిన వేత్తలు! బ్రహ్మవిద్యకున్
దెవులు ఘటిల్లుకాలమున ధీరతఁ దత్ప్రముఁ జాటునట్టి స
త్కవితల కేమినేయ నధికంబగు, సత్కవిరాజవైన నీ
కెవరు వచింప నేమి కల దేలిక పాలన సేయు ధర్మమున్. ౧౦.

42. వి క్రి మే శ తా రా వ ళి

క॥ యు క్తమె విక్రిమదేవుని
సూ క్తుల వ క్తవ్య మనుట; సుకృతులలోనన్
యు క్తి మయు క్తం బెఱిఁగెఁ
శ క్తికిఁ దక్కవిసృపాలుసాటిఁ గలుగమిఁ. ౧

క॥ భవదీయాస్థానంబునఁ
గవిభూషణుఁ డైన సెట్టికవిసింహకృత
స్తవ మెఱిఁగి; యలరితిఁ వా
స్తవముఁ గవ్యకవులు దెలియఁజాలుదు రనఘా !

ఉ. హంసజయమ్మునంగల మహా త్తరత త్త్వము గు ర్తెఱింగి వి
ద్వాంసులకున్ ముదంబొదవు వైఖరి వ్యాసమునున్ లిఖించి సా
రాంశము దేల్చె నీ జయపురాధిపుఁ డద్దిర! యార్యధర్మ వి
ధ్వంసము గల్గుకాలమున దక్కెను దిక్కస సాధుపాళికిన్. ౩

శా. వాణిజ్యంబు యగున్ గవిత్వమును జేర్పన్ రాణివాసంబులన్
వాణీద స్తము మత్కవిత్వ మది భూపా! త త్త్వమున్ దెల్పుటన్
రాణించెన్ సరికాఁతఁ బూనుగద! యీ రాజ్యంబు నద్దాన గీ
ర్వాణపరిఖ్యుల జ్ఞానబీజఫలక బ్రిహ్మణ్యుల బోర్వుమా. ౪

క॥ శుకనాసోపన్యాస
ప్రకటితగర్వేశ్వరత్వభంగు లకట ! నేఁ
టికినెందుఁ గాననొ ? ధా
ర్మికులం బోషించు ఱేఁడు పృథ్వివిం గలఁడే ? ౫

ఉ॥ ఎక్కడనుంటి ? వేమి గతి ? యెచ్చటఁ దింటి ? వదెట్లు వచ్చి తీ
విక్కడ! కెట్లు వ్రాసితివి? యింతటిగ్రంథము చిక్కులేదు; నీ
యక్కఱ లన్ని దీఱు నిఁక నంచుఁ గవీశుల నాదరించు తేం
డ్రెక్కడ నుందురో ! జయపురీశ్వర! దేవుఁ డెఱుంగు నిక్కలిఁ. ౬

చ. కవనము నేర్చి పద్దెములుగట్టి నృపాలుర బట్టలట్లు సం
స్తవములుచేసి జీవనము సల్పెడు వారల కేమొ? కాని వా
స్తవమగు శక్తిగల్గి పరశాస్త్రము సగ్గురు లొద్దనేర్చు సా
ధువులగు వారికిన్ స్థితిగతుల్ కనిపెట్టెడి ధీరుఁ డెవ్వఁడో ! ౭

ఉ. భారతధర్మబీజముల భక్తులకై పరిరక్షసేయు న
వ్వారలు ధీరులవ్విబుధవర్యుల నార్యులఁ బోల్చుచుండు నా
భూరమణుండు ధీరుఁడు ప్రబోధ మొసంగఁగఁజాలు కావ్యముల్
తారకమూర్తిపై నుడువు ధన్యులు ధీరులు విక్రమాధిపా ! ౮

ఉ. శూరులు తొల్లి సత్యమును జూడఁగఁ గల్గిరి రాజులో క్రియా
శూరులు ధర్మవీరు లగుచున్ భరియించిరి సాధుపాళి వా
క్కూర్చరులు నేఁడు పత్రికలఁ జూపుచు నుండఁగ విద్దె; లాస్థతో
ధీరులు సద్గురూక్తవరదీక్షల రక్షయొనగ్రు జ్ఞానముఁ. ౯

ఉ॥ అన్నిటి మించినట్టి పురుషార్థము మోక్షము దానికన్న నె
న్నెన్నియొ విఘ్నముల్ గలుగు; నెవ్వఁడొ నేర్చును గోటి కొక్కఁ డ
న్నన్న ! ఫలం బతండె ! జగమంతకు నాతఁడు వృద్ధిపొందఁగాఁ
దెన్ను ఘటించుఁజేని కిల దీటగు నెవ్వఁడు? విక్రమేశ్వరా ! ౧౦

ఉ॥ ఒకొ్కకవిద్య కొకొ్కకని, నూపిరితోడుత నిల్పరాదొకో !
యొకొ్క నరేశ్వరుండయిన నోపికతో సకలాంధ్రభూమికిఁ
దకి్కతి యొక్కఁడే వెటులు ధర్మము నిల్పెదొ ! విక్రమేశ్వరా !
దిక్కఱి రూపుమాసినవి దేశపువిద్యలు పట్టు వీడుటఁ. ౧౧

చ॥ పదిపదియేండ్ల కొక్కతఱిఁ, బండితులఁ గణియింప; నక్కటా !
హృదయము వ్రీలు వృక్షములకేఁ గల దొక్కట లెక్క నేఁడు; ప్రా
జదువుల వారు పుట్టినను, జచ్చిన నెంచెడువాఁ డెవండు? పె
ల్లొదవె విపత్తు విద్యలకు నో పృథివీశ్వర ! యెట్లు మాన్పెదో ! ౧౨

చ॥ అవసరమందు దత్తమగునట్టిది, దానమటంఁడు కుంభినీ
ధవ! పదిలక్షలిచ్చిన వృథాగద! తొల్లిటిబ్రహ్మవిద్య సా

భువులకు నీయఁగల్గు విబుధుల్, నిలువందగు నీడనీని వె
ట్టివియును సంస్థ లెన్నికల డిగ్గుపడుఁ బరమార్థగోష్ఠిలోఁ. ౧౩

ఉ॥ చేసెడు బుద్ధియుండియును, జేయఁగఁజాలమి; బుద్ధిమంతు లా
యాసము నొందుచుందు రెపు డా తరుణం బని చూచుచుండ్రు నీ
కీసిరి వచ్చి పైఁబడఁట యెంతయు మేల్గద! దీప ముండ నా
వాసముఁ జక్కఁబెట్టుము నృపా! తఱిమించినఁ జేయవచ్చునే. ౧౪

చ॥ కవనము సత్యమున్ దెలుపఁగల్గునె? సత్యము సత్యవంతుఁడే
భువి నెఱుఁగున్ గుహా త్తములచ్రమోల నహంకరణమ్ము మాని ని
క్కువమగు వ ర్తనంబుఁగను కోవిదుఁ డీశ్వరతత్త్వమెల్ల వా
స్తవముగఁ గాంచు బ్రహ్మమయి తాఁ గనఁగల్గునుగాదె బ్రహ్మమున్.

చ॥ పలుకఁగ నేర్చు సత్కవికి బత్తెముపుట్టనినాఁడు చాటుగాఁ
బలుకక సత్యమున్ దరుచు భక్తుల కెవ్వఁడు భుక్తిఁబెట్టు రా
జులు గనుఁగొందురే యెదుటఁ జూచియుఁ గాననివారు దేవుఁ డ
వ్విలయముఁ బాప నిన్నుఁ బృథివీపతిఁ జేసెను నిక్కమాధిపా! ౧౬

ఉ॥ ఏనుఁగు లమ్మి కార్ల్పయి నెక్కెడు కక్కుఆతితిన్ జరించు భూ
జానులు సత్కవీశ్వరుల సాఁకఁగ నేర్తురే సర్వవిద్యలన్
దాను భరింపఁడేని నిలఁ దా నొక రాజుగ నుండనేల? సం
స్థాన మదేల? వాని కొకస్థాన మదేల? మదించి మించఁగన్. ౧౭

ఉ॥ బొమ్మలఁ జేసి యెవ్వ రెటు మోసుకపోయిన నట్లపోవుద
ద్దమ్ములు పార్శ్వవర్తులకు దాసులు; రాజులు; వారికేల త
త్త్వమ్ములు ధర్మముల్ గుఱుపదమ్ములు నేనుఁగుపై జవాది సం
ద్రమ్మున వృష్టియున్ మరుపదమ్మునఁ బెట్టిన శాలిబీజముల్.

ఉ॥ మంచిది మంచిదిద్ది; కడు మంచిది; మంచిది యంచు మాటలన్
ముంచినఁ బ్రాణపంచకము పోవదె? పోవకయున్న నద్దిరా
మంచియ! కాదయేని గడమంచియ! వంచనమేల? యేమి కా
వించిన బ్రహ్మవిద్య కిలబజము నిల్చునొ; చూతు! భూవరా! ౧౯

ఉ॥ ఇచ్చకమేల రాజుల ? కొకింత కవీశుల కుండుగాక ! నీ
మెచ్చుటయే నిజంబయిన; మేకొనకుండువె ! హంసనాటకం
బచ్చుపడంగఁదెల్పు పరమార్థము సర్థము పాణిమున్ వెసన్
బొచ్చెములేక; సాధువులఁ బోనిను; గానను; దేవె ! భూవరా !

ఉ॥ తక్కువలేక సద్గురుఁడు తత్త్వముఁ దెల్పెను నాకు; భుక్తికిఁ
దక్కువలేదు గౌరనము తక్కువలేదు: సభాంతరమ్ములన్
మక్కువ మీఱ మత్కృతుల మన్ననఁ జేసిరి సత్కవీంద్రులో
ధిక్కృతవైరి ! వికీ్రమసుధీనృపమౌళి ! పరాంబ సత్కృపన్. ౭౧

ఉ॥ అచ్చునఁగూర్ప గ్రంథముల నచ్చట నిచ్చటఁ దిప్పకుండఁగా;
లచ్చికృపన్ ఘటిల్లె నవిలంబముగా నిఁక నొచ్చె మేమి ? నీ
మెచ్చుట చాలదే ? కృతి కమేయఫలం బది పైనఁ బెచ్చుఁగా
న చ్చతురాస్యుఁడో జయపురాధిప ! యేమని నిర్ణయించెనో !

గీ॥ దీక్ష సద్గురులొద్ద నధీతి యయ్యె;
నర్థలకు బోధ మొసరింతు నహరహంబు
హరికృపావశమునఁ గొంత యాచరింతు
సాగవలసిన దింకఁ బ్రిచార మొకఁడె. ౭౩

ఉ. ఎన్నిపరిచారముల్ గలుగు నిక్కలి; నేఁడొక బ్రిహ్మవిద్యకే
మన్నన లేకపోయె మునిమాన్యులు తొల్లిటిరాజు లెల్ల నా
పన్నులఁ గాచుపొంకెను దపస్వులఁగా చెడుపొంకె దీక్షఁ గై
కొన్న దెఱుంగవే? యడవిఁ గుయ్యిడ డయ్యుటగాదె? భూవరా! ౭౪

ఉ. యోగ్యుఁడ వీవుగాన నిటు లోపికతో వచియించుదాన దొ
ర్భాగ్యులు మెచ్చనెన్నఁడును వారియదు నాకల మేమి నిత్య మీ
భోగ్యములం దహర్నిశము మున్ మును లొందిరసిద్ధిఁ బొందఁగా
వాగ్యతులైన భక్తులకుఁ బట్టగు మింకను వికీ్రమాధిపా! ౭౫

గీ॥ చెప్పఁదగిన దిందుఁ జెప్పంగఁబడె వికీ్ర
మేశ వినఁగఁదగుదు వీవటంచు

నీకు నచ్చుకున్న నిక్కంబుగా నాకు
భర్తృహరికి నొకఁడె భాగ్య మవని. ౬౬

క॥ దేవబ్రాహ్మణ భక్తియు
భానజ్ఞత కార్యదీక్ష పాత్రజ్ఞత స
త్సేవయు శ్రీహరి! విక్రమ
దేవున కిడి పోవు మాంధ్రదేశవిబుధులఁ. ౬౭

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగమహా విద్యాపీఠమున

43. జయపురాధీశ్వరులు విక్రమదేవవర్మగారిసమ్మానసందర్భమున

ఉ॥ వెన్నునియంశముండుఁ బృథివీపతులన్ ఘను నట్టి రాజు వి
ద్వన్నుతు నాంధ్రభూమికిఁ బ్రధానుని విక్రమదేవవర్మ నేఁ
డిన్నగరంబునన్ విబుధు లిందఱలోన బహూకరింపఁగాఁ
గన్న త్రిలింగపీఠ మెటుఁ గాంచఁడె యున్నతి భారతావనిఁ. ౧

క॥ అమృతానందుని సందే
శము వింటిరి కవులు సృష్టులు సర్వజనులు ధ
ర్మము నిల్వఁబెట్టు టీ దే
శమునకుఁ గర్తవ్య మఖిలసంపద లదియే. ౨

ఉ॥ ఆర్చునొ తీర్చునో పిదప నాదరమొప్పఁగ విన్నవాఁడు పో
కార్చును జింతఁ గొంత వెనుకన్ మునుగానక సిద్ధహస్తు లి
ట్లేర్చుచునుండ నున్నవియు నేఁగిన ధర్మము లిన్ని నా జమా
కర్చు లిఖింపఁగాఁగద పరీక్షితమౌ నిదమిత్థమం చొగిఁ. ౩

ఉ॥ ఎక్కడ నేమియున్న దివరేమి యెఱుంగుదు రార్యవిద్యలఁ
జక్కనవాని; వానఁ గృషిచేసినవారిని లెక్కవాఱి యం
దొక్కొకవిద్య కొక్కొకని నొక్కొక మండలమందు నిల్పినన్
దక్కును బీజ మిప్పని వృథాయన కీరలు పోత్సహింపరే. ౪

ఉ॥ వేఁడుకకాఁదె యిక్కలిని విజ్ఞుఁ డొకండొక విద్యయందు ను
న్నాఁడని విన్నఁ బ్రాణపవనంబుల నాతఁ డదెట్లు నిల్పుచు
న్నాఁడని చూడఁ బోప నుగునా! కలవే త్తల శిల్పు లందఱున్
గూడఁగఁజేసి వారి కొసఁగుండు బహూకృతులుఁ ధనంబులున్. ౫

ఉ॥ కొమ్మల నుండఁగాఁదగిన కోతులఁ గొంపల నిల్పి; రాజమా
న్యమ్ముగ నుండఁదగ్గ సకలాళిని, వీథులలీలఁ దోలు బి
చ్చమ్మున కౌర! కాలము ప్రశస్తుని నొక్కని దిబ్బమీఁద దీ
పమ్మును బెట్ట నిల్పుఁ డనుపాటికి నోచమె? వట్టి మాటకేన్. ౬

ఉ॥ వాడలఁ బోవునట్టి ప్రతివాఁడును దాల్చెడు ఱాళ్ళకుండునే
నాఁడెము ? మేలుజాతిరతనంబుల మూఁటలు చూడనెంతురే ?
జోడులు వాని జాడల నెఱింగి, వరించి భరింతు? కైతలఁ
జోడులు, జోగిజోడులు, గణింతురు సద్గుణరత్నజాలముల్. ౭

వా॥ ఇచ్ఛాద్వేషము లీ జగమ్మునయి మా కేమాత్రముఁ లేవు? తా
స్వేచ్ఛఁ శ్రీహరి దాల్చినట్టి తను వెల్లెనుండు మా కేమి? ధ
ర్మేచ్ఛన్ వేరికిఁ గూర్చె; వా రొకట నెంతేఁ బూన్కితో నేకమై
స్వచ్ఛమ్మైన స్వధర్మరక్షణము నాత్మార్థంబుఁ జేయంగనౌ. ౮

చ॥ ధనమున కేమి? వచ్చునది తానె ప్రసక్తి ఘటిల్ల ! నుద్యమం
బునకు బుధానుమోదమది ముఖ్యము శ్రీగురువాక్య మూని; స
జ్జనపతు లూతగా, నిగమశాస్త్రపురాణకళల్ సెలంగు న
య్యనువు త్రిలింగపీఠమున నౌనటు మీర లనుగ్రహింపరే! ౯

---

44. ఆంధ్రసాహిత్య పరిషచ్చంద్రికా మాల

కాకినాడలో మ॥ రా॥ శ్రీ॥ సాహిత్య సమ్రాట్ విక్రమదేవవర్మ, జయపూరు మహారాజావారి యాజమాన్యమున జరిగిన పరిషత్తునకుఁ బంపఁబడినవి.

క. పార్థనములేకె జన్మము
సార్థక్యముఁ జెందఁ బౌరమార్థికులకు స
ర్వార్థములు గూర్పఁ జాలు స
మర్థుఁడగద విక్రమాంక మనుజవిభుఁడహో! ౧

ఉ. కన్నడియుండఁగాఁ దెనుఁగుఁగైతనె ఖ్యాతివహించె రాయఁ డా
తెన్నున నోర్థ్యముంచి వినుతిం గనె విక్రముఁ డాంధ్రభాషలో
వెన్నునిపెండ్లిఁ జేసె నొకవీరుఁడు, వాఁడె నొకండు, నాఁడు నే
డున్నది భేద మిద్దఱు మహోజ్జ్వలులౌర తిలింగభూమిలో. ౨

శా. ఎట్లట్లేఁ జనురాజు నేమనఁగ నేనేమున్నె? సాహిత్య సా
మ్రాట్టై దుర్గమసత్కటాక్షమున సామ్రాట్టైన రాజుండఁగా
ముట్టున్ మిన్ను బుధాళి కాస, యది తప్పుంగాదు, నేఁడెల్లి క
న్నట్టున్ బట్టును భాగ్య మాంధ్రపరిషన్మధ్యంబునన్ విద్యకున్. ౩

చ. అభినవభోజుఁడై రవిసమాఖ్య నొకండును సార్థనామముఁడై
యభినవ విక్రమాంకుఁడనఁగాఁ గన మహామహుఁ డొక్కఁ డిత్తఱిన్
విభవము విద్యయుం గలిగి విశ్రుతు లౌచుఁ దిలింగభూమికిన్
బ్రిభఁ గలిగింపఁగా సకలపాళికి వేళకు నేమి లోపమా. ౪

ఉ. నాఁడె మెఱుంగునట్టి ప్రభునాయకమైన సదస్సు దీనఁ గా
కేడనొ పల్కనేమి యగు నింతి వచించు నిదేఁత? యం చెదన్
జూడకుఁడయ్య సద్గురుని సూక్తులె భక్తిగ విన్నవింతు వా
యోడక జ్ఞానబీజముల నుర్వినిఁ బర్వఁగఁజల్లుఁ డెల్లెడన్. ౫

మ॥ నవరత్నంబులు నష్టదిగ్గజము లానాఁ డట్లు లీనాఁడు నీ
నవనామాంకుల సన్నిధానమునఁ గానన్వచ్చు టబ్బింబె బాం

ధవులై తెల్పెడు ధీరులుండఁగఁ గొఱంతల్ దీరుఁగా కెందు స
త్కవుల్ సాధుల శిల్పుల్ మనుపఁగాదా ? కల్లె నస్థానముల్. ౬

ఉ॥ ముప్పదియేండ్ల కీవలనె మున్గిన దెంతయొ విద్య యెట్టు లీ
ముప్పది పాయు జ్ఞానతరు మూలము లేతెగ నిట్లుచూచుచున్
జప్పనిమాటల్ సభలసల్పుచు సంతస మొందు చుండఁగా
నొప్పునె తప్పునే యసువు లుండ స్వధర్మము నిర్వహింపఁగన్. ౭

ఉ॥ భారతభూమినిం గల పరిభావము భావము లంతరింప ని
స్సారమగుం జగం బది, పరిశాంతికి మూలము బ్రహ్మవిద్య, సం
తారక మీ భవాబ్ధికి బ్రధానములన్ బరిరక్ష సేయుఁడీ
ధీరులు ! సత్కవుల్ ! తెలుఁగుదేశము వానికి వన్నెకెక్కఁగన్. ౮

శా॥ బంగాలీయులు నాంగిలేయులటుఁ బైపై వేసము ల్వేసి తె
ల్లుం గీర్వాణము రాక,యాంగ్లముసఁబల్కఁ,హిందితో నూఁగుఁ బా
డుం గీతంబుల, నాంధ్రిత త్వమును వీడుఁ, బేరు త్రైలింగ్యభా
షం గుర్వీశ్వరత త్వబోధకములన్, సద్గ్రంథముల్ నేర్చునే ? ౯

౧౦. ఒకపదియేండ్లు ముందొ వెనుకో? యెప్పుడైన నదేమిపోవు? మా
రకములు పుట్టువుల్ ధరఁ దొరంగిన వారికి ధీములైన పూ
ర్వకవులతత్వముల్ తెలుపరాదొకొ? యేలొకొ? నట్టిశ్రద్ధినా
లకుఁ దిథులెప్పు డంచు మిగులన్ దగవుల్ ఘటియింత్రు శోధకుల్.

ఉ. ఇచ్చిన యట్టెయిచ్చు నదియెందునఁ బొందదు, సత్కవీందుల్‌లన్
మెచ్చిన యట్టెమెచ్చు నొక మేలొనరింపడు, సత్యమున్ సభన్
దచ్చిన యట్టె తచ్చును, యథార్థము తెల్పఁడు నట్టివారి వా
క్రుచ్చుఁగనేల మోలఁ గవికుంజరుఁడో ప్రభుఁడుండ దండిగన్. ౧౧

ఉ॥ కీడును మే లెఱుంగకయె కేవల మైహికమోహ మంది య
ల్లాడెడు లోకులం గనుచు నక్కట, యక్కరణిం జరింపఁగా
వేఱుక నాడనేల ? మనవిజ్ఞులు తద్విజ్ఞులు నాఁడునేఁడు నే
జాడఁ జరింతురో పరమసాధు లటుల్ చనఁ దారకం బగున్. ౧౨

ఉ॥ ఉన్నది యున్నయట్టులనయుండఁగ ధీరులు ధీరరాండ్రు సం
పన్నులునుఁ దరిద్రులు సమంబుగఁ బండితపామరాళి యు
భ్యున్నతమైన సత్పథము నొందెడు మార్గముఁ జూపుచుందు రా
పన్నులనున్ గుహా శ్మశు లపారకృపఁ దరిఁ జేర్చి సర్వదా. ౧౩

ఉ॥ ఎక్కువ తక్కువల్ గనక, యేకపదార్థమునందు నాత్మలో
మక్కువ భక్తిపాళికి సమంబుగఁ బంచి తెనుంగుసీమలోఁ
జిక్కిన యార్యవిద్యలఁ బ్రసిద్ధికిఁ దెండిఁక లెంపు చాలుఁ జా
ల్వెక్కసమయ్యె జీవితము, వేమిత ముల్ పరధర్మచింతలఁ. ౧౪

చ॥ పడమటిగాలి దుమ్ము ఒడి, పొటలు గానవు కన్ను లడ్డులున్
దడఁబడు, వెన్కమాటలు వినంబడ, వాఁకెను గుండె, పొర్లిదొట్లో
కడపఁగఁ జూచు, సద్ది యనఘంబు నఘంబనఁ డాస్యమెండ నె
క్కడ నొకచుక్క చిక్కదెటు గాచుట సొక్కిన మంచి మొక్కలఁ.

శా॥ హృద్యంబై సది తెల్గుభాష విస వాగీశుల్ కవుల్ సత్కవుల్
విద్యారణ్యుఁడు రాయ లిర్వురు జగద్విఖ్యాతవిద్వత్ప్రభుల్
సద్యోగీంద్రకృతుల్ తరంగము లగుఁ సంగీత మీ విశ్వమం
దాద్యం బౌంగ్రసభూమి శ్రీసగము శ్రీశైలాద్రీంద్ర మిం దుండుటఁ.

---

45. శృంగారప్రబంధతత్త్వము

శా॥ సార్థక్యంబుఁ గనుఁ బ్రబోధ మది సమ్యక్ప్రార్థితంబైనఁ ; బ్రౌ
ఢ్యార్థంబుల్ భువి నాలుగే యనిరి బ్రహ్మణ్యుల్ సదా వానిలో
నర్థంబుఁ మఱేఁగామముఁ నరులుఁ బశ్వాదుల్ సమానంబుగా
నర్థింతు ర్పరమార్థతత్పరుల కాద్యంతంబులౌ ముఖ్యముల్. ౧

మ॥ పరమార్థంబు తురీయమైన; నృపతుల్ వర్గత్రయంబంది సు
స్థిరతఁ లోకము నిల్పి రీ జనము తా ర్తీయంబుసం దెప్పు డా
దరముఁ జూపు ద్వితీయ సంపదనె చూ ధర్మంబుఁ గామంబు ని
ర్భరమౌ ధర్మవిహీనమై చెడును సర్వస్వమ్ములుం గామముల్.

శా॥ ఈయర్థంబునె వేదముల్ నుడివె భూమీశుల్ దగన్ బ్రోచి రా
ప్యాయంబౌగతి సత్కవీశ్వరులు రమ్యంబైన కావ్యంబులన్
జేయంబూనిరి నేటికాలమున నిస్సీ! ధర్మముల్ మీఱఁగా
వ్యాయంబూనిరి నేటికాలమున ధర్మం బెట్టులో మీఱఁగా
శ్రేయోదాయక సంపదాయములు విచ్ఛిన్నంబు లయ్యెంగదా!

శా॥ శృంగారం బన నాద్యమూరసము పేర్మిం గాంచె లోకంబునం
దుం గావ్యమ్ములఁ దల్లిదండ్రిలకు ముఁదం జెల్మికిన్ హేతువై
సింగారంబుగ దానిసత్కృతులలోఁ జెప్పందగున్ బొమరుల్
పొంగన్ ముద్దులు వ్రాయుపొత్తములు మున్పున్ నేఁడు నింద్యంబులే.

శా॥ కావ్యాలాపము వర్జనీయమని నక్కాణింపరే మున్నస
త్కావ్యమ్ముల్ నిరసింప భక్తిమెయి రాధామాధవోదంతమున్
భవ్యుండౌ జయదేనసత్కవి పరిబంధంబున్ లిఖింపండె స
త్సేవ్యుండై భువినట్టి సత్కృతుల నిందింపంగ న్యాయ్యంబొకో! ౫

ఉ॥ లేశము శంకిలంజనదు; లీలగ మున్ను గవీంద్రు లల్ల జీ
వేశులు భిన్నులై విరహ మెంతయుఁ జెందులు పొందుఁజెల్ల నా
వేశముతోడఁ బాడిరి; పవిత్రముగాఁ దలఁ దాల్చి రద్ది యీ
దేశమునందు శిష్టులు మదిన్ గనలే రది మూఢమానవుల్. ౬

క॥ విరహమునఁ గరుణరసము;
విరహార్తి హరించు రామవిభు యోగమునఁ
విరహం బెఱుఁగని యోగం
బరయఁగ శృంగార మదియు నడఁగు సమాధిఁ. ౭

శా॥ సావాసంబున జాఱిపోవు సతికిఁ, ఛందానుసారంబుగా
నేవో చెప్పుచు; హంసవింశతిని మున్నెట్లో కవీశుండు నా
రీవృత్తంబునుగాచె నయ్యది విచారింపంగ, సత్కావ్యమూ
గా; వీతస్పృహు లౌచు ధర్మ మెపుడుఁ గాపాడఁగాఁ బూనుఁడీ.౮

46. దేశోద్ధారక - విశ్వదాత - నాగేశ్వరరాయ నిర్యాణము

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సంతాపము

శా॥ కాశీనాథునివాఁడవై తిగద నిక్కంబిట్టు నాగేశ ! కై
లాసావాసము సాంబుసన్నిధిని సల్పంబోయి నీకేమి ! నీ
యాశన్ గాదె ! త్రిలింగదేశ మొకఁడై యత్యుజ్జ్వలంబయ్యె నో
దేశోద్ధారక మందభాగ్యుల కిఁకన్ దిక్కేది నీ వేగినన్. ౧

ఉ॥ నాయకులౌట కేమి యొకనామము రూపము నీవుపెట్ట నీ
సాయము పొందకుండ నొక సత్కృతిఁ జేసినవాఁడు లేఁ డిలన్
బాయకుఁ డీ వహో కసకవర్షమునున్ గురిపించినావు నీ
చేయనిదేది నీ కృపను చేయఁగ నొక్కఁడులేఁడు వేయిటన్. ౨

మ॥ క్షమసారుండవు సర్వపక్షములకున్ సాయంబు గావించి స
ర్వము బ్రహ్మంబని నిర్ణయించితివి యైశ్వర్యంబుతోఁబాటు శాం
తము నీభాగ్యము సర్వసమ్మతము నీదానంబు నీదాకుటుం
బము లోకంబు, యశంబు శాశ్వతము నీవాకొదు లేవారలున్. 3

శా॥ నిన్నున్ జూచుక మిన్నుముట్టిరికదా నీవార లై యెందరో
యన్నా ! యెందర కెన్నిరూపముల సాహాయ్యంబు గావింతు నిన్
గన్నన్ లేమికి లేమి వచ్చుకద నీకన్నన్ భువిన్ లేరె సం
పన్నుల్ ? వారు గడింపగల్గిరొకొ ? నీ ప్రఖ్యాతి నాగేశ్వరా ! ౪

మ॥ భవునిన్ గొల్చితికాని నాఁ డిటు మహైశ్వర్యంబు నీకుండునే
శివుతాదాత్మ్యము సర్వమంగళ మహాశ్రీ నిచ్చె నేపాటిభూ
ధవుఁడున్ జాలునె నీకు నర్థు లిల హస్తంబమ్ము శల్యంబు లే
దవురా నిక్కము విశ్వదాతకని నిత్యం బెల్లెడన్ జాటుటన్. ౫

---

47. డ్రైసుడేలు దొరసాని

క. తనవారని పెఱవారని
మనమున భేదంబు లేమి మా మా కోర్కుల్
ఘనకృపతో నెరవేర్చుచు
మనుచు మిసెస్ డ్రైసుడేలుమాతకు శుభమా. ౧

ఆ. వె. డ్రైసుడేలు భర్త ఐసుహౌసేపిల్ల
తాను దల్లిగాఁగ ధరణి వెలసె
చిత్రరీతి నిట్లు పుత్రికఁ గాంచిన
మాత కిడుత! శుభము సీతమగఁడు. ౨

శా. భీమాకారము వైరులందుఁ బరమప్రేమంబు మాయందు నీ
భామారత్నము మాకుఁగాదె సృజియింపం బడ్డదంచున్ సదా
రామాలోకము పస్తుతింప నిను నీ రాష్ట్రంబులో సచ్చటన్
రామబ్రహ్మ మొసంగు ముక్తిని మిసెస్ డ్రైసుడేల వేయేలనే. ౩

శా. బాలారత్నములన్ గృపన్ గనరు స్వప్రాణ్యబద్ధస్పృహల్
లోలాత్మల్ గద పూరుషుల్ దను కెటో లోనై నుపాయంబులన్
జాలం బన్ని విముక్తులన్ బొనరుపన్ శంకింతు రంచున్ మదిన్
జాలింజెంది దయార్ద్రదృష్టిఁ గనుటన్ స్వస్థానమున్ వీడి నీ
నీడన్ నిల్చితి మన్న నెన్నఁ దరమా? నీ మాతృవాత్సల్యమున్. ౪

చ॥ కలకల నవ్వు మాయెడలఁ, గార్యము పట్లఁ బ్రగల్భభావమున్
వెలఁదులయందు గౌరనము, వేడుక వేడుకలందు, విందుగా
జిలిబిలి పాటలందుఁ, గృతిసేతకుఁ బ్రీతిని జెందు, డెంద మా
కులమును బొంద దెందు, ననుకూలపుస్మృత్తి సుహృత్తులందు, స
త్కులములయందు ధర్మములకున్ సరియౌనడకందు ముందు, నీ
వెలఁదికి నీమె నెన్నఁ బదివే లవి నాల్కలు చాలవందు, నె
చ్చెలి మునుముందు, మందు నరిచేష్టల కెందును, బెంచుటందుఁ ద
ల్లుల మఱపించు నందుసరి లోవెలిసంపద మాకు నీగఁ దా
నిలిచెను సుస్థిరాత్మయయి నేఁటికి శ్రీయని యందు డెందమా!

క॥ కనుబొమముడిచే లోకము
ననయము ముడివేయఁజాలు నతివఁ నిన్నే
కని యాడువారు నిల్చిరి
మనమందిరమందు భక్తిమై చిత్రింపఁ! ౫

---

48. శ్రీ పిఠాపురము మహారాణీగారిని దర్శించిన సందర్భము (1920)

చ॥ **తిరుమల** వేంకటేశ్వరుని దీనన సూర్యనృపావతంసు పే
రురమున లక్ష్మివోచు విభవోజ్వలవై తనరారి పుత్రులన్
మరు మఱపించువారల సమర్థులఁ గాంచుచుఁ గుక్కుటేశుపో
లుచుదుగ నేలుమమ్మ! శతహాయనముల్ కవివాణి కింపుగాఁ. ౧

చ॥ **వరదుఁడు** శ్రీనివాసుఁ డు శుభస్థితి సుస్థిరరాజ్యలక్ష్మి మీ
ర రుచిరసత్కవీంద్రికరపద్మకటావనదీక్ష చెల్ల నీ
దు రవిభరాధిపుక్ నిను విధుం డుడుమీథి వెలుంగుదాఁక నే
డు రహిఁ గటాక్షదృష్టినిఁ గడుం గను సాధుజనావనార్థమై. ౨

చ॥ **మనలను** గూర్చు శ్రీహరిసుమా! మనసెయ్యముపెంచు;నీదు నా
సనమును గన్న నీగుణగణంబులు విన్నవి **యున్న**వయ్యెఁ జా
లని చిటిఁబోటులన్ మదిఁ దలంపను ధీరవు సాధ్వి వైతి భా
నునియెడఁ జాయవోటను నినుం గని మెచ్చఁగనుంటిఁ బీతిక. 3

చ॥ **నిరతము**ఁ దెల్గువాడల జనించెడువారికి నర్థసంపదా
ర! రమణమీఱఁ గొల్వ సుకరంబగు కోశము నిల్పె సత్సభాం
తరమున నీదుభర్త; పరిమదంబున నాతని తోడు నీడవై
మురిపెపుమూర్తిఁ దాల్తు నిజమూర్తినిఁ జిత్రము పుణ్య మెన్నెదఁ.

చ॥ **కృపఁగను** నిన్ను వత్సలతఁ గృష్ణుఁడు సాధుహితార్థ; మెందుఁ బా
పపుఁ గలికాల మార్యులకు బాధ యొనర్చెడి నంచుఁ; గావునఁ
గపటులఁ దోర్చి సాధువులఁ గాచి స్వధర్మముఁ బ్రోచి స్వామితో
నుపమకుఁ జాలియుండుము తలోదరి! సోదరి! యాదరంబునఁ. ౫

49. పతిభక్తి

సీ॥ మగని నారాధించు మహిమచే ననసూయ
ముమ్మూర్తుల నొనర్చె బుడుతలట్లు ;
సావిత్రి పతిభక్తి శమనునితోఁ బోరి
ప్రాణనాథునకు జీవంబుఁ బోసెఁ
బ్రాణేశు భక్తి నారాధించి దమయంతి
పైకొన్న బోయని ప్రాణ ముడిపెఁ ;
బతిభక్తిగల్గు ప్రభావమ్మునను గదా !
దావానలమ్మునఁ జందమతి యార్చెఁ;

గీ॥ దాపసుల కించుకేనియుఁ దగ్గకుండ
సతులు పతిభక్తి నతులితశక్తిఁ గలిగి
భరతభూమిని సర్వప్రపంచమునకు
దర్పణములట్లు నిలుతు రుదాత్తమహిమ. ౧

క॥ పతియన శ్రీపతి వాణీ
పతి గౌరీపతియు విశ్వపతి యాతండే !
మతి యెట్టులో గతి యట్టులౌఁ ;
బతిభక్తికి సిద్ధి పరమపద మగు టకుదే ? ౨

క॥ ప్రత్యక్షదైవతంబులు
ప్రత్యయ మొకఁ డున్నఁ జాలుఁ బతులున్ గురులున్
నిత్యారాధనయోగ్యులు
శ్రుత్యుపదిష్టమగు ధర్మసూక్ష్మ మిదిసుమా. ౩

క॥ గురుమూర్తి శిష్యులు, భూ
వరమూర్తి బ్రజలు, సతులు వరమూర్తి, భిష
గ్వరమూర్తి రోగులుఁ, భూ
సురమూర్తి జగము, గొల్చుఁ జుమి పరమేశుఁ. ౪

క॥ వరసుకరసూక్ష్మధర్మముఁ
బురంధ్రులు వహింపలేక పురుషులపై సం

గర మొనరింపఁగఁ గడఁగెద
రరయమి నేమేమి సేయ రక్కట కలిలోఁ. ౫

క॥ గురులం గొల్వని నరులును
వరులం బూజింపలేని నసితలు నకటా
ధరలో వెలిసిరి నేటికిఁ
దరణోపాయంబు పెంకెతన మయ్యోఁగదా. ౬

ఉ॥ వేదమునందు భక్తియును విప్రులయందుఁ బ్రీతి ధర్మమం
దాదరముఁ మహోకవులయం దనురక్తియు సాధుసేనలో
మోదముఁ గల్గుధన్యులు పరిబుద్ధులు భారతభూమిలోన మ
ర్యాదలు నిల్పుచుండ్రు భువి నా రవిచందిరతారకంబుగాఁ. ౭

---

50. గృహలక్ష్మి

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణభూమిని రంగవల్లు లిం
పొదవు; ద్విజోత్తమాంఘ్రిజలజోదకముల్ పరివహించు; లేఁగలుఁ
మొదవులు నిల్చు ధాన్యములు పోవగు వేఱుక ముద్దుబిడ్డ లా
డుదురు శుభంబులుఁ జరిగెడుఁ గడు సంతసమంద బందుగుల్. ౧

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణభూమిఁ బురాణసత్కథల్
చదువఁబడుఁ హరిపరిణుతి సల్పఁబడుఁ ఫలపుష్పపల్లవా
స్పదమగు వృక్షరాజి పెనుపంబడు సాకఁబడుం గురంగముల్
ముదితలచే ననారతము ముద్దుగ హారతి పాడఁగాఁబడుఁ. ౨

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణసీమ సమస్తవిద్యలుఁ
జదువుదు రాస్థతో వటులు సద్గురుసన్నిధి నర్థికోటికిఁ
ముదమగుఁ దైర్థికాళిపదముల్ గను విశ్రమ మెట్టివారికే
నుదకము నన్నముఁ దొఱకునో యడుగంగనె యర్థరాత్రిమేఁ. ౩

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణసీమను గీరశారికా
వదనవినిర్గళన్నిగమవాక్కులు గీతము శ్రోతృపాళికిఁ

వదలుచు శంక, శాంతి నిడు వాకిట నిల్చినఁ, గుడ్యచిత్రముల్
ముదమగుఁ జూడఁ "లేద"నుట బొత్తుగ లే దెటువంటి వేళలన్. ౪

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంతరమందున వస్తుజాతమం
దెది యెటనుండ నౌ నచటనే కనుపట్టును సంజలందు వే
ల్చెదరు హుతాశనందు మురళీనినదంబులు వీణపాటలుల్
హృదయమునించు మించులటు లీతలు నంతలు సంచరింతురో ! ౫

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహంబున భాండములుల్ బదార్థముల్
సదమలరీతి నుండు సకలంబును లెక్కగ నుండుఁ జూచినన్
హృదయము పొంగుచుండు నెదియేనియుఁ దవ్వముఁ దాల్చియుంటసం
పదలు సమస్తముండు హరిభావనయుండును గన్నదానిపై. ౬

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహంబుఁ బరంగగ లుండు వేడ్క స
ల్పుదురు గృహోచితక్రియలు మోదముతోడ స్వయంబుగానె చే
యుదు రుపచారముల్ గురుల కోర్వఁగలేరు పరాపవాదముల్
చదువుచు విన్నచుండ్రు బుధసమ్మత పూర్వనవీనకావ్యముల్. ౭

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహంబున నూత్నవధూవరుల్ వటుల్
ముదమున మెచ్చుకొనుచుండుదురు పూజ్యుల నెమ్మది నున్నదానితో
నొదవెడుఁ జక్రవర్తి మదినుండనితృప్తి నిజాధినాథు న
భ్యుదయము గోరి యేమరక భూషణముల్ ధరియింతు రింతులున్. ౮

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందు మగం డెఱుంగరా
నిది యొక యింతకల్ల దతనిం దనియింపఁగఁ జేయఁబూను నె
య్యోదియు సుమంబు సౌరభము నిందుని వెన్నెలయట్లు లైక్యసం
పదఁ బొదలున్ విభుం గలసి మాన్యులు మెచ్చ సనన్యభక్తిక్. ౯

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందు నిజాధినాథుఁ డె
య్యోదియను నద్దికాని మఱియేదియు నుండదు, వానికిన్ వ్రతం
బెది తనకేని సద్వ్రత మదేయగు రూపులు గొండు తోఁచినన్
మది యొకఁ డట్లులై కను సమంచితభావము నిండియుండెడున్. ౧౦

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందున నార్యధర్మముల్
చదువులు, సంప్రదాయములు, సచ్చరితంబులు, సాధుగోష్ఠులున్
ముదమునఁ గూర్చు, నాత్మజులు మోదముతో నవి నేర్చునట్లు దో
హదమును సల్పు, నన్యమగు నట్టి వొకించుక పట్టకుండఁగన్. ౧౧

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందలి ద్వైనభక్తి నా
గఁదరముకాదు బంధులకుఁ గాంతునకేని సుశీల, సక్కఁ పూ
ర దరిసిఁ జేరినట్టుల స్థిరంబగు దీక్షను జేసు బొరముఁ
వదలని కూర్మితోడఁ దనవారల కెల్లను దారకంబగున్. ౧౨

చ. అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందునఁ దాను శక్తియూ
చు దయితుఁ డీశుఁడఁ బుఁ దలఁచున్ దనసంతతి వకీర్తుండ ష
డ్వదను లటుల్ దలఁచు సుదృష్ఠంబుగఁ దారకమంత్రమూర్తిపై
వదలని భక్తియుఁ విబుధనర్గముపై నెనరుండు దండిగన్. ౧౩

చ. అది గృహలక్ష్మి దేన నెలకంతకు స్వాంతము సంతసంబునఁ
బొదవఁగఁజాలు వింతలుఁ బ్రిబోధములుఁ గథ లెన్నో చిత్రముల్
చదువఁగ ముదిత్రంఁయి పరిచారమగున్ సకలాంధ్రి దేశమం
దెదితమ యింటలేమి యదియెంతయొ లోపమటంచు రందఱున్. ౧౪

చ. అది గృహలక్ష్మి దేనిహృదయంబున భారతభూమి కెల్ల శం
పదమగు నుద్యమంబుల పరివక్షల సూక్తులు వెల్లు ధర్మముఁ
వదలక తాల్చు ధీరుల పరివర్తనముల్ గను గౌరవంబు బొం
జదువులు నూత్నవిద్యలు పరిశ్రమముగా వివరింపఁగాఁ బడున్. ౧౫

చ. అది గృహలక్ష్మి కేసరి గృహంబున వెల్వడి సర్వగేహినీ
హృదయము లుల్లసిల్లఁగ సమీరిత ధోరణి వ్యాసరాజముల్
పదములు పద్యముల్ సరసభంగులనుం గవయిత్రిలుం గవుల్
చదువరులుఁ లిఖించినవి చల్లెడు నెల్లెడ వేయిమోములఁ. ౧౬

---

51. గృ హ ల క్ష్మ్ ల కు

(21—8—39)

గీ॥ తనదు దేశంబు వేసంబుఁ దనదు బాస
తన కులాచారపద్ధతి తనకు మేల
టంచు నెవ్వారు నిజధర్మమందు నిల్తు
రార్య లాంధ్రులు వారలే యంధ్రు బుధులు. ౧

గీ॥ పరులభాషల వ్యవహార బోధబొరయ
కుండ నేర్చిన నంతలో నుంచవలయుఁ
బరుల ధర్మాలపై బుద్ధి పారనేని
హాస్యభాజనమై పోవు నాంధ్రజాతి. ౨

గీ॥ జంతువులు చెట్లు తొళ్ళు స్వజాతిగుణము
మానకుండుటఁ గనఁడు సీ! మానవుండు
పరుల ధర్మం బనుష్ఠింపఁ బరువులెత్తు
ఘనకలిప్రేరణంబున జ్ఞానమెడల. ౩

గీ॥ వ్యర్థమౌ ధర్మరహితమౌ నర్థమట్ల
కామములు దుఃఖదంబులై కానవచ్చు
నేకవాక్యత గానరా దెందునేని
దేవగురు వర్జితంబైన దేశమందు. ౪

గీ॥ స్వైరనృత్తియు గాలిలో సాము సమము
సంప్రదాయానువర్తన సౌఖ్యమిచ్చు
నూహలంబట్టి జీవులు సాహసమునఁ
గట్టు దప్పి చరింతురు కలియుగమున. ౫

గీ॥ తోఁచినట్లెల్లఁ జేయంగఁ జూచునొకఁడు
చూచినట్లెల్లఁ జేయంగఁ జూచు నొకఁడె
చూచి నది తోఁచినది రెండుదోర్చి యాప్త
సూక్తి వెంబడిఁ జరియింప ముక్తికలుగు. ౬

గీ॥ కట్టుబాటుల నిలుపంగఁ గష్టమండు
తోఁచినట్టులఁబోవ సంతోషమండు
పామరుల కార్యములకుఁ గట్టుబొట్లనుంట
సద్గురూక్తుల నిలుచుట సంతసంబు. ౭

గీ॥ పట్టకుంపట తప్పెడ్డ పట్టఁదప్పు
విడువకుంపట తప్పెడ్డ విడువఁదప్పు
పట్టువిడుపులు పెద్దలవలన నెఱిఁగి
సత్పథంబునఁ జరియింప సౌఖ్యదంబు. ౮

గీ॥ తోఁచినటుచేసి చెడియె ముఁ దొవలఱేఁడు
చూచినదికోరి సీతయు శోకమొందెఁ
జూచుటయు యోజనయు మాని ధీచతురత
నాత్మతాదాత్మ్య మొందంగ నగును శుభము. ౯

ఆ॥ ప్రీతదియని యేది పథ్యంబుకాఁబోదు
కొత్తది యయినంత ఓఁతకాదు
కొత్తప్రీత లేదు గురు నిగమోక్తికి
సర్వకాలములఁ బ్రశస్త మదియ. ౧౦

గీ॥ ప్రీతదైనంత నెయ్యది పాడుకాదు
కొత్తదైనంతమాత్రాన గుణము లేదు
ఆత్మధర్మంబు ప్రీతదై యమృతసమము
అన్యధర్మంబు కొత్తదై హాలహలము. ౧౧

గీ॥ ఆపదలయందు స్థితిగతు లట్టునిట్టుఁ
దారుమారయ్యు ధర్మంబుఁ దప్పరాదు
మున్ను దొరిపది దమయంతి బన్నములను
బడియుఁ దమతమశీలముల్ విడువరైరి. ౧౨

ఆ॥ ఇహముఁ బరము నుంపు నెవ్వారికవ్వారి
కుండు మంచిచెడ్డ లుర్విలోన

నిహముఁ బరములేక యిల్లేదియూ లేది
పశులమందగాక పజిలమూఁక. ౧౩

గీ॥ కానఁబడుదానికంకెను గానరాని
దానియందున మతిఁ బెట్టి ధర్మమందు
స్త్రీలు బురుషులు నిలిచిరి ధీరవృత్తి
భరతఖండంబునందు స్వాభావికముగ. ౧౪

గీ॥ పుణ్యమని పాపమంచు నపూర్వమంచు
కర్మమని జన్మమంచు నాకంబటంచు
శాస్త్రమని వేదమని సాధుసంఘ మనియు
బగిగ్రహము లివిసూ జీవుఁ బట్టి నడప. ౧౫

ఆ॥ పియుని మీదిపేమ పిల్లలపైఁ బ్రేమ
యత్నమామలందు సతిఘలందు
గురులపైని భక్తి కుదిరిన యిల్లాలు
కలినిఁ గోటి కొకతె కానరచ్చు. ౧౬

---

52. రాధాకృష్ణానందాశ్రమము

శ్రీ రామమోహన గ్రంథాలయ శ్రీ శాఖాభవనాష్టమ వార్షికోత్సవము

(12—4—1940, బెజవాడ.)

క॥ రాధాకృష్ణాశ్రమ మిది
సాధింతురు తత్త్వమిందు సాధ్వీమణు లా
రాధయె జీవుఁడు దేవుఁడు
మాధవుఁ డిరువురును గలియ మంగళము లగున్. ౧

క॥ మగవాఁ డాడుదియును గా
దుగదా జీవుండు మేనితో భేదం బా
పగజీవుఁ డబ్ధిదేవుం
డగు నుభయులయోగమందు నానంద మిలన్. ౨

క॥ బోటులకు మిమ్మొబోటుల
కేఁటికి మాటికిని దెల్ప నెన్నటికైనన్
సూటిగఁ బెద్దలు చెప్పిన
మాటకుఁ బైమాట లేదు మదిపరికింపన్. ౩

క॥ పతియును, గురువులు, దేవుం
డతివల కందఱకు సేవ్య లగుదురు సతికిన్
మతిమతికి గురుఁడె దైవము
మతిలేమిని గతులు పెక్కు మదవతి కకటా! ౪

క॥ వేదాంతము "చాదస్థము"
కాదది ధర్మంబు నర్థకామములున్ సం
పాదించుఁ బుణ్య మక్షయ
మోదంబిడు మోక్షమార్గములు సులభములే. ౫

క॥ నారులకై శూద్రులకై
పౌరాణికగాథ లనిరి భారత మని ము
న్నేరీ! గీర్వాణంబున్
ధారాళముగాఁగఁ జదువు తస్వంగులెటన్. ౬

క॥ ఆమరభాషయు నాంధ్రము
వామాక్షులు విడిచి నేఁడు పామరభాషన్
గామింతురి నలువరాణికి
సామర్థ్యము కలుగ శక్తి చాలదె మనకున్. ౭

గీ॥ భవమునం జిక్కి చచ్చు నా బ్రతుకుకంటె
సమరమునఁ జచ్చి స్వర్గంబు చనుట మేలు
భోగములఁ జిక్కి రోగాల బుచ్చుకంటె
యోగినిగ శాశ్వతానంద మొంద మేలు. ౮

గీ॥ ఒంటరిగ నుండి యాపద నొందుకంటె
జంటగా నీద మేల్ భవసాగరంబు

వంధ్యగా తన జన్మంబు వ్యర్థ మగుట
కంఱె గొడుకులఁ గూఁతులఁ గనుటమేలు. ౯

శ్రీ॥ గోడసంచులు బొమ్మలకొలువు లాట
పాటలును పనిపాటలుఁ బడఁతి వేడ్క-
కత్తె నొనరించుఁ దాను వేడ్క-గఁ జరించుఁ
గొంపలను వీడి రచ్చలఁ గూడరాను. ౧౦

గీ॥ సంసృతిని మానిచేసెడు సంఘసేవ
సంకరమె కాక యదియు సంస్కార మగునె
పట్టువీడిన కొమ్మయై పడదె చెడదె
పడఁతి పతిదైవతంబుల పట్టుతప్పి. ౧౧

గీ॥ అందముగనుండి చెట్టున కంద మిచ్చు
తీఁగ యట్టుల మగనికిఁ దీవబోఁడి
కిందనే పాకులాడిన యంద మేమి?
దున్న లెద్దులు మేకలు దొరికుఁగాక. ౧౨

గీ॥ పశువులను జేయు రష్యను పద్ధతులకు
భారతసతీమణులు పాలుపడఁగ రాదు
మగలబిడ్డల సతిథుల మఱియు గురులఁ
బోషించుకంఱెను లేదండు పుణ్యమనుచు. ౧౩

గీ॥ కలియుగం బిందు ధర్మముల్ కలఁతఁ జెందు
కావఁదగుదురు కాంత లీ కలినరులను
కావ్యమే కాంత, కాంతయే కావ్య మండ్రు
సహజపాండిత్య విలసిత చాన గాన. ౧౪

గీ॥ అక్క-యై చెల్లెలై యమ్మ యగుచు మిగుల
పేరిమగల భామయై యలరించి కాంత
పూరుషుల నుపదేశించి దారి నిలుపు
తరుణియే తగుఁ బూనంగ ధర్మదీక్ష. ౧౫

53. స్వా స్థ్య గీ త ము

విజయవాడ—ఆరోగ్యవారము

2—1—40

గీ॥ దేవుఁ డున్నాఁడు మనుజుల దిద్ది పోఁగ
ధర్మ మన్నది యున్నది దారి తెలుపఁ;
బెద్ద లున్నారు తత్త్వంబు నెలువరింపఁ;
గర్మభూమినిఁ బుట్టు జిజ్ఞాసువులకు. ౧

గీ॥ భరతఖండంబు త్రిజగదాభరణ మిచట
వేదవేదాంగములు కళల్ వెలయుఁ దెలివి
మోదమును గూర్ప జనులకుఁ బుణ్యమార్గ
ములను జూపింపఁ బూనంబువలన మాన్య. ౨

గీ॥ తినుచుఁ దిరుగుచుఁ బిల్లలఁ గనుచు, జనులు
పశువు లట్టులఁ జరియింపఁ బాడికాదు;
ధర్మమున నర్థకామముల్ దగ గడించి
తుదిని మోక్షంబు సాధింప దొడ్డబుద్ధి. ౩

గీ॥ తల్లిదండ్రులఁ బోలి సంతాన ముంచు;
బలమునందు సుగుణమందుఁ దెలివియందు
గుణము పితరులయందునఁ గొఱఁతవడిన;
పందిపిల్లల యటు వృద్ధిఁజెందు మంది. ౪

ఆ॥ తల్లి కడుపుచేటు తనయులు ధర్మంబు
లేని గుంపు ప్రబలెనేని; ద్యూత,
మద్యపానములను, మచ్చరంబుల, యుద్ధ
ములను, మున్గుచుందు రి ముంచుచుందు రి. ౫

గీ॥ వరుస దోషత్రయంబును బాళ్ళు తప్పి
రోగము గుణత్రయంబు విరోధ మంది
రాగముఖమానసవ్యథల్ ప్రబలఁజేయు
వ్యాధి మొదటిది రెండవ దాధియండ్రు. ౬

గీ॥ శుకులు మానుమంతు లుండెరి భీష్ములను గలరె
సులభలను బోలు సుదతుల సులభ మెకన
నాండ్రుమగలును గార్హస్థ్యమండె నిలిచి
మనుచు టది మేలు సర్వధర్మముల నిలను. ౭

గీ॥ దంపతిసపర్య సలిపిరి ధర్మ మెఱిగి
యతుల వసుగులఁ బోషించు టధికభక్తి
వృద్ధిగాంచంగ వంశాలు పెంచినారు
తొంటి పృథివీశ్వరులు గృహస్థుల నెఱింగి. ౮

గీ॥ గురుఁడు దైవంబు లేనట్టి నరులు నేఁడు
కాపురంబులుసేయుట కట్టిపెట్టి
పూటపూళ్లను గాలంబు బుచ్చుచుంట
పుచ్చుటయె చూవె యాభాస భోగములును. ౯

గీ॥ తిరముగా నుండు నొక్కటి తిరుగు నొకటి
రెండు తూల్ చేరి తిరుగలి యండి విసరు
విడివిడిగ నుండెనేనియు విసరుతూళ్ళు
తూళ్ళెయూ భారమగుఁ గాపురంబునట్లె. ౧౦

గీ॥ ధీరురాం డ్రుండ్రు కొందఱు తీవఁబోండ్లు
తీఁగ లాలంబరహితమై సాగఁదగదు
కాపురము భారమని మాను కాపురుషుఁడు
సంఘమున కెల్ల చేటు నిస్సంశయముగ. ౧౧

గీ॥ సతుల నేడ్పించు పురుషులు శాపదగ్ధ
లతివలును బూరుషుల నేచ నధమురాండ్రు
పూవుఁ దావియునుం బోలి పురుషుఁ డతివ
పొంది పొసఁగిన లోక మామోద మొందు. ౧౨

గీ॥ పిల్లలం గని పెంచుట తల్లియగుట
బరువు కొందఱు కదియును బరువు కాదు

పురుషుఁ డొకజాతి యొకజాతి పొలఁతి యంచు
జాతియగు నెట్లు కలియక సతియుఁ బతియు. ౧౩

గీ॥ తల్లిలేనట్టి పిల్లయుఁ దండ్రి లేని
పిల్ల లొంటరిగా నుండు వెలఁది పురుషుఁ
డరయ దేశంబునకు నెంతబరువు వీరి
దిద్ది పోవంగఁ గలఁ డెట్లు దేవుఁడైన. ౧౪

గీ॥ రెండు సగములు మగువ మగండు రెండు
నిండురూపగు శక్తి శివుండుపోలె
నొక్క సగ మెంతగా సాఁగి యూగెనేని
గోలయగుఁ గాని యొక్కింతమేలు లేదు. ౧౫

గీ॥ మానసవ్యాధు లన్నియు మాసిపోవుఁ
బొంది పొసఁగిన నింట నానంద మెదవు
దైవగురు భక్తిగల్గిన దంపతు లిల
ధర్మమూర్తులు వారని తలఁపరమ్మ. ౧౬

గీ॥ నాగరికులము మేమన్న నాఁడె మేమి?
నడవడియె నాఁడమై కీర్తి నాతి కిచ్చు
చదువుకొన్నా మటన్న పాశ్చాత్యమేమి
సతులు పతులను బిడ్డల సాఁకరేని. ౧౭

గీ॥ పాలు చాలక డబ్బాల పాలుచేసి
భాగ్యమని యెంచి దాయీల పాలుచేసి
పాలుమాలికఁ గాఫీల పాలుచేసి
బాలకునిఁదల్లి రోగాల పాలుచేయు ౧౮

గీ॥ పిడుతతోఁ బిల్లవానికిఁ బిడుకదాలి
నన్ను మును వండిపెట్టెడు నమ్మకలదె?
మేకులను బోలు తప్పెల మెతుకుఁబెట్టి
పొట్టఁబెంతురు తల్లులు ముందెఱుఁగక. ౧౯

గీ॥ అందమారోగ్యమును గూడునట్లు లెన్నో
పద్ధతులఁ బెట్టినార లాభరణములును
బసుపు కుంకుమ పూలును స్వర్ణరత్న
హారములు వాని ధరియింపనగును దెలిసి. ౨౦

---

54. స్వా త ం త్ర్య ము

19—2—40

వి జ య వా డ స్త్రీ ల స భ

క॥ స్వాతంత్ర్యంబన నెయ్యది
ఖ్యాతిగఁ బురుషులును స్త్రీలు గాంక్షింతురు ము
న్నే లెఱుఁగు దాని కిపు డెది
భూతలమునఁ గలిగె వివరముగ రూపింతున్. ౧

గీ॥ స్వపదమారయ బ్రహ్మవాచకమటంచుఁ
ద త్త్వవేత్తలు పల్క స్వాతంత్ర్యమఁగ
ధర స్వతంత్రులనఁగఁ జెప్పఁదగినవాఁడ
బ్రహ్మభావం బహో! దానిఁ బడయువారు. ౨

గీ॥ బమ్మ బొమ్మలఁ జేయంగవలసెఁ గలువ
ఱేఁడు తమ్ములఱేఁడును రేయుఁబవలు
వేళదప్పక వినుపీఁది వెడల వలసె
బన్నములు పడిపడి హరి బడలవలసె. ౩

గీ॥ అయవారంపుఁ బునుక దిగంబరంబుఁ
బాఁపపేరులు సామేసఁ బడఁతిఁదాల్చి
కొండకోనల బూచులపింఛతోడ
నుండవలసెను గాదె మృత్యుంజయుండు. ౪

గీ॥ కర్మతంత్రంబునందు జగంబు దగుల
నెనసికున్నది స్వాతంత్ర్య మించుకేని

నలుఁడు రాముఁడు నసుదేవనందనుండు
తాముఁ దమవారుఁ జింతలఁ దగులుకొనరె ? ౫

గీ॥ భరతఖండంబునందునఁ బ్రజలు బక్క-
చిక్కి-యుండంగ నెట్లుండిరొక్కొ యితర
దేశములను స్వతంత్రులై లేశమేని
కొఱత లేకుండ నున్నారొకో యరయఁగ. ౬

గీ॥ సీత ద్రోవది దమయంతి శీలవంతు
లరయ సులభయు, మీరి వెంగమ్మ నేయి
పాలు దాఁగిరె పండిరె పూలలోన
నింతు లెంతటి వారయ్యు నేమిగాసు. ౭

గీ॥ వేదశాస్త్రాల నమ్ముచు విభులఁ గొలిచి
భారతాంగన లిట్టులఁ బడిరె చెడిరె
యత్తమామల గురువుల నరయకుంట
లాతి సీమల సతులవిభూతిఁ గనిరె. ౮

గీ॥ అతిథి యభ్యాగతియును గృహంబు గురువు
లనక తిరిగెడి వారు భాగ్యంబు గనిరె
సతులు పతిదైవతంబులు సచ్చరిత్ర
లిలను జెడిపోయిరే పెఱలెలమిఁ గనిరె. ౯

గీ॥ ఎవరి ధర్మంబు వారికి నెక్కు-డగుట
నొకరి కృత్యంబు లొకరు చేయుటయుఁ దగదు
చిన్న బుద్ధులు మనవౌట శ్రేయమెదిరొ
హేయమెద్దియొ వేదంబులే వచించె. ౧౦

గీ॥ వేదశాస్త్రాల గురువుల వెట్టివాండ్రు
నమ్మినారని వానిఁ బోనాడి యాడి
స్వైర మార్గంబులంముఁ బాశ్చాత్యులేమి
వారుకున్నారొ తగదె నేఁడారయంగ. ౧౧

గీ॥ ఎవరి లోపంబు వారికే యెఱుఁగరాదు
పరులు దెలిపిన యందాక, గురులు వేద
ముల నెఱిఁగి కాదొకో ధర్మములు వచించు
టాది మధ్యాంతముల నరుఁ డరయఁగలఁడె. ౧౨

గీ॥ లాభమని చేసి నష్టంబులను గణించి
మాను మానవుఁడు పశుసమానుఁ డనిరి
శంకరులు మున్ను సూత్ర భాష్యమున బుధుఁడు
ధర్మమనిచేయు మాను సధర్మమనుచు. ౧౩

గీ॥ పుణ్య మని దుర్ఘటంబులు పూనిచేసి
రఘు మని త్యజించి రెట్టి మోహములనేని
పాపమని పుణ్యమని భగవంతుఁ డనుచు
బ్రదికి తరియించి కూర్చిరి భద్రమనుచు. ౧౪

గీ॥ వేద మనుమాట లేనట్టి వెంగలులకుఁ
బాప మనుమాట లేనట్టి పామరులకు
దేవుఁ డనుమాట లేనట్టి తెంపరులకు
నాచరింపంగరాని కృత్యంబు కలదె. ౧౫

గీ॥ అర్థకామంబులకునై యహంకరించి
గ్రామ సింహంబు లట్ల సంగ్రామము లొగి
సలుపుచున్నార లకట పాశ్చాత్య లిప్సు
డా ర్తరక్షణకై చేయ రాహవములు. ౧౬

గీ॥ ధర్మ మన్నది లేనిచో ధరణి హద్దు
పద్దు లెటులుండు నెవనికి బలముకలుగు
నర్థకామంబు లాతఁడే యనుభవించు
నియమములు వోవఁ జెడునుబో నీతి జాతి. ౧౭

గీ॥ ధీరులై కూల్చుచున్నారు దేవళములు
జండెములఁ దీయుచున్నారు సాహసమున

కాపురముమాని విడివిడిగాఁ జరింతు
రడ్డములుదోర్చి కుడిచెద రన్నికూళ్లు. ౧౮

గీ॥ దేవుఁ డొనరించునవికొన్ని తెలివిమాలి
మనము గావించునవికొన్ని మనలఁ జెఱచు
శాసనంబులు గొన్నింటి సాహసంబు
లన్ని చెఱపంగ మర్యాద లన్నియుఁ జెడె. ౧౯

గీ॥ సహగమనముల సల్పిరి, సన్న్యసించి
నియమమున నింటఁ గాలంబు నెట్టి రబల
లయ్యుఁ, బతివ్రతములు గార్హస్థ్య విధుల
నిర్వహించిరి ధర్మంబు నిలిపినారు. ౨౦

గీ॥ ఎఱిఁగి చెప్పిన నామాట లింతులార
వీనులొగ్గుచు వినుఁడల్ల వేదవిహిత
మార్గమునకన్న లేదింక మార్గమొండు
సంసృతినిదాఁటి సుఖియింప సతుల కెందు. ౨౧

గీ॥ శంకరులఁజేసి భర్తల శక్తులెరి
అమ్మలై పోర్చి రందఱి కన్నమిడుచు
సంపదాయంబు పోషింతుర్ సతులు మున్ను
నేఁ డికెటు పోవుచున్నార లాఁడువారు. ౨౨

---

55. రా జ మ హే ం ద్ర వ ర ము

ఆంధ్రయువతీ సంస్కృతకళాశాలా సాంవత్సరికోత్సవమున
అధ్యక్షత వహించినపుడు
ది 17—4—1936

శ్లో॥ రాజతే రాణ్మహేంద్రస్య రాజధానీ సదా నవమ్
అధునాచ పురా యస్యాం భారతం భారతీ శుభా. ౧

శ్లో॥ లక్షణంచ తథాలక్ష్యం యత్రాభూ దాంధ్రవాసినామ్
భాషాయాః ప్రథమం తస్మై క్షేత్రరాజాయ తే నమః. ౨

ఉ॥ భానము లెన్ని యేఁ గలుగు స్వాంతమునందున నాకు నేఁడు గో
దావరితీరమందు విబుధప్రకరంబులు స్నానసంధ్యలన్
సావనదీక్షలన్ వివిధశాస్త్రవిమర్శల సాధుపూజలన్
బావనులౌట నాయెదుట నాటకమట్టులఁ గాన నొఁగదా. 3

శా॥ శ్రీగోదావరితీరవాసమును వాసిం జేసి పూతాత్మలై
రాగద్వేషములన్ ద్యజించి సతతబ్రహ్మానుసంధాన స
ద్యోగం బూని భవాబ్ధి గోష్పదముగా నుంకించి లంఘించుచున్
వాగర్థైక్యవిమర్శనేయు ఘనులన్ బ్రహ్మణ్యులన్ గొల్చెదన్. ౪

క॥ యోషామణు లాద్యంబగు
భాషం ద్రైలింగ్యభాషఁ బాల్జిష్ణత వడయన్
భాషాయోషామణులై
భూషింతురు భారతీయభూమిన్ భూమిన్. ౫

ఉ॥ ఎంతకు నచ్చెనేని చెడనీయక విత్తము మెట్టు లెట్టులో
కొంతకుఁ గొంతయే నిలిపికొన్నది గౌతమి యార్యవిద్యలే
పాంతమునందుఁ బండితులఁ బాల్జిష్ణులఁ బెద్దలఁ గోసనీమసున్
స్వాంతమునన్ భజంతును సభన్ వినుతింతును భక్తి నెంతయున్. ౬

శా॥ దాక్షారామ మనంగ మోజుపడి గర్ధంబందు భీమేశుఁ బ్ర
త్యక్షంబుం బొనరించు నాంధ్రకవితాధౌరేయు శ్రీనాథునిన్
వీక్షింతున్ గవిసార్వభౌముని మనోవీథిన్ జగన్నాథ హా
ర్యక్షున్ బండితరాయునిన్ బులుసువిద్వారణ్యులన్ శ్రోతులన్. ౭

క॥ ఢిల్లీని వారణాసిని
దెల్లని విఖ్యాతిఁ గన్న ధీరులఁ గనునో
తల్లీ! గోదావరి! నీ
పిల్లల దీవించి జ్ఞానభిక్ష కొసఁగుమా. ౮

చ॥ తిరుపతి వేంక టేశకవిధీరులఁ గృష్ణకవీశ్వరేశునిన్
వరవసురాట్కవిన్ నరసవాఙ్మయపుణ్యనరసింహసత్కవిన్

దరతమముల్ గణింప కెదఁ దత్పరతఁ భజియింతు నెంతు ముఁ
సరసత యెందుఁ గల్గునట శారద నాకుఁ గనంగవచ్చుటఁ. ౯

క॥ ఇరుగడలఁ గళాశాలల
నిరువురు చదువంగ బురుషు లింతులు గోదా
వరి! పోషింతు విరువురుఁ
నరమతులై యుంటకా శుభంబు జగతికిఁ. ౧౦

గీ॥ విత్తకారణంబు విద్యయూట నిజంబు
వినయమును వివేకమును స్వధర్మ
దీక్ష చిత్తశుద్ధి మోక్షమందు నపేక్ష
సాధుసేవ దాని సత్ఫలములు. ౧౧

క॥ బ్రిదుకుటకా చదువుట? యీ
చదువులు బ్రిదికింపఁగలవె చచ్చెడువాఁఁ
సదసద్వివేచనంబున
వెదకుట సుమి ఫలము వేదవీథుల నజునిఁ. ౧౨

శా॥ రాజుల్ పోయిరి రాజ్యముల్ చనియె ధర్మం బెల్లెడన్ మాసె హా
బూజుల్ వట్టెను విద్య లన్నియును సంపూర్ణుల్ గనఁ రారు స
త్తేజం బించుక తాల్చు వారి కెచటన్ దిక్కన్న దే లేమిచే
నేజాడన్ వెలయంగలేరు జడలై హీనప్రభానంబునఁ. ౧౩

మ॥ తమధర్మంబె బలంబుగా నిలిచి రీ ధాత్రీతలంబందు ని
క్కముగా నైశ్యులు సర్వసంస్థలను సాఁకంబూని యీ తెల్గుదే
శములో నాళము నారివంశ మది పాశిశ్యంబునుం గాంచె నెం
దమరున్ సద్గుణ మద్ది చెప్పఁదగుఁ గాదా సాధు సద్దోష్మలోఁ. ౧౪

గీ॥ ఒక్క లక్ష యిచ్చె యుపతీజనంబులు
సంస్కృతంబు నేర్చుశాల కవుర!
రామలింగసెట్టి ధీమంతుఁడో నిట్టి
దక్షుఁ డెందుఁ గలఁడు దాతలందు? ౧౫

ఉ॥ కోమటులందు సత్కవులు గొందఱుఁ గానఁగవత్తు రందులో
దోమకులుండు గుప్త వినుతుల్గనె నాళము కృష్ణరాయఁడున్
గోమలమైన సత్కవితకుం గుదురైన బుధుండు ముందుముం
దేమహితుండు నేమహిళ లెప్పుడు పైకిఁగనంగవత్తురో. ౧౬.

క॥ కామాక్షికృపన్ బత్తుల
కామాక్షమకబ్బె నాంధ్రకాంతామణులన్
ధీమతులఁ జేయు సుకృతము
సామాన్యమె యిదియు పూర్వజన్మఫలంబే. ౧౭

ఉ॥ లోకముఁ జూచి యించుకయు లోగక సర్వము బ్రహ్మమంచు నా
లోకనసేయఁగల్గెడి సులోచన మీఁగల జ్ఞానవిద్యలన్
సాఁకెడువారు లేమిని విషాదము పుట్టును భారతావనిన్
లౌకికవిద్య లేఁడఁ బ్రిబలంబగుచుండెఁ గలిప్రసక్తిచేన్. ౧౮

ఉ॥ స్త్రీలను బాగుజేయు టది దేశము నంతయు బాగుసేయుటౌ
శీలము ధర్మముఁ బలమునుఁ జేడెల కయ్యవి నిల్పకున్న నె
క్కాలము నార్యసంతతికిఁ గల్గునె సేమము లాభ మింతకున్
మూలము స్త్రీలు వారి పరిపూర్ణత పూర్ణత జాతికంతకున్. ౧౯

---

56 హిందూసుందరి పత్రికాశీర్వాదము

శా॥ హిందూసుందరి హిందుసుందరుల కెంతే బుద్ధియున్ విద్య లా
నందంబున్ సమకూర్పఁగా జనపు యత్నం బొంధ్రిదేశంబులో
నం దీక్షం గొని ముప్పదేండ్లుగ స్వతంత్రంబైన మార్గంబునన్
జందా లిచ్చిన నీయకున్న నెటులో సైరించి యిక్కట్టులన్. ౧

మ॥ వరబౌలాంత్రిపువంశదీపకుఁ డనన్ బ్రిఖ్యాతుఁడై నట్టి సుం
దరరామాఖ్యుని చెట్టఁబట్టి పలువిద్యల్ నేర్చి యీ పోడ్మి హె
చ్చరికన్ జేయఁగ శేషమాంబిక కళాసంపత్తితోఁ జారుచా
తురితో ముప్పది యేండ్లుగా నడుపు హిందూసుందరిన్ విందుగన్.

చ॥ మగువల కొక్క పతివ్రత సమంచితరీతిని నిర్వహించునే?
మగువ యొక్క వట్టి నగుమాటలఁగాక స్వధర్మబోధకం
బగునటు లార్యతత్త్వము మహర్షులమార్గము లాంధ్రిభాష కిం
పగునటు శేషమాంబిక పరాంబిక సత్కృప నెట్టు లెట్టులో. 3

చ॥ అల, పులుగుర్తి లక్ష్మినరసాంబిక చూడమ సీతమాంబయున్
జెలులయి తోడుఁగాఁ బనులు సేయ నమేయవిధాన మూని బా
లల కొక పాఠశాల, సకలపత్రికటాంధ్రినిలింపపు స్తకం
బుల కొకశాల, దీక్ష నడపుఁ బురి శేషమ యాత్మతృప్తికై. ౪

గీ॥ బాల్యతారుణ్యములు దాఁటి ప్రౌఢ యయ్యె
బేలతన మేఁగె భూరివివేక మొదవె
శ్రద్ధయును భక్తి పరమార్థబుద్ధి కలిగె
హిందుసుందరి వందగు డెందమునకు. ౫

ఉ॥ చిన్నతనంబునుఁ గడచె శ్రీహరిసత్కృప సాధుసేవచే
దిన్ననిభావముల్, నిగమ దేశిక దేవబుధాళి మెచ్చఁగా
వన్నెఁగ బల్కుసుందరి నవంబగురీతి మనోహరంబుగా
మున్ను మహామహుల్ పలుకుబోధనులఁ బ్రతిమాసమాస్థతోఁ.

ఉ॥ భారతభారతీమహిమపారము సిద్ధికిఁ గర్మరాశికిఁ
సారము తారకం బనుచు సారసనేత్రల కెల్లఁ జాటఁగా
భారము హిందుసుందరికిఁ బైఁబడియున్నది సర్వసత్కళల్
గూరిచి యార్యధర్మములకుఁ స్థితియుఁ గతి నిల్పఁగాఁదగుఁ. ౭

సీ॥ గుజ్జనగూళ్లతో గోటిముద్దలతోడఁ, జిల్కపందిరితోడ గిల్కతోడఁ
జిన్నయన్నలతోడఁ జెల్లెళ్లతో,నాట,పాటలతోఁ ముద్దుమాటతోడఁ
జదువుసంధ్యలతోడ,సాధుసేవలతోడ,వడుగుపెండ్లిండ్ల సందడులతోడ
బుద్ధిచెప్పటలతోబుజ్జగించుటలతో,నుపచారములతోడనోర్పుతోడఁ,

గీ॥ దల్లి పిల్లలఁ దన్పు విధంబుగాఁగ
లలితపద్యంబులకు వ్యాసములనుగూర్చి

చి త్త మలరించి పోషించి శివము పెంచి
హిందుసుందరి లాలించు నెల్ల ప్రజల. ౭

మ॥ అనుభూతిఁ సకలంబునుఁ దెలిసి యాద్యంతంబు రాగాదికం
బున నెప్పట్టుననైన బొంకని మహాపుణ్యాత్ములౌ నాప్తు లా
డిన మాటల్ పరమ ప్రమాణ మని రూఢిం జాటి యీ యాంధ్రభూ
మిని భామామణులఁ స్వధర్మమునఁ గూర్మిఁ నిల్పఁ బెట్టందగున్.౯

---

57. కాకినాడ విద్యార్థినీ సమాజ వార్షికోత్సవ సందర్భము

ఉ॥ అర్థిను లుందు రెయ్యెడల నాభరణాలకుఁ గాకినాడ వి
ద్యార్థిను లీ సమాజమున నాంధ్రిమునఁ సురభాషఁ గాంతు రి
ద్ధార్థములఁ సతీమణుల కాస్యల పద్ధతు లిష్టమైనచో
సార్థకమాను జన్మములు సత్యము భారతభూమిలోపలఁ. ౧

చ॥ పురుషులలోనె సంస్కృతము పూజ్యతఁ గాంచుఁగఁ గాకినాడవా
రరుదుగ బాలికామణుల కాదర మొప్పఁగ దేవభాషలోఁ
జొరవ కుదుర్చుచుండు టది చూడఁగ నిద్ధర బీజధర్మ మీ
శ్వరుఁ డెటనో యెఱెట్టొ పరిపాలన చేయుట గాననయ్యెఁడిఁ. ౨

శా॥ లోకా వెంపటి నంశ్యసన్మణులు వాక్కుం జేయి సాయంబు నీ
నేకార్యం బవలీలఁ జేయుచుఁ గడున్ వృద్ధత్వమందేనియుఁ
జీకై యుండిన వేళలం దయిన నీ శేషాంబ ధైర్యంబుగాఁ
బ్రాఁకుఁ సిద్ధిఁ గనుఁ సమాజమున విశ్వాసంబుతో నన్నిటఁ. 3

శా॥ కన్నుల్ కాలును గేలు చక్కఁబడె వీకం దా సభామధ్యమం
దు న్నిల్వంబడి పత్రికం జదువఁ గాంతుఁ శేషమన్ దూరమం
దున్నన్ నామది, మాట కేమి! యిటు లత్యుత్సాహముం బూని యే
యన్నుల్ ముప్పదివత్సరాల్ కడఁక విద్యాసేవకుం జాలిరే? ౪

శా॥ తా నెట్లోయటు నెచ్చెలుల్ కడఁగి విద్యాసేవలన్ బూనఁగాఁ
దా నెట్లో యటు సాధులందఱును విద్యన్ దేల్చఁగా బిడ్డలక్
దానెట్లో యటు లార్యధర్మములఁ జిత్తంబుంచ విద్యార్థినుల్
తా నీ నేలకు మేలుబంతి యటు బాలాంత్రింపు శేషాంబయౌ. ౫

---

58. శ్రీమతి బాలాంత్రపు శేషమ్మగారి షష్టిపూర్తిప్రశంస

ఉ॥ ఒంటిఁగ ముప్పదేం డ్లిటుల నోర్పున నేర్పున మాసపత్త్రికన్
దంటలమారి కాలమునఁ దద్దయుఁ బూనిక నిర్వహించు నీ
నంటి మఱొక్కఁ తెన్ గనము పల్కుట చుల్కన, శేషమాంబ వా
ల్లంటుల మేలుబంతి వని కాంతురు నిన్నునె కార్యదీక్షలన్. ౧

ఉ॥ మోదముతోడఁ బెంచెదవు పుత్త్రికఁ బత్త్రిక నొక్కరీతి సం
పాదకురాలవై కళలఁ బొండితి వ్యాససమృద్ధిఁ గూర్చి నీ
మాదిరి సంస్కృతంబును గుమారికలం జదివించువార లి
మ్మేదిని లేరు నీ కెపుడు మేలు దలంచెద శేషమాంబికా! ౨

శా॥ పాశ్చీనోక్తుల నీదుపత్త్రికల నిల్పంజూతు మేలేర్చి య
ర్వాచీనోక్తుల గూర్తు, సద్గురుల ధీరస్వాంతవై కొల్చి, యి
వ్వీచీమధ్యమునందు నిల్వఁబడి సంవేద్యంబు రూపింతు నీ
దౌ చాతుర్యము శేషమాంబిక పరిశంసార్హంబు లోకంబునన్. ౩

మ॥ కలిసంపర్కము దుర్నివార మది కల్గన్ గల్గు నెన్నేనిఁ; బె
ద్దల బోధంబున *దానిఁ దోచి, పరమార్థపాపకంబైన బు
ద్ధులతో హద్దులనుండు సాధ్వులకుఁ జేతుల్ మోడ్తు నీ భారతీ
యుల రక్షింతురు, వారి కీడెవరు లేరో శేషమాంబాసతీ! ౪

క॥ కాలపరివాహమునఁ బడి
కాలూనఁగలేక యెట్టిఘనులుఁ జారఁ
స్త్రీలకుఁ బత్త్రిక నడపుచు
శీలము నిలుపం గడఁగెడు శేషమఁ దలఁతుఁ. ౫

---

* దాని = ఆ సంపర్కమును.

క॥ భారము వేణీభారము
నారీజనమునకు నేఁడు నానాటికి నే
భారంబు సైపుదురు సం
సారంబే భార మనెడు సమయము వచ్చెన్. ౬

క॥ మనువులకె మనువు లయ్యెన్
జనుగుఱుపన్ మనవియయ్యె సంతతికేనిన్
జననిగ నుంటకె మనవులు
వనితల కే మిట్లు వచ్చె భారతభూమిన్. ౭

క॥ ధవు మాఁపవుఁ గొలువక భువి
వివిధములగు వృత్తులందు వెలఁది వెలఁదియై
శివ! శివ! పడమరఁ దిరుగుట
శివమె త్తఁగఁజేయునకట చేడెల కెందున్. ౮

క॥ బోనంపుఁబెట్టకూటికి
మానిను లాసించి వంట మఱచుచు నుండం
గా నాతిథ్యము లెక్కడ
నీ నాఁటికి ముందు ముందు నెట్టివి యగునో. ౯

క॥ సులభంబు పెండ్లి మానుట
సులభలు గావలదె వట్టి సోయగమునకా?
సులభంబు తలలు పెంచుట
సులభమె వెంగమ్మ లగుట సుదతుల కెందున్. ౧౦

క॥ మీఱుంగవచ్చు నానల
మీరా లయ్యెదరె? పేర్మిమీఱి సతతముఁ
గౌరీవిభు చెలికాని స
హోరాతర్మిఁ గొలుచుచుండు నుత్సాహముతోఁ. ౧౧

గీ॥ విభులు పతితులైన వెలఁగులు తమ శీల
మునన పతులఁ బట్టి మునుఁగనీక

యుద్ధరించుచుండ నొకకొంద ఱీనాఁడు
మునిఁగి మగలఁగూడ ముంతు రకట. ౧౨

క॥ తెనుఁగుం దేశపు వేసము
తెనుఁగుం బాసయును జదువఁ దెనుఁగుం గృతులుఁ
దెనుఁగుం బాటలరుచులుఁ
దెనుఁగుఫురంధ్రీలకుఁ గూర్చు దెసలఁ యశమున్. ౧౩

మ॥ సతి బాలాంత్రిపు శేషమాంబ యను విశ్వఖ్యాతి నే డబ్బె; ను
న్నతనారీమణి కింతకంఁటె గలదా ? నానాఘముల్ తోడనే
సతినిఁ గన్న నడంగిపోవు ననిశాస్త్రంబుల్ వచించుఁ నమ
స్కృతికిఁ లింగము నీడుఁ జూడరుగదా యెన్నంగనుం బండితుల్.

శా॥ స్త్రీలై యుండి సతీత్వముం గనిన సాధ్వీరత్నముల్ బూరుషుల్
చాలం బూజ్యు లటంచు వేదములఁ దెల్పంగా వృథాభేద మిం
కేలా చేయుదు రేరియందు గుణముల్ వృద్ధిం గనుఁ వారలే,
ఱాలో? స్త్రీలో? గుఱాలో? యే వయిననుఁ రత్నంబు లందుర్గదా!

---

59. భర్తృవియోగదుఃఖితయగు సతి శేషమాంబగారికి

ఉపదేశము

ఉ॥ అమ్మరొ! ముందువెనుకలె ప్రయాణము సిద్ధము నేఁడొ? రేపొ? దే
హ మ్మది నశ్వరమ్ము, పరమార్థమె శాశ్వత మెంతవారలుఁ
బొమ్మలు కర్మసూత్రమునఁ బోవుచు వచ్చుచునుందు రెందు స
ర్వమ్మును బ్రహ్మ, మన్యము ప్రపంచమునందు నొకండు లేదహో!

శా॥ భావింపంగ జగమ్ము లన్నియు నగుఁ బ్రహ్మమ్ము జీవాళియుఁ
బోవుఁ వచ్చు తరంగపాళి యటు లంభోరాశిలో పౌరుషం
బా వాగీశసుఖామరాళికి యసాధ్యం బేను నీ వేడ? సం
సేవింపందగు సద్గురూక్తుల నిఁక శ్రీశేషమాంబాసతీ! ౩

శా॥ ధన్యత్వంబును గన్న జీవితము మాతా నీది, నీ తాల్మి సౌ
జన్యంబున్ దయ తేటమాటయును విశ్వాసంబునుం జెల్మియున్
మాన్యల్ మెచ్చిరి; హిందుసుందరి జగన్మాన్యం బహో! లేరు నీ
కన్యల్ స్వీయులు నెల్ల రొక్కటియె సుమ్మా, శేషమాంబాసతీ!3

శా॥ సౌందర్యంబును సాధుసేవయును విశ్వాసమ్ము దాతృత్వ మా
నందంబున్ సహజమ్ముగాఁ గలుగు నీనాథుండు నిస్వీడిపో
గుండున్ లోకమె నీమదిన్ గలుగు గగ్గో లెన్నఁగానౌనె? యా
నందంబౌ నల బ్రహ్మచింతనమె కృత్యం బక్క నిత్యం బిఁక. ౪

శా॥ సన్నాహ్యసం బది వచ్చెఁ బూర్ణముగ నీ చారిత్రిమందున్ సతీ
త్వన్యాయంబున నెల్లవారలకు సద్ధర్మమ్ముఁ దెల్పన్ మహో
పన్యాసంబులఁ బత్రికల్ నడపి విశ్వశ్రేయముల్ గూర్పుమా
యన్యంబుల్ కలిచోదితంబులు సహస్రారంభముల్ దంభముల్. ౫

శా॥ నీకున్ సేవయొనర్చి ధన్యతఁ గనున్ నీయల్లుఁడున్ గూఁతురున్
నీ కంచంబున నీదుపిల్లలుగ సాన్నిధ్యంబునం బెర్గి సు
శ్లోకత్వంబును గన్న యెల్లరును సంశుద్ధాంతరంగంబులన్
నీకై యూఁతగ శేషమాంబ! నిలుతుర్ నిర్మిదర్భాస్థలై.

శా॥ ఆధివ్యాధులు లేక జీవితము శేషాంబా! యిఁక ధ్యానమున్
బోధంబున్ జపమున్ దపంబు శుచి సంపూర్ణత్వమున్ గాంచ దు
ర్బోధన్ దిద్దుచు నాశ్రితావళికి సద్వృత్తంబు గల్పించుచున్
సాధింపందగు సద్గురూక్తులను మోక్షం బాస్తికోపాస్తిచే. ౭

హిందూసుందరికి

శా॥ తల్లిం దండ్రియు నేఁడు తల్లియగు శ్రద్ధంబూని శేషాంబ రం
జిల్లున్, నేఁడు దివానిశంబు మృదుసంసేవల్ బొనర్పంగఁ బో!
చెల్లున్ నీదు ఋణంబు సుందరి భవచ్ఛ్రీలున్ గళల్ శక్తియు
ద్వల్లావణ్యములామెమూలమునఁజూ తాల్చెన్ బుధుల్ మెచ్చఁగన్.

———

60. కొళ్ళకూరి మహాలక్ష్మి సుందరమ్మ నిర్యాణము

19—7—41

గీ॥ నీ పరిమాణబుద్ధి నీ త్రికరణశుద్ధి, నీమనశ్శక్తియుక్తి నీ మృదూక్తి
నీ విరక్తి రక్తి నీ పతిభక్తియు, స్త్రీలలామములకు మేలుబంతి. ౧

చ॥ ఇరువదియైదు వర్షములకే శతమానము నిండె నీకు సుం
దరి వరలక్ష్మి శారద ముదంబునఁ గొల్వఁగఁ జెల్వుమీఱు శాం
కరిఁ బురుడించుచుఁ సిరియు జ్ఞానము శక్తియుఁ గల్గి వెల్గుచున్
హర హర మండి యారితికదా! జగ మంతయు ముస్గఁ జీకటిన్. ౨

మ॥ కలిలో నాలవపాలు ధర్మమని వక్కాణింతురే, నీ పాలిటన్
వెలయన్ ధర్మము నాల్గుపాళ్ళనుచు విద్వేషించి నీ యాయువున్
గలియే మిగ్గెను బంకజాతములు గందంబోవునే యెందునేఁ
దొలిజామే జలజాప్తుఁ డాకసముఁ దొడ్ తుండెవెల్గున్ దగన్. ౩

క॥ మిన్నేటి మన్ను వెన్నయు
వెన్నెల తెలివియును గళలు విన్నాణముగా
సన్నలువ కలిపి సుందరి
ని న్నిర్మాణ మొన్మనర్చె సిజధీగరిమన్. ౪

ఉ॥ అంతరమందు బాలను నిరంతరముఁ భజియించువారు బా
లాంతరులై త్రిలింగనసుధామయులంచుఁ బ్రసిద్ధికెక్కినా
రెంతయు సుందరాంబ జనియించెను వారలలోన స్వాంత మ
త్యంతము శ్రీసదాశివ పదంబుల మోదమునొంద విందుగన్. ౫

61. పో ణ కా క న క మ్మ గా రి కి

ఓ దా ర్పు లు

ఉ॥ ధీరత నీఱుఁజేయు; నతిదీనత మాంద్యముఁ జిత్తమందుఁ జే
కూరుచు ధీప్రచారము వికుంఠితమౌ స్వవచఃప్రవృత్తి ని
స్సారమగుఁ గనం గనఁగ సర్వజగత్ప్రళయంబు దోఁచు హా!
కూరిమిబిడ్డఁడైన వెతఁ గుందెడు ని న్నెటు లూరడింతునో! ౧

చ॥ నగవకుమంచు నెట్లకట! వ్రాయఁగనేర్తును? బిడ్డపోక కా
పగవలెఁ బాఱుశోక మెటు లాపఁగనోపుదు? శాస్త్రయుక్తి లె
న్నగ వగ మాన్పఁజాలు? నల పాండవమధ్యముదుఃఖ మా పదా
ఱుగురచరిత్ర మించుకయుఁ ద్రోయఁగ నో కనకమ్మ, చాలెనే? ౨

చ॥ కలుగక కల్గ కొక్కతియ కల్గెను గన్నియ నీకు దాని భూ
తలమున నిల్పఁ డా విధి వృథా! కనకమ్మరొ పాపమమ్మహో!
కలిమియు లేమియున్ మఱి సుఖంబును దుఃఖము దైవదత్తమై
కలుగును జీవకోటి; కని కాంతురు ధీరులు చిత్తశాంతినిన్. ౩

ఉ॥ చచ్చెడువార లెల్లరును సత్యము! నిత్యము బ్రహ్మ మొక్కఁడే
సచ్చదుగా యథార్థము జనంబున కో కనకమ్మ! శాంతితో
సచ్చరితుల్ మహామహులు సర్వ మెఱింగియుఁ జచ్చినట్లుగాఁ
బుచ్చెద రీ జగాన నెటొ పొద్దిద్దులు సద్గురుబోధ మెంచుచున్. ౪

క॥ భోగమురోగముప్రియులవియోగముయోగమ్ముఁగల్గుచుండునుదానై
రాగంబేలా ? యీశ్వర భోగాయతనము శరీరముగఁ గనకాంబా!

గీ॥ తానుదానైన యందాక దైవతంబు తానుదానై నయప్పుడుదైవతంబు
జీవుఁడేజాడఁజూచినదైవతంబు తల్లి! తద్ధ్యానమవుత! నీధర్మ మెపుడు.

———

62. మా పద్మిని

14—9—39

క॥ కొలిచినది తల్లిదండ్రులఁ
గొలిచిన దత్తింటివారిఁ గొలిచెఁ దయిత్తుఁ
గొలిచెను సాధుల గురువులఁ
గొలిచిన పద్మినికి నీడగుదుఁ శే ముదితల్ ! ౧

క॥ లోపము పాపము తాపము
మా పద్మిని జన్మమందు మందునకైనఁ
జూపఁగలే దనవరతము
శ్రీపతి భజనమ్ము సలిపి శ్రీపతిఁ జేరెన్. ౨

క॥ నీలాలక బాలికనై
లోలాకులు దూల భజనలో జయదేవుఁ
దాళము తప్పక పాడెడు
నీ లీలలు దగులు పద్మినీ మది నేఁడున్. ౩

క॥ నీ పాటయు నీ పద్దెము
నీ పతిభక్తియును రక్తి నీగురుదేవ
శ్రీపదపూజయుఁ బద్మిని
నీపోలిక లెచటఁగాన నిజము జగానఁ ౪

క॥ కవులుఁ బండితులుఁ సా
ధువు లలరఁగఁ బద్దెములఁ జదువుచుఁ వినుచుఁ
గవనముఁ జెప్పుచుఁ బాడుచు
భువిఁ బద్మిని! మెఱసి యెందుఁబోయితి తల్లీ! ౫

క॥ కనకకృతకందరామా
యణముఁ సౌందర్యభవనమందున సభ్యుల్
విని మెచ్చుఁగఁ బాడిన ప
ద్మిని చనులకు సాధులెంత దిగులొందెదరో. ౬

క॥ నినుఁగని కన రొరులను బ
ద్మిని ! నీ తలిదండ్రి లిపుఁ దీను లగుచు నీ
చనుటకు వాపోవుదు రే
మని వారిని దేర్పవచ్చు నమ్మా చెపుమా. ౭

క॥ అనుకూలుం డనురక్తుం
డనురూపుఁడు సచ్చరిత్రుఁ డగు నీ నాథుఁ
గనియైన నిలువకీ మి
దినఁ బద్మిని! యెందుఁబోయితివి విధినశతన్. ౮

క॥ పద్మిని, పద్మిని, పద్మిని,
పద్మిని యని నీ విభుండు పలవించుట చా
పద్మాప్తజుండ కరుగఁడు
పద్మిని పద్మజుని వ్రాతఫల మెట్టిదియో. ౯

---

63. విజయనగర స్త్రీలసభ

శా॥ ప్రీతిన్ రాజి విజయాఖ్య పట్టణ పురంధ్రీరత్నముల్ నన్ను నీ
రీతిన్ మన్ననఁ జేయ వారి కిదె యర్పింతుం బ్రణామమ్ములఁ బ్రి
ఖ్యాతల్ సర్వకళావిచక్షణలు పూజ్యుల్ గల్గ విద్యావతుల్
నాతో నయ్యెడిదేమి కీర్తి యది పుణ్యంపున్ ఫలంబౌఁ గదా. ౧

శా॥ ధీరస్వాంతలు వీరమాతలును సాధ్వీరత్నముల్ యోగినుల్
గారే భారతనారు లిప్పటికి దుష్కాలంబునన్ మాఱ నా
తీరెల్లన్ సతులార యెన్నటికి నీ దేశంబుతో సాటిరా
వే రాజ్యంబులు పైమెఱుంగుకద యెందేమున్న దాసింపఁగన్? ౨

ఉ॥ కొల్తిత్రొక్క వింతగా జరిగె గొన్ని దినంబులు పోవఁబోన నీ
షత్తును మేలులేదుసరి! సత్యము ధర్మము నిష్ఠ నీమముల్
బొత్తుగఁ బోయె నేఁటి పరబోధలు బాధలు సాధ్వులార? స
ద్వృత్తము మీఁదు పుణ్యమున నేకద? నిల్చెను గర్మభూమిలోన్. ౩

ఉ॥ ముద్దని నేర్పినంతఁ బరబుద్ధులు సుద్దులు వేషభాషలుఁ
హద్దులు దాఁటుచుండి రకటా! మనబిడ్డలు నేఁటి కెద్దియుఁ
వద్దనఁ గద్దనఁ గలదె భారతభూమిని నూత్న భావముల్
దద్దయులాగు దిక్కుఁకలదా? యిఁకఁ బెద్దలు పూనకున్నచో. ౪

చ॥ చెలియలికట్ట శీలమది స్త్రీలకుఁ గాలము గర్మ మెంతగాఁ
గలఁచిన దాని దాఁటరది కానని యన్నలదేమొ పగ్గగాఁ
దలఁచెదు విశ్వదేశముల దారిని పూఁబుపుసేయ ముగ్ధలుఁ
దెలియక వాఁకిలోవఁ జని తెచ్చెద రెంతయుఁ గొంపమీఁదికిఁ. ౫

చ॥ మగలకు నాండ్రికుం గలుగు మక్కువ తక్కువగాక యుండ నా
యిగువెడలింపఁ దెంపఁ జను మీయెలు శాసనముల్ పొనర్పఁగాఁ
దగుదు నటంచు నత్తురుగదా! పతగంబులు మింట సూత్రముల్
దెగి యెగువార్లలోనొ యెగుఁగ దేవుని కేనియు సాధ్యమౌనొకో?

ఉ॥ దేవుఁడు వేదముం గలుగు దేశమునం దవి రెండుఁ బోయినన్
జీవులకుం బ్రమాణ మెది సేయఁగ మానఁగ నెట్లులెట్లులో
భావతరంగమాలికలపైఁ బడి కొట్టుకపోయిపోయి యే
దేవుని బట్టునో యెవఁడెఱుంగెడి నేసుడి నేడ మున్నునో. ౭

మ॥ కలివచ్చెన్ సకలంబు పోవునని పల్కంబోలదౌరా! మహా
ప్రళయంబందునఁ గాశికాపురము భద్రంబౌగదా యెంతయున్
దలకిందైనను జ్ఞానబీజములు సద్ధర్మంబులీ భూమిలో
నిలుచున్ వంతులు పోక నిల్వుఁడొగిఁ దన్వీరత్నముల్ పూరుషుల్.

64. చి॥ చుండూరు వేంకటరెడ్డిగారి జన్మదినోత్సవ సందర్భము

శా॥ 'ఆయుష్మంతుఁడుఁ గీర్తిమంతుఁడును విద్వాంసుఁడున్ దక్షుఁడున్
శ్రేయోదాయకుఁ డాప్తపాళి' కని యాశీర్వాదముల్ భూసురుల్
సేయన్, వేంకటరెడ్డి సాధుగురు సంసేవావిలోలాత్ముఁడై
శ్రీయున్ బుత్త్రిలఁబొత్త్రిలన్ బడసి,యుర్విన్ మించుధన్యాత్ముఁడై.

మ॥ మమతాహంతలుమాని, సద్గురుల సమ్యగ్గీతి ధ్యానించి వి
త్తమునుం బేర్చి, స్వధర్మరక్షకుల కాసన్‌శాంతమున్ గూర్చి చి
త్తములోఁ గోర్కెలు దుంచి, విష్ణుపదచింతంబెంచి భక్తాళి ను
త్తముఁడై వేంకటరెడ్డి వర్ధిలు శతాబ్దంబుల్ త్రిలింగంబునన్.

ను॥ గురుభక్తుండవు భాగ్యవంతుఁడవు నీకున్ సాటి యెవ్వార లీ
ధరలో సద్ద్విజమాన్యవర్తనుఁడవై ధర్మంబుఁ దత్త్వంబునే
మర కెల్లప్పు డుపాధిదోషములు గర్మ్మక్ బ్రజ్ఞతో నెట్టి శ్రీ
గురు పీఠంబున సాధునృత్తిఁగొని మాకుం బ్రీతిఁ గావింపుమా.

శా॥ వైరుల్ చూడఁగలేక నీ ప్రతిభ దుర్వారంబుగా దూరఁగా
ధీరత్వంబున ధర్మదీక్ష దృఢభక్తిక్ దాల్చినా వౌర! నీ
ప్రారంభంబులు సత్ఫలంబు లగు నీ భాండారముల్ నిండు నీ
వారల్ నీవు సుఖింతువ్రి నిర్భయముగా భాగ్యోన్నతిం గాంచుచున్.

శా॥ పూజాభాజనమా నవస్థ తన తెంపుక్ సొంపునుం గాదటం
చోజల్ సెప్పిరి రామచందుఁనకు నా యోజక్ జనుం డెంచుచో
నేజాడక్ గనఁ డుబ్బు దైన్యమును దానే లేఁదు తత్తే సుమీ
యీ జీవుండు జగత్తు నీశ్వరుఁడు రెడ్డీ తత్త్వముక్ గాంచుమా.

శ్రీ రా మ స్తు తి

ఉ॥ జన్నముగాచినన్ జనకజన్ గయికొన్నను గన్నవాఁ డు
న్నన్నది నిల్పినన్ వని సురారులఁ గూల్చిన వాలి రాల్చినన్
వెన్నడివచ్చు లక్ష్మణు విభీషణుఁ బ్రోచిన నాజిఁ బంక్తికం
ఠు న్నురుమాడినన్ బలమెటుల్ దృఢధర్మమె రామమూర్తికిన్.

శా॥ చెంతన్ నేవయె దూరమందుఁ దపమో శ్రీకాంత నీ ప్రీతియౌఁ
గాంతన్ ద్రుంతువు మంతు సాధ్వికయి యక్కాంతారమందెంతయో
భ్రాంతుండైతి కఠోరగర్భవతి డింపంబంపి తక్కాన నీ
స్వాంతంబున్ గుహుఁడున్ జతుర్థమునియున్ సాంతంబుగాఁ జూచిరే.

శా॥ పెట్టెం బుట్టిన నేలపట్టి యటు నీపెండ్లా మిఁ కా లంకలోఁ
బుట్టుంగాంచినవారువైరులఁట యబ్ధుల్ దాఁటు నీబంటు తాఁ
బుట్టెం గాలికిఁ బుట్టెఱుంగ కఖిలంబు న్నీవయౌ రామ యీ
పుట్టంబుట్టువు పుట్టతేనెవలె జీవుల్ దార్శివఁ బొడె న్నినున్.

మ॥ పురుషుల్ లెక్క యె సిద్ధులుగ్ గనియు సమ్మోహంబునుంగాంత్రు సుం
దరరామా! నిను వీడ లేకకద సీతాకాంత నీవెంట దు
ర్భరకాంతారముఁ జొచ్చె నాయమకునై వారాశి బంధించి ము
ష్కరు, దైత్యు దునుమాడి లోకములకుం గల్గింతు వానందమున్.

స్వ స్తి

క॥ ఈ తోమాలీయ నీకున్
జేతఃప్రీతిగ రచింతుఁ జిరతరమగు ప్ర
ఖ్యాతిన్ నీకున్‌నాకున్
సీతిన్ బాఠకులు కొసఁగు నీరజనయనా. ౧

శా॥ నీవున్నావని యెన్న కెన్నఁడొరులన్ నిర్భీతి వాకుర్చితిన్
భావంబందునఁ దోఁచినట్టి విలసద్భావుల్ ప్రహర్షింపఁగాఁ

జేవల్ దీరిన యాతతాయులను శిక్షింపం గటాక్షింప నో
దేవా! నీవొకరుండె దక్షుఁడను కీర్తిన్ నిల్పుకో శ్రీపతీ. ౨

ఉ॥ మెచ్చులకై తగాఁడ్రు మెరమెచ్చుల దాతలయూఁతఁజూచు కొం
చచ్చులఁగూర్చి పాడెద రహఁచిటిగీతలు, సచ్చరిత్రముల్
నచ్చవు నేటికుఱ్ఱలకు నవ్యపథంబుల భాసవీథిలో
గ్రుచ్చెద రార సూత్రములకుఁ వెలిగాఁగ నభఃప్రసూనముల్. 3

శా॥ ఎన్నెన్నో భంగుల నుందు వొక్కఁడవె నీ దేగాదె యీలీల శ్రీ
మన్నారాయణ! నీపరిచోదనమునన్ మర్యాద పద్యాలలో
విన్నాణంబును గూర్పఁ దెల్పితిని; యీ విశ్వంబు నందేని నే
నెన్నన్ రాదది మంచిచెడ్డ యని స్వామిన్ సైపుమా పూనికన్. ౪

చ॥ తెలియనిదానన్నై మనసు దేవరపాదములందుఁబెట్టి నే
బలుకక యున్న మాధవ ప్రబంధములెన్నియొ మన్మఖంబునఁ
బలికితి పల్కుచుంటి వికఁ బల్కఁగనుంటివి కాళి దాసుఁడై
పలుకఁదె మున్న దెన్నటికి భక్తియెశక్తిగ దాసురాలికిఁ. ౫

శ్లో॥ పద్యమాలా మహామాలా రసామోదానురంజితా
శ్రీపతే! రచితేయం తే హేమసూత్రీ సమన్వితా. ౬

గద్యము

ఇది శ్రీమదమృతానందనాథగురునాథ బోధసుధాబ్ధికన్యాధవ పదాబ్జ
సేవాజనితోభయ భాషాకవితా భూషాలంకృత విద్వత్కవితిలకాయ
మానకసక కవితా విశారదావిర్భూతతోమాలియాఖ్య
పారిస్తావిక పద్యమహామాలామహాకావ్యంబు
సర్వము సంపూర్ణము.
ఓమితి శివమ్

శ్రీ కృష్ణానదీతీరమున

నింద్రకీల పర్వతపాదతలంబున

శ్రీ కనకదుర్గాంబా కటాక్షరక్షిత మహాక్షేత్రంబున

శ్రీ విజయవాటికాపుటభేదనంబున

శ్రీతిరుమల శ్రీనివాస

త్రిలిఙ్గమహా విద్యాపీఠప్రాసాదమున

పంచాయతనాంగి యగు కలినాయకుండు

శ్రీ తిరుమల శ్రీనివాస దేవరాయని

ప్రవేశము

కలిగతాబ్దములు	౫౦౪౩
శాలివాహన శతాబ్దములు	౧౮౬౪

స్వస్తిశ్రీ చిత్రభాను సంవత్సర శ్రావణ బ॥ ౩

రాత్రి 2 గం. 10 నిముసములు

29—8—1942.

శ్రీభాష్యాయనమః

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యా పీఠ

నూతన ప్రాసాద ప్రవేశ మహోత్సవ సందర్భమున

కవితిలక కవితావిశారద కాంచనపల్లి కనకాంబగారిచే రచింపఁబడినవి

చ॥ విజయము చేసెనాఁడిచట వేంకటనాథుఁడు స్వీయసౌధ ము
దు, జయు మిలోధికింబుగఁ గనుఁ గుసుపీఠము ధర్మబీజముల్
విజయునివాడనుండి పృథివీశులు మెల్లెడఁ జల్లఁగాఁ బ్రజల్
సుజనులు కార్యదీక్షగొని శోభను గూర్పుఁడు కర్మభూమికిన్.

ఉ॥ ప్రాణము లుండుదాక తినరా? మతికట్టరా? నిదురోవరా?
మానినదేది? కాలములు మంచివికావని స్వీయధర్మముల్
మానుపెకాని ప్రాణములు మానము నప్పనసేసియైన స్వ
స్థానము వేషభాషలును ధర్మము శాస్త్రము నిల్పఁగాదగున్.

ఉ॥ గడ్డి యదెంతకోసికొని గంపలు మోసుకపోయి రేయియున్
గడ్డ గదల్పలేరొరులు గానగరాని యమూల్యరత్నములు
బిడ్డల కిచ్చు దల్లి పృథివిన్ మన భారతభూమి నమ్మిన
దొడ్డతనంబు నచ్చును బుధుల్ మణులొమ్ము దీ స్తిబోధముల్.

—("మణిదీపములెల్ల భూమికిన్" అని పాఠాంతరము)

మ॥ అగు నిత్యోత్సవ మిద్ది బ్రహ్మముల కిందా మేళ్ళకేళ్ళెన్నియో
యగు కీడుల్ మఱి పీడ లజ్ఞులకు నీ వ్యాపారమం దింకకేఁ
దగులంబోక స్వధర్మనిష్ఠగొని యాత్మారాము లీ కర్మభూ
మిఁ గృతుల్ సేయుము రార్యసమ్మతముగా మేల్గాఁగ శిష్టాళికిన్.

ఉ॥ నూరు గజాల కాల్వ నొక నూఱును వెల్లిగ దాఁటనీళ్ళలో
జారు నిఁకెచ్చుతగ్గుల విచారణ నేమగు? ధర్మదీక్షలో
ధీరుఁడు నెగ్గుఁ దగ్గుకుఁ దీరుఁడు, ధర్మము ధర్మసూక్ష్మమున్
నేరవఁ గృష్ణనద్దరుఁడు నిల్పెను ధాత్రిఁ ద్రిలింగపీఠమున్.

ఏతన్మహోత్సవాంతఃపాతి

కృ ష్ణ మి ని

శ్రీమతి కనకాంబగారు చెప్పినవి.

శా॥ నీ పుట్టుగొంటినాఁడు పుట్టుట యిఁకఁ నీవీక మందున్కియున్
నీ వేరింటగురుఁ భజించుట కడుఁ నీ బోధ మందాస్థయుఁ
నీపై ధ్యానము నిచ్చలుఁ గలిమి నీ నిర్వ్యాజకారుణ్యమా
నాపై శ్రీపతి నీకు బిడ్డనయి యస్యం బేమియుఁ నేగనఁ.

ఉ॥ కాలము కర్మమెట్లగుచు గావను బోనను జాలియున్న గో
పాలుఁడు పక్కఁ జోడగుచు భక్తులకుండఁగ జీవ నీ కిఁ కే
జోలియు నేల? ధ్యానలయశోభనుగాంచుము తోలుబొమ్మకై
యేల భయం బెరుంగవొకొ యిట్టివి పుట్టఁగ గిట్టనెన్ని యో.

ఉ॥ గాలికిఁ బోవుమాట కలకాలము నిల్చును బీర మొండ్లకై
వేలుపులఁ యజించుటయుఁ బెద్దలసేవయు మానుకొందురే
చాలఁగ దొంగలుందు రని సస్యము నాటరె కర్షకుల్ స్వభా
వాలవి మాఱు వెన్నటికి భవ్యుల కేని యభవ్యపాళికేఁ.

శా॥ తాదాత్మ్యం బిడు సంతతంబు నది కాదా నీకు పాదాబ్జముల్
నీ దాస్యంబును దర్శనంబు మఱియుఁ నీయాటలుఁ బాటలుఁ
నీ దివ్యామృతబోధముఁ వినఁ గనఁ నిత్యంబుఁ గల్గింపు నా
కో దేవా మది నిన్నె నమ్ముకొని యిట్లున్నాను నీదాననై.

చ॥ నరునకు దత్త్వముఁ రణగుణధ్వను లెల్లెడ మ్రోగుచుండఁగా
గురుఁడయి తెల్పియుంటి హరి! క్షోభము లెన్నియు నున్ననేమి ని
బ్బరముగఁ దత్త్వ మారయుచుఁ బండితుఁడుండును యుద్ధమున్నవం
గరమొకో కామ ముఖ్యరిపుకాండము గెల్చుచె, మృత్యునాగుచే.

శ్రీ. తి. శ్రీ. తి్రి. మ. విద్యాపీఠము.



పీ. కలవిశ్వమంతటఁ గర్మార్హమైనట్టి
మర్త్యలోకంబె సమ్మాన్య మందుఁ
దత్త్వాంధమై యున్న ధరణికిఁ బెనుదివ్వె
గా వెల్గు భారతఖండమందు
నధ్యాత్మవిదులు సదాచారఘనులచే
దీపించు నీ యాంధ్రదేశమందుఁ
గలినాయకుండు వేంకటనాథుఁడుండు స
ద్ధామంబు శేషభూధరమునందు

గీ. భోగిరాడ్భూషణాంచితమ్మును దిరుమల
శ్రీనివాస త్రిలింగాభిధానపీఠ
మిది మహావిద్యఁ గాంక్షించు నెల్ల భక్త
వరులు సేవింపఁ దగినట్టి పరమపదము.

శ్రీ భాస్యాయ నమః

తో మా లి య - అ ను బ ం ధ ము

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠములో
అమృతానంద నాథ జయంతి సందర్భమున
మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ ఆంధ్రవ్యాస కవిసార్వభౌమ
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు చెప్పినవి,

మ॥ అజగండై యమృతుండునై యమలుండై యాసంద నాగుండునై
యజరుదాంచితకృష్ణభూషణమునై హార్వాందు బ్రహ్మాంబునై
త్రిజగద్వంద్యపదాభిషిక్తుడగుచున్ దీపించు మా దేశికున్
నిజహృత్పద్మమునందు నిల్పి సతమున్ సేవించి భావించెదన్. ౧

చ॥ తన పరసౌధమందు గురుదైవసమంచితసత్యపీఠమున్
మునిజనసంప్రదాయమును బోహణఁజేసి గురూక్తపద్ధతిన్
బొనరిచి మాఁడుపొద్దులను బూజలొనర్చుచుఁ బుణ్యవిగ్రహం
బనఁదగి ధన్యయైన కనకాంబ కెసంగుఁ జిరాయురున్నతుల్. ౨

శా॥ ప్రత్యూషంబున లేచి స్నానమును దేవబ్రాహ్మణారాధన
ప్రత్యాహారవిహారముల్ సలుపుచున్ వ్యక్తిత్వముక్ గాంచునై
నిత్యైశ్వర్యముఁ గొన్న మేటియయినన్ నిర్లిప్తయై జీవునిన్
సత్యాన్వేషణచేయు మా కనకమున్ వర్ణింతు బ్రహ్మాంబునాన్. ౩

చ॥ కనకమయింటిపేరఁ గనకమ్మ తనర్చు నిజాహ్వయంబునన్
గనకమ చిత్తశుద్ధిఁ గనకమ్మ సుణమ్మున నాగనొప్పు మా
కనకమ సత్కవీశ్వరులకంఠవిభూషణమై మహోన్నతిన్
పనజదళాయతాక్షునికృపన్ మనుఁగావుత నూఱుపర్షముల్. ౪

క॥ గీతాశాస్త్రము వెనుక, సీతారామాంజనేయచిరసంవాద
ఖ్యాతగ్రంథం బిపు డీ, భూతలమున జీవయాత్రఁ బోలుం బొగడఁ. ౫

ఉ॥ పద్యము లెల్ల హృద్యములు పండితపామరవేద్యముల్ పవి
త్రోద్యమబోధకంబు లన నొప్పెడు నెప్పుడు నాత్మచింతయే
విద్య యటంచుఁ జెప్పు గుణవిశ్రుతురా లల కాంచనాంబ, కా
వ్యాద్యముగా రచించిన మహత్తరతత్త్వము జీవయాత్రలోఁ. ౬

కింకవీంద్ర ఘటాపంచానన కళాప్రపూర్ణ, మహాకవి

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు, శతావధాని.

మ॥ తన సౌధమ్మునఁ బీఠము న్నిలిపి నిత్యం బేడుసారుల్ కృపా
ఘని శ్రీ వేంకటనాథు నర్చితునిఁగాఁ గావించుచున్ వేంకటా
ద్రినివాసున్ స్ఫురియింపఁజేసెడి కృతార్థీభూత సత్కావ్యవ
ర్ధని శ్రీమత్కనకాంబ భక్తి మిగులన్ ధన్యంబు కామేశ్వరీ. ౧

మ॥ గురువాక్యంబుల సారమున్ సకలముం గ్రోడీకరించెఁ గవి
త్వరసం బొండొక తోడుచేసి భగవద్దాస్యంబుతో విద్వదా
దరముం బూని యొనర్చు సత్కృతులతో దంభానపేతంబుగా
జరపున్ మా కనకాంబ జీవితము మెచ్చన్ జెల్లుఁ గామేశ్వరీ. ౨

శా॥ తాతాశాస్త్రియు చెందుకూరి కులవిద్వన్మౌళి శ్రీపాదవి
ఖ్యాతశ్రీనరసింహశాస్త్రి మతియున్ గవ్యగ్రణుల్ పీఠపున్
ఖ్యాతిం జెప్పఁగలార లీ బుధుల నా కారించి నూతార్థచే
నీ తస్వీమణి గారవించె వినియుంచే తల్లి కామేశ్వరీ. ౩

మ॥ పలువు ర్పండితు లేగుదెంచి కనకాంబాసోదరాజమ్మ్ను నం
దలి శ్రీవేంకటనాథుసన్నిధిని శాస్త్రంబుల్ ప్రసంగించు న
య్యెలమిన్ గాంచిన గద్దువాలపురసాదృశ్యంబు నా కెమ్మదిన్
గలయంబొక్కి స్ఫురించె నద్దికద భాగ్యం బన్నఁ గామేశ్వరీ. ౪

మ॥ కవితల్ సెప్పెడి స్త్రీలు మున్నె కల రక్కాంతల్ కవిత్వమ్మునన్
స్వవివేకమ్మునె చూపి రీ కనకమాపాండిత్య మల్లంత బో
క విశేషించి విచక్షణత్వమునకుం గాణాచియై సర్వమా
నవకల్యాణము గోరి వర్తిలుట ధన్యంబయ్యెఁ గామేశ్వరీ. ౫

శా॥ యావజ్జీవము విద్వదర్చనకు శ్రీహర్యంఘ్రిపద్మార్చకున్
దావై మా కనకాంబసౌధము ప్రసిద్ధంబౌత మం చే నిదే
దీవింతున్ జననీ "తథా" స్తనుము నా దీవించుటల్ సార్థక
శ్రీవాసించుత నింతమాత్ర మిడుమీ చేయూత కామేశ్వరీ. ౬

ఉ॥ పాత్రము లెన్నియో గల పపూర్వవిశేషములందు నందు వి
ద్వత్పాత్రములైన వారలకుఁ దద్దయు బోధ్యము లౌచునుండు నీ
విత్తమగల్గు పాత్రములు పృథ్విని మృగ్యములౌట దీనికిన్
విత్తములైనవారలు వివేకములై నతి సేయుటొప్పగున్. ౭

గీ॥ పేరు జీవయాత్ర ఘోరణిసరళంబు, తప్పు గానరాదు తత్త్వమెల్ల
యెడల వేద్య మిట్టి యెడఁద యే సాధ్వికిఁ, గలుగుఁ బున్నె మెంతొ సలుపకున్న. ౮

ఉ॥ ఈయమ పాండితీగరిమ మీయమ జ్ఞానవిశేష మీమహా
ధీయుతురాలి వర్తన విధేయత యోగ్యత నీతియు క్తి యాం
శ్లేయకళాప్రవిష్టత మలీమస కార్యపరాఙ్ముఖత్వముల్
ధీయుతు లీ కృతిం గనినఁ దెల్లముగాఁ బొడకట్టు సర్వముల్. ౯

ఉ॥ కావున విస్తరింపక యికన్ విరమించెదఁ గబ్బ మిద్ది స
ద్భావులకున్ ముదంబిడుము భావికలాగ్రుల భాగ్యరాశియై
యీవిపులక్ యశమ్ము గని యెల్లెడలన్ జయమంకురింపగా యీ
కోవిదురాలిపుట్టువునకున్ ఫల మబ్బెడిఁగాతఁ బూర్ణమై. ౧౦

గీ॥ ఇట్టి దుర్భిక్ష కాల మంచెప్రడో పూర్వ, ముపనిషత్తుల వినఁబడు నువిదల రత
మానికంబును బోలిన పగువ యొకతె, పుట్టెఁ గనభారతీయులపుణ్య ఫలనఁగ.౧౧

ఉ॥ కలిమికిఁ బానకంబయిన కాంచనపల్లి కులంబునందుఁ గాం
తల తలమానికంబయి తనర్చిడి రంగమునన్ మహోత్సహ:
కలితుఁడు రంగనాట్యునకు గాదిలిమాతయుగా జనించె జా
నులకును నక్కజంబు మది నూల్కొనఁజేయు వెలంది వేరిమిన్. ౧౨

విమర్శ కాగ్రేసర బ్రహ్మశ్రీ నాగపూడి కుప్పుసామయ్య గారు.

క॥ ఆమ్యులపద్యముల ట్లన,వద్యముతై సుకవినికరవంద్యముతై నీ
పద్యము ఆస్వాద్యముతై, హృద్యముతై ముదముఁగూర్చు నెంతయు నింకే! ౧

క॥ భవ్యంబై లలితపద, స్తవ్యంబై వఱలు సుజనసంసేవ్యంబై
నవ్యంబై పండితసభ,శ్లాఘ్యంబై నీయకృతులు మహిం గన కాంబా! ౨

ఉ॥ విమలములైన భావములు విశ్రుతమై పరగీతు లార్యవం
ద్యములగు వృత్తులున్ నయనిధానములైన గుణంబులున్ మనో
జ్ఞములగు వాగ్విలాసములు చక్కనికాంతులు సొంపుమీఱు నీ
త్తమసతిలీల నీదు కవితాసతి చెన్నలరారు నమ్మరో! ౩

క॥ నీకీర్తిం గవితచెప్పెదు, నారీతిలకముల నేఁ గనన్ గనకాంబా
హారియశోవిభవంబులు, మారమణుని దయనుజెందుమా మహిలోనన్. ౪

సీ॥ బొండుమల్లియపూలదండలో సంతాన, కుసుమంబు లంచందుఁ గూర్చినక్రియ
నచ్చంపుఁజెలిమిత్తియపుఁజేరులో మానికంబుల నెడనెడఁ గలపుకరణి
శర్కరాయుతపాయసంబునఁ దీపారు.పనసతోనల బొందుపఱిచినట్లు
కమనీయభవభీచేలమునఁ దిక్కుల పైఁడి, జలతారురేఖలు నిలిపినగతి

తే॥ రుచిరసరసాంధ్రపద్యాళి నచట నచట, దేవభాషావినిర్మిత దేవతాస్తు
వాంచితశ్లోకములు కొమరారు నిందు, వినుతకవితారసాలంబ, కనకమాంబ! ౫

క॥ ఘనభక్తియు వైరాగ్యం, బును లలితముగాఁగ నిందుఁ బొలుపారుటచే
వనితామణి! నీకావ్యము, వినుతింపందగునుగాకవిపవరులకుఁ ౬

క॥ మధురము వర్ణితవిషయము, మధురతరము నీదు పలుకు మంజులవాణీ
మధురతమము నీరచనా, మధురిమ నీకావ్య ముత్తమంబయి వెలయుఁ. ౭

క॥ ఇప్పుగిదిని నీ కబ్బముఁ, దప్పక పఠియించి ముద మెదం జిగురొత్తం
జెప్పితి హృద్గతభావముఁ, గుప్పుస్వామ్యార్య నావకోవిదహితుఁడన్ ౮

అభినవతిక్కన, సాహిత్యస్థాపక, బ్రహ్మశ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు, నెల్లూరు.

మ॥ కవయితీంద్రమణివంచునిన్నుఁ బొగడంగా వత్తునో లేక బ్ర
హ్మవిదగ్రేయుఁడు కృష్ణభూషణుని శిష్యంగాఁ బ్రశంసింతునో
చవి బాల్యంబునన్నుండి సత్కవిత కిచ్చన్ గొన్న నీ బుద్ధి వై
భవ మగ్గింతునొ? తోఁపలేదు కనకాంబా, సాధుపూజాప్రియా!

చ॥ అతిగహనమ్ములైన పరమార్థములన్ విశదంబు సేయు ధీ
నతురత, శంకరార్యునకు సాటియనం దగు నొజ్జ త్వత్పురా
కృతసుకృతైకపాకమున నెల్లూ లభించె, మఱేమి వింత నీ
కృతులు తదీయబోధసుధ నెల్లెడఁ జిల్కఁ గనఁ గాయశస్వినీ.

మ॥ అతిలోకప్రతిభుండు లోకనుతిగర్వల్ రెండు తుల్యంబుగా
మతి భావించిన తత్త్వవేత్త యుపమామార్గంబునన్ భక్త సం
తతిశంకల్ తుటిలోఁ దొలంపఁగల విద్యాశాలి మీయొజ్జ వా
క్కృతి నేఁడున్ ననుముగ్ధఁ జేయు సుచరిత్రా! నెమ్మదిన్ బర్వినన్.

చ॥ పదిపదునైదువర్షముల పాటి యెలర్చిన నెయ్య మున్న నే
యదనునన్నైనఁ జెప్పుకొనఁ డయ్యె నిజోన్నతపూర్ణదీక్ష, న
య్యది యిపు డెట్టులో విదిత మయ్యెను దావక ''జీవయాత్ర''చే
సుదతిరొ! ధాత్రి నీగురుయశోవిముఖత్వ మెఱేనిఁ గంటిమే.

చ॥ అమృతునిపాదసారసము లంటిన శిష్య వటంచు తద్గురూ
త్తము నుపదేశసారసుధ ధాత్రికిఁ బంచిన ధన్య వంచు, నె
య్యమునను నీకు మొల్లమజయంతితఁ 'గృహలక్ష్మి' పూజనం
బమరుచువేళఁ జెప్పె నివి యాప్తుఁ డొకండు గ్రహింపు ధీమతీ!

సింహపురి బాలికాపాఠశాలోపాధ్యాయ పదవి వదలికొని మద్రాసున
కాంగ్లవిద్యాభ్యాసము నేయఁబోవు కనకాంబగారికి
వీడ్కోలు పద్యములు
బాలికల పార్థనపై
అభినవతిక్కన, దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు రచించినవి
1913

సీ॥ తన బోధమహిమ నే తరుణి కష్టంపుఁ బాఠములను సులభసాధ్యములఁ జేసె
తన ప్రవర్తనల నే తల్లి చెప్పకయె సద్గుణములు మాకుఁ జేకూరఁజేసె
తన శేముషీమహత్త్వమున నే జనయిత్రి యాంధ్రసాహిత్యమ్ము నందఁగలిగె
తనతోడి యమ్మలఁ దనయఁడంకువకుఁ జిత్తముల నే తన్వి సంతసిలఁజేసె.

తే॥ అట్టి కనకాంబ యాత్మ విద్యాభివృద్ధి, కొఱకు మము వీడి యిల చెన్న పురికఁ బోవు
నను నుపంతమ్ము స్వాంతమ్ములందు మాకుఁ, జింతయును హర్ష మును దారసిల్లఁజేసె.

మత్త॥ నాలుగేండ్లుగ మమ్ముఁ గూడి యనంలకీర్తుల మా కొగిఁ
మేలొనర్చినతల్లి నే క్రియ మేము విస్మరియింపఁగాఁ
జాలువార మిఁకఁ బరీక్షలఁ జాలఁ దేరియు నీమె యీ
ప్రోలికే యరుదెంచి యిందునె పొందుగాత మహోన్నతిఁ.

తే॥ సత్యమును శాంతికలనయుఁ జాలగల్గి, ఓర్పునకుఁ బుట్టినిల్లయి నేర్పుపల్ల
నధికసామర్థ్యమును జూపునట్టి నిన్ను, మఱవపచ్చునే! మా కెన్నిమార్లకైన.

సీ॥ లెనుఁగున నేవిధంబునను ధీరత నీ వలరించుకొంటివో
వినుతగుణాఢ్య! యవ్వహినె విశ్రుతమౌ నల హూణభాషయుం
దను సముదారశక్తి యది తోడనె నీ కొనఁగూడ కుండునే
కనుఁగొన సూక్ష్మశేముషి యొకండెగదా! కళ లెన్నియైననుఁ.

ఏ॥ జననీ! నీపయనంబు సౌఖ్యకరమై సంధిల్లి నీపోవుచో
టనితాంతంబు జయంబు కల్గుటయు వేడ్కఁ నీ కనారోగ్య మెం
దును జూపట్టక యుంటకుఁ మనములందఁ బూర్ణభావమ్ముతో
ననయం బీశ్వరు సంస్మరించెదము! నెయ్యం బుంచుమీ మాయెడఁ.

కోరాడ రామకృష్ణయ్యగారు, యం. ఎ.
మద్రాసు విశ్వవిద్యాలయమునందు బ్రాహ్మాంధ్ర పరిశోధకులు

కం॥ కనకాంబా విరచితకృతి, వినుతానందరససార విఖ్యాతిని బొం
దునుగాఁ ముముక్షువు లెల్లనుగోరిలరె కావ్యరసము బ్రహ్మము మిట్టఁ. ౧

మధ్వ శ్రీ శతావధానులు, సాహిత్యస్థాపక, కాశీ కృష్ణాచార్యులుగారు

ఉ॥ కాంచనసల్లవంశతిలకంబగు నో కన కాంబ! నీ కృతిన్
గాంచితి దానిలో రసము గాంచితి నీవలె నిట్టికైతలన్
గాంచిన కాంచనాంగులను గాంచుట మర్కటమంచు విస్మితిన్
గాంచితి నీదు భక్తికి నభంగవిభక్తికిఁ బృష్టగాంచితిన్.

బ్రహ్మశ్రీ కురుగంటి సూర్యనారాయణశాస్త్రిగారు.

ఉ॥ తూచిన మోచు క్రిద్ది సరితూగురసం బది శాంతమూర్తి నే
జూచితి జీవయాత్ర పరిశోధనగాఁ బ్రతిపద్య మెందుఁ దా
ల్దొనుఁ స్వస్వరూప పదలోడనయేయు రసైక్యభావనా
సూచన లింపులొ గనకి సూక్తులు ముక్తికిఁ దావలంబగున్. ౧

ఉ॥ కాంచనసల్లవంశమునఁ గాంచిన మోక్షకరత్నమాల యీ
కాంచనగాత్రి ధీపరమ కాంతి రసోహరకావ్య జీవదే
వాంచితసచ్చిదైక్యరమ వర్ణన నేసిన జీవయాత్రి పా
పంచిక ముంకుచాకిఁ గరుణావసిగ ముంచురఁ గీర్తి భాసిలన్. ౨

క వి తి ల క బి రు ద ము

అగ్రాసనాధిపతి, బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు.

మ॥ ఒనరంబండితి సత్కవీట్కులమునన్ సత్సేవ గావించి పెం
చినకైతెన్ పరమాత్మసాత్కృతిగ వాసిన్ సర్వ మర్పించి స
జ్జనమాన్యత్వము గాంచి శాశ్వతియశస్సంతాన మార్జించి తో
కన కాంబా! సతులందు నీ కుపమ కంబందు లే దెందునేర్.

శా॥ కాశీనాథనివంశదీపకుఁ డనంగా నెందుఁ బెంపొందు నా
గేశుం డేనును శ్రీపదాన్వయుఁడు శ్రీకృష్ణుండులోనా సుధీ
శేశంపాయనులట్లు నీదుకవితన్ వర్ణించు నాఁ డిచ్చు నా
యాశీర్వాదము చాలదే సుకృతిబ్రహ్మానందముం బొందఁగన్.

క॥ ఉవిదకుఁ దిలకముకన్నన్, బ్రవిమలభూషణములేమ పారబ్ధమునన్
దవుల దది నీకుఁ బోనీ, "కవితిలక" మ్మైతి వాత్మకళ్యాణముగాన్.

శతావధాని దోమా వేంకటస్వామి గుప్తగారు.

ఉ॥ కాంచనపల్లివాశము నికక్ గన కాంచిక పేరు నల్లబో
ధాంచితురాలి సత్కృతి సమంచితమంచును నిర్ణయింపఁగా
నంచితుఁ డింద్రశాణఫల రాక్షతి వేంకట సత్కవీంద్రుఁడే
మించె నిఁకింపుఁ డేలఁగల మేల్గొలనిగాబున సందియంబొకో.

కవితిలకప్రశంస

విద్వాన్ మధురకవి దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు.

మ॥ కవితల్ చెప్పఁగ బాపనేర్పు వృథా కష్టంబె చిత్తంబు త
ద్భవిచారాగ బొనర్చు భాగ్యమె యిలన్ధన్యాత్మకో బాపురే!
కవనం బంతయుఁ బ్రత్యక్షచిత్తకి సమగ్రప్రజ్ఞ వెచ్చించు భా
గ్యనిధేయం బలరాఁ దీఁ, కన కాంబా! యంత ధన్యాత్మవో! ౮

ఉ॥ ఆమ్రేతమునుంగ నీ హృదయ మాహ్లాదజనావనవిధ్యనీకు ని
ష్కామ సరాజ్ఞ్ర కాఖ్యల యకరణసమర్చ యసక్త నిస్పృహా
సమలసమాఖ్య లెల్ల నొకఁడే సమఁ జేరగఁబోలునమ్మ యు
త్తమ మగు వర్తనమ్మున కుగాహ్యతి నీ చరితంబు చిత్రమా. ౯

సీ॥ కావ్యకల్పనఁజేయఁ గిల కొక్కొక్కలే, మనుజాధ మొనరించునట్టి నేమ్ము
తత్త్వమ్ము గుఱుతింపఁ దగిన పిచ్చాసంబు, తెలిసినయంత బోధంబు పత్తిసి
ద్ధంపు గొంతుమలేని స్వాతంత్ర్యసంపత్తి, పంపిర మిచ్చు సంపత్సమృద్ధి
సత్కారములు గోరఁజాలిన యోగ్యత్వె, సత్కారములు చేయఁజాలు శక్తి
నేటి కవితాప్రపంచాన నీకె చెల్లె, నీవు గడియించినట్టి నిర్మిద్రకీర్తి
యాయ స్త్రీలోకమునకు బయుష్ప్రజంబు, కవ్రసుగుణాభరణంబ! శ్రీ కనకమాంబ! ౭

క॥ పరమూషణ పుణ్యూషణ, పురుక్ గవనంబు వ్యర్థపుపక పురమే
శ్వరిచరణ స్మరణమున కే, గురచేసెక్ గనకమాంబ గుపకసహాస్త్రిక్. ౮

సంగీతసాహిత్యచక్రవర్తి, ఆదిభట్ల నారాయణదాసుఁ
14-6-41

శ్లో॥ శ్రీగోలకొండ వ్యాపార, మహీసురకులోద్భవా,
కాంచనపల్లీ కనకాంబా, ప్రత్యక్షసరస్వతీ.

—♦ తరువోజ ♦—

కాంచనపల్లి కన్యమ్మ చదువరికన్నాకు మిగులచక్కని తెల్గుపల్కు
లెంచికూర్పగఁ జాలునెంతేని వేల్పునెల్లపుడుం గొల్చు నెఱుఁగదు తెక్కు
మంచినడువడికి మచ్చెవరైనమాటికి హాయిగా మనఁ గోరుచుండు
మించనాడదు కలిమిఁ బందయేండ్లమేర నాదీవనం బెంపొందుగాత.

—♦ విరిబంతి ♦—

మాటలల్లెడుతీరు మైలాగుసారు,
పెట్టనితోడవు లీపెకు మంచిపేరు.

నాటకచక్రవర్తి, విద్వత్కవి, మల్లాది అచ్యుతరామశాస్త్రిగారు.

సీ॥ పోతనామాత్యుని పోకడ భక్తిలోఁ, బ్రాతదా యనిపించు పట్టు లొకట
తిక్కన మంత్రి యీ తెలుఁగుతేటగ శాంతి, వాసినా యనిపించురచన లొకట
బాణునినోటిలోఁ బడక డాగినశబ్ద, జాలమా యిది యను (సరణు) స్థలము లొకట
బ్రహ్మసూత్రార్థతాత్పర్యమందలి సార, సరణు లీంతియ యను స్థలము లొకట
సమరియున్నవి గనుఁగొన్న హంసవిజయ, రూపకంబున హంసస్వరూపమనుచు
జెప్పవచ్చును నిక్కంబు సిద్ధగురుని, మహిమ గాకున్న కృతియింత మహిమ గనునె.

గీ॥ శారదాసత్కృపాసారసార మనఁగ, చెలఁగి చెలువొందుగాదె మీ జీవయాత్ర
గురుకులంబునఁ గ్రమశిక్షఁ గఱచియున్న, శిష్యసంతతి గనఁగ సజ్జీవయాత్ర.

బ్రహ్మశ్రీ శ్రీరాముల సచ్చిదానంద శాస్త్రి కవి గారు

మ. అమృతానందపదైక చిత్తవయి దివ్యత్కావ్య పాత్రంబులం
దమృతానందరసంబులక్ దివిబుభక్షేవ్యం బొనటుల్ చేసి లో
కము మన్నింపఁగ శీలసంపదలు వెల్గక్ సద్గురు ప్రాప్తత
త్త్వ మహాభాగ్యము గన్న యోకనకమాంబా తేర్పుమా ధర్మముక్.

కవయిత్రిమణి గుడివ్రాడి ఇందుమతీదేవిగారు, విజయవాడ.

పేరు కనకాంబ మాటి యింటిపేరు కాంచ,నంబు లోక ప్రసిద్ధమైనది దలంప
ఉన్నతోద్యోగపదవి మీ కొనరెఁ గనక, కల్పలత బుధపాలికిఁ గాపె నీవ్రు.
నాకధునీ జీవనముఁ, గాకుసలుచు జీవయాత్ర గంభీరగతిఁ
సికవితా మధురిమ మ,స్తోకానందంబునున్ బుధులకే నొసఁగున్.
గురుని దయయును వేంకటేశ్వరుని కరుణ, బుధజనాశీస్సు లెవ్వేళ్ళఁ బ్రోదిసేయ
సమ్మతభావనపాళియై యమృతమగుచుఁ, దనరుఁ గనకాంబయాచంద్రతారకముగ

పండిత ఫులగుర్త లక్ష్మీనరసాంబగారు, కాకినాడ.

హంసవిజయదర్శనము

తే॥ పరిమళించు మేల్ బంగరు పలుకుఁగముల, నైహికాముష్మికఫలంబు లందఁ జేయు
హంసవిజయంబుఁ గంటిధన్యతను గంటి, నలవియగు నంత చిత్సుధ నానుకొంటి.

చ॥ చిగురులఁ బూలఁబండ్ల బహుజీవహితంబగు భూజరాజమ
ట్లగణిత ధర్మబోధనల హంసజయం బగు నీదు సత్కృతిన్
దగిలి రసానుభూతి సుఖదంబుగ సత్కవిరాజ సంతతుల్
గగనము ముట్టఁజేయు కలగానము వింటిని దృక్శ్రవంబులన్.

ఉ॥ ఆద్దిరమేలు ! నీపరమ హంససుశీల విశారదత్వముల్
విద్దెలు దిద్దుబాటులును వింతలు వేడ్కలు జీవలీలలున్
అద్దముఁబోలు నీ విజయహంసమునం గని విశ్వరూప మ
ల్లేద్దియుఁ జేయ నోడితి నికేమని చెప్పుదు నీదుసత్కృతిన్.

తే॥ సకల భారతసోదరీ సంఘమందు, నాంధ్రసోదరీ ప్రతినిధివై చెలుంగు
నీకు నీ బహుసత్కృతి నిచయమునకు, నెల్లశుభములు శ్రీరాముఁ డిచ్చుఁగాత.

సాహిత్యస్థాపక వాజవేయాజుల రామసుబ్బారాయుఁడుగారు

ఉ॥ నీవు కలంబుచేతఁగొని నేర్పెసఁగంగఁ గవిత్వత త్త్వ సు
శ్రీ విలసిల్లు ప్రాజ్ఞగుణరీతులు చిల్క రచింతు పెంతయున్

దావి జనించు నీదు కవనంబున నింతటి భాగ్య మబ్బెఁగా
నే వరమందినావొ గణియింపఁగ శక్యమె యేర్పడైనను.

ఉ॥ జేవనదీప్రవాహము గతిఁ బ్రమలంబగు నీమనంబు నీ
భావములఁ గుణంబులను భావనమైన చరిత్రయుఁ మహో
భావులు మెచ్చు దానమును భక్తియుతంబగు లక్ష్యశీలముఁ
దైవవిశీర్ణముల్ దలఁపఁ ద్వాదశు లేఁ ధరాతలమ్మునఁ.

మ॥ పలుకోట్లఁ వినుచుంటి నీదగు గుణవ్రాతంబు సత్కీర్తియుఁ
విలసత్పావ్రభవ వైభవోన్నతులచే భోగ సమ్మేమాం
యెలమిఁ సత్కవితాసరస్వతివిగ్రహ మేపారు మాంధ్రావనిఁ
నిలుగుఁ నీకుఁ బిరాయుమన్నతులు నెక్కాలమ్ము స్థిరత్నమా.

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారు, విద్వాన్.

తే॥ తత్త్వబోధ రహస్యముల్ దఱచి తఱచి, లేట తెల్లంబుగా ముద్దు తెలుఁగునుడుల
నిలిపి యవతార సామ్యంబు నిలుపుకొన్న, అమ్మ! కన కాంబ! సాష్టాంగమమ్మ నీకు.

కవితాకళాధి బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు.

చ॥ కవితిల కాంచితంబయిన కాంచనసల్లి కుటీరసంసు భా
ర్గవి కొలువుండి కోడలు సరస్వతి గాన కవిస్వముల్ త్రయీ
వివిధరహస్యముల్ నుడువ వించు ముముక్షులు గొల్వ సంతతో
త్సవములతోఁ ద నారవిసుధాకరతారకమున్ రమించుతఁ.

బ్రహ్మశ్రీ పండితరాజ దంటు సుబ్బావధానులవారు.

ఉ॥ పుట్టితి నందబాలసదఁడు పుట్టినవాఁడు మహోసుభావుఁడై
పుట్టితి సద్గురూత్తముల పాదము మోదముతోడ మున్ మునుల్
ముట్టిన మోక్షసత్పథము బొందితి నిద్దర బొందితోడ నీ
పుట్టువు సార్థకంబని కవుల్ వొగడఁడన్ గన కాంబ వింతయే.

శ్రీభాస్యాయ నమః

తో మా లి య

ఆ మో ద ము

శ్రీ తోమాలియ యను పా)స్తావికగ్)ంథమును రచియించిన కవయితీ)మణి కవితిల కాయమాన యగు కాంచనపల్లి కనకాంబగారు. నానావిధ పర్ణ పుష్పములతో గూర్చిన మహామాలికను ''తోమాలె'' యందురు.

అశ్లే యాయా ప)స్తావములయందుఁ గవయితి) రచించిన పద్యమాలికలతో రచించిన మహామాలయే యీ 'తోమాలియ' యను పా త్తము.
కైకేత = కూర్చుట. తోమాలియను గట్టుట.

పద్యములకు లఘు టీక

1. తాను గూర్చిన తోమాలియ లక్ష్మీనాయకునకుఁ గవయితి) సమర్పింపఁగా నది ధీమంతులగు భక్తులు ప)సాదముగాఁ గంఠమున ధరింతురనియు దాని వాసనలు బుధులకు సంతోషమును గలుగఁజేయు ననియు నీ పద్యమందలి భావము.

2. ఆఁడుపుట్టువులకుఁ బుణ్యవశమునఁ గాని విద్య లభింపదు. అట్టి విద్య యల పడిన వారు వినయముతో గురువులను సేవించుట యరిది. గురువుల భజించినను సత్కావ్య రచనా సామర్థ్య మబ్బుట దుర్లభము. అట్టి సత్కావ్యము భగవదర్పిత ముగా నిర్మించి మహనీయులకుఁ గానక్ వెట్టుటను గుఱించి యింకేమి వచింపనగును? ఇట్టి యసాధారణసంపదలు గల కవయితి) 'నీరజేక్షణా విజ్ఞులు దీవనసేయ నెట్టులో నెట్టుచునుంటిఁ గాలము' నని చెప్పుకొనుట ప)పత్తిలక్షణము. ''పుట్టితి నాఁడుదాన నయి'' అని వా)యుటచేఁ బుట్టువుచేఁ దాను స్త్రీయయ్యు బాల్యమందే తటస్థించిన వైధవ్యరూపమగు సన్న్యాసము చేకూరుట నాఁడువారికిఁ జెప్పఁదగిన సాంసారిక సంపద యేదియు లేదనియు, విద్యాసంపా)ప్తి, గురుదర్శనము, కావ్యరచనము మొదలగు నవియే విశేషములుగాన నవియే వర్ణింపఁబడినవనియు భావము.

1. అం బా స్తు వ ము.

కీ. శే. మంగు రామానుజరావుగారు. వీరు కొంత కాలము బందరులోఁ గొంత కాలము నెల్లూరులోను న్యాయవాదిగా నుండిరి. ఆంధ్రగీర్వాణములయందుఁ జక్కని సాహిత్యము గలిగి కవితాసందర్భములు ఛందస్సు నెఱిగినవారుగా నుండిరి. కనకాంబగారికి బాల్యమునఁ దొలుత నాంధ్రభాషాలక్ష్య లక్షణములు నేర్పిన యాప్తులు వీరు.

డ్రైస్‌డేలు:—ఈ యాంగ్ల యువతీమణి చెన్నపురిలో బ్రాహ్మణ వితంతు శరణాలయము స్థాపించి యందు మతాచారానుసారముగా నేర్పాటులు గావించి కవయిత్రి బందుగుల యనుమతిఁ బడసి యం దీమెను బ్రవేశపెట్టి యాంగ్లవిద్యఁ జెప్పించినది.

3. నృసింహాచార్యపండితుఁడు:—మహాభాష్యసింహాసన మను నన్వర్థనామ ముగల విద్వద్వ్యళమున నవతరించిన యీ మహోనీయులు చెన్నపురీరాజధాని కళాశాలలో నలువది సంవత్సరము లుపాధ్యాయవృత్తి నుండిరి. చెన్నపురి శ్రీ పార్థసారథి స్వామి సన్నిధి వీథిలో వీరు తొంబదియేండ్లు జీవించి పరమపదించిరి. కవయిత్రి సంస్కృతసాహిత్యసంప్రదాయము వీరియొద్దనే యభ్యసించెను.

4. విజ్ఞానసంఘములు:—విజ్ఞానచంద్రికాగ్రంథమాల యను పేరి నొక సంఘము జ్ఞానప్రచారమునకై యాంధ్రదేశమునఁ గనకాంబగారి బాల్యమున వెలయు చుండెడిది. ఆసంఘము పురుషులకు స్త్రీలకు వైజ్ఞానికపరీక్షలు నెఱపి యందుఁ బ్రథమ స్థాన మలంకరించిన వారిని బహూకరించి బోత్సహించుచుండెను. ఆ పరీక్షలలోఁ గవయిత్రి యగ్రగణ్యగా నుత్తీర్ణరా లగుటచే నొక సంవత్సరము రెండు నూటపదా ఱులు, నాఱు బంగారుపతకములు సంఘమువా రొసంగిరి.

ఆంగ్లేయవిద్య నింటరు మీడియేటు పరీక్షవఱకుఁ జదివి యప్పటకే యుదయిం చిన నివృత్తిమార్గేచ్ఛచే గవయిత్రి విద్యాభ్యాసోద్యమమును విరమించుకొని పరమార్థ సాధనకై యోగమార్గ మవలంబించుకొనుట యెఱింగి డ్రైసుడేలు దొరసాని యిట్లనియె.

"నీ కొఱ కెంతయో శ్రమపడి యాదర్శపాఠ్యమగు విద్య సభ్యసింపఁజేసితిని. నాకష్ట మంతయు వ్యర్థముచేసి నీవు విద్యాభ్యాసము మానుట నా కెంతయు విచార కరము?" "ఆర్యవిజ్ఞానము కన్న నాంగ్లవిజ్ఞానమున విశేషములు లేవు. నా కిక స్వధర్మానుష్ఠానమునకు విరుద్ధమగు పరిస్థితులలో నుండుటిష్టములేదు. నేను సన్న్యసిని. నాకుఁ గావలసిన తత్త్వవిచారముతోఁ గాలము గడపెద ననని కవయిత్రి చెప్పెను. అందుల కాదొరసాని యేమియుఁ జెప్పలేక 'మాపాఠశాలలో నుపాధ్యాయవు గా నైన నుండుము. నీ సాధన కిది యంత విరోధముగా నుండదు. నాకును గొంత సంతస మొందవు'ననియెను. 'నాకభ్యంతరము లేదుగాని సేవకావృత్తి శ్వవృత్తియని మావారల యభిప్రాయము. ఆయాజ్ఞలలో నే నిముడలే'నని కనకాంబగారు బదులు చెప్పిరి. అంత డ్రైసుడేలు నిన్ను గౌరవముగాఁ జూచునట్లును, నీమతాచారములకు విరుద్ధ ముగా నుండు సంఘసమ్మేళనములందుఁ గలియునట్లు నీకు నిర్బంధము లేకుండునట్లును నే కట్టుదిట్టము చేయుదు ననిచెప్పి యొప్పించి కవయిత్రిని లేడీ విల్లింగ్‌డన్ హైస్కూలులో నాంధ్రవిద్యుత్కీమణిగా నుండున ట్లేర్పఱచెను. అచటఁ గొలఁదికాల ముండి సిమ్మటఁ గ్వీనుమేరీకళాశాలలో నాంధ్రోపన్యాసకురాలుగఁ గవయిత్రి నియమింపఁ బడియెను. ఉద్యోగారంభమునుండి పరీక్షలకుఁ బాఠ్యగ్రంథములు నిర్ణయించు సంఘ

మునందు సభ్యురాలుగాఁ బనిచేయుచువచ్చెను. చెన్నపుర్యాంధ్రోపస్థానియా విశ్వ విద్యాలయములందుఁ బరీక్షాధికారిణిగాఁ బనిచేయుచున్నది.

ఆ పద్యము :—

కవయిత్రి తన పన్నెండవయేట రంగశతకము నెల్లూరి శ్రీరంగనాయకులపై రచియించెను. ఆ విషయము నెల్లూరి విద్వత్కవి సాహిత్యస్థాపక అభినవ తిక్కన దుర్భా సుబ్రహ్మణ్యశర్మగా రిట్లు వర్ణించిరి.

"నీ॥ తన శేముషీమహత్త్వముననే జనయిత్రి యాంధ్రవాఙ్మయ మందఁగలిగె."

ఉ॥ తెనుఁగున నేవిధంబునను ధీరత నీ వలరించుకొంటివో
వినుతగుణాఢ్య యవ్వహినె విశ్రుతవా నల హూణభాషయం
దును సముదారశక్తి యదితోడనె నీ కొనఁగూడకుండునే?
కనుఁగొన సూక్ష్మశేముషి యొకండెకదా! కళ లెన్నియైనను.

కవయిత్రి చెన్నపురి వితంతుశరణాలయమున నాంగ్లభాష ప్రారంభింపక మున్ను నెల్లూరులో నాల్గవతరగతి కుపాధ్యాయురాలుగా నుండి యది విరమించుకొని చెన్నపురి హూణవిద్యాభ్యాసమునకుఁ బోవు తరుణమున జరిగిన వీడ్కోలు సభలో జెప్పఁబడిన పద్యము లివి.

1936 సం॥ సింహపురంబున మొల్లజయింతిలోఁ గనకాంబగారికి సన్మానము జరిపినసందర్భమున నా దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారే చెప్పినపద్యము.

మ॥ కవయిత్రీమణి పంచు నిన్నుఁ బొగడంగాశక్తునో లేక బ్ర
హ్మ విదగ్రీయుఁడు కృష్ణభూషణుని శిష్యంగాఁ బ్రశంసింతునో
నవి శౌల్యంబుననుండి సత్కవిత కిచ్చున్ గొన్న నీ బుద్ధివై
భవ మగ్గింతునొ? తోఁపలేదు గనకాంబా! సాధుపూజార్హియా!

శౌల్యంబుననుండియుఁ గవయిత్రీమణి నెఱింగిన శర్మగా రతి శౌల్యంబునఁ గవితాప్రసక్తి గల కవయిత్రి గుణమును 'చవి శౌల్యంబున నుండి' యని విశేషముగా వర్ణించినారు. పత్రికలలోఁ గనకాంబగారి పద్యములు వ్యాసములుఁ జూచి బుద్ధి చాతురికి మిగ్గులై కాకినాడ మహిళాసంఘమువా రీమెను నారీసభాగ్రాసనమునకు వరించిరి. సభాసమయమునకుఁ గనకాంబగారు వచ్చి బండి దిగుటతోడనే వా రెల్ల 'నధ్యక్షురా లింత చిన్న పిల్ల యగునా' యని యచ్చెరువడిరి. అట్టులయ్యు సభాకార్య నిర్వహణములో నాశుకవితాప్రదర్శనము మొదలగు నామె వైదుష్యము నొద్దికయుఁ జూచి మహిళామణు లెల్ల నామోదముఁ జెందిరి.

అమృతవల్లి. ఇది యొక యరవనవల కనువాదము. ఈ అమృతవల్లికే రాధ యను నామాంతర మీయఁబడినది. కవయిత్రి విద్యాభ్యాసకాలములోఁ జెన్నపురిలో నరవపిల్లలు వినోదముగాఁ జదువుకొనుచుండఁగా విని యీ గ్రంథమున కప్పటికప్పుడు రచించిన తెలుఁగిది.

అటుపిమ్మట నమృతానందనాథస్వామివారిదర్శనము. గుర్వాజ్ఞ నుబొంది తదీయ బోధములెల్లఁ బ్రబంధములుగా రచించుటయు నవ్వానిని మహాకవులెల్ల రామో దించుటయుఁ గవయిత్రి 'కవితిలక' యను బిరుదప్రదానమున సమ్మానింపబడుటయుఁ దటస్థించినది.

1. ఏనుఁగుపైనెక్కి :—'కింకవీంద్ర ఘంటాపంచానన కళాప్రపూర్ణ మహా కవి ప్రభృతి బిరుద విరాజమానులు జగత్ప్రసిద్ధులైన తిరుపతి వేంకటేశ్వర కవులలో నొకరగు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులవారు. (తఁగనాత్మకూరు సీతారామభూపాలుఁ డేన్గు నెక్కించి యూరేగఁజేసె.')

2. వీరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు. శ్రీకృష్ణభారతరచనాధురీణులు. విజయవాడలో నీ మహామహోపాధ్యాయునకు గజారోహణ మహోత్సవము నృపాలక పరిషత్సన్మానము నితరనగరములయందు స్వర్ణాభిషేకము కవిగండపెండేరము మొదలగు విశేషసపర్య లొసంగఁబడినవి.

3. వీరు నాగపూడి కుప్పుసామయ్యగారు. ఆంధ్రగీర్వాణభాషలలో నీ మహా మహుఁడు విద్వత్కవి. శ్రీశృంగేరిస్వాములవారి శిష్యులు. వీరి కొమరులు న్యాయాధి కారమునం దున్నారు. చెన్నపురి విశ్వవిద్యాలయ పరీక్షాధికారులలోఁ బరిషత్తులలోఁ జిరకాలమునుండి గ్రాంథికభాషాగౌరవముఁ బ్రతిష్ఠింపుచుఁ గొలఁది కాలము క్రిందటనే కీర్తిశేషులైనారు. కవితిలక కవిత్వమునందు వీరి కెంతయో గౌరవము.

4. వీరు మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులవారు. వీరు తెలుఁగు సీమలోఁ దార్కికచక్రవర్తి యని ప్రసిద్ధి గాంచిన గుమ్మలూరి సంగమేశ్వరశాస్త్రిగారిశిష్యులు. అవధానిశిరోమణులు. సాహిత్యసంస్థాపకులు. గీర్వాణభాషాప్రచారకులలో నగ్రగణ్యులు. వీరు సంగీతసాహిత్యములందే కాక యితర కళలయందు శిల్పముల యందును ప్రవీణులైనవారు.

5. జీవయాత్ర కవయిత్రి రచియించిన గ్రంథములలో నగ్రగణ్యము. ఈ జీవ యాత్ర పద్యబంధముపై మహాకవు లందఱు గొప్ప యభిప్రాయము లిచ్చి కవయిత్రిని జెన్నపుర మహాసభలో 'కవితిలక'మను బిరుదుచే సమ్మానించిరి. (1925) అప్పటి నుండి రచించుచున్న గురుబోధములు శ్రీ గురువుగారి దీక్షానామ మమృతానందనాథ స్వామి యగుటచే నామైకదేశముగ నమృతసార మనియు, నానందసార మనియుఁ బ్రకటించిరి.

ఒక పద్యము :—పండిత గవ్యవాటను.....

జీవయాత్ర వ్యాఖ్యాన సాపేక్ష మగుటచే, నందలి యితివృత్తము బోధము, సర్వజనసులభముగ నాటకముగ రచింపుమని కవయిత్రి కాజ్ఞాపించి యమృతానంద గురువులు పరమపదించిరి. (1932)

తరువాత రెండేండ్లకుఁ గవయిత్రి వేసవిలోఁ జల్లదనమునకుఁ గుత్తాలమునకు వెళ్ళినపు డకస్మాత్తుగ నామెకు గుండెజబ్బు వచ్చినది. పరిపూర్ణవిశ్రాంతిని దీసి కొమ్మనియు, గ్రంథరచన మేమాత్రముఁ బనికిరాదనియు వైద్యులును, నాసమయము తనకు గండమని జ్యోతిష్కులును ఎన్నివిధములఁ జెప్పినను జీవయాత్ర నాటకముగ రచింపుమన్న గురాజ్ఞను నిర్వహింప నైతినను పశ్చాత్తాపముచేఁ దన్నాటకరచన మునఁ గవయిత్రి నిర్మగ్నయై యొక్కొక్క యంకము పూర్తి యగుకొలఁది నామె కర్మకర్మముగా స్వస్థతగాంచి కావ్యము పూర్తియగు నంతకు సంపూర్ణారోగ్యముఁ బడసినది. చెంతనున్న కన్యకుమారిని సేవించి యప్పరాశక్తి యనుగ్రహమున గండ ము గడచుటయు, గ్రంథము పూర్తి యగుటయుఁగూడ దటస్థించినది. ఈ విషయము పాగడపూ లను కావ్యమున సవిస్తరముగ వర్ణింపఁబడినది.

ఉ॥ చేసితి జీవయాత్ర కవిశేఖరు లెల్లను సంతసిల్ల నో
హో సులభంబు గాదదియు నుర్వి జనంబుల కెల్లఁ దెల్లమౌ
భాసను నాటకంబుగ సుభాసన హంసజయంబు చేరిటన్
జేసి తరింపఁ జేయు మిఁక జీవుల దేశికదత్తభావులన్.

చ॥ అని గురుఁ డానతిచ్చి చనె నక్కట! నే నది చేయనైతి నీ
తను వది శాశ్వతంబె! పరతత్త్వము దెల్పిన సద్గురూక్తి చే
సినఁగద సార్థకంబు జని చేతికి నడ్డము రాకుఁ డింక నా
పని కవిరోధమౌ నటుల వైద్యము చూడుఁ డటంచుఁ బల్కునన్.

ఉ॥ హంసజయంబు వ్రాసెఁ గనకాంబ గురూక్తిని నిర్వహించె నా
కంసవిరోధిసత్కృపను గన్యకసత్కృప భక్తకోటికిన్
సంశయ మేల? నమ్మినను శక్తియ సర్వము గూర్చునన్న సా
రాంశము దేలె నీయమ మహోద్భుతచిత్రచరిత్ర మారయన్.

2. మొల్ల జయంతి.

వర్ధమానశోభాసదార్యగోష్ఠి, (Progressive union) అను పేరుతో నెల్లూరు పురమునఁ బ్రసిద్ధిఁజెందిన భాషాసంఘ మిది. భాషాపలలనాసపర్యలన సరస్వతీదేవి పూజ లనియు, విద్వన్మణులసత్కార మనియు గ్రహింపనగును. మొల్లజయంతి సలుపు సందర్భమున శ్రీ గృహలక్ష్మీపత్రికా సంపాదకులు డా॥ కె. యస్. కేసరిగారు ఒక మహాసభ గావించి యందు శ్రీమతి చిల్కపాటి సీతాంబాకవయిత్రీమణికి గృహ లక్ష్మీ కంకణప్రదానము చేసిరి. ఆసభకుఁ గనకాంబగా రధ్యక్షత వహించిరి.

౧. పద్యము : బాల అనగా బాలాత్రిపురసుందరి యని యర్థము.

౨. ఇందుఁ గవయిత్రి వినయోక్తి. నెల్లూరు కనకమ్మగారని ప్రసిద్ధిఁ గనుటచేఁ

దన పుట్టినింటఁ దనయం దాదరముచేఁ దన కాఁడుబిడ్డ గౌరవము సలుపుటయేగాని అధికార మున్నదని కాదని యర్థము.

3. కవయిత్రి తండ్రిగారు కీ॥ శే॥ కాంచనపల్లి రంగారావుగారు భూస్వాములుగ నుండియు, విద్యావైదుష్యముచేతను నితరణముచేతను వ్యవహార దక్షతచేతను మిక్కిలి ప్రసిద్ధి చెందిన రైల్వేకంట్రాక్టరుగ బహు ధనమార్జించి, దానధర్మములు జేసి ప్రథమ వయస్సులోనే 32 యేండ్లకుఁ గవయిత్రి నెలల బాలికయై యుండ దివంగతులైరి.

౪. కవయిత్రి తాతలు పలనాటిసీమలో మాచర్ల, దాచేపల్లి, మొదలగు ప్రదేశములలో (జాలకీ ర్తిప్రతిష్ఠలు గాంచి జమీందారులవలె విలసిల్లిరి. అపార్జితములలో నేటికిని గాంచనపల్లి వారి పేరు ప్రసిద్ధమే.

౫. కవయిత్రి మాతామహులు పంగనామాల బాలకృష్ణరావుగారు జగ్గయ్యపేటలో దాసీలుదారుగ నుండి ప్రతిశుక్రవారము కరణములతోఁ గాళ్లకు గజ్జెలు గట్టుకొని తంబుర పట్టుకొని భజనలు చేయుట వేదాద్రిక్షేత్రమునకుఁ బోయి యచ్చట వారోత్సవము నియమముగ జరుపుచుండెడివారఁట.

౬. ఆ నృసింహక్షేత్రమందు రాజ్యలక్ష్మీదేవి సన్నిధి జీర్ణమైయుండఁగా వీరుద్ధరించి రనియు, నా దివ్యదంపతులపై ననేకగీతము లాయన స్వయముగ రచించి గానము చేసెననియు, నేటికిని వారిపేరు వేదాద్రిలో వినఁబడుచున్నది.

౭. పంగనామముల రంగారావుగారు కవయిత్రికి బావగారు. అనఁగా నామె యక్కగారి భర్త. ఈ రంగారావుగారు బాల్యమునం దామె విద్యాభ్యాసమునకుఁ బోత్సాహము నొసఁగిరి.

౮. తన వంశాదికమును గీర్తించిన పిమ్మటఁ గవయిత్రి సభారంగమగు సింహపురిని వర్ణింపఁజొచ్చెను. అందు విద్వత్కవికుంజరు కీ॥ శే॥ వేదము వేంకటరాయశాస్త్రిగారిని వర్ణించినది.

౯. ఇందు బ్ర॥శ్రీ॥ తూములూరి శివరామయ్యగారి ప్రశంస యున్నది. న్యాయవాదులలో నగ్రగణ్యుఁడు, సంపన్నగృహస్థుఁడు, నాటకకళాపోషకుఁడు, రసికుఁడు కీ॥ శే॥ ఆంధ్ర వాల్మీకి వావిలికొలను సుబ్బారావుగారికి వీరొక గృహదాన మొనర్చిరి. స్థానికులగు వారికేఁ గాక పరస్థలములనుండి వచ్చిన పండితోత్తములకుఁ గూడ వీ రండదండయై సింహనగరంబున కలంకారమై వెలయుచున్నారు.

౧౦. ఇందు నేటికిక్కన, అభినవతిక్కన యను బిరుదువహించిన దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి ప్రశంస యున్నది. వీరు కృష్ణస్తోత్ర ప్రియులు. శ్రీకృష్ణ భూషణ నామాంతరముగల అమృతానందనాథస్వామివారి గుణకీర్తనము చేయుటయందు

మిక్కిలి ప్రీతిగలవారు. త్రిలింగ పరిషన్మాన్యులు—ఆంధ్ర విశ్వకళాపరిషత్తునకు బూజ్యులు. సద్వస్తూపాసనలాలసులు. ఈశ్వరోపాసనమం దధికేచ్ఛ గలవారు.

౧౧. మొల్లకవయిత్రి తండ్రి ఆసూరి కేసయ్య. పరమశైవుడగు కుమ్మరిసెట్టి మొల్లమ పుణ్యచరిత్రిలలో నగ్రగణ్య యనియు, వనితల కందఱకు నాదర్శ పాత్రీయ యనియుఁ గవయిత్రి యభిప్రాయము.

౧౨. ధర్మదృష్టాంతములు :—ధర్మశాస్త్రమునందు నిర్వచించిన లక్షణము లట్లు లక్ష్యములు మహాత్ములు. అట్టివా రెట్టిగినదారి మనము పోయి వ్యామోహమునం దగులుకొనక భిగవంతుని భిజంచుటయే యీ జయంతులకు ఫలముగాని వట్టి వేడు కైన స్త్రీ పురుషు లొకరి యెడ గుమిగూడుట కాదని యించలి అభిప్రాయము.

౧౩. శ్రీమతి చిలకపాటి సీతాంబ సరస్వతీదేవి ముంజేత నున్న చిలుకపాటిది. ఇంక నామె వైదుష్యమునకుఁ గవిత్వమునకు నేమిలోప మని భ్వని. లక్ష్మి గృహ లక్ష్మి నాపైకి దేశము. లక్ష్మి కంకణము నిచ్చినది. గృహలక్ష్మికంకణము. అత్త కోడళ్ళకు లక్ష్మీ సరస్వతులకు మాటలు కుమురుటయే కష్టము. కంకణము నిడునె ? ఎట్లో కోడలిపై ననుగ్రహించినను, కోడలి సంబంధురాలికిఁ గంకణ మొసంగుట మతీయు నాశ్చర్యము.

3. తిక్కన జయంతి.

౧. మహారాజశ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు సింహపురంబున నేటేట జరుగు తిక్కన జయంతినాఁడు తమ తండ్రిగారైన కీ॥ శే॥ లక్ష్మీనరసారెడ్డిగారి స్మారక నేటేట నూటపదార్లు కవిసన్మానములు జరుపుచుఁ బ్రథమ బహుమానము 1936 సం॥లో కనకాంబగారి కొసంగిరి. పూర్వసత్కవులయొక్క పేరు జనములకొక్కఁ జేయు ఘనసంఘ మనుటలో జనులలో వ్యాపకముఁజేయు గొప్పసమాజము, Nellore Progressive union సూచింపఁబడినది.

౨. కవులు ఋషితుల్యులు. కవి యనఁగా బ్రహ్మమను నర్థమును గలదు. కావునఁ గవులచే రచింపఁబడిన కావ్యములు తత్ప్రతిపాదకంబులు. అనఁగా బ్రహ్మ మును గుఱించి చెప్పునవి. ఈకవి కాలమందు దేవతాగురు నమస్కారమునందు విశ్వాస ముంలేని పిన్నకవు లెంత పెద్దజీకముఁ దాల్చి సంభ్రమించుచున్నను సత్కవులప్రబంధ రాజముల తాత్పర్యము లన్నిటికి నొక్క భగవంతుఁడే యగుటచే సాధువులు కవు లను పూజించుచుందురు.

3. సులభము

౪. ఆంధ్ర విజ్ఞానమే యొక సముద్రము. అందొక్కొక్కఁ మహాకవి ప్రబంధ మొక్కొక్క మహానదివలె వచ్చి కలియుచున్నది. నదీసాగరసంగమము పుణ్య క్షేత్రమై సేవ్య మైనట్లుగా నొక్కొక్క మహాకవిజయంతి పర్వమనియు, నమ్మహా

కవి కవితావాహిని యాంధ్రవిజ్ఞానాంభోనిధిలోఁ గలియుటగా భావింపఁబడిన స్థలమే సుక్షేత్ర మనియు నిందలియభిప్రాయము. నెల్లూరు మండలము తిక్కన జన్మస్థాన మగుటచే నెల్లూరునఁ దిక్కనజయంతినాఁడు కవితాగోష్ఠిలోనుండుట తిక్కన కవితావాహిని యాంధ్రవిజ్ఞానసాగరముతో సంగమించినచోటఁ బర్వదినమందు స్నానము చేయు పుణ్య మొసంగునని తాత్పర్యము.

౪. వేదము శ్రుతి. ఆవేదార్థమును బ్రతిపాదించు భారతము లేఖ్యావ్మాయము. వ్రాయఁదగిన వేదము, భారతము పంచమవేదమని ప్రసిద్ధి. నన్నపార్యుని మార్గము లక్ష్య లక్షణముల ననుసరించిన సపర్యభావన. భారత రచనమే భగవదారాధన మనుకొని తిక్కన కవిభారతీవిభుఁడు = కవిబ్రహ్మ. మనుమసిద్ధి రాజ్యసిద్ధి; గలిగి యుండి సైదికసంపత్తి నొంది పంచమవేదము రచించెనని భావము.

౭. తిక్కన జయంతి నెల్లూరిలో జరపుచుండిరి గాని యీ పద్యము రచించు నాటికి రాజమహేంద్రవరములో నన్నయజయంతి జరపుటలేదు. కాకతాళీయముగా నీ పద్య ప్రకటనమైన పిదప నొక యుపసంఘ మేర్పడి రాజ మహేంద్ర వరమున నన్నయ జయంతి జరప నారంభించిరి.

౮. తిక్కవరపు రామిరెడ్డిగారు తిక్కన మహాకవి జయంతికిఁ గవి సన్మానము జరుపుట వింతగా నున్నది.

౯. కృష్ణభారత రచయిత శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు. 2 శతవధాన ఖ్యాతిగల కవిసింహములు తిరుపతి వేంకటేశ్వరులు. 3. ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుగారు 4 బ్రహ్మాండపురాణకర్త జనమంచి శేషాద్రిశర్మగారు.

౧౦. నా పుట్టింట: కవయిత్రి నెల్లూరు కనకమ్మగారను ఖ్యాతినొందిన కతన. శాంత అయోధ్యనుం బాఁక ఇచట ద్వితీయ.

౧౧. తిక్కనమహాకవి యింటిపేరు పాటూరివారనియు, నావంశస్థులు నేటికిని నెల్లూరి సమీపమునఁ బెంపొందుచున్నారని గూ, వారి యిండ్లలోఁ దిక్కన భారతము రచించిన ఘంటము పూజింపఁబడుచున్న దనియుఁ దిక్కన జయంతి జరపుటకై వారొక మాన్యమునుగూడ గల్పించిరనియు నెల్లూరునఁ గల యైతిహ్యమిం దన్వయించుకొనునది.

4. కనకకంకణతారావళి.

౧. గృహలక్ష్మి సంపాదకులు డాక్టరు కె. యల్. కేసరిగారు మొల్లజయంతి నాఁడు కవయిత్రీమణుల కొసంగఁబడు స్వర్ణకంకణము నుజ్జగించి శ్రీ కనకాంబగారు చేయుచున్న పండిత సత్కారాది దానముల కుపకరించునట్లుగా నైదునూటపదాఱులచే వార్ని సమ్మానించిరి. కేసరిగారి యింటిపేరు కోటవారు. వదాన్యకేసరి అనఁగా హాతలలో నుత్తముదాత.

౨. ఉత్తముల వెదకితెచ్చి సమ్మానించుట కృతయుగధర్మము. వెంటఁబడిన పండితుల వెడలనడచుట కలియుగధర్మము. నోటితో లేదనకుండఁ జేతితో లేదను వారే యధముగ నున్నారు.

౮. సింహపురంబున నేనుఁగులు కన్నుమూసినఁ భార్గవాపాయము నొందునని పల్కిద్ది. ఈ యూరి కవిసింహములందు ధీరవేదండములు అనఁగాఁ బండితు లను నేనుంగులుకూడ నేమరుపాటునఁ గనుమూసినఁ బ్రమాదమునొందుదురు. పరాభవము నొందుదు రని ధ్వని. ఇట్టిచోఁ బెద్దలు మెచ్చఁబల్క— నాకు సాధ్యమేయని ప్రశ్న. అది సాధ్యముగాదని వినయోక్తి. సాధ్యమే— అవధారణము, సాధ్యమగు ననుట. కారణము క్రిందిపద్యమున నున్నది.

౫. కవయిత్రి చిన్నతనంబున నెల్లూరునుండి యామె పెక్కు— బహుమానము లను, బత్రికములను బొందెను. ఆ యూరివారు మహాసభలు సలిపి యామెను సన్మానించిన యుదంత మిచ్చట స్మరింపనది.

విజ్ఞానచంద్రికవారి ప్రశంస

ఆచంట లక్ష్మీపతి,
బి. ఏ. ఎం. బి. సి. ఎమ్,
మేనేజరు, విజ్ఞానచంద్రిక ఆఫీసు.

మదరాసు,
చింతాద్రిపేట,
ది 14—9—1912.

అమ్మా,

తా మీ సంవత్సరము విజ్ఞానచంద్రికా పరిషత్తునం దందఱకంటె నెక్కుడు గుణములు సంపాదించి యీ క్రింది బహుమానములను బడయఁగల్గితి రని తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

రొక్కముగా రు 216-0-0 లును, ఆఱు సువర్ణపతకంబులును దమకు బహుమానముగా నియ్యఁబడును. ఆంధ్రనారీరత్నములలోఁ దమబోటి విద్యావతియింత జయమును గాంచినందుల కాంధ్రలోకమంతయు గర్వపడవలసియున్నది. ఇంకను దమబోటి నారీరత్నముల నీ భారతవర్షమున జన్మింపఁజేయ భగవంతుని సదా ప్రార్థించుచున్నాము.

చిత్తగింపవలయును,

ఇట్లు
(సంతకము) వేమూరి విశ్వనాధశర్మ, ఎం. ఏ.,
కార్యదర్శి.

శ్రీమతి కనకాంబగారి బహుమానములు

వివరము

1. మొదటి బహుమతి మండలివారిది		రు 116-0-0
2. స్త్రీలలో నన్నిటియందు మొదటి బహుమతి శ్రీ పిఠాపురము రాణీగారిది	}	రు 100-0-0
3. సాహిత్యములో మొదటి బహుమతి శ్రీయుత నెమలి పట్టాభిరామారావుగారిది	}	బంగారు పతకము
4. చరిత్రములో మొదటి బహుమానము శ్రీరాజానాయని వెంకటరంగారావు బహద్దరుగారిది	}	బంగారు పతకము
5. ప్రకృతిశాస్త్రములో మొదటి బహుమతి శ్రీ రాజా వానుగంటి రామారాయనింగారు	}	బంగారు పతకము
6. స్త్రీలలో సాహిత్యమునందు మొదటిబహుమతి కృష్ణాజిల్లాలో నొక జమిందారుగారిది	}	బంగారు పతకము
7. స్త్రీలలోఁ జరిత్రమునందు మొదటి బహుమానము కృష్ణాజిల్లాలో నొక జమిందారుగారిది	}	బంగారు పతకము
8. స్త్రీలలో శాస్త్రమునందు మొదటిబహుమతి కృష్ణాజిల్లాలో నొక జమిందారుగారిది	}	బంగారు పతకము

"సాఁకెం జిన్నతనాన సత్సభలలో సన్మానముల్ సత్కృతుల్
నాకుఁ సింహపురంబుఁగూర్చి యిది జన్మస్థానమే కాన"

కవయిత్రిమణి కీ బహుమానములు పొందునాటికి వయస్సు పదునెన్మిదేండ్లు. ఆంతకు లోగడ మూడు సంవత్సరములకు ముందు నరసాపురము పరీక్షలో స్త్రీలలో నగ్రగణ్యయై యీమె యుత్తీర్ణురాలై బంగారుపతకము పొందినది. సభనుండి బహుమానములుఁ బతకములు గైకొని తోడి బాలికలతో సంతోషముగా నింటి కేగువారిలో నెవరో యీమె తలకుఁ దగులునట్లొక దారుణశిల విసరిరి. ఇరువది దినములు జ్వరపడి యాదెబ్బ కెట్లో దైవయోగమున జీవించినది. కాని యంతకుఁ బూర్వమేకసంత కెట్టి గ్రంథమునైన గ్రహింపఁగల ధారణ కొంత తగ్గినదని యీమె బందుగులు చెప్పుచుందురు

6. మదీయ సత్కృతులు - సత్కవుల్ గాపాడంగఁగడంగుటఁ

సమకాలికులగు మహాకవులందఱు కవయిత్రి గ్రంథములఁ గొనియాడుటయె కవచమై యీమె గ్రంథములకు రక్షయగునని యభిప్రాయము. మహాకవుల యభిప్రాయము లనుబంధమువలనఁ గొన్ని చూడనగును.

7. ఈ పండుగలు, జయంతులు భగవంతుని స్మరించుటకు మహోత్కర్షలఁ బూజించుటకు మహా పర్వబంధములు స్మరించుటకు నవకాశ మొసంగుననుట.

8. 'నాదమునిల్ప' ప్రపంచధోరణిలో భగవన్నామము మనునాద మణఁగిపోకుండ నిల్పుటకని యర్థము. శ్రీరామజయంతి, శంకరజయంతి, నృసింహజయంతి మొదలగు నవి జయంతులు. ఒక్కొక్క జయంతి యుత్సవముల ముచ్చట మఱపకమునుపే మఱియొక జయంతి వచ్చుటచే నాదము శాశ్వతముగా సంతత ముండుననుట.

9. కుమ్మరివారియింట ననుటచే నేకులమునందైనను స్త్రీరత్నము సమ్మానార్హ మైనదని తాత్పర్యము. కుండతో నీరుట పరిసిద్ధముగాన మొల్ల శరీర మను ఘటముతో సంసారసాగరమును జల్లగా దాఁటెనని ధ్వని. బ్రహ్మ్మ యేన కులాలవత్ ...బ్రహ్మాండ భాండోదరే"

11. కొంద తా దారికిఁ గంపఁగొట్టి - శాస్త్రపరిసిద్ధమైన యాదర్శమును జొక్కఁజేసి యసన్మార్గములను బోధించుచు సన్మార్గమునఁ బోవు వారి నడ్డగింతు రనుట.

12. "డొల్ల సమస్తమున్" లోకమున నన్నియు నిస్సారములు. బుడగల వంటివి.

14. రెండును రెండు తోర్పులు. పాశ్చాత్యుల మార్గము వ్యక్తిరేకము. మన దేశము (పాశ్చాత్య) మార్గము. రామునివలె సంచరించి ధర్మము, కీర్తి, శాంతియుఁ గాంతురనుట అన్వయ మార్గము. రావణుని వలె సంచరించి యధర్మము నపకీర్తి, యశాంతి గాంచుట వ్యతిరేక మార్గము.

ధర్మార్థ కామ మోక్షములను పురుషార్థ చతుష్టయమును సంపాదింప యత్నించి కృతార్థులగుట యన్వయమార్గము, ధర్మమోక్షముల విడనాడి యర్థకామములఁ దగిలి యశాంతితోఁ గొట్టుకొనుట వ్యతిరేక మార్గము. పాశ్చాత్యుల మార్గము. "వీనిలో నుండెడు సారమున్ గురునిసూక్తి నెఱిఁగి వచింతున్" మూఢ విశ్వాసముతోఁ బల్కుదాననుగాను. రాజధానిలో రాజభాష యగు నాంగ్లమును నేర్చి తద్ద్వారా పాశ్చాత్య విజ్ఞానము నెఱిఁగి పాశ్చాత్య విజ్ఞానపరిపూర్ణులగు నమృతానంద నాథులవారి సూక్తులు వినుటచే సర్వ సంశయము లణంగఁగాఁ బలుకుచున్నాను గనుక నా మాటయందుఁ బ్రమాణబుద్ధి మీరుంచఁదగి యున్నదనుట.

15. మీరాబాయి, సక్కు, సుశీల, మొదలగు వారు గృహిణులుగా నుండిరి, వారి భక్తిని బట్టి యుంచుటకు భగవంతుఁడు వారిభర్తలను వ్యతిరిక్తుల నొనర్చెను. ధీరు రాండ్రగుటచే వారి భక్తిని మానక శాశ్వతయశము నొందిరి.

సులభ:— భారత శాంతిపర్వమునం దీమె కథగలదు, ఈమె వాదమున జనకుని మెప్పించినది. తతిగొండ వెంగమ్మ వింతతువుగా నుండియు భక్తురాలై పలువురచే వందఁబడియు సిద్ధిం బ్రసిద్ధిగన్న యాంధ్రయోగిని.

18. స్త్రీలను బురుషులను సమానముగా గని పెంచువారలు స్త్రీలు. అట్టిచో నేటి కాలమునఁ బ్రిచారములో నున్న పురుషద్వేషము స్త్రీలకుఁ దగదనుట.

21. పురుషులయందు గంటె స్త్రీలయందు ధర్మదీక్ష దృఢతరంబై యుండు "విభుఁడు పతితుఁడైన వెలఁది పాతివ్రత్యమహిమఁ బుణ్యుఁజేసి మనుపవలయు" ననున్యాయమునఁ బురుషులను గూడ ధర్మమున నిలువఁబెట్టువారు స్త్రీలు. పిల్లలను బెంచుట, తలకట్టుఁ బెంచుట, ధర్మమును బెంచుట, తులసి మొదలగు పావన వృక్షములు, మల్లె మొదలగు లతలు పెంచుట స్త్రీలకు సహజము. నేటి తెగువలు సాహసములు నాతిని గోతినిఁజేసెను. వికారపుఁ జెయ్యులు చేయుదానిఁగాఁజేసెను. 'విభుంటువులో గోతి యన నాతి యను నర్థమున్నది. ఆ పదము నేటివారి కుపయోగపడుటకై నిర్మింపఁబడినదని పరిహాసోక్తి.

21. అభవ్యంబైన మార్గంబులన్– ధర్మవ్యతిరేకము లయినవి. అనఁగాఁ గాని తొల్తివలు–అవస్థల్ మాఱఁగా– సమిష్టి కుటుంబములు చాలవఱుకు నేటి కాలమున నంత రించుటచే ననాథలైన స్త్రీలు జీవనార్థము శ్వవృత్తిలోనికి దిగవలసి వచ్చుచున్నది. అపధర్మమున నార్మణు లే వృత్తి నవలంబించిరను, దమయంతి, ద్రౌపది పండిత కాశికి మొదలగు వారివలెఁ దమతమ శీలములను గాపాడుకొనవలయు నని సూచన.

23. సత్య శౌచాది గుణములు లేకయే పట్టి చదువులు వ్యర్థము లనుట.

24. పతివ్రతలగు సతీమణులు తమ గుణములచే లీలలచేఁ గాంతుల సంతోష పరచుచు సమయము గనిపెట్టి ధర్మోపదేశముఁ జేయుచురనుట. అట్టి నేర్పు సిద్ధ మగుటచేఁ గావ్యములు కాంతలవలె ధర్మము నుపదేశించు నను నుపమ కలిగినది.

26 కవయిత్రిమణి సన్మానము జరపిన వర్ధమానసంఘము (Progressive Union)న కగ్రాసనమున నధివసించి తత్కాలమందుఁగూడ రు 116–0–0 లచే నా యమను సత్కరించిన వారు రేబాల పట్టాభిరామరెడ్డివారు. ఈ పద్యమున వారి కాశీర్వాద మున్నది'

గురుజయంతి 1935.

(పుట 13) ౧. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠమున నొసంగఁబడు నమృతానందనాథ పారితోషికము ప్రథమమున బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి సమర్పించఁబడినది. ఆంధ్రశబ్దానుశాసనుండగు నన్నయభట్టారకుండు శ్రీపాదవారియింటఁ గృష్ణమూర్తికవి నామధేయముతో జన్మించి మొదటి పుట్టువునఁ బూర్తిచేయలేని భారతము ని రెండవజన్మమునఁ బూర్తి గావించెనని భావము.

౨. శ్రీపాదకృష్ణ కవిసార్వభౌముఁడు ముగ్గురుమహాకవులు మూఁడు శతాబ్దము లలో ముగించిన యాంధ్రభారత సంహిత నసహాయశూరుఁడై పూర్తిగావించెనని భావము.

3. భారతరచన ప్రాణము తీయునని ప్రవాదము. శ్రీపాద కృష్ణమూర్తికవి తాను బ్రతికినను కొడుకును బలినియ్యక తప్పినది కాదు. గజారోహణాది ఘనగౌరవ ముల నొందిన మహాకవులుగూడ నీకృష్ణకవి పాదసేవకులే, అనఁగా శిష్యులే.

4. శక్తిలేక నూటపదియారు లీచ్చట గాని కోటికోట్లకైన మీరు తగుదురు. ఇది కనకార్చనముగా మీరు భావింపఁ దగునని భావము. కనకాంబ యను పేరు గల్గిన కవయిత్రిమణి గావిం చు నర్చనము కనకార్చనముగా మీరు గ్రహింపవలె నని భావము.

శ్రీ గురు జయంతి 1936.

(పుట 14)

రెండవ యమృతానందనాథ పారితోషికము బ్రహ్మశ్రీ ఆమ్నాయార్థవాచస్పతి వడలి లక్ష్మీనారాయణశాస్త్రిగారు పొందిరి. వీరు పిఠాపురసంస్థానమందలి విద్వాంసులు. ఈ సభకు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రుల వారధ్యక్షతవహించిరి. ఆరుమొగములు గలిగిన కుమారస్వామి తన యైదుమోములను నెమ్మని అనఁగా తన వాహనమైన నెమలిని విడచిచ్చి శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రిగారి రూపమును ధరించి వేదార్థము చెప్పినట్లుండెనని తాత్పర్యము. అధ్యక్షులు కృష్ణమూర్తిశాస్త్రిగారు కృష్ణ నామమును ధరించిన వేదవ్యాసుఁడో యగుటచే భారతమంతయు సమగ్రముగ రచియింపఁ గల్గెనని భావము.

కృష్ణుఁడనగా వాసుదేవుఁడు. కృష్ణుఁడనఁగా కృష్ణద్వైపాయనుండగు వ్యాసుండు. కృష్ణుఁడనఁగా శ్రీపాద కృష్ణమూర్తికవి. గీతలు రచించిన వాఁడొకఁడు, గీర్వాణ భారతమును బొందుపఱచిన వాఁడొకఁడు, ఆంధ్రభారతమును బొందుపఱచినవాఁడు మఱొకఁడుగ నిన్నట్టనున్నను కృష్ణుఁడొకఁడే యిన్ని రూపములు ధరించెనని సూచన.

పద్యకుసుమాంజలి

(16 పుట) 1. శ్రీ తిరుమల శ్రీనివాస తిర్లింగ మహావిద్యాపీఠము నమృతానందనాథ స్వామివారు స్థాపించిరి. వీరే కవయిత్రికి బ్రహ్మవిద్యాగురువులు. పీఠము యొక్క కృత్యము క్రింది పద్యములలో వివరింపఁబడినది.

3. వేంకటేశపంచాయతనము. ఆదిత్యుఁడు, అంబిక, విష్ణుఁడు, గణనాథుఁడు, మహేశ్వరుఁడు- వీరు పంచాయతన దేవతలు - ఇందు వేంకటేశ్వరుఁడు విష్ణువుగాఁ బ్రధాన దైవతముగాఁ బ్రతిదినము-త్రికాలముల నర్చింపఁబడును. ఇతర దైవతముల కొకొక్కరి సహస్రనామార్చనము తత్తన్మంత్రానుష్ఠాన పూర్వకంబుగఁ గావింపఁ బడును. ఆర్ద్రచిత్తముల భక్తిరసము నిండిన డెందములతో మోక్ష మర్థించు భక్తులు సలిపెద రనుట.

౫. గుంపుమూరి—పామరసమూహమును గూర్చుకొని యెట్టి యధర్మ ప్రచారమున కైనను బాలుపడి యల్లరిపడి విచారపడనేల? ఈ జగమెల్లఁ దదధీనము. తత్తనఁగా బ్రహ్మము "మనుజులు సేయనెవ్వరు సమస్తము నిశ్వరునాజ్ఞ చెల్లెడుఁ", అని విశ్వసించుట, తరించుటకు మార్గము.

౬ వినోదాలకు వింతలకుఁ బరమార్థము లభింపదు. వాక్కుంగట్టి—మౌనము ధరించి, ఈ కాలపు టుద్యమములు పరిహాసపాత్రములు ఉభయభ్రష్టత్వ సంపాప్తి హేతుకములు, వ్యవహారమున లాభమును, బరమార్థమున మోక్షమును సంపాదింపలేని యడావుడులు.

౭. వేత్తల్ విత్తులు - అనఁగా జ్ఞానబీజములు పండితులవలననే పండి విజ్ఞాన ఫలము నిచ్చును. ధర్మరహితమైన భాగ్యము దౌర్భాగ్యమే యగును. కావునసే భాగ్యవంతులైన నవనాగరికులఁ కత్తులుకత్తులు కలుపుకొని పోరాడి చచ్చుచున్నారు.

౮. ఇక్కడ నేమొ చిక్కు-నని = ఇక్కడ భరతఖండమున సర్వసమన్వయము శాంతి చిక్కునని.

౯. నవీన శాస్త్రము - సంశయాత్మకమైన పాశ్చాత్య పరికల్పితశాస్త్రము - ఋషుల సిద్ధాంతములు - సార్వకాలికములు - భవతారకములు.

౧౦. నేటివారికి గ్రహణశక్తి కొంత యున్నట్టున్నను ధారణశక్తి పూర్ణముగా లోపించినది, వేదశాస్త్రపాఠకుల కున్న ధారణ - జ్ఞాపకశక్తి ఆంగ్లేయ శాస్త్ర పాఠకులకు లేదు. ఆసువారము - ప్రాణపంచకము నిల్పుటయె భారమైనది. పైపర్జ్ఞ లేమియును లేవు. ఈపద్యమున నిట్లు సవరించుకొనునది. సువస్తువొగదా! భారము నేటివారి కసువారము నిల్ప నసాధ్యంబహో.

౧౧. అసచ్ఛాస్త్రిల్ - నాస్తిక శాస్త్రవాదులు ఛత్రిముదాల్చి - జయోన్న తులఁబొంది - వీరు భక్తిగలవారియొక్క విశ్వాసమును ఖండింతురు. వీరికిఁ బామర తుష్టియే పుష్టి.

౧౨,౧౩. దేవునితోడ వేదము-నిగమముఁ బుట్టెననఁగా ననాదియనుట.మతిలేని దేశములనఁగా నిత్యానిత్యవస్తువివేకములేని దేశములు.దేవుని సమాన విభూతిని గాంచిరి. అహంబ్రహ్మాస్మి-తత్త్వమసి మొదలగు మహావాక్యముల యనుభవముగలవారై ఈకర్తు మకర్తు మన్యథా కర్తుం సమర్థాఁ అనునట్లు షడ్గుణైశ్వర్య సంపన్నులై భగవంతునితో సమానులైయుండిరి. ఉన్నతభావములందును యోగాది సిద్ధులచేఁ గలిగిన ప్రభావమునందు నార్యులే యందఱకంటె ముందుగాఁ బరిపూర్ణులైనారు. ప్రపంచము - పావన భరతఖండముగాక తక్కిన మ్లేచ్ఛదేశములు నిదర్శనీచి - నాగరికులై

౧౪. సత్యము త్రికాలాబాధ్యము, అనఁగా మారునది కాదు. ఎల్లుండికి మాఱు నవి పాశ్చాత్య సిద్ధాంతములు. తఱచు మాఱు స్వభావము గలవియనుట.

౧౫, ౧౬ పాఠ్యములు కంఠగతము లగుచుండినను యవనభాష – మ్లేచ్ఛ భాష యుచ్చరింపఁగూడదని శాస్త్రముండినను, దైవయోగమున యవనులు మన దేశమునకు వచ్చి పాలకులైనపుడు వారి భాస రాకపోవుట వ్యవహారమునకు హానియని కొంత వఱకు మ్లేచ్ఛభాషయు నేర్చుకొనుటకు ఛాందసుఁడైన యప్పకవియు ననుమతి యిచ్చినాఁడు.

"తీతి మ్లేచ్ఛభాష శుద్ధి గ. ర్హితమగు నట్లయిన నిధరిత్రిని దానిన్
మతిరోసి విడువఁగూడదు, సతతము వ్యవహారహాని సంధిలుకతనఁ."

ఆంధ్రకవితా పితామహుఁడు అల్లసానిపెద్దన మొదలు శిష్ట కృష్ణమూర్తికవి పండితాఖండలుని వఱకుఁ బారసీక భాషలు తమ కవిత్వమందు వాడుటకూడ నప్ప కవిమతము సమ్మతించునే కాని యవనభాషలో విశేషముగాని పరమార్థముగాని యున్నదని కాదు.

నేటి కాలమున భారతీయు లల్పసత్త్వులగుటచే యవనభాషను వ్యవహారమునకు మాత్రము వాడక యందే స్వర్గము, మోక్షము నున్న వనుకొని పాశ్చాత్య భాషతోఁ బాటు భావములు పద్ధతులు నలవఱచుకొని కొంపలు ముంచుకొనుచున్నారు.

౧౫. పద్యమునఁ బాఠభేదము.

"పాఠ్, ణమ్ములు పోవునట్టి తరుణమ్మునఁ బరభాష లన్నిఁ, ధమ్మొనరించె."

౧౭. మను లంద అనుభవించిన యానంద మంతట దండిగ నిండియున్నది. పాఠ్యము లనిత్యములు గాన గురుదేవతోపాసనాదులు మాని వట్టిమాటల మఱిగినఁ బ్రమాదము.

(18 పుట)

౧౬ వ పద్యము– "స్వేచ్ఛాసముద్భవ దుస్తంత్రములందు దూర్చి" అని చదువ వలయును.

౨౦. బాల్యమున మనసు పూర్ణము– అనఁగా శుద్ధము. కపటములేనిది. భౌతిక శరీరపుష్టి స్వల్పము. వయస్సు వచ్చినకొలఁది దేహమున రక్తమాంసాదులు వృద్ధియై బలుపెర్పడును గాని మనశ్శాంతికిఁ గొఱంత కల్గును. అనఁగా నరిషడ్వర్గమునకు మనస్సులోఁ దావు స్థిరపడి యశాంతి ప్రబలి మొదటి చిత్తవిశ్రాంతికి శ్లైణ్యము కల్గును. భారతవర్షము తొలుదొల్త సర్వసంపత్సమృద్ధమైయుండి రాను రాను భౌతిక పుష్టి సన్నగిలి మానసికశాస్త్రము లేక ఆత్మశాస్త్రము ప్రాధాన్యము వహింపఁ బ్రమోదనిలయమైనది. నేటి నవనాగరికు లీ విషయము గ్రహింపనేరక యది దుస్థితి యని కలఁగుచున్నారు. ఆత్మపరిపూర్ణత లేక మాంస మిమాంస మాత్ర మొనరించు పాశ్చాత్యదేశములు పెరుగుచున్నవి. వాని యీపెరుగుట కండలు పెరుగుట వంటిదే యని తెలియునది. పాఠాంతరము– "బాలత్వంబునఁ జిత్త మచ్చమగుఁ గాపట్యంబు లేకుండు. పాఠ్చి – పాఠ్యదేశము – భారతఖండము.

౨౧. పౌండ్రకవాసుదేవులు-వేషధారులు-పురాణప్రసిద్ధుఁడు నాఁడు వాసుదేవునివలె శంఖ చక్రములు ధరించుచుఁ దానును వాసుదేవుఁడ నైతి నని విజృంభించుచుఁ బరాభూతుఁ డయ్యెను. పండితబుద్ధివి లిట్టివారే.

౨౨ కలఁచెఁ గలిరెంటిని - కలిపురుషుఁడు రాజులు పాలింపఁదగిన నూల ధర్మమును, గురువులు పాలింపఁదగిన సూక్ష్మధర్మమును రెంటిని జీకాకుపఱచెనని తెలియునది.

౨౩. ఏమొనరింప నేమియగు . నవీనసంస్కారు లేమిచేసినను నిష్ప్రయోజనమనుట. ప్రపంచములో భారతీయులే తప్ప మఱి యే జాతివారును వన్నెకెక్కలేని కళలయందును శిల్పములందుఁ దత్త్వజ్ఞానమునందు మనకు నాడెము నిల్వఁబెట్టుటయే తగినపని.

౨౪. ధర్మతత్త్వముఁ దెల్పు పెద్దలను, గొలుపక చిన్నలగువారు పెద్ద వేసములు వేయుచుఁ దమ కలవడిన దురాచారములను ఖండింపలేని యెడ్డెగుంపు సభాభవనము లందుఁగాక పశువులనువలె దొడ్లయందు నిల్వఁబెట్టి "కల్పములేని జల్పముల" వేద శాస్త్రప్రమాణములేక మనసునకుఁ దోచిన ట్లెల్లఁ బ్రసంగింపుచు జట్టుగట్టుకొని నీచమగు సిద్ధులకై ప్రయత్నింతురు.

పోటీలఁబడి యొకరినొకరు నిందించుకొనుచు మందిని గట్టుకొనుచు బురపాల కాది సంఘములలో సభ్యత్వమునకై ప్రయత్నించుటవంటి స్వల్పసిద్ధు లిందు సూచింపఁబడినవి.

౨౫. ప్రపంచమున కంతకు నుపదేశము చేయఁదగిన వారిలో మొదటివారాంగిలేయు లని వారి వేషభాషల నవలంబించిరి. వారి తరువాత బెంగాలీయులను జూచి వారి ననుకరించిరి. జాతి దొరలవలె లాగులు చొక్కాలు దొడిగి టోపీలు పెట్టుకొనుట కొంతకాలము, బెంగాలీబాబులవలె ధోవతులు గట్టుకొని చొక్కాల దొడిగి జుట్టుఁ గత్తిరించుకొని యుత్తరీయములు లేకుండఁ దిరుగుటతోఁ గొన్నాళ్ళు గడచినది. సంస్కృతాంధ్ర గ్రంథముల నుజ్జగించి యాంగ్ల గ్రంథములు చదువుటతోఁ గొన్నాళ్ళు, బంగాళీ గ్రంథము లాంధ్రములోని కనువదించి చదువుటతోఁ గొన్నాళ్ళు నడచి మాయ మర్మ మెఱుంగక పరబుద్ధుల బట్టి మోసపోవు ముగ్ధులగు వారికి బ్రౌఢత్వము వివేకము గలిగించుటకై యెన్నేని గ్రంథములు తెలుఁగుభాషలోఁ గవయిత్రి రచించెననుట.

౨౮. స్త్రీ శూద్రులకొఱకు సంస్కృతమునఁ బురాణములన్నియు వ్రాయఁబడినవందురు. కేఁడు గీర్వాణ మంతరించినదని నన్నయాదులు త్రిలింగభాషలో గ్రంథములు వ్రాసినారు. నేటివా రదియు దెలియలేక గ్రాంథికభాషలయందు ద్వేషభావము గలవారై గ్రామ్యవాదమును జేయుచున్నారు.

౨౯. నన్నయభట్టు ఆంధ్రశబ్దానుశాసకుఁడు. ఆంధ్రవ్యాకరణము సంస్కృతమున వ్రాసినవాఁడు. బాలవ్యాకరణకర్త తెలుఁగునఁ దెలుఁగు వ్యాకరణము వ్రాసినవాఁడు. నన్నయమొదలు చిన్నయ వరకు కాలపరిమితి 800 (ఎనిమిదివందల) ఏండ్లు. ఈమధ్యకాలము వారు నియమవంతులై యుండిరి. ఇటీవల వారు కట్టుబాటులు తొలఁగించుచున్నారు.

౩౦. ఆచారమునందు విధినిషేధములను బ్రభావసంపన్నులైనవా రతిక్రమించినప్పు నిరంకుశులైన మహాకవులు ఋషికల్పు లెచటనేని వ్యాకరణపు హద్దులను దాటినను నవి సహృదయులు లోపమునకు యోగ్యము లని శిరసావహింతురు. "రసోవైసః" అను శ్రుతివాక్యమునుబట్టి తమ మహాకావ్యములయందు బ్రహ్మానందరసమును బ్రతిపాదించుటచేఁ దదన్వేషులుబ్బులైన పండితులెల్లరుఁ బరమానంద మనుభవించిరి. నిస్సారమగు తొక్కుడుగడ్డి పొంకముగ మోపులు కట్టినట్లు సారవిహీనమైన రచనలను జూడఁ జక్కనగు పుస్తకములుగఁ గుట్టి కట్టి సభలలోఁ బ్రికటించుట పామరతుష్టికే గాని సాధుసమ్మతము కానోపదు.

అమృతానందనాథ పారితోషిక ప్రదానము.

(పుట ౨౧)

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యా పీఠస్థాపనాచార్యులను దమకు గురుపర్యులను నగు శ్రీమదమృతానందనాథస్వామివారి పేరుతో నమృతానందనాథ పారితోషికమును గవయితీర్త్రిమణి త్రిలింగ దేశమునం మత్తములైన పండిత ప్రకాండులకు సగౌరవముగ సమర్పించుట కేర్పాటుచేసిరి. ఆంధ్రదేశ పండితవీరులైనవా రందఱు నీ పారితోషికముచే బహూకరింపఁ బడినవారే. వివరము లాయాపండితుల ప్రశంస సమయములందుఁ గాననగును.

విజయవాడ శాఖ

పద్యము ౧ - ఫణీంద్రికలాపు- త్రిలింగ పీఠము నాగభూషణ గురువరేణ్యునిచే స్థాపింపఁబడిన పీఠము, పరాశక్తియగు దుర్గ బెజవాడలో స్థాపించె ననుట.

౨. అనాఁడె శ్రీకృష్ణభారతకర్త యగు శ్రీపాదకృష్ణ కవిసార్వభౌముఁడు శ్రీత్రిలింగపీఠమువారి ప్రోత్సాహమున విజయవాడపౌరులచేరు 1116-0-0 సన్మానము పొంది యేనుఁగునెక్కి యూరేగివచ్చి యేతత్త్రిలింగ మహావిద్యాపీఠమును మిక్కిలి ప్రశంసించెను.

౩. కవులు కవులను సన్మానించుట సోమయాజినాఁడు కృష్ణరాయలనాఁడు నుండె నని వినుటయేకాని కవిపండితధూయిష్ఠమైన త్రిలింగపీఠము వారా ఘన కార్యము నిర్వహించుట యీనాటి కనన్యసాధారణముగ నున్నది.

శ్రీ గురు జయంతి 1937.

పుట ౨౨ స్వాగతము పొందిన దెందుకూరి నరసింహశాస్త్రిగారు శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రిగారును (శ్రీ పిఠాపురం మహారాజావారి ఆస్థాన పండితులు.)

చెందుకూరువారు మైసూరుదేశము వెళ్లి వేదాంతశాస్త్రమును సమగ్రముగ సాధించి యాంధ్రదేశమునకు వచ్చి విద్వాంసులలో నుత్తమ పరిచారము గావించిరి. శ్రీపాదవారు తర్కశాస్త్రమంచుఁ గడుంగడు పరిసిద్ధి వహించిరి. ఈ త్రిలింగపీఠము వారు గురుజయంతికిఁ బూర్వ మీ పండిత ద్వితయమునకుఁ జెన్నపురిలో మహా స్వాగత మొసంగిరి. ఆ సభకు ఆంధ్ర పరిముఖులు ధర్మరక్ష బిరుదాంకితులు ఉన్నత రాజోద్యోగులు నగు మహారాజశ్రీరావుబహద్దరు మంత్రిప్రగడ నరసింహం పంతులు గారధ్యక్షత వహించిరి. ఈ పండితద్వితయమునకున్ను "మహామహోపాధ్యాయ" తాతా సుబ్బరాయశాస్త్రి గారికినిఁ గవయిత్రియగు శ్రీమతి కాంచనపల్లి కనకమ్మ గారు "ఆమృతానందనాథపారితోషికములచే" గురుజయంతినాఁడు సన్మానించిరి. చెన్నపురి రాజధానియగు మదరాసు పట్టణమున జరిగినవాటి మహాసభ మహారాజాధి రాజులతో న్యాయాధిపతులతోఁ బురపరిముఖులతో నిండియుండి చేవెందుగని సభవలెఁ గన్పట్టెను.

పుట 18 — 10, 11, 12 పద్యములందు నీ విద్వాంసులకు మువ్వురకు త్రిలింగపీఠమువారిచే నీయఁబడిన బిరుదములు వర్ణింపఁబడినవి.

చెందుకూరువారికి — వేదాంత సార్వభౌము లనియు
శ్రీపాదవారికి — తార్కిక చక్రవర్తి లనియు
తాతావారికి — వైయాకరణ సమాట్టు లనియు
బిరుదు లొసంగఁబడినవి.

(పుట 18 పద్యము 13)

"తనమది సంశయంబుడుప" ఈ పద్యమునందలి భావము కవయిత్రిచే రచింపఁ బడిన హంసవిజయ నాటకమున ద్వితీయాంకమున విద్యాగోష్ఠిలోఁ జక్కగ నివరింపఁ బడినది.

శ్రీ గురు జయంతి 1938.

(పుట 14 పద్యము 1)

'గురుంప్రకాశయేత్' — గురుమూర్తియొక్క ఖ్యాతినిఁ బ్రకటించుట శిష్యు లకు ధర్మము కావున నస్మద్గురువర్యుల సుగుణస్తోమమును బండితులు వినునట్లు వర్ణిం చెద ననుట,

పద్యము 2. ఆశ్రయించిన శిష్యులను దిద్ది తీర్చిన వారికిఁ దత్త్వము తెలుపుటకును గృతకృత్యులైన ధీరుల గౌరవమిట్లు "సభాపూజ, అమృతానందనాథ పారితోషిక పరిదానము మున్నగు సత్కారములద్వారా నిలుపుటకును అస్మద్గురువర్యులచే నీ త్రిలింగపీఠము స్థాపింపఁబడినది.

3 వ పద్యము, ఆచార్యత్రియపీఠములు. శ్రీ జగద్గురువులైన శ్రీ శంకర, రామానుజ, మధ్వస్వాములచే స్థాపింపఁబడిన పీఠములు వాని శాఖోపశాఖలు.

౫. "శ్రుతేరివార్థం స్మృతి రన్వగచ్ఛత్" – శ్రుతియనఁగా వేదము. స్మృతి యనఁగా మనువు పరాశరుఁడు మొదలగువారిచే రచింపఁబడిన ధర్మశాస్త్రములు.

వేదములయొక్క యర్థములు ధర్మశాస్త్రములు ప్రచారము చేసినట్లుగా మేమును మత్ప్రత్యస్థాపులకు నమస్కరించియే వారి యాశయమును దేశమందుఁ బ్రచురించుట కనేక మార్గముల నుద్యమించుచున్నాము.

పద్యము ౯. పాశ్చాత్య వ్యామోహముచేఁ గన్నులు కప్పఁబడి ధర్మమార్గము లెఱుంగకున్నారు. ఎదురుగాలిలోఁ బోవువారికి వెనుకనుండి పిలిచినవారి కేక అంద నట్లుగా నవనాగరకత యను పడమరగాలి కెదురుపోవువారికిఁ బూర్వులు చెప్పిన మాటలు చెవికెక్కుటలేదు. పుణ్య పాప విచారణ లేకుండఁబొట్టనింపుటయుఁ బ్రొద్దు గడపుటయు నొనర్చుచున్నారు. విదాహముచేఁ దృష్ణచే నోరెండిపోగా నొక్క చుక్కయైన బోధామృత వర్షము లభించుటలేదు. వాడిపోయిన శాస్త్రములు కళలు నను మంచిమొక్కలను కాపాడుట యెట్లోకదా!

౧౧ ప – సద్యోనిర్వృతి = వెంటనే యానందము కల్గునట్లు. అర్వాచీనుల = నేటివారల మదిలోని దురభిప్రాయములు మాయునట్లుగాఁ బండితులు సంతసించు నట్లుగా.

పౌర్వాపర్యము = వెనుకముందులు చూచి గ్రంథమును చెప్పితిననుట.

౨౫ ప – ధూనభోంతరాళములు మాయుమోగిన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగార్ల విద్యావివాదమందు సూచితమైనది. మీయంతట మీరు శమింపవలయునేకాని యొరులు మీకుఁ జెప్పఁగలవారు లేరనుట.

౨౬ ప – బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి సాన్నిధ్యమున బాలకులు కూడ కవిత్వముచెప్పుట ప్రసిద్ధము. వారి దర్శన ప్రభావముచేతను వారి గ్రంథపఠ నముచేతను పలువురు పద్యములు చెప్పువారైరి. ఇట్టి ఏకలవ్య శిష్యులు మాకెందఱో కలరని శ్రీ వేంకటశాస్త్రిగా రనుచుండురు.

(పుట ౩౯)

గురుజయంతి 1939.

(పుట 29)

పద్యము ౧ – నైమిశారణ్య వృత్తాంతము దేవీభాగవత ప్రసిద్ధ మిందు సూచితము. బ్రహ్మ మనోమయమైన చక్రి మొకదానిని దేవతలకిచ్చి యది డొలుపు కొనుచుఁ బోగాఁ బోగా నది యెందుండి పడిపోవునో యది సత్రయాగము సలుపుట కుచితమైన చోటు. మానస చక్రిము విశీర్ణమగుట యనఁగా మనోవృత్తులు నశించుట. అచ్చోట సత్రయాగము సలిపిరి. అట్లే మేమును శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ పీఠమును బ్రతిష్ఠించుటకై మానస చక్రిము నక్కడక్కడఁ దిరుపతి, తుంబూరు (సువర్ణ ముఖరీతీరము, నెల్లూరు మండలము) కోడూరు (విరజానదీతీరము

కడపజిల్లా) చెన్నపురి మొదలైన చోటులఁ దిగిప్పి కడ కీ విజయవాడయందు మనస్సు లయించుటచే నిక్కడఁ బ్రతిష్ఠచేసినామని యర్థము.

"ఈ స్థానము కృష్ణనామమునఁ దా విజయం బిడు" ఈ కృష్ణానదీతీరము, కృష్ణామండలము, కృష్ణభూషణగురువులకు జన్మస్థానము, కవయిత్రికి జన్మభూమి, గుంటూరీ నాఁడు ప్రత్యేకముగా వ్యవహరింపఁ బడుచున్నను నదియుఁ దొలుతఁ గృష్ణా మండలాంతర్గతమే. త్రిలింగ పీఠ ప్రధాన భక్తులకును జన్మభూమి. కృష్ణుఁడనఁగా విజయుఁడును నామాంతరముగల వాఁడిచటఁ దప మొనరించి పాశుపతాస్త్రముఁ బడయుటచే నిది విజయవాడయై సకల ధర్మోద్యమములకు విజయము నొసంగునది యగుటచే మా మనసు లిక్కడ నిల్చినవి. కావునఁ దిగిలింగ పీఠము నిందే నిల్పితి మని యర్థము.

౨. శ్రీ తిరుమలకొండ మీదనున్న శ్రీనివాసమూర్తిని సద్గురుమూర్తి యను కల్పవృక్షమున కంటుగట్టి యాశాఖను శ్రీత్రిలింగ పీఠమను కుండలోనికి దించి సలాంతరముల దానిఁగాపాడుకొనుచు వచ్చి యీ విజయవాడ యనుకుదుటిలోఁ బ్రతిష్ఠించితిమి. (30 వ పుట)

3. ఏటికి బెండుమాటలున్, శుష్కప్రియము లెందుల కని యర్థము. ఇందలి ద్వితీయ 'శూన్యవాస్తు'లను లోకోక్తిని సూచించును.

౪. ద్విజోత్తములు = ద్విజులలో శ్రేష్ఠులు.

జంకి—"తేషాం నిత్యాభియుక్తానాం, యోగక్షేమం వహామ్యహమ్' అను భగవద్వచనమును నమ్మి స్వధర్మమున నుండుటకు జంకి.

౫. పాపులు—నాలుగు జాతులవారును వారివారి ధర్మమును వీడుట యను పాప మొనర్చియే యున్నారు. ధనమే ప్రధానముగా నెంచుచున్నారు.

౬. దుర్భావులు భరతఖండములోని మంచి భావనుల నెఱుంగక పాశ్చాత్య నాగరికతవలనఁ గలిగిన దుష్టభావములవారు, లోకమును దమదారికే త్రిప్ప యత్నించు చున్నారు. ఆత్మలో నసహ్యపడు ధీరులకుఁ బండితులకు దేవుఁడే దిక్కు. సంఘము, తెలిసిన పండితులను గౌరవింపదనుట.

36 వ పుట.

౯. శ్వపచవృత్తికి - మాల మాదిగలు చేయు పెట్టిపనివంటి మానరహితమైన దాస్యముక్కొఱకు భేదము పెట్టుకొని కలహింపరాదు.

౧౦. పరవస్తువారు పెద్దపండితులు. ఆచార్యపురుషులు. వారిలో రంగాచార్యుల వారు మిక్కిలి కీర్తిగాంచిరి. "శ్రీశవాన్ ఆచార్యః" అను బిరుదము వారికిఁ జెల్లినది. నేటికి విశాఖపట్టణములోఁ బరవస్తువారిపుస్తక భాండారము ఆర్షపుస్తక భాండాగారము, జగత్ప్రసిద్ధి వహించినవి. ఆ పరవస్తువారి వంశస్థుఁడగు రామానుజస్వామిగా రమృతా నంద జయంతి కీ సంవత్సర మధ్యక్షులుగా వచ్చినారు.

(30వ పుట ౧౨వ పద్యము ౧౩వ పద్యము)

ఇందు వర్ణింపఁబడినవారు భక్తశిఖామణి బిరుదాంచితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం భాల సుబ్రహ్మణ్య అయ్యరుగారు. వీరు శ్రీ శృంగేరీ పీఠాధిపతులగు నృసింహ భారతీస్వాములవారి శిష్యులగు శ్రీవాణీ ముద్రాక్షరశాలాధికారులు. గుర్వాజ్ఞ శిరసావహించి శ్రీశంకర భగవత్పాదాచార్యులవారి గ్రంథము లన్నియు సవ్యక్రముగా నచ్చువేయించిరి. ఇంకను దక్షిణదేశమునఁగల యమూల్యమగు సంస్కృతగ్రంథముల నెన్నెన్ని యచ్చువేయించిరి. శ్రీరంగపట్టణమందు వీరొక శంకరగురుకులమును స్థాపించి యందు శ్రీశంకరులవారియొక్కయు, తమ గురువగు శ్రీనృసింహ భారతీస్వామివారి యొక్కయు, శ్రీ మహా త్రిపురసుందరీ అమ్మవారియొక్కయు తీరు శిలావిగ్రహము మనోహరముగా నొక విమానమునఁ బ్రతిష్ఠించిరి.

శ్రీ అమృతానందనాథ గురుజయంతిలో నొకనాటి సభకు వీరధ్యక్షులుగా వరింపఁబడి యమృతానందనాథ పారితోషికముచేఁ బూజింపఁబడిరి.

౧౪ పద్యము. బ్రహ్మశ్రీ వావిలాల శివావధానులవారు త్రిలింగదేశమునఁ బ్రసిద్ధులు. కవయిత్రియందును వారి గ్రంథములయందు హెచ్చు గౌరవముగలవారు. వీ రాంధ్రగ్రంథ సంస్కృతములయం దపార పాండిత్యము గలవారు. శ్రీ విద్యారణ్యచరిత్ర. బ్రహ్మసూత్రసారము మొదలగు గ్రంథము లనేకములు రచించియున్నారు.

౧౫ పద్యము. శ్రీ రామచంద్రారెడ్డిగారు బెజవాడ వంశసంభూతులు. కవయిత్రియందుఁ గవయిత్రి గ్రంథములయందు మిక్కిలి సానుభూతికలవారు. కవయిత్రి గ్రంథములను నెల్లూరుమండలమునఁ బ్రచారముగావించిరి. ఈ గురుజయంతినాఁడు ప్రత్యేకముగ నెల్లూరునుండివచ్చి శ్రీ త్రిలింగపీఠమును బ్రశంసించిరి. శ్రీరామచంద్రారెడ్డిగారు జమీందారులు. శాసన సభాధ్యక్షులు. ఆంధ్రమునం దాంధ్రభాషయందుఁ బారంగతులు. కవులు, నాటక కళాకోవిదులు. సంస్కృత సాహిత్య రసాస్వాదనలాలసులు. ఇట్టివారు గుణగ్రహణ పారీణులు, ధీరులు గ్రానుకొన్నచో నార్యవిజ్ఞాన బీజములు తప్పక నిల్చునని కవయిత్రి యాశయము.

గురుజయంతి 1940.

(31 పుట)

పద్యము ౧ - శ్రీ విజయవాడ కనకదుర్గ సువర్ణవృష్టి కురిపించినదని పెద్దలందురు. ఆ తల్లి యనుగ్రహమువలన శ్రీ త్రిలింగ పీఠముద్వారా ధర్మప్రచారమయి పండితులకుఁ దుష్టి, పుష్టి ధర్మము, తపము, నైహికమున కుపయోగపడు కనకవర్షము నాముష్మికమునకు సుధావృష్టి బ్రహ్మానందామృత వృష్టియులభించుఁగావుత మనిభావము

పద్యము ౨- "సకలాంధ్ర భూమి కిదియొక్కదగుండియ" కళలతోఁ గూడిన వారు సకలులు, పండితులు, పండిత రంగమున కీ పీఠము గుండియ యనఁగా హృదయము, ఉత్తమపండితులయొక్క యాశయము లిందుఁ గానఁబడు ననుట.

పద్యము 3 – కీ. శే. బ్రహ్మశ్రీ మల్లాది శ్రీరామకృష్ణ చయనులుగారి జన్మ స్థానము కృష్ణాతీరమందలి అమరావతి. వీరు మహీశూరు (మైసూరు) దేశమున బ్రహ్మశ్రీ సుందరశాస్త్రిగారి యొద్ద వేదాంత శాస్త్రము నేర్చినారు. ఉపన్యాస ధోరణి లోను గంభీరముగా మధురముగా సయుక్తికముగా భాష్య ప్రవచనము గావించుట లోను వీరగ్రగణ్యులు. శ్రీ త్రిలింగమహా విద్యాపీఠమున ని పండిత ప్రవరుఁడు తన చరమదశయందు పీఠమువారి యాదరణమున రెండు సంవత్సరము లవిచ్ఛిన్నముగ శ్రీపీఠసన్నిధిలో భాష్యప్రవచనము గావించిరి. వీరు నమ్మిన ధర్మమును ధీరతతో నాచ రించి యెట్టి తతిసైనను జంకక చివరవఱకు ధర్మలక్షణమునకు లక్ష్యభూతులై యుండిరి.

కర్మజ్యేష్ఠులు, చయనాంతము క్రతువులు గావించి సత్సంతానముఁ బడసి పుత్రుల సాంగ్లవిద్యల పాలుచేయక స్వధర్మ ప్రచారకులగు పండితులఁగావించిరి.

ఆకారము, ప్రజ్ఞ, సాహిత్యము, తత్త్వజ్ఞానము, కర్మశ్రద్ధ ధర్మప్రచారము శ్రీరామ కృష్ణచయనులగారి యందు సమరసభావము పొంది మిక్కిలి ప్రకాశించినవి.

(పుట 3ర)

పద్యము ర శ్రీమతి గుడిపూడి ఇందుమతీ దేవి, మహారాజశ్రీ గుడిపూడి రామారావుగారి సతీమణి. ఆంధ్ర పురంధ్రీ రత్నము. స్వస్థానవేష భాషలతో వెలుంగు చున్న విదుషీమణిని శ్రీ త్రిలింగ పీఠమువారు "కవయిత్రిమణి" యను బిరుదమిచ్చి మన్నించు సందర్భమున శ్రీ కనకాంబగారు చెప్పిన పద్యమిది.

ఱ. పద్యము "పండితరాజ" రాజేశ్వరశాస్త్రిగారు. ఈ మహనీయులు కాశీ నగరమున సాంగవేద పాఠశాలకుఁ బ్రధానాచార్యులు. అమృతానంద నాథజయంతి కధ్యక్షులుగా దయచేసిరి. జగత్పండితులగు నీ ధీరవరునకు శ్రీ త్రిలింగ పీఠమువారు "సర్వతంత్ర స్వతంత్ర" బిరుదము నొసంగి పూజించిరి. ఆ తరుణమున గురుభక్తావతం సులగు శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు శ్రీవారికి రెండు నూట పదారులు నొక రజత కుంజరమును సమర్పించి యర్చించిరి. బెజవాడలో శ్రీమదమృతానందనాథ జయంతికి నీ సర్వతంత్ర స్వతంత్రు లొసంగు గీర్వాణ భాషోపన్యాసములు వేలకొలఁది జనులు మూడు దినము లాకర్ణించి వాన కురియుచున్నను లెక్కసేయక శ్రీవారి వాఙ్మాధుర్యమును గోరిరి.

ఆ మహాసభలో శ్రీ కనకాంబగారు శ్రీవారి యానందముకొఱకు సంస్కృ తమునఁ జెప్పిన శ్లోకములివి. శ్రీ కనకాంబగారి గీర్వాణకవిత్వ మతి మనోహరము. దేవతాస్తవాంచితశ్లోకము లందందు జీవయాత్రయందొప్పారు. కీ. శే, "విమర్శకాగ్రేసర" నాగపూడి కుప్పుస్వామయ్యగారు కవయిత్రి సంస్కృత కవిత్వము నిట్లు ప్రశం సించియున్నారు.

నీ॥ "బొండుమల్లెయ పూలదండలో

ఆనుబంధము – పుట 3 పద్యము 5 (చూడుడు)

౯. శ్రీశైలము "శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే", శ్వేతశైలము తిరుపతికొండ "కలా వేంకటనాయకః" అని ప్రసిద్ధింగాంచిన వేంకటేశ్వరునికి నివాసము. కృష్ణా గోదావరీ నదులును త్రిలింగ దేశమునందు భూతలమునందు పవిత్రమైన వని ప్రసిద్ధిఁ జెందినవి.

౧౦ పద్యము. కృష్ణరాయలు, త్యాగరాయలు, పండితరాయలును త్రిలింగ దేశమువారయ్యు లోకపూజ్యులు.

ఎల్లలోకములకు పూజ్యమైన వేదమునకు భాష్యము వ్రాసిన విద్యారణ్యులవారుద్భవించుటచే నీ త్రిలింగదేశ మగ్రగణ్యమైనది.

౧౧ పద్యము — సుగమము.

౧౨ పద్యము — రాజేశః = రాజేశ్వరశాస్త్రిగారు

ప్రాజ్ఞరాజేశః = పండితరాజుల కీశ్వరుడు

సురేశ గురుసన్నిభః = ఇంద్రుని గురువగు బృహస్పతితో సమానుడు, సర్వతంత్ర స్వతంత్రుడు.

రాజరాజేశపూజితః = మహారాజాధిరాజులచేఁ బూజింపఁబడినవాఁడు.

రాజరాజు = కుబేరుడు, అతనివలె ధనశుఁడు సమర్థుఁడై చుండూరు వెంకటరెడ్డిగారిచే రెండు నూటపదారులచేఁ బూజింపఁబడినవాఁడని ధ్వని.

సాహిత్యస్థాపక దుర్భ సుబ్రహ్మణ్యశర్మగారు.

(3౮ పుట)

నెల్లూరుమండలమున పెక్కండ్లుగా ఖ్యాతి నార్జించియున్నారు. ఘనులు = వేదము వేంకటరాయశాస్త్రులవారు సుబ్రహ్మణ్యకవిగారి పద్యధోరణిఁజూచి సభాముఖమున వారి "నభినవతిక్కన"యని ప్రశంసించి రని ప్రతీతి.

(3౫ పుట)

కవిపుత్రుఁడు = వీరిపుత్రుఁడు కవి - కవిగురుండు = వీరిశిష్యులు కవులనేకులు గలరు.

కృష్ణగురుమిత్రుండు = కృష్ణభూషణుండను నామాంతరము గల యమ్మితా రంద నాథస్వామివారికి మిత్రుఁడు. వీరి పద్యములు గురుపరంపర వ్యాఖ్య చివర చూడఁగలను.

గురుజయంతి 1941.

గురుపరంపర

౧. నారాయణుఁడు బాలకుఁడై మఱ్ఱాకున బండియుండి పరాశక్తిచే "సర్వం ఖల్విదమేవాహం నాన్యదస్తి సనాతనమ్" అను నర్ధోక్తి భాగవతము నుపదేశింపఁబడినట్లు దేవీభాగవతమునఁ బ్రసిద్ధము.

౨. బ్రహ్మ రెండవగురుఁడు. భాగవతమున ద్వితీయ స్కంధమునందుఁ బ్రసిద్ధమైన గాథ యిది. తామర తూడరయలేక తనస్వరూప మెఱుంగలేక "తప తప" యను రెండుమాటలు వినంబడిన పిదప తపమొనరించి బ్రహ్మ నైకుంఠుని దర్శించి నట్లున్నది.

3. సర్వ సంపత్ప్రదమగు వసిష్ఠుని హోమధేనువును విశ్వామిత్రుఁడిమ్మని యడుగుటయు నందుల కతఁడంగీకరింపక యుండుటయు, విశ్వామిత్రుఁడు తన క్షాత్ర బలముతో వసిష్ఠునిఁ దాకి బలవంతముగా నా హోమధేనువును గొంపోవఁగడంగియు నాతఁడు బ్రాహ్మణబలమునుండుఁ దన క్షాత్రబలము చాలకపోవుట యెఱింగి చింత నొంది ఘోరతపం బొనరించి బ్రహ్మర్షియైన వృత్తాంతము పురాణప్రసిద్ధము.

4. వసిష్ఠుని కుమారుఁడు శక్తి, శక్తి కొడుకు పరాశరుఁడు. పరాశరుని బాల్య మందే తండ్రి స్వర్గమునకేగెను. బాలుఁడు తనతండ్రి యేఁడని తల్లినడిగెను. నాయనా! అంతటి భాగ్యమా! నీ తండ్రి స్వర్గతికిఁ బోయెనని యనెను. నేను నాతండ్రిని చూచి తీరవలెను. చూపెదవా లేదా ? అని తల్లిని బాలుఁడు బలాత్కరించెను. నాయనా! నీవు సీతాత నడుగుము. ఆతఁ డేదేని యుపాయముఁ జెప్పు ననియెను. అంత పరాశరుఁడు తాతయొద్దఁ బంచాక్షీ మహామంత్ర ముపదేశమయి దాని బలంబున దివికేగి తన తండ్రినిఁ జూచివచ్చెను. దివికిఁబోయిన తన్ను శరీరముతో వచ్చిచూడ శక్తిగలిగిన పరాశరుఁడను సుతుని గనిన శక్తి గలవాఁడు "శక్తి" యని యర్థము. ఈ శక్తి నాల్గవ యాచార్యుఁడు. ఆ పరాశక్తినామము కేవల మోరీతి ధరించినవాఁడు మఱియొక్క గురుఁడు లేఁడు.

(3౬ పుట)

౫ పద్యము పల్లెపిల్ల సత్యవతి. ఈమె వసురాజు కూతురు. వైవయోగమున దాశ రాజునింటఁ బెరుగుచుండెను. పరాశరమునీశ్వరుఁ డీ చిన్న దానియందుఁ దనతేజంబు నుంచి వ్యాసునిఁ బుట్టించి యీమె కన్యాత్వము దూషింపఁబడ కుండునట్లు వర మొసంగెను.

౬. కలిసియున్నవేదంబుల చిక్కులు విడఁదీసి నాలుగుగాఁ బంచెను. విభజించెనని యర్థము. పుత్త్రునికై తపమొనర్చి వరంబుఁ గాంచి వ్యాసమహర్షి వివాహము లేకయే శుకునిఁ గుమారునిగాఁ బడసెను. శుకరూపము ధరించిన భూతాచి యను నచ్చరమచ్చెకంటినిఁజూచిన బాదరాయణునిమనస్సు చలించి రేతస్సులనముగాఁగా నుద్భవించె శుకుఁడని పురాణ ప్రసిద్ధము.

౭. సనూధనిష్ఠుఁడగు శమీకునిపై నలిగి యాతని మాపుపై భుజగశవంబు వైచి తత్పుత్రుఁడగు శృంగి వలన నేడు దినములలోఁ జచ్చినట్లు శపింపఁబడి పారీక్షిత విష్ణుఁడై సద్గతికై తపించు పరీక్షిన్నరేంద్రు ననుగ్రహించి శ్రీమద్భాగవతం బుపదేశించి సప్తాహంబులలో మోక్షసిద్ధి గలిగించిన మహానుభావుఁడు శుకమహర్షి లింగభేద మెఱుంగఁడు. తనమోల వలువలు విడిచి జలకములాడు వేలుపుఁ జెలువలఁ దిలకించియుఁ జిత్తమున నెట్టి వికృతియుఁ జెందని ధీరుఁడు.

౬. శుకమహర్షికి దరువాత గురుండు గౌడపాదాచార్యులవారు. వీరు గౌడ పాద కారికలు రచించిరి.

౯. గోవిందయోగీంద్రు లెన్నఁడు బాహ్యసంచారము చేసియెఱుంగరు. గుహయందుండియు జగద్గురుం డగు శంకరునకు సంపూర్ణతత్త్వము నుపదేశించిన మహనీయుఁడు గోవిందయోగివిభుఁడు. ''సర్వమూర్తిద్రవ్యసంయోగిత్వం విభుత్వమ్'', గుహను గూర్చుండియుఁ దన విభుత్వమునకే లోకమంతయు నాకళింపఁగలవాఁడు- గోవిందయోగి యనుట.

౧౦. శ్రీ శంకర భగవత్పాదులవారు దిగంతవిశ్రాంతయశోవంతులు. వారి మొదలు స్వగురుపర్యంత మగు నాచార్యపరంపర పూజ్యమైనది శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠస్థాపనాచార్యు లగు నమృతానందనాథస్వామి వారు కవయిత్రికి గురువులు.

౧౩ ప. అతతాయిగిరిజంభారాతి - శత్రుగిరు లను కొండలకు దేవేంద్రునివంటి వాఁడనఁగా ఱెక్కలు కత్తిరించువాఁడు. వీరి ప్రతాపమున కోర్వలేక యనేకులు మాంత్రికులు వీరిపై ప్రయోగములు నేయుచుండెడివారు. వారి యభిచారములకుఁ బ్రత్యేక ప్రతిక్రియలు చేయనక్కఱలేకయే యొక మాఱొక జపమాల మంత్రించి యచ్యుతగురువులు ద్వారమునకు బయట వ్రేలఁగట్టుచుండువారు. ప్రబలమైన శత్రు ప్రయోగమున కొక్కొక్కఱ పూస పగిలెడిది. గురువులు సంతతము శివభక్తిపూజా పరులైయుండిరి. పట్ప్రయోగములు మంత్రశాస్త్రప్రసిద్ధములు.

౧౬ ప. మల్లాదిబిరుదు - మల్లులలో మొదటివాఁడనుట. దీనికొక గాథకలదు. తన మేనగోడలి యింటిపెరటిలో శత్రువులు ముగ్గులుపెట్టి నిమ్మకాయలు కోసి యేమేమో చేయుచుండఁగా నామె భీతపడి వచ్చి శ్రీవారితో విన్నవించుకొనియెను. అంతట శ్రీవారువచ్చి రహస్యముగా నింటి పంచలోనుండి యాతతాయులెదుగురు వచ్చి ముగ్గులు పెట్టుచుండఁగా నయ్యేగురుగురి నొక్కమాఱుగా జుట్టులు కలిపి పట్టుకొని పాతరక్తప్రయోగముచే దేహశుద్ధిచేసి శరణాగతులైనంత వదలిరి. పశుజనుల పట్ల షణ్మంత్రప్రయోగములకన్న నీతిశాస్త్రమందలి పంచతంత్రములనే యమ్మహనీయుఁడు ప్రయోగించువాఁడు.

ప్రబలదీక్ష నచ్యుతుం డన - దీక్షనుండి చ్యుతియనఁగా జారుపాటు లేనివాఁడగుట నచ్యుతుఁడు. రాముఁడు - బ్రహ్మయందు రమింపువాఁడు, భక్తులను రమింపఁ జేయువాఁడు. అచ్యుతరామ గురుమూర్తి నామసార్థక్యము నిరూపించుచు శ్రీవారి శిష్యులు యోగానందనామాంకితులు కోరాడ నాగేశ్వరశాస్త్రి గారిట్లు గురుస్తవ మొనరించిరి.

శ్లో॥ శ్రీయోగినం సదానంద మచ్యుతం రామమాశ్రయే
లభ్యతే హి యతోజ్ఞానం తారకం భవనాశకమ్.

కవయిత్రియు నదే నామవిభాగ మవలంబించినది.

౧౭. కోరాడ రామచంద్రశాస్త్రిగారు ఆధునిక సంస్కృత కవులలో నగ్రగణ్యుడు. ఘనవృత్తము, శృంగార సుధార్ణవము, కుమారోదయము, దేవీవిజయము మొదలగు నుత్తమగ్రంథము లొక శతము రచించినారు.

౧౮. సురభిపాకవిచంద్రులయిన కోరాడ రామచంద్రశాస్త్రిగారి ధారణ యసాధారణము. తెల్లవారుజామున వారు కాలినడకను బొలములు దిరిగివచ్చు సమయ మునఁ బద్యములను నూటికిఁబైఁగా ధారణపట్టియుంచి యింటికివచ్చి తమ యనుష్ఠాన మును దీర్చుకొని తీరి కూర్చుండునపు డా పద్యములన్నియు వరుసను వ్రాయుచుండు వారు. ఇట్లు వారు రచించిన గ్రంథము లొక నూటికిఁబైఁగా ముద్రితములు, నముద్రిత ములును బ్రహ్మశ్రీ కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ., గారి యింటనున్నవి. రామ కృష్ణయ్యగారు మదరాసురాజధాని విశ్వవిద్యాలయ పరిశోధనశాఖయం దాంధ్రమున బ్రధానోపన్యాసకులుగ నున్నారు. వీరు శ్రీరామచంద్ర కవికులతిలకుని పౌత్రులు.

౧౯. శిష్టుకృష్ణుని – శ్రీ శిష్టు కృష్ణమూర్తి శాస్త్రిగారిని గోరాడ రామచంద్ర శాస్త్రిగారు మున్ను శ్రీకృష్ణునిఁ గృష్ణుడు (అర్జునుఁడు) కొలిచినట్లు కొలిచెను. రామచంద్రశాస్త్రిగారి సాహిత్యగురువులు శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారు. ఆ గురు శిష్యుల యోగముచూచి పండితులందఱుఁ బరమానందము నొందుచుండిరి. సమకాలి కుల యందేమి ముందేమి ? వెనుకేమి ? శిష్టు కృష్ణమూర్తి కవిచంద్రుని సాహిత్యమువంటి సాహిత్య మితరులయందుఁ గని విని యెఱుంగము.

వైదికుఁడు, సర్వశాస్త్రవేత్త, మహావైణికుఁడు, సంగీతశాస్త్ర పారంగతుఁడు, సకల లోకమునందు సకల రాజాస్థానములయందు మన్ననగన్న వాఁడు. ఆంధ్ర దేశమున నేటికిని బురాణముఁజెప్పు సంప్రదాయ మా కృష్ణకవిచంద్రుని యనుకరణమే. ఆకాశపురాణ మను ప్రజ్ఞావిశేష ప్రదర్శన మీ మహనీయుఁడే ప్రారంభించెనని తోఁచుచున్నది. ఏ గ్రంథమైనఁ గొన్ని పుటలు దొలగించి యా సాహిత్య చక్రవర్తి కిచ్చిన నాతఁ డా గ్రంథముఁ జదువుచు లోపించిన పద్యముల నున్నవానిచే చదువు చున్నాఁడా యనిపించునంత తొందరగా గ్రంథకర్త కవితాధోరణికిఁ దులఁదూగు శైలితో నూతన శ్లోకము లల్లి పురాణము చెప్పుచుంటఁజూచి యతండు ప్రమాకార సరస్వతియని చూచినవా రనుకొనుచుండిరి. వీణావాదన కౌశలమునఁగూర్చి యమ్మహా నీయుఁడు రచించిన మాలిక యనుపమానము. గురజాడ శ్రీరామమూర్తిపంతులుగారు రచించిన యాంధ్రకవుల చరిత్రమున నీకవివరేణ్యుని చరిత్రలోని కొన్ని యంశములు గలవు. పిండిపోలు లక్ష్మణకవి యీతని సమకాలికుఁ డగుటచేఁ గొంత ప్రశస్తి గాంచెను. పాండిత్యమునందు లక్ష్మణకవి కృష్ణమూర్తికవికిఁ జాలఁడని యొప్పుకొనుచుఁ జరిత్రకారుఁడు గొన్నిమాటలలో నతఁడు కృష్ణమూర్తికవిని మించిన శ్లేషో కొన్ని గాథలు ప్రకటించిరి. అవన్నియు లక్ష్మణకవికిఁ బ్రఖ్యాతి గూర్చినవియే కాని కృష్ణకవి కపకర్ష గలిగింపనోపవు. శిష్టు కృష్ణమూర్తిగారి 'వారికారికలు' 'కంకణబంధము' వారి పాండిత్యప్రౌఢిమ నాచంద్రతారకముగా నెలయించుచున్నవి. వారి శిష్యపరంపర

యేతత్సంగీత కళావిశారదత్వము చెల్లడించుచున్నది. ఒకప్పు డొకకవి తాను రచించిన పద్యము లీకవిచందుర్తినకిఁ జూపెనఁట. తన కవిత్వము నిర్దుష్టమన్న గర్వముతో నతఁడు 'భాబూ! అంతసేపు చూచుచున్నారు తప్పులా?'యని యడిగెనఁట. దానికిఁ గృష్ణమూర్తిగారు 'లేదునాయనా! ఒప్పులే చూచుచున్నా'నని సమాధానము చెప్పిరట. 'తప్పులకేమి? సమృద్ధిగా నున్నవే. ఒప్పులకొఱకే యింతసేపు చూచుచున్నా' నని దీని యర్థము. 'మీరుమాలా?'అని లక్ష్మణకవిగా రడుగఁగాఁ గృష్ణమూర్తిగారు 'ఔ మాదిగా' యన్నారఁట. ఇట్టి పరిత్యుత్పన్నమతి గల కృష్ణకవిచందుర్తిని మాటల దంటతన మడుగవలెనా?

ఆం. బ్రహ్మశ్రీ ఇంగువ రామస్వామిశాస్త్రిగారు మంత్రదీక్షా గురువులు. రామస్వామిశాస్త్రిగారు సకలపరియోగము లెఱింగినవారనియు, మహారాజు లెంద ఱొని వారి యనుగ్రహమునుగోరి తమతమ కార్యములయందు సిద్ధింబడయు మండిరనియుఁ బ్రసిద్ధి లోకమం దున్నది. ఇందు శ్రీశిష్ట కృష్ణగురువులను గుఱించియు, రామస్వామి గురువులను గూర్చియు శ్రీరామచంద్రశాస్త్రిగారు తమ శృంగార సుధార్ణవము నందును, కుమారోదయ మందును నిట్లు రచించియున్నారు.

శ్లో॥ యదీయామ్నాయశ్రీపరిధిమవిజితోఽభూజ్జలజభూః
పితుర్జాడ్యాశంసీ చకిత సకలాశాకృతముషిః
సమూచుః పాంచో యత్పరికృతి జనుషః పుష్కలకలా
స్స విద్వత్కోటీరో భువి జయతి కృష్ణాభిధ బుధః.

శ్లో॥ యేన సైవర మకారి సారశరణం వేదాననం శకృత్పై
రూప్యాదాతృ సరస్వతీ స్వజనితాం సీతా పరం పాణితా
సత్కాణాదకళాఽభవత్కృతపరిష్వంగేవ గాంధర్వికా
మిమాంసాసరణౌ పదాని మృదితా న్యశాంత మశాంతితః.

శ్లో॥ తాదృక్ చిష్టకుల పరికాశనకర శ్శిష్టసక్తి నితోత్సవః
స్వచ్ఛందం వసుదేవపోషణమనా శ్చంచత్కలాభావుకః
దృప్యత్పూర్వబుధపరిధాహృతి లసత్సౌదర్శన శ్రీకరః
శ్రీకృష్ణస్సుమన శ్శిరోమణి రిరా కామి పరిసూనుః పరమ్.

శ్లో॥ మంధానక్షోణిభృత్సంక్షుభిత శరధిరాడ్గర్భ గర్భాయమాణా
దభ్రోద్యద్భంగ భంగ పరితిఘటన ససంరంభధంగీ పరిగల్భాః
సంవర్తానేఘ సాధ్వున్మద సలిలవహవ్యూహనిష్యూత ధారా
పారంపర్యాద్భటోత్పాటన పటుతర సద్విభ్రమాస్థాన వాటాః.

శ్లో॥ యద్వాగ్గంభాశ్శుశుంభు ర్భుజగపరిబృఢాక్షీణసంక్షీబభావో
త్పక్షపర్యస్థి దృప్యత్కనకధరలసచ్ఛృంగభంగాధిసృష్టా
పోద్యజ్జంఘూనభస్వద్భ్రమణ గణలసద్గుంభ శుంభ త్సగర్భాః
పారివృఢారాధరాఘోద్భవ దళనిసమార్భట్యధిక్షేప దక్షాః.

శ్లో॥ శరద్వ్యోమోచాంభోజనివనవిహారోన్మదసిత
చ్ఛదశ్రేణీకారాహంకృతి హృతి కిలాకల్పకలనాః
పిశ్యూలోకోల్లాసి స్మర తదభిసాకర్షణ మనః
కురంగాక్షీపాదాంగద మధుర శింజాసహచరాః.

శ్లో॥ తదనుగ్రహ వారితాజ్ఞతా జనితాంచత్కవితావతారకః
కృతి గుంభిత మాధురిభిరో వరకాండిన్య శుభాన్వయోదయః.

శ్లో॥ తపశ్చర్యాయత్తీకృత పరమ దేవీ వరకృపా
ఝరీధారాధౌతాధిక జడిమ జంబాల విమలైః
స్ఫుటీకుర్వ ద్విస్వ్వంసకల సుకలారామవిహృతౌ
బుధేంద్రైస్సాకైల్వ రుచిర కలకంఠాఖ్య బిరుదమ్.

శ్లో॥ తాదృక్కోరాడ వంశే సముపగత జనిర్గత్కృణార్య స్సుమితా
నంద శ్రీరామ పాదాంబుజ భజన సమాయత్తచేతః ప్రకృత్తిః
తత్పుత్రిః కృష్ణకృష్ణీట్పరిచరణ లసద్భవ్య వాగ్గుంభ భార
స్సుబ్బాంబా గర్భసింధోరివ మణి రభవ దాత్మచంద్రిస్సుధీంద్రిః.
(శృంగార సుధార్ణవే)

శ్లో॥ శ్రీరాజచ్ఛిష్ట హింగ్వన్వయ జలధి సుధా దీధితీ కృష్ణమూర్తి
శ్రీ రామస్వామి సూరీ విపృతతర మహాభాష్య షడ్దర్శనీకా
వీక్ష్యాతాకల్ప నానాకృతి కృతి నిచయాత్ తీవ్రచర్యాస్తపోభిః
శుశ్రూషాయాస్సమాధేర్య మనుజగృహతుః పుత్రవాత్సల్యలక్ష్మ్యా.
(కుమారోదయే)

-ఆ ప. యోగానంద దీక్షానామకుడగు గురువరుడు శ్రీరామచంద్రి సద్గురువుల కుమారుడు శ్రీ దుర్గా నాగేశ్వరశాస్త్రిగారు. అతి శాంతుడు, సర్వకాలముల యందు సముగా నుండువాడు. ముని, వజ్ఞానముతోడి దుల్యమగు మితభాషి. సాధిత సర్వార్థుడు. సమస్తమైన పరియోజనములను సాధించినవాడు. పరమ పరియోజనమగు మోక్షమును సాధించినవాడనుట. 'సర్వం ఖల్విదం బ్రిహ్మ' సర్వమనగా బ్రిహ్మ మని యర్థము. సర్వమను నర్థము సర్వార్థము. బ్రహ్మమను నర్థము, దానిని సాధించిన వాడు ఏకాంతుడు- గోష్ఠియందు విముఖుడు; మహాముదారిధారియై యుండువాడు. రామచంద్రి పరిచరోర్యత్నాహి, దుర్గా నాగేశ్వరశాస్త్రిగారి నిదర్శగాఢమైనది. వీథిలో నఱుగుమీదట బరుండి శివగంగోత్సవకోలాహలము సన్నిహితమైనను మేల్కొననివాడు. లోపల నుండి తండ్రిగారు 'ఆబ్బీ' యని పిలువగానే 'ఆ' యని లేచి వారి చెంతకరిగి తత్కాలోచితోపచారము చేసి వచ్చుచుండువారు. ఆద్య యోగులు - మొట్టమొదటి తపసులగు సనకసనందనాదులు మెచ్చుకొనదగు చిత్త పరిపాకము గలవాడు.

౨౨. మాగురుదేశికుండు – కవయిత్రికిగురుండైన యమృతానందనాథస్వామికి గురువులైన నాగేశ్వరశాస్త్రిగారు పిల్లవానివలెఁ బిచ్చివానివలెఁ బిశాచమువలెఁ గానఁ బడుచు నవధూతలు తమ నిజతత్త్వమును దాఁచెదరన్నమాట వీరియందుఁ జెల్లును. అనిమేషులై కన్నులు తెఱుచుకొనియుండియు నంతర్లక్ష్యమును జూచుచు, బాహ్య ప్రపంచమును గుర్తింపక, తాదాత్మ్యము ననుభవించుచు నుపాధినిబంధనమునుదాటి యెల్లయెడలఁ దానై బ్రహ్మానందము ననుభవించుచుండిరి.

౨౩. ఒకమారు చెన్నపురిలోఁ దన కీర్తిగడుపున లేచిన వ్రణమును మత్తుమందు లేకుండఁ గోయవలయునని నాగేశ్వరశాస్త్రిగారు వైద్యులకు సూచించిరి. ఈ వృద్ధుఁ డింత దారుణమైన కోతను భరింపఁగలఁడా యని శంకించియు శ్రీవారియందుఁగల గౌరవముచే వైద్యులూరక శస్త్రముచేయుట కుపక్రమించిరి. శాస్త్రిలవారు కన్నులు తెఱుచుకొనియే బల్లపైనఁబరుండిరి. కత్తులు, కత్తెరలు, కారులు వినియోగపఱచి కోయ వలసిన కోతయంతయుఁ గోసి కట్టుగట్టి మంచముమీఁదఁ బరుండఁబెట్టుటకుఁ దమయొద్దకు వచ్చిన వారినిఁజూచి నాగేశ్వరశాస్త్రిగారు "ఇంకను బ్రారంభింపరేమి?" యని యడిగిరి. వైద్యులు శ్రీవారి స్థైర్యము యోగసిద్ధియుఁ జూచి యాశ్చర్యపడిరి.

౨౪. మంత్రివాది సూర్యనారాయణశాస్త్రిగారు మహావిద్వాంసులు. వీరిది నూజివీడు సంస్థానము. మంత్రివాది శ్రీరామశాస్త్రిగారి కుమారులు, శ్రీరామశాస్త్రి గారి వ్యాకరణపాండిత్య మనన్యమగుటయేగాక వారి వాక్శుద్ధి జగత్ప్రసిద్ధమైనది. రాజసభలో నధికారమత్తుఁడొక మహాపండితగోష్ఠిలో "వేదములన్నియు బ్రాహ్మణులు తమకనుకూలముగా వ్రాసికొన్న గ్రంథములుగాని యపౌరుషేయములుగావు" అని యధిక్షేపించుచుండెనఁట. శ్రీరామశాస్త్రిగారొకటి రెండు మాఱులు సైరించిరి. మూఁడవమాఱుకూడ నట్లులే యాతఁడనుపలుకు "వేదము నిందించినవానినోట పుండు పుట్టదా!" యని శాస్త్రిగారన్నారనియు నటులనే మండలము దినములలోపుగా నాతని కా స్థితి కలిగినట్లు చైతిహ్యము శిష్యులలో నేటికిని వినఁబడుచుండును.

వాక్సిద్ధిగన్న పండితుఁడని తపస్వియని మంత్రివాది శ్రీరామశాస్త్రిగారినిఁ జూచిన పరిభవులు పరిజలు భయభక్తులతో మెలంగుచుండిరి.

మంత్రివాది సూర్యనారాయణశాస్త్రిగారు మహాభాష్యాంతము వ్యాకరణ మసంఖ్యాకులగు శిష్యుల కధ్యాపనముచేసిరి. శ్రీమన్ పరవస్తురంగాచార్యులవారికి శాస్త్రిగారు సమకాలికులు. ఒక్కవ్యాఖ్యములోఁ బరవస్తు రంగాచార్యులవారిని వీరు నిరుత్తరులుగాఁ జేసిరఁట. అచటనున్న సభ్యులలో నొకరు "శ్రీరంగాచార్యుల వారి కన్యభాషలుగూడ వచ్చు" నన్నారఁట. అందుపై సూర్యనారాయణశాస్త్రిగారు "అని నేఁ జదువలేదుగాని ఇందులో నెంతో యందులోఁగూడ నంతే" యన్నారఁట. ఇందులో గెలిచినట్లే యన్నిటిలో నేనుగెలుచువాఁడనే యని వారియభిప్రాయము.

శ్రీకోరాడ నాగేశ్వరశాస్త్రిగారు శుక్రవారమురాత్రి బందరు బయలుదేరి శనివారము నాడుదయమునకు నూజివీడువచ్చి శని, ఆదివారములు సూర్యనారాయణ

శాస్త్రిలవారియొద్ద వ్యాకరణశాస్త్రముఁ జదివి యాదివారమురాత్రి బయలుదేరి సోమవారము బందరువచ్చి నోబులుకాలేజిలోఁ దమ యుద్యోగమున కందుకొనుచుండువారఁట. ఈపద్ధతిగాఁ నైదువారములు నూజివీడు వచ్చి యంతలోనే వ్యాకరణశాస్త్రము సమగ్రముగా నిస్సందేహముగా నాగేశ్వర శాస్త్రిలవారు గ్రహింపఁ గల్గిరఁట. పద్ధతిభావంతుల శక్తి పద్ధతిభావంతులకే విదితముకదా!

౨౩. రామచంద్రీయమని యొక పత్రిక నెలకొల్పి నాగేశ్వరశాస్త్రిగారుతమ తండ్రిగారి గ్రంథములు కొన్ని యచ్చుఁ గూర్చిరి. కొన్నిటికి వ్యాఖ్యానములు రచియించిరి. భాష్యార్థములను గావ్యములఁబోలె నవలీలగా బోధించిరి. ఒకరి నాశ్రయించుటగాని యనుకరించుటగాని నాగేశ్వర శాస్త్రిగా రెఱుంగరు. ఈశ్వర దత్తమైన లబ్ధితో స్వతంత్రముగా జీవించుటకు వారే నిదర్శనము.

౨౬. గోవింద యోగీంద్రులవంటి యంతర్ముఖులు నాగేశ్వర శాస్త్రిగారు. శంకరాచార్యులవంటి ధర్మ సంస్థాపకులు శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సంస్థాపనాచార్యులగు నమ్మతానందనాథస్వాములు.
39 పుట. పద్యము ౨౯.

కుశాగ్రబుద్ధులందని వినువీధిఁబట్టి, – ఎంత బుద్ధినూత్నము కలవారును నందుకొనలేని విహంగమార్గ మవలంబించి.

30 వ పద్యము. మూఁడవ పాదము. "చదివితె మేలు మేల్‌పయిన సాగఁగ నిమ్మను" ఈరీతిగాఁ జదువలయును. శాస్త్రిలవారి యనుజ్ఞ చేత నే తమకు శాస్త్రబోధము కలుగఁగలదని యమ్మతానంతులవారి విశ్వాసము. మహాభాష్యపాఠ మారంభింపుమని చెప్పి నాగేశ్వరశాస్త్రిగారు నిద్రిపోవువారు. 'ప్రారంభింపు'మని యాజ్ఞదక్క– విరమింపుమని యాజ్ఞ యుత్తరువు లేనందున శిష్యు లట్లే చదువుచుండువారు. శాస్త్రిలవారు నిద్రలేచి "మీరింకను జదువుచునే యున్నారా?" యని యడుగఁగా 'విరమింపు'మని యాజ్ఞలేనందున జదువుచున్నామని శిష్యులు బదులుచెప్పిరి. మేలు పైనఁ బొమ్ము సాగని"మ్మని గురువులఁ చెప్పిరి. ఇట్టి గురుశిష్యుల యేకాంతానుభవము "అభ్యనుజ్ఞనే చదువులఁ బాదుకొల్పెదరు ఛాత్రుల మానసమందు సద్గురుల్" అను నర్థాంతరన్యాసమునఁ గవయిత్రి స్పష్టపఱుచెను.

3౧. శ్రీకంఠునేఁ – సర్వజ్ఞుఁడైనను వాదమునందు గెల్చునని భావము. దగ్గఱి త్రోవ గురుమంత్ర దేవతావిశ్వాసమే. పామరు లది యెఱుంగలేక "యేదో దగ్గఱి త్రోవ యుండవలెను. మనకది తెలియు"దని యనుకొనుచుండువారు. మహామంత్రానుష్ఠానపరుల యెడల 'సర్వవిచ్చ జడతి" సర్వజ్ఞుఁడుకూడ జడునివలె శోభింపఁడు.

3౨. ఆత్మప్రకాశమున కహంకారమే అడ్డము. గురుసేవచే నహంకార మడఁగినవారి కంతయుఁ బ్రకాశమే. వారికి శాస్త్రాధ్యయనము నిమిత్తమాత్రమే. మహాభాష్యముఁ జదువుచుండఁగా నొకనాఁడు నాగేశ్వరశాస్త్రిలవారు "అహంకార మడఁగిన శాస్త్రములే యడ్డములేక యర్థమగు" నని రఁట. గురుమూర్తి యీ మాట యన్న

తోడనే యంతకుఁ బూర్వము విలాసముగఁ బెంచుకొన్న శిఖాశ్మశ్రువులు తీసివైచి జోలెకట్టుకొని మధుకరముచేయుచు నమృతానందులు భాష్యము చదివిరి.

3౮. ఒకనాఁడు శివరాత్రినాఁడు కృష్ణభూషణస్వామి శివాలయమునకుఁ బోవ సంకల్పించి శివగురైక్యరసపానావేశమున నొడలెఱుంగకయె శివాలయము దారివిడిచి గురునుఁదిరమును బ్రవేశించెను. అప్పటికి నాగేశ్వర శాస్త్రులవారు "శివోఽహం" మ్మనుకొనుచు నైక్యానుసంధానము చేయుటంగాంచి సద్గురువులకుఁ బ్రదక్షిణించి తాఁదెచ్చిన నారికేళ ఫలమునందె సమర్పించి హారతి నొసంగి నమస్కరించి నిశ్చింతముగఁ గృష్ణభూషణస్వామి యింటికరిగిన వృత్తాంతమిందు సూచింపఁబడినది. "శివాయ గురవేనమః" శివగురువుల కైక్యము సిద్ధము. అదియే 'శివోఽహమ్' అనుకొనుచుఁ దత్పరతఁ అను శబ్దమువలన స్ఫుటతరము గావింపఁబడినది. ఆట్టి గురుమూర్తితోఁ బన్నగభూషణుం డైక్యానుభవము నొందె ననుటచేఁ గవయిత్రి సర్వము శివమయముగ వర్ణించినట్లయినది.

3౯. కృష్ణభూషణస్వామి ప్రథమభార్య సీతారామాంబిక. భర్త కనురూపముగ మానస వ్యాపారమునం దభేదముగ వర్తించిన మహాపతివ్రతాశిరోమణి మూఁడు నాలుగు సంవత్సరములు మాత్రమే కాపురము చేసి కాలధర్మము నందెను. ఆట్టి ధీరగేయ యగు గురుజాయకుఁ గవయిత్రి మొక్కుటఁ వర్ణింపఁబడినది.

3౯. ఉండు దండిగన్ - కృష్ణభూషణస్వామి ప్రథమభార్యా వియోగమైన నాటినుండి 12 సంవత్సరములు వివాహముమాటయే తలఁపక మంత్రియోగనిష్ఠలలో నుండి తమ్ముఁడైన సత్యనారాయణశాస్త్రి వివాహముచేసి "తాను త్రిదండి నయ్యెద" నని అనఁగా "సన్యసింతు"నని నిశ్చయించుకొని యుండఁగా హఠాత్తుగా సోదరుఁడు పోవుటయు పంశవిచ్ఛేదము సహింపఁజాలక తల్లిగారు దుఃఖించుటయు, వివాహము చేసికొని మాతృశోక పరిహారము చేయవలసినదని శాస్త్రులవా రాజ్ఞాపించుటయుఁ దటస్థించుటచే భూషణస్వామి యిది యంతయు దైవికమని సిద్ధమని యెంచి 'బ్రహ్మశ్రీ రాళ్లపల్లి సన్యాసయ్యగారి కుమారికయగు శ్రీమతి సుబ్బన్నమ్మ' యను సాధ్వీమణిని బెండ్లియాడి యామెవలన రాముఁడు, సోముఁడు నను హరిహరాత్మక నామంబులుంచఁబడిన సుతులను గాంచిరి. కృష్ణభూషణస్వామి గృహస్థాశ్రమమున నతిథి పూజకు లోటులేకుండ దండిగ నుండెను. అనఁగా గొప్పగ నుండెను. ఆయన అంతరంగమున దండిగన్ (దండము ధరించినవాఁడు - సన్న్యాసివలె) సంసార లేపమేమియు నంటకుండునట్లు సంచరించి రని భావము.

"ముని ర్న వ్యామోహం భజతి గురుదీక్షాక్షతతమాఃా" అను శాంకరవచనము నకు భూషణస్వామి లక్ష్యముగా నుండెను.

*

ఈజయంతి సందర్భమున బ్రహ్మశ్రీ సాహిత్యస్థాపక దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు స్వామివారిని గూర్చి రచించిన పద్యములు క్రింద పొందుపరుపఁబడిసవి.

అ మృ త సం స్మృ తి

సీ॥ 1 ప్రథితి నెయ్యదనఁ గోరఁడుగాక కోరిన, నిశ్వవిఖ్యాతుఁడై వెలయకున్నె?
2 వాఙ్మాధుకలన కొప్పఁడుగాక యొప్పిన, నెనయకయున్నె వాగీశసంజ్ఞ?
పరిభులసన్నిధినిఁ జేరఁడుగాక చేరిన, సచివ మూర్ధన్యుఁడై చనకయున్నె?
అడిగినఁగాని చెప్పఁడుగాక చెప్పిన, జ్ఞానసుధ 3 సమోర్వీఁ జల్లకున్నె?

గీ॥ ఉన్నవని లేవనియుఁ జూపనొల్లఁడనియుఁ, బరిచితులుభక్తులొక్కరొక్కరుపచించు
సిద్ధులకు దవ్వయి నిజాత్మసిద్ధిగన్న, పూర్ణపురుషుండు శ్రీకృష్ణధూషణుండు.

సీ॥ ఒకమాట చాలు నాటుకయున్న బహుజన్మ,నిచికిత్సలను వికావిక లూనర్ప;
నొకలీల చాలు వారక బ్రహ్మవిమని చే,ష్టితము లిట్లుండునన్ మతిఁదలంప;
నొకనవ్వు చాలు నఁతికిగతులగువారి దుర్దైవయాతనన్ దులిపిపైవ;
నొకగర్జ చాలుఁ బాయుక యెంతసైరికిని, విపథంబునకుఁ బాపి వినతుఁజేయ;

గీ॥ నొక్కతూటి చాలు నితఁడెవ్వఁడో,మహాత్ముఁడరితిమనతోడమాటాడెననిగ్రహింప
నప్రధృష్యుఁడు నభిగమ్యుఁ డార్ద్రబుద్ధి, పుణ్యచరితుండు శ్రీకృష్ణధూషణుండు.

సీ॥ "వైద్యరాజ"ఖ్యాతి వఱలిన శ్రీతునిఁ బండితరాజుఁ జేసిన వితతదయుఁడు;
"కవయిత్రి"మాతృగాఁ గ్రాలుధీమతినిఁ బా,వనతత్త్వవేత్రిఁ జల్పినఘనుండు,
"ఆనందనాథ" విద్యా సంపరిదాయంపుఁ, బరమదీక్షను గొన్న శాక్తవీరుఁ
డిఖిల భరతభవ్యదాభ్యగ్య కలన కే,తత్ప్రీతి నిలిపిన ధర్మనిరతుఁ

గీ॥ డమరగురునకుఁ దగిన ప్రజ్ఞాతిశయము, బ్రహ్మవిమని స్వత్వంబైన భయరహితత
కడఁగిమూర్తి ధరింపనేర్పడిన వ్యక్తి, పూజ్యపూజ్యుండు శ్రీకృష్ణధూషణుండు.

మ॥ ఎవఁడే శాస్త్రమునం బ్రవీణుఁడో యెవఁడే విద్యయం దాఢ్యుఁడో
యెవఁ డే యే కళలందు శిక్షితుఁడో తా వీక్షించి తత్తన్మతి
వ్యవసాయంబున కుద్దిగాఁ బయి రహస్యార్థంబు లందిచ్చు గో
ప్రవ మిం కే కడఁ గంద మమ్మృతివాగ్వ్యాప్తంబులన్ దక్కఁగాన్.

చ॥ గణితము కాదు జ్యోతిషము కాదు నిరుక్తము కాదు కాదు త
త్క్షణభూవృత్తి యేదయినఁగాని సమస్తము నిర్మలోదయ
స్ఫురణమున నెట్లో యట్లె గుఱువర్యుని చిత్తమునంపఁ దోచు; "భూ
షణ మఖిలజ్ఞుఁడా" యనెడి శంకి సుహృత్తతి కంకురింపఁగాన్.

---

1 యశము. 2 ఉపన్యాసము. 3 సమోర్వీ = సకలభూతలమునందు.

ఉ॥ అంగల మందు సంస్కృతమునందుఁ జెలుంగున యంగువారి పా
రంగత మెట్టిదో తెలియరాదు తదుక్తులు సూత్రిపంక్తులై
"కొంగున బంగరట్లు" స్మృతికూలములన్ జెఱలాడుచుండుఁ ద
త్సంగతి నెట్టి చట్టయిన ధన్యుఁడగున్ గతసర్వశంకుఁడై.

శా॥ సామాన్యోక్తుల నెల్లరుం జెలియు దృష్టాంతంబులన్ హేలగాఁ
బ్రేమం జెప్పని యట్ల చెప్పెదవు గంభీరంపుఁ దత్త్వార్థమున్
స్వామీ! తాదృగనన్యసాధ్యపటుదీక్షాస్ఫూర్తికిన్ మిమ్ముఁ బ్రే
క్షామాన్యుఁ నవశంకరుండవని సంశ్లాఘించినం జెల్లదే?

చ॥ పలికినపల్కు లాగమనిభంబులుఁ జూచిన చూపులెల్లఁ బే
శలకరుణామృతార్ద్రములు సల్పినలీలలు దత్త్వవిజ్ఞనం
బులకు మనోరమమ్ములు నృభూషణ నిన్ మఱవంగ వచ్చునే
యెలసి క్షణార్ధమేని భవదుజ్జ్వలబోధము విన్నవారికిన్.

చ॥ ఒకతటి మౌనదీక్ష మఱియొక్కతటిన్ బటుయోగదీక్ష వే
ఱొకతటి ధ్యానదీక్ష మఱియొక్కతటిన్ బరియాచకంబు బా
లకతతితోడ, నిందొకటి లాఘవముఁ మఱి యొండుగౌరవం
బొకో! యుభిలాత్మఁడాతనికి యోగ్యవినోదనలీల లన్నియున్.

ఉ॥ ఏదశ నున్న నెడ్డయిన నే స్థలి నున్న వినీతులైన శి
ష్యాముల సంశయాళిఁ దెగటార్చుట జీవికయయ్యె మీకు నా
పై దయకల్మి మీరు తొలివానిగఁ జేసినబోధకున్ భవ
త్పాదములన్ సభక్తిదలఁచు భాగ్యము నేటికిఁగల్గె ధీనిధీ.

మ॥ చిరకాలంబు భవత్పదాబ్జముల సంసేవించి యీ చెన్క నీ
సరణి స్నిగ్ధజయంతులన్ జరపు యుష్మచ్ఛిష్యబృందంబు మీ
కరణిన్ జ్ఞానసమృద్ధమై జగతికిన్ గల్యాణమున్ గూర్చుతన్
మతి నా కిట్లు లభించుఁగాతఁదఱిఁ బ్రేమన్ మిమ్ముఁ గీర్తింపఁగన్.

శా॥ నీయీపీకము ధర్మమేఘమయి పూనిన్ శాంతిపీయూష మే
చాయన్ జిల్కునుగాత దేశమున శాస్త్రంబుల్ కళల్ వేదముల్
నీ యాశిస్సునఁజేసి తొంటివలె శాంతిం బర్వెడుంగాత దే
వా! యుష్మద్దయ మాకుఁ జేకురుత బ్రహ్మైక్యవిజ్ఞానమున్.

రఁ-వ పుట. ఇనుగంటి సరస్వతీదేవి, జమీందారిణి.

"సాధ్వి నినుగంటి శ్రీసరస్వతినిగంటి"— బ్రహ్మలోకమునుండి కవులు రచించిన గ్రంథములను దాఁ బరోక్షముగా వినుచుండియు సరస్వతీదేవి సమస్త సత్కారములు వారికి దాతలద్వారా కలుగఁజేయుచున్నది. ఇనుగంటి సరస్వతీదేవిగారు కూడఁ దాను శుద్ధాంతమున నుండియుఁ దిగిలింగపీకపరిచారశుశ్రూషణమాత్రమునఁ వారి

యాస్థానవిద్వాంసులద్వారా సన్మానము పంపిరి కావున శ్రీవణమాత్రమున సన్మానము జేయుటో సాధ్వీ నినుఁగంటి రెండవదానిని శ్రీసరస్వతిని గంటియనియును సాధ్విని-ఇనుగంటి సరస్వతిని గంటినని యు సభంగశ్లేష.

౪౨ పుట. పరిపీణుఁడవౌదు - పెద్దవీణవాయించగల వైణికుఁడవగుదు వను శబ్దార్థముకూడ నీతనిపట్ల నిక్క-ము - లోకములో లాక్షణికార్థమే. ఉ. - కుశల పరిపీణాది శబ్దములు.

౪౩ వ పుట.

"చాతుష్టయైన యజ్ఞమని సత్కవి చెప్పెను మున్ను"
"దేవానా మిద మానయంతి మునయః కాంతం క్రతుం చాతుషమ్"

ఉపనాసవ్రతము, ధూపము, దగ్ధలు మొదలగు రూపోపకరణములతో యజమానునకు దేవతలకుఁగూడ శ్రౌతయజ్ఞములు విధివిహితము లగుటచే గ్రాహ్యము లగుచున్నవే గాని నాట్యములు మాత్రము శ్రవణములకు నయనములకు నుత్సవము గలిగించుచు రసపారవశ్యమున నానందప్రదము లగుటచే నాక్రతువులకంటె భరతయజ్ఞములు దేవతలకు కాంతమ్—మనోహరమైన యజ్ఞముగాఁ గాళిదాసు మహాకవి తన మాళవికాగ్నిమిత్రి మను నాటకమునందు నిరూపించినాఁడు.

శ్రీ కృష్ణ స్తవ రాజము

౪౩ వ పుట.

౨౬ వ పద్యము "శిష్టులఁ గాఁచి" యని చదువవలెను. మొదటి "శి"వర్ణము అచ్చులో లోపించినది "నూర్గునిండవా?"-దుష్టులకు ఆయువు తీరలేదా? లేక, శిశుపాలునికి వలె నూఱుతప్పులు పూర్తి కాలేదా? సర్వశక్తిమంతుఁడు గూడఁ గాలము కూడినప్పుడే దుష్టశిక్షణకుఁ గడంగినట్లు కానవచ్చుచున్నది. ఉదా॥ శా॥ వేధోదత్త వరప్రసాదగరిమన్ వీఁ డింతవాఁ డై మిమ్ము బాధఁబెట్టుచు నున్న .....
.....నేసాధింపన్ దటిగాదు.....మీఁదటన్ సాధింతున్

(సప్తమస్కంధము -- భాగవతము)

౪౪ వ పద్యము. రాముఁడై - రాముఁడవై, ఎంతచేసినను నరులను సంతుష్టి పఱచుట దుర్ఘటమని రామావతారమున నిర్ణయించినవాఁడ వగుటచే గృష్ణావతారమున సాధువులగు గోవులతో సహవాసము చేయుచుంటివా యని భావము.

౫౨ వ పద్యము. మూర్ఖుండవఱుకున్ - శిశుపాలుఁడు శ్రీకృష్ణుని నిందించుట తల పడిపోవుట కారణముగా నాగెనే కాని తల యుండినచోఁ దిట్టుచునుండువాఁడే యని ధ్వని.

"రాత్రి రేవ వ్యరంసీత్" రాత్రి విరమించెను గాన సీతారాముల సర్మసంభాషణము ముగిసెను గాని లేకున్న జరుగుచుండెడిదే.

"కరణ మేల తినఁడు కడుపులో నున్నప్డు తల్లిమాంసమన్న దానిపైన
దయకలిమినిగాదు దంతాలు రామియే కారణంబటంచు ధీరులండ్రు.

౪౪ వ పుట.

వంశమనఁగా వెదురు – ధనుస్సున కుపయోగించునదియే శ్రీరామునిచేత నిలిచి చెప్పినట్లు శిక్షపొంది రామబాణమని ప్రసిద్ధి గాంచినట్టి వంశములోఁ బుట్టినదగుటచే మురళిని (వెదురుగొట్టమును) శ్రీకృష్ణుఁడు చేపట్టి లాలించుచున్నాఁడనుట. ఇందలి యర్థాంతరన్యాసము మనోహరము. మొదట శిక్షకులొంగినవారే లాలింపఁ బాత్రులు గాని శిక్షకు లొంగని వారు లాలింపఁదగరు.

౯ వ పద్యము. పాశ్వావరణము – ఊత్తరీయము – నా హృదయమున నీవు ప్రవేశించినచో నేను గనకమ్మ నగుటచే నీపుఁ బ్రావరణ మగుదును. నీవు కనక చేలుండ వగుదు వని భావము.

౯ వ పద్యము. మహనీయుల సాహస మెంతురు గాని పామరులు వారి మాహాత్మ్యము గ్రహింప లేరనుట. నిరూపము – నీ స్వరూపము, నిర్‌రూపము – నీరూపము, రూపము లేకుంట యెఱుంగలేరు. నీరూపము ఇది నీరంధ్రీయువంటి ప్రయోగము.

౧౦ వ పద్యము: గోపికలను సనకాదుల నొక్క–తరగతిలోఁ జేర్చుటకుఁ గారణము గోపికలుగా నున్నవారు తొలుత బుఃషులే యని యితిహాసము.

౧౧ వ పద్యము: "యత్ర యోగేశ్వరః కృష్ణః" యను శ్లోకము నిచట నన్వయించుకొనునది. యాగసంరక్షకుఁడను కీర్తి శ్రీరామునకుఁ జెందినది. విశ్వామిత్రుఁడనుగ్రహింపఁబడినవాఁడు పోలె నున్నాఁడు. భారతమునఁ గీర్తి కిఁటిది. కృష్ణుఁడు కేవలము బండితోలువాఁడు. గురుశిష్యుల మర్మము గురుశిష్యులకే తెలియును గాని భేదబుద్ధి గలవారు పెద్దలజాడ లెఱుంగలే రనుట.

౧౩ వ పద్యము: "కృష్ణ" యను పేరున్ననియంచు, పాండవియంచుఁ గూడఁ గానవచ్చుటచేఁ దన పేరుగలవారియందుఁ దన కభిమానము. సభిలో నొకనాఁడు "ధర్మరాజు సోదరుల భక్తిగొప్పదా? శ్రీరాముని సోదరుల భక్తిగొప్పదా?" యను విచారణ వచ్చినప్పుడు శ్రీకృష్ణరాయలవారు "పాండవుల మైత్రి గొప్పదన్నారఁట. అచట వింజామరము వీచు చాకలివాఁ డొకఁడు "మహాప్రభూ! అవతారము మాటి నను నభిమానము మాఱులే" దన్నాఁడఁట. ఈ కథ నిందుఁ బొందుపఱుపఁదగును.

౧౪ వ పద్యము: "వెన్నల వెన్నెలన్ బసుల" యని చదువవలెను. రెండును వెన్నలయని యచ్చు తప్పుపడినది.

౪౫ వ పుట

౧౭ వ పద్యము చల్ల చేసితివి – చల్లఁబడునట్లు చేసితివి, చల్ల చేసితివి, మథిం చితివి కలంచితివి యని యర్థద్వయము చెప్పుకొనవలయును.

౧౯ వ పద్యము: పరిమదారత్నములఁ – మహర్షుల – గోపికా రూపమును ధరించిన మునులను వేంగమ హృత్కైరవసోము – వేంగమ యను యోగినిహృదయ మను కలువను వికసింపఁజేయు చందు(డు శ్రీ కృష్ణుఁడు.

సుధానాము – అమృతపాయమైన నామముగలవాఁడు – వేంగమకై శ్రీకృష్ణ పరమాత్మ తానే వచ్చి ప్రబంధము రచించెనని ప్రతీతి. శ్రీ జయదేవుఁడు, పోతరాజు మొదలగు భక్తులనుగూడఁ బరమాత్మ యట్లే యనుగ్రహించె నని యితిహాసము.

౧౯ వ పద్యము: పిల్లవానితోఁ బాటు వాని యాటలకు వినియోగపడు గిలక పండ్లు, బంతులు మొదలగునవి తెచ్చునట్లు నికుఁబ్రీతుమైన యమునాదులు నేఁదేఁజాలను.

౨౩ వ పద్యము: వశుల్ – జితేంద్రియులు.

౨౪, ౨౫ పద్యములు: "వారి చరిత్రి వ్రాయ మొదలుపెట్టిన భారతాలు భాగవతాలు నగు" నను లోకోక్తి నిం దనుసంధానము చేయవలయును.

౨౯ వ పద్యము: రమ్మనివాగిన బవరాలు– శ్రీ రుక్మిణీదేవి. తొల్లింటి భక్తులకై నిజెంతో శ్రమపడవలసివచ్చినది. నాకు నీ ధ్యానము మాత్ర మొసంగినఁ జాలుననుట,

౩౧ వ పద్యము: శృంగారసన్న్యాస దీక్షలు – శృంగారముఖలె బాహ్యార్థమునఁ దోఁచుచున్నను, నిందు బ్రతిపాదింపఁ బడినది యుత్తమాధికారికిం దగిన తీవ్రసన్న్యాసమే యని యెఱుంగఁదగును.

౩౨ వ పద్యము: "ఒక్క–రాత్రియే జననంబు నొందినాము" అని చెప్పవలయును. అచ్చులో యతిభంగమైనది. బాదరాయణ సంబంధము— ఇంటికి వచ్చిన యతిథి తన భర్తచుట్టమని భార్యయుఁ, దనభార్య చుట్టమని భర్తయు ననుకొని గౌరవించి వానికి భోజనము పెట్టుచు వచ్చిరి. దంపతుల యేకాంతంబున నాతఁ డుభయులకు బంధుఁడు కాఁడనియు, వంచకుఁడనియుఁ దేలినది. అంతట "నీకు మాకు నేమి సంబంధ" మని యింటివా రడుగఁగా మీ దొడ్డిలో బదరీవృక్షము (రేగుచెట్టు) న్నది. మేమువచ్చిన బండికి రేగుకట్టచక్రము లున్నవి గాన మనకు బాదరాయణ మునియెనఁట. అందుచే లోకమున నేదేనియున్నదో లేనిదో యొక స్వల్ప సంబంధము గల్పించుకొని బాంధవ్యమును బ్రకటించుట బాదరాయణసంబంధ మనఁబడుచు వచ్చెను. వైదిక ముగాఁ గనకకవయిత్రి జన్మదినము, గనకచేలుని జన్మదినము నొక్క–టియే యగుటచే నిదియే బాదరాయణసంబంధ మని గ్రహించి న న్నుగ్రహింపుమనుట. అదిగాక "వ్యాసో నారాయణో హరిః" యనుటచే వ్యాసునకుఁ గృష్ణునకు నభేదమగు సంబంధము. అదిగాక– వ్యాసునకుఁ గృష్ణుఁడని పేరు. ఆతఁడు నీ చరిత్రము వ్రాసినాఁడు. ఆ చరిత్రి భిక్షురాలనగు నేను చదివినదానను. వ్యాసుఁడు బాదరాయణుఁడు. నీకును నాకును నడుమ బాదరాయణసంబంధము కలదనుట మహాప్రౌఢమైన యర్థ మున్నది. ఇట్లు కవయిత్రికిఁ గుమ్మటి వైవానుగ్రహమని యెఱుంగఁదగును.

48 వ పుట.

3ద వ ప. తక్కిన యవతారములవలెనే ప్రత్యేకకృత్యమునకై రాకపోవుటయు నాశ్రితుల కనురూపముగ సంచరించుటయే కాని తన కెట్టియభిమానము లేకపోవుటయు నెందును వాసనలేక తత్త్వమూర్తియై యర్జున కుపదేశించుటయు సర్వధర్మములు పరిత్యజించి నా శరణము బొందుడని తా నుపదేశించినయట్లు తానును సర్వ ధర్మ కర్మ పరిత్యాగము చేసిన యవధూతస్థితిలో నుండుటయుఁ బట్టిచూడ శ్రీకృష్ణపరమాత్మ యవతారములోఁ బరిగణనము సేయఁబడలేదు. "విష్ణో ర్యేన దశావతారగహనే క్షిప్తో మహాసంకటే" దశావతారము లనునరణ్యమున విష్ణుమూర్తి సంకటపడినట్లున్నది' త న్నేకర్మమంటని బ్రహ్మనై యున్నమూర్తి కృష్ణమూర్తి.

"మూర్తిత్రియాత్మకృష్ణో జై పృథగస్తి కోఽ ప్యవికృతః. సచ్చిన్మయోనీలిమా'
అవతారాణా మంతర్యామి పరివర్తకః కృష్ణః. —శ్రీ శంకరః

8ర వ పద్యము. శబ్ద స్పర్శ రూప రస గంధములను పంచేంద్రియములద్వారా పరిపంచమునఁ గాంచి యాత్మ నిన్నుఁ గాంతు —అనఁగా బ్రపంచమునే నిన్నుఁగా గాంతును. " హరియని సంభావించును" అను భాగవతవచన మిట ననుసంధేయము.

8ఓ వ పద్యము.

అంతరంగైక్య ముభయులకుఁ గలదు. అది యందఱకుఁ దెలియదని బహిరంగ ములయందలి నిభేద మొండొరులు వస్త్రములు ధరించుటచేఁ బోఁగొట్టిరి.

8ర. సకల బంధుఁడవుఁ గృపాసముద్రుఁడవునైన నిన్ను నుజ్ఝించి యీ పాపి, బాంధవులు హితులను మోహపాశముచేఁ గట్టఁబడి సంసారమను కూపమునఁ గూలుచున్నాఁడు. అట్టి విపద్దశనుండి నన్ను రక్షింపుము.

8ఒ. సాధుసంతానదైత్యారి—సాధువులను కల్పవృక్షములకు వసంతర్తువై వికాసము కలుగఁజేయువాఁడు. పుష్పవన్నేత్రమిత్రుఁడే — పుష్పవంతులు నేత్రములుగాఁ గలవాఁడు. అట్టివానిని స్తుతించుచున్నానని యర్థము. పుష్పవంతులు – సూర్యచంద్రులు.

8ఱ. బంధుభారతిగలవారికి భగవంతుఁడు గానరాఁడు. భగవత్సాక్షాత్కారముగలవారికి బంధుభారంతి యుండదు.

8ఴ. మిత్రునికుఁ బుత్రమరణము గల్పించిత్రివి – ఆ కడుపుమంట చల్లార్చుటకుఁ గవ్వము కీరింది మజ్జిగ నిచ్చితివా? తాను గవ్వపుఁగొండను మోచినవాఁడగుటచే బోధామృతము నిచ్చితివా యని ధ్వని.

9ం. 'అనన్యుల్ గారె నీ వారహో' "నన్నె కాని యన్య మెన్నఁడు నెఱుఁగని వారి విడువ నెట్టివారినైన" అనుపద్యార్థ మిచ్చట ననుసంధేయము.

9ఒ. పరిపంచము నీవై తోఁచు – అఖండమైన దిక్కు ఒక్కటయ్యును వృక్షమో స్తంభమో ఆధారముగఁ జేసికొని దశదిక్కు లేర్పడినట్లు బ్రహ్మమునందు

అహం భావముచే భిన్న భావము లేర్పడు చున్నవి. అయ్యహం భావము పోయిన నంతయు బ్రహ్మముగనే తోచునని యిందలి భావము.

ఉ3. ఇంచుఁ గవయిత్రి యాత్మ నివేదనమున్నది. "పుట్టితి" సర్వజనసామాన్య మైన జననము కలిగిన పిదప గురుండు పరిబోధ మొసంగువఱకుఁ జెప్పఁదగిన విశేషము లేమియు లేవనుట అ గురు పరిబోధమున మోక్షసత్పథము గల్గుఁగావున దానిని గట్టిగ నిలుపుమని ప్రార్థన. జననముతోఁబాటు మరణ మనివార్యమైనచో "ప్రమాదం వై మృత్యు మహం బ్రవీమి" అను సనత్సుజాతీయభాష్యము ననుసరించి యట్టి ప్రమాద ముఖమునఁ బడనీయకుమని భావము.

కవితానుభవము

52 వ పుట.

౧ వ పద్యము. కలవారలకు – డబ్బుకలవారలకుఁ గవితానుభవ ముండదనుట.

53 వ పుట.

౨ వ పద్యము. ఘూకని-ఘూకమను పక్షి -గుడ్లగూబ, అల్లో శకవి- కాకమను పక్షి.

3 వ ప. కవిచేతఁ బుసవేది కలదనుట.

౪ వ ప. కృష్ణరాయఁడు, పోతరాజు, శ్రీనాథుఁడు, భీముకవి, పిల్లలమఱ్ఱి పిన వీరభద్రకవి అల్లసాని పెద్దన మొదలగు మహాకవులు ఆయా గణనముల కుదాహరణము లగుదురు.

ఈశుఁలౌటచేన్ – సమగ్రులగుటచేత, తత్పరులు – ఋషులగుటచే బ్రహ్మ తాదాత్మ్యము నొందినవారు.

౫ వ ప. గుహాపృత్తులు-మనసులోని యోజనలు, 'రవి గాననిచోఁ గవి గాంచునేఁ దా'.

ఈశుతోనైన — "ముదియంగా ముదియంగ".

"మోక్షం బిచ్చిపొమ్మన్న నీ శ్రీభాండారములోఁ గొఱంతపడునా శ్రీకాళ హస్తీశ్వరా!"

"కదలు మిటమాని దివిజగంగాధవాని" కవికిఁ జాలినమిత్రుఁడు — ఆప్తుఁడు సూర్యుఁ డనిధ్వని.

54 వ పుట.

౧ వ పద్యము. పురి.—చెన్నపురి.

౨ వ పద్యము. త్రికాలములయందు మాఱకుండునది సత్యము. "సత్యం మబాధ్యమ్ బాధ్యమ్ మిథ్యా" అట్టి సత్యము బ్రహ్మపదార్థ మొక్కఁడే.

3వ పద్యము. వాగీశుల్ కవుల్ - ఆంధ్రకవులు కేవలము పద్యము లల్లువారు మాత్రము కారు. దేవాసుర గురువులగు బృహస్పతి శుక్రాచార్యులతో సమమగు మత్ప్రాగల్భ్యము గలవారనుట. విద్యారణ్యులు శాయన మాధవాచార్యులవారు. ఇట నరణ్యశబ్దము సన్న్యాసుల కుచితమగు బిరుదము, రాయ లిచ్చురు — కృష్ణ రాయలు, పండితరాయలు. ఒకడు విద్వాంసుడై ప్రభుడైనవాడు. ఒకడు విద్వాంసులలోఁ బ్రభుడైనవాడు. భాస్కరరాయలు, త్యాగరాయలు మొదలగువా రెందఱో కలరు. త్రిలింగదేశమున సంగీతముకూడ యోగులచే నిర్మింపఁబడినది. ఉదా: త్యాగరాజయోగి కృతులు, నారాయణతీర్థుల తరంగములు.

4వ పద్యము. దానవ డింభకుఁడు – ప్రహ్లాదుఁడు.

5వ పద్యము. కవుల కాలనిర్ణయమునకై వివదించుటకంటె వారి కృతుల లోని భావమును గ్రహించుటమేలు. చవాకు లవాకులు – వ్యర్థప్రలాపములు.

(జాతీయము)

8వ పద్యము. విష్ణుల సేవయే సిద్ధిప్రదము — ఆదిమాని దేశకాలము లను కూలింపలేదను వారభములు.

9వ పద్యము. ఆయువే అన్నము నొసంగునని పెద్దలు భరతఖండమునఁ దమ యోగక్షేమములు పరమేశ్వరునకు వదలి తాము స్వధర్మనిష్ఠులై యుందురు. నేఁ డా ధైర్యము తగ్గిపోయినదని సూచన.

10వ పద్యము. పరమార్థశూన్యమైన చదువులు, సంపదలు, యుద్ధకౌశలములు పడమటిదేశములవారికి ఆనంద మొసంగఁజాలెను. ఆ సుఖము బహుదుఃఖమిశ్రమే. అచట స్త్రీలు పురుషద్వేషిణులై, పురుషులు సంసారభారము నొల్లక తిరుగుఁ బోతులై నిమిత్తమాత్ర ప్రసక్తులు కలవారై యుండుటయే మిగిలె. తూర్పుదేశమున ఋషులు కనిపెట్టిన ధర్మములే సుఖప్రదములు.

11వ పద్యము. ఇరుబాసలు – సంస్కృతాంధ్రములు – మూలము చాలులేని యుద్దండులు. సంస్కృతము తెలియక సంప్రదాయము తెలియక యుండువా రని భావము. ఇది జాతీయము. వీరి దండకములు. ఇది పరిహాసోక్తి. పామరరంజకంబు లగు గంభీరోపన్యాసము లని భావము.

12వ పద్యము. సూరులు – పండితులు. ప్రధానపరిశోధన – ప్రకృతిని బరిశోధించి తత్ప్రవర్తకుడగు పురుషునిఁ బరమేశ్వరు నెఱింగిరని, శూరులకు – ఇది పరిహాసోక్తి. ఇప్పటి పరిశోధకులు ప్రధానవిషయముల విమర్శింపఁజాలక యప్రధానములగు దేశకాలాదుల విమర్శనలతో గొప్పవా రగుచున్నారు. వారిని వారింపఁగల విద్వత్ప్రభువులు లేకపోవుటయే కారణము.

13వ పద్యము. "వీండనుమాట" దీర్ఘాక్షరము మీఁద బిందువు నన్నయ నిషేధించుటయు, వీండు ప్రయోగము నన్నెచోడుఁడు తన కుమారసంభవమున వాడు

టయుఁజూడ నొక విమర్శకుఁడు నన్నయ్యకంటెఁ బ్రాచీనుఁడు చోడుఁడని పెద్దసిద్ధాంత మును బ్రతిష్ఠించి సాహిత్యలోకమునఁ బెద్ద కలగుండు పెట్టెను. ఈ ప్రమాదము త్రిలింగ సాహిత్యలోకమును ముప్పది సంవత్సరములుగా నలయించు చున్నది. నన్నయ దీర్ఘము మీఁద బిందువు వ్యాకరణమున నంగీకరింపలేదే కాని లోకమున లేదని చెప్ప లేదు గదా! దక్షిణదేశమున శూద్రు లందఱు నేటికిని కోంతి వచ్చినది, లేంత కాయ, పాంత బియ్యము, పేండ, చేంట మొదలగు ప్రయోగములు చేయుచున్నారు. వీ రం దఱు నన్నయ్య కేల ప్రాచీనులు కాఁగూడదు? ఇట్టి చర్చ దండుగ. ఆయుఃక్షయ మునకు హేతువు.

56 వ పుట.

౧౫ వ పద్యము. ఆగ్రహము – తమతమ సిద్ధాంతములందు సనఁగా నూహ లందుఁ బట్టుదల యభిమానము పరిగ్రహశూన్యములు – శాస్త్రములయొక్క– నూత్రము లకుఁ గట్టుబాటులకు లొంగని మాటలు. శిష్టులపై, విగ్రహము – యుద్ధము. పరివీ ణులు. ఇది పరిహాసోక్తి. ఇట్టి వారికే నేఁ డాచార్యపదవి. ప్రభు పరిగ్రహము కలిగెననుట.

మంచి మాటలు.

చెన్న రాజధానిక శాశాల

౫వ పద్యము. ఎంచకుంటకంటె మంచిలేదు. హరిమయమై జగముండుట నిది మంచి యిది చెడ్డ యని యెంచక యంతయు హరిమయ మనుకొనుటయే నిజ మునకు మంచి యని భావము.

౫౪–౫౯ వ పుట.

౧౫ వ పద్యము. ఇందు గురుని యావశ్యకము సూచింపఁబడినది. నేటి కాల మున వ్యాపారప్రకటనములె లెక్కలనానారూపములతోఁ జిత్రించుటకుఁ బ్రకటించుటకుఁ బరమప్రయోజన మెక్కఁడేది చూచి యాకర్షింపఁబడి వస్తువును గొనునో యనియేకదా! అట్లే ప్రాచీనులు సర్వస్వలములయందుఁ బాటలు, పద్యములు, చిత్రములు, శిల్పములు పరమార్థబోధకములు రచించుట యేనాఁ డెవ్వఁడు దేనిచేత నాకర్షింపఁబడి కృతార్థుఁ డగునో యనియే.

70 వ పుట.

౧౭ వ పద్యము. మామిడిచెట్టుయొక్క– యుత్తమఫలము పండ్లుగాని నీడ కాదు. ఈ పావన భరతఖండమునఁ బుట్టినందులకు నుత్తమఫలమగు తపస్సును బొందక జీవితమాత్ర క్షుద్రప్రయోజనములతోఁ దృప్తిపడి నిష్ప్రయోజనములు నాయాసకరములునగు మబ్బునీడలకై పరుగెత్తవచ్చునా?

71వ పుట.

౨౨వ పద్యము. ఛందస్సు పాదము లనియు కావ్యము ముఖ మనియు వాగీశ్వరి వర్ణింపఁబడినట్లు ''మంతవ్యమ్'' – మననము చేయఁదగినది. ''ఆత్మా వారే..... మంతవ్యః''అన్నట్లాత్మధ్యానము సేయక చిత్తమునకు సంక్షోభముగలిగించు పుస్తకములు వినఁదగినవని యచ్చునఁ గూర్చి పఁచిపెట్టుచుందు రనుట.

72వ పుట.

౨౪వ పద్యము. భరతఖండ సంస్కారములు సంప్రదాయములు సత్కళలు కాలప్రవాహమునఁ బడిపోవుచున్నవి. నేఁడు పెద్దటేకము వహించుచుఁ బత్రికలలో ప్రచుర మగుచుండువారల కీవిషయము పట్టదు. ఆర్యవిజ్ఞానము నిల్వంజెట్టఁగోరు వారలకుఁ బ్రభావము చాలదు.

73వ పుట.

౨౫వ పద్యము. కావ్యమందు రసములు భోగ్యములు కాని లోకమున దుర్భరములు నేహ్యములు. చంద్రమాఁ దుఃఖమును నాటకమున రూకలు కర్చుపెట్టుకొని పోయి చూచును గాని లోకమునఁ బుత్రవియోగముచేఁ దుఃఖపడు తల్లి నొక్క– నిము సము చూడలేఁడు. లోకమందుఁ బీడఁగాఁదోఁచునవెల్ల కావ్యమునఁ గ్రీడగాఁ దోఁచును. ధాతసృష్టి సుఖదుఃఖనిశ్రితముగాని కవిసృష్టి 'హ్లాదైకమయీ' కేవల మానంద జనకమే యని యాలంకారికు లనిరి.

75వ పుట.

౧౪వ పద్యము కట్టలో నది యెప్పుడేనిఁ బొంగి పారలినను సర్వ సాధారణముగాఁ దటిని (యొడ్డులుకలది) యను శేరుతో గట్టుల నడుమనే పాఱుచుండును గదా! అట్లే మహనీయుల కవిత శాస్త్రనిబంధనలకు లొంగియే యుండును. ఎప్పుడైన మీఱినచో నది యార్షమని మహాకవుల నిరంకుశత్వమని యందురు. కుకవుల కవితలు శాస్త్రనిబంధములేక వానవఱదలవలె నన్నిటిని ముంచివేయుసు గాని యెవ్వరికి సంతసముఁ గూర్పవు.

76వ పుట.

౯వ పద్యము. ఆసురసంపదల్ – రాక్షస సంపదలు. ఆ సురసంపదలెల్లఁ గల్లఁగా – దైవీ సంపదలెల్ల నాశనమగునట్లు.

78వ పుట.

౩౪వ పద్యము. కొన్ని పత్రికలు పరిచారము లేకున్నను దమ యిన్నచోటనే తమ నోటి కందిన వానిని గఱచి మిరిగును. అట్టివి కొండచిలువలు. కోడెత్రాచులు చకచక పరిచారము చేయుచు నిరుపరిక్కలఁ దమ నోటి కందిన వానినెల్లఁ గఱచుచు నిందించుచుండు పత్రికలు. సహస్రముఖముల – బహుముఖముల విజృంభించి ధర్మము నన్ని వైపుల నాదుకొను త్రిలింగవంటి పత్రికలు ఆదిశేషునివంటివి.

80 వ పుట.

౬ వ పద్యము. శూరత్వము చేత నీతిచేత రాజ్యములు వచ్చునుగాని హిందీనేర్చుకొని కూర్చున్న రావు. కొత్తసంసారమునకు ముందుగా నుప్పు బస్తాలు కొని కాలువ యొడ్డునసేపెట్టి యింటికి వచ్చెనట. ఆ రాత్రి వాన కవి యన్నియుఁ గటిగి పోయినవి. స్వభాషను మఱచి సంస్కృతముఁ దోసి రాష్ట్రముకొఱకు హిందీమాత్రము నేర్చుకొని కూరుచుంట యనుచితమని భావము.

౯ "స్వస్థాన వేషభాషాభిమతా స్సంతః" అని నన్నయ్యభట్టు నూత్రము. ఇప్పు డా దేశభాష లేదు. దేశపువేషము లేదు. రాజకీయావసరములంబట్టి యేవేసము వేసినను మనసున స్వధర్మాభిమానము మానని గొప్పవా రచ్చటచ్చటఁ గలరు.

౧౦ వ పద్యము. పైకి వైదిక వేషము కలిగియు నందు విశ్వాసములేక తమ బాలకులకుఁ బరభాషలు నేర్పి వారు పరవేషముఁ దాల్చి ధనము సంపాదించుచుంటఁజేసి మనసులోఁ బొంగుచుండువారు పరిహాసాస్పదులు. స్వధర్మమునకు శత్రువులకంటె నపకారులు.

౧౧ వ పద్యము. పాశ్చాత్య విమర్శనూత్రములనుబట్టి మన శాస్త్రములను బరిశీలించుట తప్పు. ఈ తప్పుదారిని బోవువారి కందుఁ బరమార్థము కనఁబడదు. ఆ కారణంబున నెట్టి వ్యాఖ్యానములు సేయుదురు. ఈ పిచ్చి వ్రాతలకుఁ బొంగిపోవు పిచ్చివారలు పెద్దలఁ జొక సేయుదురు.

83 వ పుట.

౪ వ పద్యము. వేయికరముల - వేయిమంది చేతులలో రవీందుని పొత్తము లుండుటచేఁ బొక్కపిచ్చుముల రవీంద్రకవీందుని కష్టమయము లేదనుట.

85 వ పుట.

౧ వ పద్యము. తులాధారుఁడు - తులతఁడు వైశ్యమని. స్వధర్మానుష్ఠానముచే సర్వజ్ఞుఁడైనవాఁడు. భారతమున నితని కథ యున్నది. 'జాజాలి' యను ఋషి యీతని వలనఁ దత్త్వబోధ పొందెను.

86 వ పుట.

౧ వ పద్యము. దూరదృష్టితో దేశక్షేమ మెట్లు కల్గునో యని విచారణ సేయువా రరుదుగ నున్నారు.

౨ వ పద్యము. ఎంతగాఁ బడమటిదేశము ననుకరించినను బ్రయోజన మేమియు లేదని తాత్పర్యము.

3 వ పద్యము. బొంబుల భయమునకు ముక్కులు మూసికొని బొక్కలలో దూరుమని ప్రచారమే కాని యే కాంతమందుఁ బరమేశ్వరానుగ్రహమునఁగోరి ముక్కు మూసికొనుట-ప్రాణాయామము చేయుట-మంచిదని యెవ్వరును జెప్పరుకదా!

౪ వ పద్యము. లోక మంతయు వ్యతిరేకమైనను దేశికుని యాజ్ఞపై నిల్వఁ బడుట ధీరత్వము.

87 వ పుట.

౯ వ పద్యము. అవధానులు — పండితరాజ బిరుదముచే దంటు సుబ్బావధానులుగారు ది 10-11-1940 వ తేదీన విజయనాడమహాసభలో సత్కరింపఁబడిన నాఁడు కవయిత్రి చెప్పిన పద్యము లివి. పద్యమాలయందు నిరూపింపఁబడిన సులక్షణములకు లక్ష్యమని సూచన. ఆనాఁటి మహాసభలో నవధానిశిరోమణి సాహిత్య స్థాపక కాశీ కృష్ణాచార్యులవా రిట్లు చెప్పియున్నారు.

ఉ. దంటుకులాబ్ధిచంద్రుఁడవధానిపదాంకితుఁ డాంధ్రదేశపుం
బంట కవీశ్వరుండు నవపండితరాయఁడు సుబ్బనార్యు మీ
వంటి రసజ్ఞు లీ విజయవాడ మహాసభ సత్కరింపఁగాఁ
గంటను గాంచి సంతసము గాంచఁగవచ్చితి నిడకిత్తఁడీ.

89 వ పుట.

౧౧ వ పద్యము. ఇప్పటికే జాతిలక్షణములు చాలవఱ కదృశ్యములైనవి. పాశ్చాత్యభావ సముద్రమునందు మునిఁగి యన్నియు నదృశ్య మగుచున్నవి. జాతి లక్షణము లెన్నో నిలుపఁదగినవి యుండఁగా వానిపై లక్ష్యముంచక యెంత సుగుణ సంపద యెంతశాస్త్ర మెన్నికలు మునిఁగిపోవుచున్నను గోఁతిపట్టుగా వ్యవహారమే పట్టుకొని ముందఱిచేటు గానలే రనుట.

కోఁతిపట్టు — విడువఁదగిన సమయమందును వివేకములేక విడువనిపట్టు.

90 వ పుట.

౧౨ వ పద్యము. గురుమథనంబునం బడి-గురుసన్నిధానమున శుద్ధజీవ మలినజీవుల రాపిడి యను మథనమున రాలిన జ్ఞానమను అగ్నికణమున భక్తియను గాలితో నగాది పెద్దదిచేసి ఆ పెల్లుగున నిర్మింపఁబడిన దీ హంసనిజయాఖ్యనాటకదీపము. రాధాకృష్ణపండితుడు త్రివిక్రమునివలె నొకయడుగు పాశ్చాత్యగోళార్ధమున నొక్కయడుగు పశ్చిమభూగోళార్ధమునఁ బెట్టుచు మహోన్నత వీథి సంచరించుటచే ననఁగాఁ బ్రపంచమంతయు వ్యాప్తికిలిగియుండుటచే నట్టి మహోన్నతపురుషుఁడు ఈ దీపమును జేతఁ బట్టుకొనిన లోకమంతకు పెల్లుగు వ్యాపించునని భావము. అనఁగా నిగ్రంథమున కుపోద్ఘాతము వాక్యమునిమిత్తమున నెల్లెడలఁ దత్ప్రచారమునకుఁదోడ్పడవలయుననుట.

93 వ పుట.

౩వ పద్యము: వక్తలకు శ్రోతలకుఁ దెలియని వేదాంతమని పాశ్చాత్యదేశపు వా రనుకొందురు. వక్తల కనుభవములోనుండి శ్రోతల కనుభవములోనికి పచ్చినది తత్త్వ మనియు గురు బోధలచే జీవత్వము పోగా జీవుఁడే పరబ్రహ్మమని యిచ్చటి పెద్దలు నిరూపింపఁ గలరనియుఁ బ్రపంచ మంతయుఁ బాటఁదగుఁ దని భావము.

౬. ధర్మవృక్షమునకు వేదములు మూలము. శాఖలు తర్క-వ్యాకరణాదులు. వర్షము వలె వీనిని బోషించువాడు లేడు. పిండెలు పడుచుండగనే - కోతులు-"స్థిరచిత్తము లేనివారలు. పడమటి గాడ్పులకుఁ జెట్టే కదలిపోవు చున్నది. ఇట్లున్నను మొగలి పొగడ మొదలగు పూవులవలె, లతాంతములు- పూవులను బోలిన వేదాంతము, వాడ కుండ నీదేశమున నిలిచియున్నది. అనేదాంతవేత్తల సాన్నిధ్యంబునఁ దద్వాసన మబ్బిన రాధాకృష్ణ పండితుఁడు, వాడల వాడల-దేశదేశముల వేదాంతవాసనఁ బర్వచేయఁగలఁడనుట.

౭. పరదేశములకుఁ బోయి గౌరవములఁ బొందువారు స్వదేశమునను౦డి యెన్నఁడు పరదేశమున నడుగుపెట్టని దీక్షగల మహావిద్వాంసుల నచటఁ గీర్తించుట ధర్మము. ఇక్కడ నున్న పెద్దలవద్ద నేర్చుకొని కొంచెముతోఁ బరదేశములయందుఁ పెద్ద గౌరవములఁ బొంది తిమ ప్రఖ్యాతికి హేతుభూతులయిన పెద్దల స్మరింప కుండుట ధర్మము కాదని సూచన. ఇటఁ బండితరాయుల శ్లోకము "లీలాలుంఠిత" యనునది సమన్వయించుకొనవలెను.

౯-౮. ధర్మబీజము నిల్పువారు- నట్టి పండితులఁ గళాకోవిదులఁ బోషించు రాజులు - స్వధర్మమును బ్రతిపాదించు సద్గ్రంథములు రచించు కవులు ధీరులు - వారే ధన్యులు - తక్కినవారు పొట్ట పోసికొనువారు.

౧౨-౧౩. పొటప్రక్కనున్న చెట్లకుఁ, దాటిచెట్లకైన లెక్కయున్నది గాని పండితులకు శిల్పులకు లెక్కలేదు. ఇతర జనాభాతో పాటు వీరికి లెక్కనెత్తినచో గ్రమ క్రమమున సంఖ్య క్షీణమగుటఁ గాంచినచో గుండెపగులును. గతించినవారి స్థాన మున నుండఁదగిన పండితులు ప్రభవించు వసతినిఁ గలుగఁజేయు ప్రభువులు లేరు. సంప న్నులు పైవారియొత్తిడిచే దానము చేయుదురే కాని గుణ మెఱిఁగి యవసరమునకనిపెట్టి చేయరు. అడకలిగొన్న వాని కత్తెర రాచినట్లు లౌచితి యెఱుంగని దానములు వ్యర్థము లనుట. "దానం యదవసరే దత్తమ్".

౧౦౦-౨౩. ఆధీతి, బోధ, ఆచరణ, ప్రచారణములలో నితరుల సాయ మవ సరము లేనివి - అత్మాలంబనముచేతనే జరిగినవి ఆశ్రయించి గురువులయొద్ద జదువు కొనుట, యాశ్రయించిన వారికి బోధించుట, యథాశక్తిగ నాచరించుట జరిగినవి. ఇఁక సాగవలసిన ప్రచారమునకు సంపన్నుల సహాయము గావలయును గాన శ్రీ త్రిలింగ పీఠమున మే మొనరించు ప్రచారమునకుఁ దోడుపడుఁడని ప్రభువులకు సూచన.

౧౦౨-౨౫. కొమ్మలపై నాడు కోతులవంటి చపలచిత్తుల నగ్రస్థానములఁ బ్రభు మందిరముల సన్మానముచేసి, రాజులచే సన్మానింపఁదగిన పండితులను శిల్పులను బిచ్చ మెత్తుకొనుటకు వీధులలోఁ దోలు దుష్కాలము వచ్చినది. ఇంటి పట్టులు దీపము లేని దిబ్బలు కాకుండ నేకళ యెఱిఁగిన పండితుని యింటిపట్టున నా కళాపరంపరను నిలఁబెట్టు పండితుని నిల్వఁబెట్టఁ గర్తవ్యము. అట్టి పని చేయులేకపోయినను నోటినిండ నా మాట పడిమంచి యనరాదా?

౧౦౪-౨. "బ్రహ్మధానములం బరిరక్ష సేయుఁడీ" గృహములోఁ బ్రహ్మధానము అనఁగా నెయ్యి, బియ్యము. ధర్మ సంస్థానములందుఁ బ్రహ్మధానము లనగా, శ్రుతి, స్మృతులు, శూరులు, ధీరులు, పండితులు, శిల్పులు. దస్తు శిస్తు లెవరు పుచ్చుకొన్నను దేశమున విద్యల విత్తనములు దేశస్థులు ప్రభువుల సహాయ మున్నను లేకున్నను నిలుప వలెనని భావము.

౧౦౫-౧౫. పాశ్చాత్యనాగరకత యను గాలిదుమారము పడమటినుండి వీచు చున్నది. ఆందఱుఁ బడమరి మొగంబులై నడచుటచేఁ గన్నులఁ దుమ్ములపడి, దారులఁ గానకున్నారు. వెనక్కు-మాటలు వినరావు. ఎదురుగాలికిఁ బోవువారికి వారి వెనుకవా రెంతక్కేకలు వేసి చెప్పినను వినరాదు. పూర్వులు పెద్దలుచెప్పు మాటల నాధునికులు పాశ్చాత్యవ్యామోహంబున వినరనుట. కడసుము సుగమము.

౧౧౪ - ౬. తోఁచిన క్లిల్లఁ జేయంగఁ జూచు నొకఁడు

౧౧౫ - ౯. తోఁచినటు చేసి చెడియె ముక్ దొవల తోఁడు. ఈ రండు పద్యములు కలిపి చదివినచో భావము స్పష్టపడును. తోవల తోఁడు-చంద్రుఁడు. తా రా శశాంకమే యిట ననుసంధేయము.

౧౧౮ - ౧3. "పశువులను జేయు రప్యనుపద్ధతులు" ఈ పద్యమును ౧౧౬వ పుటలోని 13 వ పద్యముతోఁ జదివిన భావము స్ఫుటపడును. "పసులమంద గాక ప్రజల మాఁక".

౧౧౮ - ౬. వాతపిత్తశ్లేష్మములు- వికారమును జెంది జ్వరాది రోగములను గలిగించు, సత్త్వరజస్తమోగుణములు వికారమును బొంది, రాగద్వేషాద్యనంత మానస వ్యధలకుఁ గారణమగును. మొదటిది వ్యాధి - రెండవది ఆధి.

౧౨౦ - ౩. స్వశబ్దము - బ్రహ్మమందు వర్తించునని శాస్త్రమర్యాద. "స్వ" యనగా బ్రహ్మముయొక్క తంత్రము; స్వతంత్రము-ఆబ్రహ్మముయొక్క తంత్రము. "స్వతంత్రము" తన తంత్రముగా నెవని కనునో యాతఁడు స్వతంత్రుఁడు - అనఁగా బ్రహ్మాతాదాత్మ్యమును బొందినవాఁడే స్వతంత్రుఁడుగాని పెద్దలను హద్దులను ధిక్కరించువారు స్వతంత్రులు కారనుట.

౧౨౫. "ఎఱిఁగి చెప్పిన నామాటలు". పూర్వీనవిద్వల హృదయము గురు సన్నిధానమునఁ గవయుటఁ దెలిసికొన్నది. ఆధునిక నాగరకతలోనిగుణదోషము లాఁగ్ల విద్యాభ్యాసముచేతను, రాజధానియందు వసించుటచేతను, బాగుగాఁ దెలిసికొని చెప్ప చున్నది గానఁ దనమాట నమ్మఁదగినదని నిరూపించుచున్నది. తనమాట లనుభవములేని మాటలు కావనుట.

౧౨౮-౧౯. ఇంతకుఁ మూలము స్త్రీలు - జాతియుద్భవమునకుఁ గారణ భూతులు. మగవారి నాఁడువారినిఁ బెంచవలసినవారు, గృహము నడపవలసినవారు. వారి పాతము జాతిఘాతము. వారి పూర్ణత జాతికిఁ బూర్ణతి.

129 వ పుట.

ఈ హిందూసుందరి పత్రిక చిరకాలమునుండి సతి బాలాంత్రపు శేష మాంబగారి వలన నిర్వహింపఁ బడుచున్నది. శేషమాంబగారు తమపత్రికను బుత్రి కను సమముగాఁ బెంచుకొని వచ్చినారు. దైవయోగముచే నాయమ్మ పుత్రికయగు కాళ్లకూరి శ్రీమహాలక్ష్మీసుందరాంబగారు కీర్తిశేషురాలగుటచే నీపద్యముల సూచింపఁ బడిన సద్భావముల కంతరాయము కలిగినది. భగవంతుఁ డీ కొఱత యెట్లు తీర్చునో.

135 వ పుట.

3 వ పద్యము. పాదము మాత్రమే యుండవలసిన ధర్మము నీలో నాలుగు పాదము లుండుటఁ జూచికలి యోర్వలేక నీయాయువు నాలవపాలుచేసెను. అనఁగా నిరువదియైదు వత్సరములకే నూఱేండ్లు నిండించెను. ఆకాశమున సూర్యుఁడు ప్రకా శించుచుండఁగాఁ బగలు నాలుగు జాములు వికసించి యుండవలసిన పద్మము మొదటి జామే ముకుళించుకొని పోవుట యన్యాయముకదా! అట్లే యాప్తులు పెద్దలు సర్వవిధ ములఁ దన శ్రేయస్సు కోరుచుండఁగా నిరువదియైదు వత్సరములకే శ్రీమతి కాళ్లకూరి మహాలక్ష్మీసుందరాంబగారు కాలధర్మము నొందుట యన్యాయమని భావము. ఇప్పటి కీయమ కీర్తిశేషురాలై సంవత్సరము ముగిసినది. ఆ సందర్భమున శ్రీకన కాంబగారు తమ సంతాపము నిట్లు వ్యక్తపఱిచిరి.

ఇట్లె వచ్చెను ఏన మొక యేఁడు గడచె, మా మహాలక్ష్మి సుందరాంబకు నఖండ శాశ్వత బ్రహ్మలోక వాసంబు గలిగె, నెద భరించును గద యెంతయెంతయైన. ౧

అప్పటికిఁ గొత్త పఱుచాటి కనుఁబ్రాత, ప్రియులయెడబాటు,టదెంతటి ప్రీతియున్న మా మహాలక్ష్మి యెడబాటు మా మనములు, నమలుచున్నది నాఁటికి నాఁడు మలచి ౨

సుకవిగేయంబు సర్వాంగసుందరంబు, శాస్త్రవిహితంబు గురుదైవసమ్మతంబు భక్తిభరితంబు లలితంబు పావనంబు, శేషమాంబాతనూజాతజీవనంబు. ౩

మా మహాలక్ష్మి యాపాదమస్తకంబు, పెద్దటీకమును దాల్చిన ముద్దరాలు పసుపు కుంకుమ కాటుక పాపటయును, దంత కాంతుల డాగు మందస్మితములు. ౪

ఎంత వినయంబు చదువది యెంత యెంత. సంతసము శాంతమో తల్లి యెంత యెంత పట్టు విడుదల యెంత సంభ్రమదెంత, యెంత లెంతల కాయువదెంత నీకు. ౫

వల్లభునిఁ దల్లిదండ్రుల బంధువితతి, సత్పథమున నిల్పఁబెట్టఁజాలు ధీర ఆచరణచేసి చూపు పుణ్యాత్మురాలు, కోటి కొక్కర్తు సుందరిసాటి లేదు. ౬

పుట్ట రనకొన్న తల్లికి మడిమి నెట్లో. పుట్టి పెరిగితి వల్లారుముద్దుగాఁగ గన్నవారికి జేబిడై కరతలముల భువనమోహనమై పొల్చు ముత్యమట్ల. ౭

రవ్వయగు రాల దామరిపువ్వుపూల, బాల బాలాంతరులయింట బాల యయ్యె నందమునఁ జందమున మన సుందరాంబ, చందమామను మించిన దందు రెందు. ౮

బొమ్మలను జూపి చెప్పితి పూర్వకథల, నల్లిబిల్లిగఁ గట్టితి బుల్లిపాట
పద్యములఁ జెప్పి యర్థ ముపన్యసించి, చెలుల నలరింతు వాటలఁ జేరఁబిలిచి. ౯

పుట్టకయె నేర్చినావేమొ చిట్టితల్లి, తేఁట తెనుఁగులు గాక హిందీయు సంస్కృ
తంబు బాల్యంబునందె యాంగ్లంబు గూడ, బాల వయ్యును బదువులఁ బ్రౌఢ వైతి. ౧౦

ఈడు జోడుగఁ బెఱిగి నా మింటనేమొ, బావనేగాని యొరునిఁ జేపట్ట ననుచుఁ
జెట్టపట్టితి కాళ్లకూర్ శేషమంత్రి, మదినిఁ గైకొన్న వానిని మాను నె సతి ౧౧

దిక్పతులను మాని దేవేంద్రునిఁ మాని, మనుజపతిఁ గోరె మును నొకర్తె
సిరి నెదను ధరించు శేషశాయిని మాని, శేషమాంబపుత్రి శేషుఁ గోరె. ౧౨

సంపదలఁ జక్కఁదనమునఁ బదువులందు, నెక్కుడై, తాను, నన్నెంతో మక్కువఁగను
బల్లెరంబున దినము నా కాళ్లుఁ గడిగి, తాగిపు సుందరి నా కెట్లు దక్కు ననుచు. ౧౩

నీ విభుఁడు నాఁడు దుఃఖింప గాగివములఁను, గఱుగు, నాప్తులు కన్నీరుఁ గార్చుటరుదె
భావములు మాఱె నీ నేటి భావులందు, దేవతలు గారె తలఁపఁ బత్రివ్రత లిల. ౧౪

కాకినాడ పురంబున గడపదొక్కి, కాశి కాపురమున మధ్యకక్ష్య గడచి
సక్కఁ బొమందిరంబున స్వామిని యయి, చెన్న పురమున సుందరి చెన్ను మీఱె. ౧౫

ఆంధ్ర గీర్వాణములను విశ్వాతిశాయి,యైన నిద్వత్తు గలిగి నీ వలరినావు
చదువు రానట్టి కేవలసాధ్వివోలె, వినయమును చాల్చి మెలఁగితి వనితలందు. ౧౬
నోటి విద్యాలయంబులఁ జేటులెఱిఁగి, కలికిలక్ష మెల్లఁ గడిగి ప్రజ్ఞాబలమున
బురదలో నుండి కుమ్మరిపురువ్వోలె, పాఠశాలలలో నుండి బైటఁబడితి. ౧౭

మీరబాయిని మించితి మీఱుకుండఁ, జూలకచేసితి సులభ నీ నూక్ష్మబుద్ధి
గార్గి మించితి నీమ జిజ్ఞాసకలనఁ, గబళ మైతివి బిడ్డ యా కలికిఁ గలికి. ౧౮

మోమునను దండి సుందరరాముపోల్కి, నెమ్మదిని నెన్న తల్లి శేషమ్మ మాది
వినయసుందరి సుందరి కెనయె యొకతె, ఉన్నఁబోయిన నామెకు నుపమ యామె.౧౯

నీదు గుణగాన మేఁ జేయు నిన్నుఁ జూడ, వలచు సాధ్వుల కే నేమి పలుకుదాన
సుందరీ! నీమమో మిందుఁ జూపరాదె, నమ్మకముగల్గ నాదు పద్యమ్ములందు. ౨౦

సచ్చిదానందపద సుధాసారకలన, జీవతను బాసి తద్భావభావనమున
నాత్మతాదాత్మ్యమంది బ్రహ్మానుభూతి, మెఱసి మఱుగైతి మబ్బుల మెఱపువోలె.

జీవయాత్రి నరసి భావంబు బ్రహ్మంబు,నందు మోపి సర్వ మదియ యంచు
సుందరాంబ ధర్మనూక్ష్మంబు నరయుచు, ధవునితోడ నింట ధన్య యయ్యె. ౨౨

అక్కరాల నేర్పుఁ డమ్మల కదియు మీ,యంతవైనఁ జాలునంచు శేష
మాంబ నిన్ను నాకు నప్పగించిన నీకు, నింతె యాయువంచు నెఱుఁగనైతి. ౨౩

ఆత్మరాలు నేర్చి యాత్మరత త్వంబు, నరసి కళలు విద్య లన్ని నేర్చి
నన్ను నిన్నుఁ జూచి నల్వగు మెచ్చు లో,పలనె మాయమైతి భాగ్యమె యిది. 23

ఆన్ని యిచ్చి యొక్క— యాయువు నజుఁడు నీ, కీడుగాక నీకు నీ డెవరిల
మూటకట్టుకొన్న ముదుసళ్ళ నటు తోర్చి, ముం దదేల పోతి సుందరమ్మ! 24

ఆల్ల కాణాద పాణినీయములు కాపి, లంబు పాతంజలంబు నాలంబమైన
సరససాహిత్య సంపదఁ బరిధవిల్లు, నిన్ను మఱువంగవచ్చునే కన్నతల్లి! 25

నాల్గుభాషలలో నీవు నాల్గుదిక్కు—,లందు ధర్మంబు బోధింతు వనుచు నెంత
సంతసించితినో భగవంతుఁ డెఱుఁగు, సుందరీ! మోసమిది యని సుంత యెఱుఁగ. 26

చదువుగలైనేని సంప్రదాయము సున్న, సంప్రదాయ మున్నఁ జదువు సున్న
రెండు నుండెనేని దండితనము సున్న, నాయు వగును సున్న యన్ని యున్న. 27

గురులనోటినుండి దొరలిన సూక్తుల, మూక్తికంబు లట్ల మాలకట్టి
యఱుతఁ దాల్చి మించి యమృతాంశురశ్మిలో, సుందరాంబ యైక్యమంది పోయె. 28

136 వ పుట.

శ్రీమతి పొణకా కనకాంబగారు నెల్లూరు జిల్లా, త్రిలింగదేశమునఁ దన దాత్మ త్వమునకు స్వార్థత్యాగమునకు దేశభక్తికి మిక్కి—లి ప్రసిద్ధిచెందిన వ్యక్తి. ఆమె యేక పుత్రిక పోయినపుడు చిన్ననాఁటి సఖ్యమును బురస్క—రించుకొని కవయిత్రియాశ్వా సంబున నూరడిల్లి యామె గ్రంథములు శ్రీజీవయాత్రాదికములు వినికలిగిన శాంతితోఁ బరమార్థచింతతో నేఁటికిఁ గాలక్షేపము సేయుచున్నారు.

ఆ వ పద్యము. అపగవలె - నదివలెఁ బాఱుశోకము నెటుల ఆపగ—నిలుపఁగఁ జాలను, జీవుఁడు – శాస్త్రములోని యుక్తు, లెవ్వగ – ఏరీతిగా, పగమార్పఁజాలు – దుఃఖము నడంపఁజాలు – అర్జునుని దుఃఖము పోడశరాజుల చరిత్రమును విని శాంతించెనా?

శ్రీపద్మినీ నిర్యాణము.

తన పదునెనిమిదవయేఁట చెన్నపురిలో ఘోషా ఆసుపత్రిలో 14-9-39 తేదీ గురువారము రాత్రి 9-30 గంటలకు శ్రీ పద్మినీదేవి స్వర్గస్థురా లైనది.

137 వ పుట.

కీర్తిశేషురాలగు పద్మినీదేవి బ్రహ్మశ్రీ దంటు సుబ్బావధానిగారి యేకపుత్రిక. ఈమె తన పదునెనిమిదవ యేఁటనే భౌతిక శరీరమును విడిచినది. ఈయమను నూజవీడు కొలిచిన వంశదీపకుండగు చిరు పార్థసారథి కిచ్చి వివాహముచేసిరి. వీరి దాంపత్యము మిక్కి—లి యనుకూలముగ ననురూపముగ నుండెను. బాల్యమునుండి యీ బాలిక పరమపవిత్రమగు భగవద్భాగవత గోష్ఠిలోఁ దన తండ్రిగారి సత్ప్రయోగదీక్షలోఁ

బెట్టఁగినది. శ్రీమతి కనకాంబగారి కందరామాయణము చెన్నపురిలో సౌందర్య మహలులో గానముచేసి పండితుల మెప్పుఁగన్నది. శ్రీకనకాంబగారి యొద్దనే యాంధ్ర గీర్వాణభాషా ప్రవేశమును గ్రంథస్థ్ము నేర్చి చిట్టిపొట్టి పద్యము లల్లుచుండెడిది. ఐదేండ్ల ప్రాయమునాఁడు శ్రీమాన్ అమృతానందనాథస్వామివారి యంకమున లాలింపఁబడి శ్రీజయదేవగీతగోవిందము నిర్దుష్టముగాఁ బాడుచుండెడిది. చెన్నపురమున వేసంగిలోఁ బెట్టు సంగీతపాఠశాలలో సంగీతమునేర్చి త్యాగరాజకృతులు దీక్షితుల వారి కృతులు మనోహరముగా లలితముగాఁ బాడుచుండెడిది. సంస్కృతమునఁ గాళిదాసత్రయము చెనుఁగునఁ బంచ కావ్యములు నక్కఁడక్కఁడఁ జదువుకొన్నది. కనకాంబగారి పోత్సాహమున నత్తవారి యింటినుండి చిటిపొటి పద్యములు వ్రాసి పంపుచుండెడిది. ఆందుఁ గొన్ని హిందూసుందరి పత్రికలో నప్పుడప్పుడు ప్రచురింపఁ బడుచుండెడివి. సాధుసరిగ్రహముగల యీ గ్రంథరాజమున నామె పద్యము లుండుట యామెకు శ్రేయోదాయక మని యెంచి యిందుఁ బొందుపఱుచున్నాము.

సాధనకు విషయము లిచ్చి శ్రీకనకాంబగా రీ బాలికచేఁ బద్యములు వ్రాయించు చుండువారు. ఇంక నాలుగైదు నెలలకు సర్వము విరమించు ననగాఁ దన స్వీయచరిత్రగాఁ గొన్ని పద్యములు, కొన్ని ప్రత్యేక విషయములను వర్ణించిన చాటువులు చెప్పినది. సహృదయుల చల్లని దృష్టిచే నాయమకు శాశ్వతసౌఖ్య మబ్బుగాక.

కం. కక్కి! నీవు చెప్పు కందరామాయణ, మొక్కఁడె నాకుఁ జదువు సకలమయ్యె
ముద్దుచేసి నీవు పద్దె మల్లుమనంగఁ, దోచినట్లులిట్లు గీచిపైతు.

కం. పలుకు లింటిపేరు భావంబు నామంబు, కనక మట్టి కక్కి కనికరింపఁ
జేయుచుంటి నిట్టి చిటిపొటి పద్దెముల్, తప్పునొప్పు నెఱుఁగఁ దరుణులార.

కం. పిచ్చి పిచ్చిగీత పిల్లది గీయంగ, నదియుఁ జూచి యలరు నమ్మలట్లు
చాలు మూల లేక బాలిక పాడెడు, గీత లెల్ల వినుఁడు మాతలార.

౧ స్వీయచరిత్ర

కం. పిన్ననాఁడు నాకుఁ బ్రీతితో *దేవుని, తాత నేర్పె బాడ తాళ మేయ
అమృతహృదయుఁడాత డానందనాథుండు, నన్ను గన్న ధీరునకు గురుండు.

కం. సత్రియాగమందు స్వామి సన్నిధిలోన, బాల్యమందు నాడి పాడుచుండ
నక్కగార్లు సుందరమ్మ రాజమ్మలు, తోడుగాగ వేడ్క తోడ నాఁడు.

కం. ఆటలాడఁ దీర దాడ కీడకుబోవఁ, బాట భజన గోష్ఠి పగలురేయి
చిఱుతవాండ్రి గోరు చిఱుతిండియును నంచె, పండొ పిండొ పాలొ పానకంబొ.

కం. లాలిపాటఁ బాడి సోలి నిద్రింతును, మేలుకొలుపుతోడ మేలుకొందు
స్వర్ణముఖరిలోన స్నానంబు గావించి, స్వామికడను బాడి చలిది గుడుతు.

---

* శ్రీమాన్ అమృతానందనాథ స్వామివారిని దేవుని తాతయని పిలుతురు.

గీ. నన్ను విడువలేక నాతల్లి నాశాంత,బడికి వచ్చు నైదు బడులురాఁగ
బడియు మాని యింట పాటయో పద్దమో, చెవినిఁబడిన చెల్ల జవురుకొంటి.

గీ. తండ్రి వైద్యరాజు తాతయ్య సాహిత్య, చక్రవర్తి నాదు జనని యన్న
పూర్ణ దంటువారు పుట్టింటివా రత్త,వారు నూజివీట పేరుగాంతు.

గీ. గొప్పయింటివారు కొల్చినవా రత్త,గారు లక్ష్మి మామగారు సుబ్బ
రాయశాస్త్రియా సరస్వతి నాయాఁడు,బిడ్డ కమ్మనైన గడ్డపెరుగు.

గీ. పచ్చ విల్తువంటివాఁడు చెన్నునిపేర, బరఁగువాఁడు నాదు పాణివిభుఁడు
సౌరమంత్రి మెంతో జపియించి జపియించి, నన్నుఁ బడసి తృప్తిగన్న వాఁడు.

గీ. పంతగించి పద్య మెంతగాఁ జదివిన, మెచ్చనట్టి జనకు మెప్పు గంటి
భూమినీవిలాసపద్యశతమ్ములు, పారవశ్యమొంది పాడిపాడి.

గీ. చన్నపురము గీర్వాణ సంగీత శాలలో, కొంతకొంత నేర్చికొంటి వింటి
శంభుగూర్చి పాడ * సంభో మగాదేవ, యందు రరవలందు నందమేమొ.

-ఏ ద్రావిడపురంధ్రీవర్ణన మొదలగునవి

గీ. పట్టుచీరలన్న భాపట బొట్లన్న, రవ్వదుద్దులన్నఁ బువ్వులన్న
నన్న మేటికెన్న నరవతలకుఁ జెల్ల, పాటలన్న [1]శాతలపాకులన్న

గీ. మడికిఁ జీరవేయు తడికిఁ జీరయువేయు, పగటి చీర వేరు పడకటింటి
చీర వేయు నూలు చీరలలో మేలు, నూజివీడునందుఁ దేజ మెసగు.

గీ. చదువుపిచ్చబడిన సంసార ముండదు, ఇంటిపనులతోడ నేటిచదువు
ఇందు నందు మెఱయు [2]సుందరి తా నెంత, ధన్యురాలొ నుడువఁదరమె నాకు.

గీ. వింత యింతకంటె వేఱేమిగల దిలఁ, దల్లి యగుట కైన తరుణమందు
పిల్ల యెదుగుచుండు పెండిలి లేకుండ, పట్టమందు నేడు పల్లె లేపు.

గీ. ఎంతవింతవాఁడొ యీటిస్థిక్లేనులో, నున్న దేవుఁడట్లె కన్నులలర
పలుకరించువాని పగిది దర్శనమిచ్చుఁ, దనివితీర చెంత తడవుకన్న.

---

* అరవల యుచ్చారణ పరిహసించుట.

1 శాతలపాకులు = వక్కలాకులు.

2 శ్రీ మహాలక్ష్మి సుందరాంబగా రప్పటికి జీవించి యున్నారు. అమెయందుఁ దనకుగల గౌరవ మిందుఁ బద్మిని సూచించినది.

3 పార్థసారథిస్వామి; తన భర్తపేరుకూడ నదియే యగుటచే గూఢముగా వర్ణించినది.

సంక్రాంతి

హిందూసుందరి, జనవరి 1937

పద్యమ సాధన పద్యములు

గీ. మనసు కానంద మీ ధనుర్మాసమందు, వేకువనులేచి గబగబ పిల్లతెల్ల
వెద్ద లుత్సాహపరుప గొబ్బిళ్లుపెట్ట, ముగ్గులను బెట్టఁబోదురు మోదమలర.

క. పశువులపండుగ ముందర, ముసలమ్మలు, ముందు లేచి ముగ్గులు పెట్ట
వొసె వొసె లేవండనుచుఁ, బసిపిల్లల లేపుచుందు పరమప్రీతిఁ.

క. చలికంతంబుల కట్టుక, చలిమంటలు, వేసికొనుచుఁ జప్పట లిడుచుఁ
బిలుచుచు గలగలలాడుచు, వెలయుచు రొక కొంద అదిగో వీధులలోనఁ.

గీ. కట్టడీయును మామ్మ వంకరయెలేక, అమ్మ పెట్టును ముగ్గు గొట్టమ్ముతోడఁ
జిగురుగొట్టును మామ్మ సొంపుగను వ్రేళ్ళఁ, బిండిముగ్గులు మాయమ్మ పెట్టుచుండు.

గీ. ఆవులోపల దేవత లంద ముందు, రావుపేడయే శుద్ధి చేయఁగల దెల్ల
ననుట తెలుపఁగ గొబ్బిళ్ళ నమరనుంచి, పసులపండుగఁజేతురు పరమభక్తి.

ఆత్మనివేదన

హిందూసుందరి, ఫిబ్రవరి 1939

గీ. వేంకటేశ్వర నీపాదపంకజముల, నాత్మ నమ్మిన నాదు దాస్యమ్ముగొమ్ము
సౌఖ్యముల శుభముల నా కొసంగుమయ్య, పాడుచుండెద నీకథల్ భక్తితోడ.

క. ఈపద్మిని నీపద్మిని, నీ పదపద్మములఁ గొల్చు నిర్మలభక్తిఁ
గాపాడుమయ్య దీనిని, బాపాసురనాశ! శ్రీనివాసా! శ్రీశా!

క. పీడించెద వాడించెదు, వేడించెద వొరుల పట్టి వెతలకె జనులఁ
వేడింపుము పాడింపుము, వేడుక నీ కొదవ ననును వేంకటనాథా.

క. సారంబులేని దీ సం,సారం బెవ్వారికేని సామాన్యులకుఁ
భారమని చెప్పవలెనా?, వేరా వినుతింతు నిన్ను వేంకటనాథా.

గీ. ఏమిచేసెదో నివు న న్నింక మీఁద, నాదు భారము నీవె పన్నగవిభూష
యెటులఁ బోతువో నాకు నేమేమి యిడెదో, అబల నీపూజలైనఁ జేయంగఁజాల.

క. ఈవే శాంతిని దాంతిని, నీవే సంతసము సౌఖ్య మీవే వేవే
రావే నా వ్యధ లడఁపవె, శ్రీ వనితాలోల భక్త సేవాలోలా.

138వ పుట.

3వ పద్యము. నిష్ఠ నీమమున్ బొత్తుగఁబోయె, నేటి పరబోధలు బాధలు – నేటి కాలమునఁ బరులుచేయు బోధలు-పాశ్చాత్యదేశస్థు లొనరించు బోధలు నిజముగా బాధ లనుట.

ఏటి పరబోధలు—ఎట్టి పరబోధలును బాధలుగాఁ బరిణమించునవి యనియుఁ జెప్పవచ్చును. భరతఖండమున సదాచారము శీలము స్త్రీలమూలమునఁనే నిలిచియున్న దని తాత్పర్యము.

139వ పుట.

౬వ పద్యము. గాలిపడగలవలెఁ గట్టుబాటులు తెగినవార లెందుఁ బడిపోవు దురో దేవున్నకైనఁ దెలియదు.

౯వ పద్యము. వంతులుపోక —— మగవారు పాచిగుడ్డలతో భోజనమునకు సిద్ధపడుచుండఁగా నాఁడువారు పాచిమొగముతో వంట పారంభించుచున్నారు. ఇట్లే సకలక్రియలయందు వంతులుపోయి ధర్మవిధ్వంసము చేయరాదు.

140వ పుట.

గురుభక్తావతంసు లగు చుండూరి వేంకటరెడ్డిగారును శ్రీమాన్ అమృతానంద నాథస్వామి శిష్యులు, శ్రీ తిరిలింగపీఠ భక్తులు. వీరి జన్మదినమున శ్రీ పీఠాశీర్వాదము కన కాంబాముఖమున నిట్లు పలుకఁబడిన దని యెఱుఁగునఁడు.

141వ పుట.

శ్రీరామస్తుతి—నానానావిధ పారిస్తావిక పద్యములతో నీ తోమాలయను రచించి యందుఁ బతకస్థానమున నున్న కుసుమగుచ్ఛము గా శ్రీరామస్తుతిఁ గవయిత్రి రచించుట యెంతయు సరసముగా నున్నది.

"నిశ్శ్రీమ స్థాన మేకం కవివరవచసామ్" ఎన్నెన్ని వర్ణించినను సత్కవుల వాక్కు రామునియందే విశ్రమించునన్న యభియుక్తోక్తి కిది నిదర్శనము.

"రామో ధర్మభృతాం వరః" అని వాల్మీకి ధర్మశబ్దము శ్లేషించి ధర్మము నాచరించినవారిలోను ధనుర్ధరులలోను శ్రీరామమూర్తి యగ్రగణ్యుఁడని సూచించి యున్నాఁడు. ఆభావ మీ పద్యమునందు విపులముగా నిరూపింపఁబడి యున్నది.

"విశ్వామిత్ర యాగసంరక్షణకు, జానకీకరగ్రహణమునకు, సురారులను గూల్చుటకు, వాలిని రాల్చుటకు, యుద్ధమందు దశకంఠుని సంహరించుటకు శ్రీరామమూర్తి కోదండపాండిత్యమే కారణము. దృఢముగా ధరింపఁబడిన ధర్మము దృఢ ధర్మము (విల్లు) పితృవాక్య పరిపాలనమందును శరణాగతత్రాణమందును శ్రీరామునకు దృఢధర్మమే బలము. దృఢముగా నాచరింపఁబడిన ధర్మమే బలము.

"చెంతఁ సేవయొ"చెంతనున్న లక్ష్మణునిమీదఁ బ్రీతియో, దూరముననున్న భరతునిమీద చేమయో మే మారయజాలము. స్త్రీజనమునందు నీ కాదరమో యనాదరమో మే మెఱుఁగఁజాలము. తాటకనుసంహరించినావు, అహల్య నుద్ధరించినావు, భార్యను గోలుపోయి యంగలార్చెదవు, నిండు చూలాలినిఁ గానలో డింపఁబంపితివి. నీ యంతరంగం బెవ్వఁడెఱుఁగు? గుహుఁడెఱుఁగునా? శంబూకుఁ డెఱుఁగునా? గుహుని నాలింగనముఁ జేసికొంటివి. శంబూకుని విషయమున నీకుఁగల యనుగ్రహము నల్పులెఱుంగలేరు. "ననుఁ బాలింప నడచివచ్చితివా?" యన్న ట్లయోధ్యనుండి శంబూకుని కడకు నడచి వెళ్ళితివి.

"పెట్టెంబుట్టిన" అయోనిజ నేలపట్టి—భూపుత్రి సీతమ్మ నిభార్య ; నీశత్రుల లంకలోఁ బుట్టినవారు "రక్కసులని సూచన. దుర్వారులు వారు. సముద్ర లంఘనము చేసిన నీబంటు గాలికిఁ బుట్టినవాడు హనుమ. "అజాయమానో బహుధా విజాయతే"అన్నట్లు పుట్టువు లేనివాఁడవు నీ వయ్యు బహుముఖములఁ గనఁబడుస దంతయు నిజై యున్నావు. అట్టి నిచరిత్ర పుట్టలోఁ బుట్టినవాఁడు వాల్మీకి పుట్ట లేనియవలె మధురమైన శైలిలో రామాయణమును బాడెనని యర్థము. "మధుమయ ఫణితీనాం మార్గదర్శీ మహర్షిః" తేనెవంటి తీయని పల్కులతోఁ గయిత నల్లుటక దారిఁ జూపినవాఁడు. రామా! నిప్రభావము నేమని చెప్పవచ్చును? నిప్రతాపము చేత నే లంకను బుట్టిన రక్కసులను గెలుచుకొంటివిగాక నిపరివారములోఁ బట్టు లేదు నిభార్య సీత భూమిలోఁ బుట్టినది (భూమిలో) నిబంటు గాలికిఁ బుట్టినవాఁడు హనుమంతుఁడు,నీకవిపుట్టలోబుట్టినవాఁడు,"క్రియాసిద్ధి స్సత్వే భవతి మహతాం నోపకరణే."

"పురుషుల్ లెక్కయె" "పుంసాం మోహనరూపాయ పుణ్య శ్లోకాయ మంగళమ్" పురుషులు మోహించుట లెక్కయా? పశువులైన ఋషులే నిన్నుఁ గని సమ్మోహముఁ జెంది రనుట మిక్కిలి సరసము. ఆ కారణముచేతనేకద మహాలక్ష్మి యనపాయిని యయ్యెఁ.

"లోకములకుం గల్గింతు వానందమున్" "మంగళాదీని, మంగళమధ్యాని మంగళాంతాని కావ్యాని" యన్న సంప్రదాయము పాటింపఁబడినది.

స్వస్తి

141 వ పుట.

ఈ తోమాలియ సమర్పించిన నాకుఁ బుచ్చుకొన్న నీకుఁగూడ ఖ్యాతిని దెచ్చు నదియే. పాఠకులకు నితి లాభము.

142 వ పుట.

నా కిచ్చిన పరిచోదనమునుబట్టి విజ్ఞానప్రదమగు నటుల సాహిత్యమర్యాద లన ధర్మమున మర్యాదలు నిరూపించుచు నపమార్గములను నిశ్శంకమున ఖండించితిని ఈ ధైర్యము నాసర్వజ్ఞత్వముచేత వచ్చినది కాదు. స్వామీ! నాద్వారా యీ ప్రాస్తావికము పరిచరింపఁ జేయవలెనను మీసంకల్పమే కారణము. ఈ భావము "నీవున్నావయెన్నకెన్నఁడొరులన్ నిర్భీతి వాక్రుచ్చితిన్" ఈ సందర్భమున నాముక్తమాల్యదలోని "నియిచ్చయె మిన్నక పో,వోయి మునిపరివర నిన్ను నొప్పింతును భూనాయక సభ నిందులకై, యేయడ్డము వలవ దవల నేనున్నాడక".

అనుపద్య మనుసంధానము చేసికొనవలయును.ప్రచోదనాసామర్థ్యంబునఁగొన్నిఁటిని ఖండించి, కొన్నింటిని మండనము చేయుచున్నట్లు కాన్పించుటయేగాని నిక్కము గాఁ గవయిత్రికిఁగాని తత్త్వసమగ్రులయిన మతియెవ్వరికిఁగాని యొకదానిపై ద్వేషమూని ఖండించుట, యొకదానిపైఁ బక్షమూని మండనముచేయుట యభీమతము గాదు. కవయిత్రి తన జీవయాత్రయందు "మంచి యన నెంచకుంటయ, యంచిత

విశ్వస్వరూపుఁడతఁడై వెలయుఁ – పరమేశ్వరుఁడు విశ్వస్వరూపుఁడై యుండగా నంద అతనిలోనివార. కావున నెంచకుంటయే మంచి'' యన్నారు. ఈశ్వరుని విరాట్స్వరూపము వర్ణింపుచు వెన్నధర్మ మన్నారు. ఈ జగన్నాటకమున వారు వారు వారి వారిపాత్రల కుచితముగా నాడుచున్నారు. తనకుఁ బరమేశ్వరుఁడు ప్రసాదించినపాత్ర కనురూపముగాఁ దాను నటించుచున్నట్లు సూచన. నక్షత్రకుని హరిశ్చంద్రు నిరువుర సృష్టించినవాఁడు కవియే కదా? కావునఁ దత్త్వదృష్టితోఁ జూచిన వెవరిని మంచి యెవరిని జెడ్డయనుట కవకాశమున్నది.''ఈవిశ్వంబునఁ దేని నే నెన్నఁ రాదది మంచి చెడ్డయని'' ఈ విశ్వంబునందు ఏని నే నెన్నఁ రాదు. ఎవరినిగాని యే పురుషునిఁగాని నిందింపరాదు ఎన్నుటకు బ్రశంసించుట యను నర్థ ముండుటచేఁ గీర్తింపను రాదు. సకల మీశ్వరమయ మని భావింపవలె నని తాత్పర్యము.

ఈ విశ్వంబునఁ దేనినే నెన్నఁ రాదు. ''దేని'' స్త్రీలింగమైనపుడే స్త్రీని నెన్నరాదని యర్థము. ''దే'' నపుంసకమైనపు డేవస్తువు నెన్నరా దనవచ్చును. ఈ సందర్భమునఁ గవయిత్రి గర్భాంతరమున రచియించిన పద్య మనుసంధేయము. ''క. ఎన్నెద రెన్నెద రెన్నెద, రెన్నగ నిరూపు విశ్వమేయని తెలియఁ, బన్నగపతి నగపతి యే, మన్నఁ గనుగొన్న విన్న నానందంబా'' ఎన్నెదరు – లెక్కపెట్టెదరు, ఎన్నెదరు – నిందింతురు, ఎన్నెదరు – ప్రశంసించెదరు.

142 వ పుట.

౫౫ వ పద్యము. ''తెలియనిదానవై'' నేను నీపాదములయందు మనసుపెట్టి నీవు తప్ప మఱే యేమియుఁ దెలియనిదానవైయున్న తరుణమున స్వామీ! నీవే నా ముఖమున నెన్నియో పరిబంధములు పల్కితివి. పలుకుచునుంటివి. పల్కఁగనుంటివి. ఆది న్యాయమే. ''త్వమేవాహం'' అని యనుగ్రహించిన కాళియే ''దాసుఁడై'' దాసుని ముఖమునఁ బల్కఁగా నవియే కాళిదాసకవికృతము లైనవికదా. అట్లే పరమేశ్వరా! నికృత్యములే మా కృతులగుచున్నవి. దేవుని చర్యలే జీవులయం దారోపింపఁబడుచున్నవి.

౬. ''పద్యమాలా'' చిన్నిచిన్ని దండలు కలిపి చేయు మహామాలతోమాలియ. 'రసాత్మోదానురంజితా' – మంచి రసవంతముగా నున్నది. ఆనందమును గలుగఁజేయుచున్నది. పత్రాంతరమున మకరందము పూలలో నున్నది, అదియే రసము. ఆమోదము–అనఁగాఁ బరిమళము. రసామోదములతోఁ గూడుకొన్నది.

ఓ శ్రీపతీ! హేమసూత్రి సమన్వితమైన దీ మహామాల. నీకొఱకు రచింపఁబడినది. బంగారు జరీతీఁగెలు పువ్వులకుఁ బైనిఁ జుట్టుట యాచారము. హేమాంబ అనఁగాఁ గనకాంబయను పేరుగల కవయిత్రిచే రచింపఁబడినట్టి సాహిత్యసూత్రిము లచేఁ గూర్పఁబడినదని ధ్వని.

'' ఓ మితిశివమ్ ''

శ్రీ భాస్యాయ నమః

తోమాలియ పద్యానుక్రమణిక

	పుట
అ	
అంగము లంతరంగములు	౨౭
అంతటిదానఁగాను	౯౨
అంతరమందు చాలను	౧౩౫
అంధుఁ సంసారాంధా	౫౦
అందముగనుండి	౧౧౮
అందమారోగ్యమును	౧౨౨
అంబరమైతినికు	౪౬
అక్కయై చెల్లెయై	౧౧౮
అచ్చునఁ గూర్చ గ్రంథముల	౧౦౦
అట్టలఁ గాగితాలఁగల	౭౮
అడవులు తోటలున్	౪౩
అడ్డ మహంబె శాస్త్రముల	౪౦
అడిదమువారి ధార	౬౯
అతి శాంతుండు	౩౮
అతిథి యభ్యాగతియు	౧౨౩
అతిలోక ప్రభు	౩౭
అది గృహలక్ష్మి యెవ్వతె ౧౬ పద్యములు	౧౧౧ ౧౧౨ ౧౧౩
అధ్వం బించుక దోఁప	౩౩
అధికారంబును మించి	౩౦
అనుభూతిన్ సకలంబునున్	౧౩౦
అనుకూలుం డనురక్తు	౧౩౮
అన్నియు సున్న రాజులకు	౧౮
అన్నియు సున్నఁజేసెద	౫౧
అన్నిటి మించినట్టి	౯౮
అన్ని రూపంబులను దాల్చి	౪౮

	పుట
అభిధానంబు సమాన	౪౪
అభినవభోజుఁడై	౧౦౩
అభినయమట్టు లాశు	౬౮
అమృతానందగురున్	౩
అమృతానందగురూత్తమాంఘ్రి	౩
అమృతానంద గురుప్రతిష్ఠితము	౧౬
అమృతానందుఁడు యోగి	౪౧
అమృతానందుని పారితోషిక	౨౧
" "	౨౨
అమృతానంద గురూత్తమున్	౩౪
అమృతానందుని సందేశము	౧౦౧
అమృతానంద గురూక్తులన్	౨౬
అమ్మరో మందు పెన్కలె	౧౩౩
అరయన్ బ్రహ్మమెయా	౨౦
అరుదుగ సమగ్రిబ్బిరుద	౨౪
అర్థకామంబులకునై	౧౨౪
అర్థిను లుందు రెయ్యెడల	౧౩౦
అలయక విశ్వదాత	౮౫
అలసిరి దేశనాయకు లహర్నిశ	౬౫
అలరవీంద్రుండు	౮౩
అలపులుగు ర్తలక్ష్మి	౧౨౯
అల్లగోవిందునకు	౩౯
ఆ	
ఆంగ్లవిద్య నేర్చి	౫౮
ఆంతరతత్త్వ మిచ్చటి	౯౨
ఆంధ్రనాయకులు	౬౨
ఆంధ్రకవిత్వమందు	౬౮
ఆంధ్రుల కాంధ్రపండితుల	౯౫

	పుట
అ కుశలవులన్ మును	౯౬
అగ్గిమ మూనుదానిని	౫౬
అచదువులు నానుడులు	౫౫
అచారం బెటొకట్లు	౨౦
అచార్యత్రియపీఠముల్	౭౫
ఆటల్ పాటలు	౧౧
ఆదిమభిట్ట వంశమణి	౪౨
ఆదరాద్విర్యక్తి	౧౫
ఆదికాలంబునందు	౩౫
ఆదర మింతలేక	౯౩
అద్యక్షరములు రెండును	౨
ఆపదలయందు	౧౧౫
ఆనందాప్తికి	౫౯
ఆపదలం దహీశ	౪౪
ఆమరభాషయు	౧౧౭
ఆమంచర్లకులాబ్ధి	౭౨
ఆయవారంపుఁ బునుక	౧౨౨
ఆయువు దీర్ఘమై	౪౯
ఆయువు గల్గునంతవఱ	౭౦
ఆయుష్మంతుఁడు	౧౪౦
ఆయువు నెట్టో నెట్టఘనమా	౪౧
ఆర్చునొ తీర్చునో పిదప	౧౦౧
ఆవేశమేగాని యధికార	౯౪
ఆసురసంపదల్ ప్రబల	౭౬
ఆస్తికులైనవారల	౭౭

ఇ

	పుట
ఇంతగ నేను చెల్పితి	౫౧
ఇక్కడనేమొ చిక్కునని	౧౭
ఇచ్చకమేల రాజులకొ	౧౦౦
ఇచ్చినయట్లె యిచ్చు	౧౦౪
ఇచ్చాద్వేషము లీజగమ్ము	౧౦౨
ఇటునటు పారఁజూచి	౩౧
ఇడుమల కోర్చి	౧౧
ఇదియ త్రిలింగపీఠము	౩౨

	పుట
ఇద్దఱు నింతఁజేసి	౬౬
ఇరుగడలఁ గళాశాలలు	౧౨౭
ఇరువదియైదు వర్షముల	౧౩౫
ఇహముఁ బరము నుండు	౧౧౫

ఈ

	పుట
ఈ తోమాలియ పీకున్	౧౪౧
ఈనా డెవ్వఁడు వక్త	౧౪
ఈ యర్థంబునె వేదముల్	౧౦౬
ఈ వొకరుండు	౪౯
ఈశ్వర వత్సరాదిని	౨౧

ఉ

	పుట
ఉన్నది యున్నయట్టులన	౧౦౫
ఉఱుము సెలయేఱు	౬౯

ఊ

	పుట
ఊహాకు మించినట్టి	౬౨

ఋ

	పుట
ఋషివర్తనులకు	౯౫

ఎ

	పుట
ఎంతకు వచ్చెనేని	౧౨౬
ఎంత నవీనశాస్త్ర	౧౭
ఎంత యెఱుపు	౫౭
ఎంతేఁ బండిన	౪౦
ఎందఱు నెందఱం గన	౪౨
ఎందు గుణంబు గల్గు	౬౨
ఎక్కడ దెత్తునే యముస	౪౫
ఎక్కడ నేమి యున్న దెవ	౧౦౧
ఎక్కడనుంటి వేమిగతి	౯౭
ఎక్కువతక్కువల్	౧౦౫
ఎటు చూచిన నటు	౪౬
ఎట్టెట్టేఁ జనురాజు	౧౦౩
ఎన్ని పరిచారముల్ గలుగు	౧౦౦
ఎన్నే భంగులనుండు	౧౪౨

	పుట
ఎఱిగి చెప్పిన నామాట	౧౨౫
ఎలమిన్ యోగి	౯౫
ఎలయన్ నిన్ను నుగోరు	౪౭
ఎల్లఁగు మిన్నఁటఁ బల్కు—	౪౩
ఎల్లరు మోదమంద	౯
ఎవరిది వారి కింపగుచు	౭౫
ఎవరి ధర్మంబు వారికి	౧౨౩
ఎవరిలోపం బు	౧౨౪
ఎవ్వరి సత్త్వమే రెఱుఁగ	౬౬
ఎవ్వరి కెవ్వరౌను రెప	౫౨

ఏ

ఏచేటనైనను	౪
ఏదీ తేలక	౯౩
ఏనోదగ్గఱవారి	౪౧
ఏనుఁగునెక్కి—వచ్చి	౨౧
ఏనుఁగులమ్మి కార్గసయి	౯౯
ఏన్గుపై నెక్కి—	౩
ఏపుణ్యాంబుననో	౯
ఏమరుపాటుకల్గ	౧౧
ఏము త్రిలింగ ప్రకృమున	౩౦
ఏమొనరింప నేమగు	౧౪
ఏరామల్ సరివత్తురే	౪౦
ఏరాజన్యులు	౭౪
ఏరులు పొంగిపార	౨౪
ఏరులు పూరులెయ్యెడల	౧౧
ఏర్పఱినన్న శ్రీహరి	౪౯

ఐ

ఐదుగురేము	౬౬

ఒ

ఒంటరిగనుండి	౧౧౭
ఒంటిగ ముప్పదేండ్లెటు	౧౩౧
ఒకపది యేండ్లుమించు	౧౦౪
ఒకపదియేండ్లుచన్న	౪౯

	పుట
ఒకనూఱేండ్లు	౭౪
ఒకని కొకడ్డగల్లు	౬౬
ఒకనోటివిూఁదుగా	౨౭
,, ,,	౩౭
ఒకరాత్రిన్ జన్మించితి	౫౦
ఒక్కరాత్రియె జన్మంబు	౪౪
ఒక్కలక్ష యిచ్చె	౧౨౭
ఒక్కొక్కనింద్య కొక్కొక్కని	౯౪
ఒప్పులు లేకయుండుట	౨౬

ఓ

ఓడుటయన్న సోగ్గని	౨౯
ఓపికలేనివారి	౪౧

క

కంసధ్వంసకరంబులౌ	౪౭
కట్టలో నది పొంగును	౭౫
కట్టుబాటుల	౧౧౫
కడుపునఁగన్న దేవకిని	౪౪
కనకకృతకంద	౧౩౭
కనుబొమ ముడిచే	౧౦౯
కన్నడియుండఁగా	౧౦౩
కన్నులన్న నేమి	౫౪
కన్నుల్ కాలును	౧౩౦
కర్మజ్యేష్ఠుడు	౩౭
కర్మతంత్రమ్మునందు	౧౨౭
కర్మము చాలమిన్	౭౦
కలకలనవ్వు	౧౦౪
కలయుండున్ని	౫౯
కలివచ్చెఁ సకలంబు	౧౩౯
కలిలో నాలవపాలు	౧౩౫
కలియుగంబిందు	౧౧౪
కలిసంపర్కము	౧౩౧
కలుగుట దుర్లభంబెటులో	౧౪
కలుగకకల్గ కొక్కతియ	౧౩౬
కలుగంజేయును	౫౯

	పుట
కల్లలు బొల్లులఁ	౧౦
కళ యెయి శిల్పమె	౫౮
కవనముఁ జిత్రలేఖనము	౭౦
కవనములకేమి	౯౬
కవనమె జీవనంబుగ	౯౯
కవనము సత్యముఁ	౯౯
కవయిత్రిమణియైతి	౩౪
కవితఁజెప్పంగవలెనె	౬౨
కవితానుభవముగలదే	౫౨
కవియన ఋషి	౫౩
కవియన బ్రహ్మ	౬
కవి లక్షణంబులివి	౭౩
కవులన బ్రహ్మముఁ	౯౬
కవులకు శాస్త్రములో	౬౪
కవులయి కైతగట్టి	౬౨
కవులుఁ బండితులుఁ	౧౩౭
కవులు శపియింప దీవింప	౭౩
కష్టము సాగుండవు	౧౦౭

కా

కాంతా సమ్మితమౌను	౧౦
కానఁబడు దానికంటె	౧౧౬
కామాక్షీ కృపన్	౧౨౯
కారికలవెవ్వనివి	౩౬
కారుల్ కత్తులు కత్తెరల్	౩౯
కాలము దేశమున్	౫౪
కాలంబు మాఱె	౫౫
కాలము చిత్రమైఖరిని	౬౯
కాల ప్రవాహమున	౧౫౧
కావ్యము వాణికిఁ	౭౧
కావ్యాలాపము	౧౦౬
కాశీనాథునివాఁడ నైతి	౧౦౭
కాశీనాథుని వారు	౨౭

	పుట
కీ	
కీడును మేలెఱుంగకయె	౧౦౪
కీరితి నిచ్చి చేసితివి	౪౪
కు	
కుమ్మరివారి యింటను	౧౧
కులధర్మంబులు	౭౫
కులధర్మంబును నిర్వహింపు	౨౫
కులముఁ గోత్రము	౨౨
కుఱ్ఱలతోడ నాడు	౬౬
కుశలతఁ బాసి యెల్లరును	౬౦
కుక్షింభరత్వ మెల్లక	౫౯
కూ	
కూలికి వాసియలే దొరుల	౯౧
కృ	
కృతయుగఖండ మిక్కలిని	౧౬
కృపఁగను నిన్ను వత్సలత	౧౧౯
కృష్ణభారతముచే	౨
కృష్ణత్యాగ జగన్నాథ	౩౪
కృష్ణ నిన్నుఁబోల	౫౧
కృష్ణాయ కృష్ణరూపాయ	౫౦
కృష్ణుఁడు కృష్ణుఁడు కృష్ణుఁడు	౧౪
కే	
కేసరి పిల్చె సింహపురికిఁ	౪
కొ	
కొంకును జంకులేక	౬౫
కొండవలెఁ బండితుల	౨౨
కొండచిలువ గాక	౭౨
కొంతకుఁ గొంతయాట	౧౪
కొంప మునింగెనంచు	౪౧
కొమ్మల నుండఁగాఁ దగిన	౧౦౨
కొలిచినది తల్లిదండ్రుల	౧౩౭

పుట

కొల్లగ నిండియున్న చెట ౧౯
కొత్తొక వింతగా ౧౩౯

కో

కోకా వెంపటివంశ్య ౧౩౦
కోకిలంబొకొ యితఁడు ౯౩
కోమట్లంచునఁ బేరు ౯౫
కోమటులందు సత్కవులు ౧౩౯

కౌ

కౌశికుని త్రొత్తబల మెల్ల ౩౫

ఖ్యా

ఖ్యాతుం డౌదువు ౩౧

గ

గఁగ మున్న భగీరథుండు ౩౩

గీ

గీతలఁ జెప్పి కీడి ౪౫

గు

గుజ్జనగూళ్ళతో ౧౨౯
గురుఁడగుట ౧౫
గురుఁడు చైవంబు ౧౨౦
గురుభిక్షుండవు ౧౪౦
గురుమథనంబునంబడి ౯౦
గురుమూర్తిన్ శిష్యులు ౧౧౦
గురుమూర్తి ధరియించి ౧౬
గురులం గొల్వని ౧౧౧
గుర్వాశీర్వచనప్రభావ ౨౬
గుహ వసించియు ౩౬

గొ

గొప్ప వంశమ్మునను ౧౨

గో

గోడసంచులు బొమ్మల ౧౧౯

పుట

గౌ

గౌతమవ్యాస శేషుల ౭౪

చ

చచ్చెదు వార లెల్లరును ౧౩౬
చదివి చదివియగును ౭౩
చదివిన దేదియైన ౫౪
చదివినవారి లుండ ౧౦
చదివిన నబ్బఁబోదు ౭౧
చదివి సమస్తము ౬౦
చదువంజాలినవారలే ౯౪
చదువుల్ నేర్చుట భుక్తికా ౫౫
చదువుల్ నేర్వరె ౫౫
చదువు మనంగ ౩౯
చదువుల్ సంధ్యలు పోయె ౯౯
చదువో సంధ్యయొ ౪౭

చా

చాతుష్టమైన్ యజ్ఞ ౪౭

చి

చిక్కిన పెద్దలిద్దఱె ౬౫
చిన్నతనంబునుం గడచె ౧౨౯
చిల్లర పొత్తములో ౭౭
చిల్లులుగల్గుచోఁ గవుల చేతుల ౬౯

చె

చెంత సేవయొ ౧౪౧
చెప్పఁదగిన దిందు ౧౦౦
చెలిపై చుట్టమపై ౫౭
చెలియలికట్ట శీల మది ౧౩౯

చే

చేయని రాజధానిగ ౬౩
చేసెదు బుద్ధియుండియును ౬౯

	చెట
జ	
జంకఁబనేమి జన్మమున	౯౩
జంకి కదా ద్విజోత్తములు	౩౦
జంతువులు చెట్లు తొళ్లు	౧౧౪
జనకుని రామచంద్ర	౩౯
జననం శాదిగ	౪౩
జన్నముగాచిన౯	౧౪౧
జా	
జాతి ప్రధానమా	౧౧
జాతి రతనాలు	౯౫
జీ	
జీవన మెట్టులో	౭౦
డ	
డ్రైసు డేలు భర్త	౧౦౯
ఢ	
ఢిల్లీని వారణాసిని	౧౩౬
త	
తక్కువలేక సద్గురుడు	౧౦౦
తనదు దేశంబు వేషఁబు	౧౧౪
తనదు మల్లాది బిరుదు	౩౭
తనమది సంశయం బుడుప	౨౪
తనవారని పెరవారని	౧౦౯
తనవారని తానని	౯౬
తన సాహిత్యము	౩౪
తప్పదు నీకు	౯౧
తమ ధర్మంబె బలంబు	౧౨౭
తమ యవివేకమున౯ దెలిసి	౯౭
తమలోఁ గల్గిన పెద్దవార	౯౧
తమ్ములు తోడుగాఁగ	౨౬
తలఁపును వాక్కిత వర్తనము	౯౨
ఁల్లిం దండ్రియు	౧౩౪

	వుట
తల్లి కడుపుచేటు	౧౧౯
తల్లి దండ్రినిఁ బోలి	౧౧౯
తల్లి లేనట్టి పిల్లయు	౧౨౧
తా	
తాతా రాయఁడు శాస్త్రికి౯	౨౩
తాతా వంశ కిశోప్రపూర్ణు	౯౦
తా దక్కి౯ కొడుకు బలినిడి	౧౩
తాను దానైన యందాక	౧౩౬
తాను నాగేశ్వరుండఁటు	౩౯
తాను శివోఽహ మనోన్మనుచు	౪౧
తా నెట్లో యటు నెచ్చెలుల్	౧౩౧
తా నొక ధర్మవాదిగ	౫౫
తా మదిఁ గూర్చినట్టివి	౩౭
తారకు లౌదు రక్కలి	౬౫
తి	
తినుచుఁ దిరుగుచు	౧౧౯
తిరముగా నుండునొక్కటి	౧౩౦
తిరుపతి వేంకటేశ్వరుల	౬౧
తిరుపతికి వేంకటేశున	౬౧
తిరుపతి వేంకటేశ్వరుఁడె	౭౫
తిరుపతి వేంకటేశకవి	౧౨౬
తిరుమల వేంకటేశ్వరుని	౧౦౯
తిరుమల శ్రీనివాస వినుతి౯	౬౧
తిరుమల శ్రీనివాస వినుతి౯ జెలు	౯౯
తీ	
తీపిచేపుటయే గాని	౭౪
తీపిమాటన బుద్ధులు	౭౪
తీర్థత్వంబు నొసంగ	౨౩
తె	
తెంపున నాటకమున౯	౯౬
తెనుఁగున మల్లినాథుఁడన	౫
తెనుఁగు౯ దేశపు వేషము	౧౩౩

	పుట
తెలియని దానవై	౧౪౨
తెలివిగలవాడవొరులక్	౯౦
తెల్పెడు పెద్దలం గొలుచు	౧౯
తే	
తేరది యాంధ్రవిశ్వకళ	౧౦౦
తొ	
తొలిపలుకేను	౯౬
తో	
తోచినటుచేసి చెడియె	౧౧౫
తోచిన్లెల్లం జేయంగ	౧౧౪
ద	
దంపతి సపర్య సలిపిరి	౧౨౧
దా	
దాయలు పర్వమందు	౭
ది	
దిక్కుతోచక	౩౫
దినదిన వర్ధమాన	౬౬
దినమొక్క విద్యకాగ	౩౯
దివికేగినఁ దన్ను	౩౫
దివ్యంబు వేదవాక్కగు	౭౯
దివ్యవాణిపలుకు	౭౯
దీ	
దీక్ష గద్గురులొద్ద	౧౦౦
దీక్షితశిష్యుడు	౭౩
దు	
దుంగం దా విడనాడి	౬౦
దే	
దేవబ్రాహ్మణక్షేయు	౧౦౧
దేవబ్రాహ్మణపూజ	౬౩

	పుట
దేవుఁడున్నాఁడు	౧౧౯
దేవుఁడు వేదముల్	౧౩౯
దేవుఁ డొనరించుని	౧౨౫
దేవుని తోసిరాజని	౩౦
దేవునితోడఁబుట్టె	౧౭
ద్రా	
ద్రాక్షొరాసు మనంగ	౧౨౬
ద్వా	
ద్వాదశవర్షముల్	౪౧
ద్రౌ	
ద్రౌపది నిగ్గడేల్చి	౪౬
ధ	
ధనమున కేమి	౧౧౨
ధన్యత్వంబును గన్న	౧౩౪
ధర్మమన్నది లేనిచో	౧౨౪
ధవు మాధవుఁ గొలువక	౧౩౨
ధా	
ధారుణి దేవతల్	౧౭
ధీ	
ధీరత నీరుఁ బేయు	౧౩౬
ధీర స్వాంతలు	౧౩౮
ధీరుం డొక్కఁడు	౮౫
ధీరుఁడు కొమ్మనార్యుని	౪
ధీరుఁడు సత్కవిత్వగురు	౮౨
ధీరులు సత్యదృక్కులు	౨౪
ధీరుల్ గావలె	౩౧
ధీరులై కూల్చుమన్నారు	౧౨౪
ధీరుఁడాండ్రిందుర్	౧౨౦

	పుట
న	
నందానంద వివర్ధను	౪౯
నంగానందకరుండవ	౪౭
నతియుఁ నుతియుఁ లేక	౩౭
నన్నయ యన్న	౭
నన్నయభట్టారకు	౧౫
నన్నయ చిన్నయల్	౨౦
నమకమ్మున్ జమకమ్ము	౮౯
నమ్మిన వారిఁ బోల్చుట	౪౫
నరసింహుం డొకఁ డగ్ని	౨౨
నరునకు నాకు	౪౭
నలగురు పగుగురు	౮౭
నవరసములు	౭౩
నవరత్నంబులు నష్ట దిగ్గజము	౧౦౩
నా	
నా కీ నూటపదార్లు	౭
నాకుం జూడఁగ	౭౦
నాగరికులము మేమన్న	౧౨౦
నాడెము తగ్గుచున్నయది	౬౨
నాడె మెఱుంగనట్టి	౧౦౩
నానాసత్క్రవినామధేయ	౭
నా పుట్టింటను	౮
నాయకు లొట్టకేమి	౧౦౭
నారుల్లకై శూద్రిల్లకై	౧౧౭
ని	
నిను బూజించిన	౪౩
నిన్నుఁ నమ్ముచు	౪౮
నిన్నుఁ జూచుచు	౧౦౭
నిరతముఁ దెల్లువారల	౧౦౯
నీ	
నీకుఁ గైఁ ఘనుఁ డెవ్వ డార్తులకు	౨౨
నీ కమనీయ విగ్రహ	౪౬

	పుట
నీకుఁ నేవ యొనర్చి	౧౩౪
నీ కుద్యోగము పెద్దదైనదనుచుఁ	౯౩
నీకుం బుట్టువు కల్గు	౪౬
నీకే మున్నది కీర్తిగాక	౯౫
నీతోఁగాక మఱెవ్వరితో	౮౯
నీ నరసింహనామ ముది	౨౧
నీ సోటయు నీ పద్దెము	౧౩౭
నీ పరిమాణబుద్ధి	౧౩౫
నీమం బించుకలేని	౭౮
నీయర్థాంగి మహానుభావ	౬౦
నీలాలక బాలికఁ బై	౧౩౫
నీవున్నావని	౧౪౧
నీవేతెంచు పథంబునందు	౯౨
నూ	
నూటపదియారు	౧౩
నూట పదారు లిత్తుమని	౨౩
నూతనము నీదు సౌధము	౯౪
నూలుంబోగునఁ దన్నుఁబోను	౨౮
నృ	
నృసింహా భారతిచ్ఛాత్రో	౩౧
నె	
నెల్లూర్మండల మెల్ల	౭౨
నే	
నేర్వలేకయున్న	౫౮
ప	
పంచమామ్నాయంబు	౨౮
పంచనేదఁబు	౩౬
పండితగవ్యవాట	౩
పండితుఁడన్న	౫౫
పండితులుఁ గవుల్	౯
పండితుఁడు, కవి	౩౪

	పుట
పండితపూజయన్న నెది	౬౪
పండుగ పబ్బమంచు	౧౦
పట్టకుండుట తప్పెఱ్ఱి	౧౧౫
పట్టఁగఁజాల రెవ్వరు	౭౨
పట్టివపట్టునఁ నిలిచి	౪౪
పడమటి గాలిచుమ్మిపడి	౧౦౫
,, ,,	౨౬
పతియును గురువులు	౧౧౭
పతియన శ్రీపతి	౧౧౦
పదియు రండవ యేట	౨
పది పది యేండ్ల కొక్కతెరి	౯౮
పద్యము జెప్ప	౨౭
పద్యమాలా సుహామాలా	౧౪౨
పద్మిని పద్మిని పద్మిని	౧౩౮
పరదృష్టిఁ	౪౧
పరభాషల్	౧౦
పరమకఖుఁ మహాకవిని	౬౦
పరమహితుండు	౪౨
పరమార్థంబు తురీయమైన	౧౦౫
పరవస్తు పరితిథుల్	౩౧
పరుల భాషల వ్యవహారబోధ	౧౧౪
పలుకకయున్న నామొగిమె	౯౩
పలుకిఁగ నేర్చు సత్కవికె	౯౯
పలుకుఁదొయ్యలి	౬
పలుకు లవన్ని మంత్రిసులు	౪౦
పలుకు వెలఁదికి మొగము	౪౪
పశువులను జేయు	౧౧౨

పా

పాండిత్యంబు ప్రమాణ	౬౪
పాటి యెఱిఁగి సత్కవిత	౪
పాడిన పాటెపాడ	౧౯
పాపమంటక యుండ	౩౬
పాయక మంత్రివాది	౩౪
పాయని భక్తితో	౧౬

	పుట
పాలు చాలక డబ్బాలపాలు	౧౨౧
పావకసన్నిధింబగు	౧౯
పావన జలపూరిత	౧౫

పి

పిండప్రాప్తికి	౫౯
పిడుతతోఁ బిల్లవానికి	౧౩౧
పిల్లలంగని పెంచుట	౧౨౦
పిల్లలతోఁ దల్లులతో	౪౬

పీ

పీనుఁగు పెంటలౌచు	౫౬

పు

పుట్టితి నాఁడు దానవయి	౧
పుట్టితి సద్గురుండును	౫౨
పుణ్యమని దుగ్ఘటంబులు	౧౨౪
పుణ్యమని పాపమంచు	౧౧౬
పుణ్యమును బుగుపాగ్గంబు	౭౪
పురుషుల్ లెక్కయె	౧౪౧
పురుషులలోనె	౧౩౦

పూ

పూజా భాజనమా	౧౪౦
పూజ్యాలకెల్ల	౬౪
పూతచరిత్రునిఁ	౧౬
పూరుషపుంగపుల్ గవులు బుణ్య	౬౯
పూరుషపుంగవుల్ గవులు పూర్వము	౧౦

పె

పెట్టెం బుట్టిన నేల పట్టి	౧౪౧
పెద్దన కెంతఁజేసె	౬౩
పెద్దల పీఠమా	౭౧
పెద్దలయందు గౌరవము	౨౬
పెద్దలలోనఁ బెద్దయయి	౫
పెద్దలు పెట్టి పోయినది	౭౫

పుట

పెరుమాళ్ళన్నను బెద్దలన్న ౭౬

పా

పాలము పాటలు ౭౪

పో

పోతుటీగకునేని ౫౩

పోవను రాదు విశ్వమున ౫౪

పౌ

పౌండ్రిక వాసుదేవులు ౧౯

ప్ర

ప్రకట శ్రీపద నరహరి ౨౪

ప్రత్యక్ష దైవతంబులు ౧౧౦

ప్రభుని శాసనములు ౪౪

ప్రస్తావోచితములు ౧

ప్రస్తావోచితు ౫

ప్రా

ప్రాచీనోక్తుల ౧౩౧

ప్రాతది యని యేది ౧౧౫

ప్రాతఃకాలానంత నెయ్యెది ౧౧౫

ప్రి

ప్రియుని మీదిప్రేమ ౧౧౬

ప్రీ

ప్రీతిన్ శ్రీ విజయాఖ్య ౧౩౪

బ

బంగాళీయులు నాంగిలేయు లిటు ౧౦౪

బమ్మ బొమ్మలఁ జేయఁగ ౧౨౨

బహుభాషలేల ౧౩

బా

బాలత్వంబున ౧౯

బాలారత్నములఁ గృపంగన ౧౦౪

పుట

బాలోన్మత్త పిశాచ వర్తనములఁ ౩౪

బాల్యంబునఁ ౨

బాల్యతారుణ్యములు దాఁటి ౧౨౯

బీ

బీళ్ళ పచ్చిక ౭౪

బె

బెంగాలీయుల కాంగిలేయులకు ౨౯

బొ

బొమ్మలఁజేసి యెవ్వరెటు ౬౯

బో

బోటులకు మిమ్మబోటుల ౧౧౭

బోనంపుఁ బెట్టెకూటికి ౧౩౨

బ్ర

బ్రతుకఁగ లేక యెవ్విధ ౫౦

బ్రతుకనిచ్చినవారి ౫౯

బ్రతుకఁ జాలక ౭౫

బ్రతుకుటకా చదువుట ౧౪౭

బ్రహ్మాండ మంతయు ౩౩

భ

భక్తి శ్రద్ధలు తగ్గె ౫౫

భగవద్భాగవతాంఘ్రి ౪

భరత ఖ్యాతి మానసాబ్జ ౫౩

భరతఖండంబు ౧౧౯

భరతఖండంబునందున ౧౪౩

భవమునంజిక్కి ౧౧౭

భవదీయాస్థానంబున ౬౭

భవునిఁ గొల్చితి ౧౦౭

భా

భాగ్యమనంగ నవిజ్ఞు ౬౩

భారతధర్మబీజముల ౬౫

భారత భూమినింగల ౧౦౪
భారత నిద్యకుంగళ ౪౨
భారత పారావారము ౧౫౫
భారత భారతీమహిమ ౧౫౯
భారము వేణీభారము ౧౩౨
భావముల చెల్లడింపఁగ ౬౫
భావము భారమయ్యె ౪౪
భావమునందు ముందుగ ౧౭
భావము భక్తిలేకయె ౫౬
భావము లెన్నియేఁగలుగు ౧౨౬
భావింపంగ జగమ్ములన్నియు ౧౩౩
భాషోద్ధారక ౭౭
భాసిల్లుక భువినెన్ని ౫౪

భీ

భీమాకారము భైరులందు ౧౦౨
భీమాచార్యుఁడు ౬౦

భు

భువి జీవకోటి కిక్కలి ౭౯

భూ

భూపతి సేవ్యుఁ డచ్యుతుఁడు ౩౭
భూర్భువరాది లోకముల ౪౨
భూవిభుఁడయ్యె నొక్కకవి ౫౩

భో

భోజస్వీయముఖాంభోజ ౨౪
భోజాస్థానమునందు ౨౩
భోగము రోగము ౧౩౬

(భా

భ్రాంతా గురు ర్యస్యచ ౨౨

మ

మంగళం కృష్ణవేపాయ ౫౧
మంచిది మంచి దిద్ది కడు ౯౯
మంచిచెట్టుకన్న ౫౬
మంచిది భారతవర్షము ౫౪
మంచివారలు మనకు పుల్ ౫౪
మంచి మంచి యన్న మాటలు ౫౪
మంచియుఁ జెడ్డయుక ౭౨
మగవారెట్టెటు ౧౧
మగవాఁ డాడినది యను ౧౧౬
మగని నారాధించు ౧౧౧
మగలకు నాండ్రికుక ౧౩౯
మగువలకొక్క పత్రిక ౧౭౯
మధురాపురీ విహారీ ౪౯
మనకుక లేదని ౭౬
మనమున సంశయించె ౯౪
మనపెద్దల్ మునుపెల్పినట్టివి ౨౫
మనలనుగూర్చు శ్రీహరిసుమా ౧౦౯
మనసులోనఁ గలదు ౫౬
మనుపుల కే మనుపులయ్యె ౧౩౭
మమతాహంతలు ౧౪౦
మమతాహంతలు వాసనల్ ౬౬
మమతాహంకృతిరహితా ౫౦
మముబోటి కవుల గొడవలు ౯౫

మా

మాకుందోఁచెను ౭౧
మాటఁబోలుమాట ౫౬
మాట చెన్నఁబోలు ౫౭
మాటలె వేదశాస్త్రముల ౬౧
మాధవా సురేశ ౪౯
మానసచక్రముక దగిలి ౨౯
మానసే మందిరే యస్య ౩౧
మానఘనుండు ౬౧
మానసవ్యాధు లన్నియు ౧౨౧
మాపెద్దల్ పలనాట ౪
మా మాతామహు ౫
మామిడినీడ గోరి ౭౦

మి

మింటంబారిన నిటదూరినను ౭౬
మిన్నేటి మన్ను వెన్నయు ౧౩౫

మీ

మీమాత్రంబును ౨౨
మీరల్ వార్ధియు ౬౫
మీరాబాయి తరించె ౧౧
మీఱంగవచ్చు నానల ౧౩౨

ము

ముక్కులు మూసుక ౨౬
ముద్దని నేర్పినంత ౧౩౯
మునులఁ సాధుజనమ్ములఁ ౪౩
మున్ను ద్రిలింగపీఠమున ౨౦
ముప్పదియేండ్ల కీపలనె ౧౦౪
ముమ్మరమైన తాపమున ౨౨
ముహూర్తకాలమందు ౬౩

మె

మెచ్చులకైతగాండ్రు ౧౪౨
మెఱుగులపడి నడుగులెత్తుకి ౨౬
మెత్తనైన వెన్న మేలండ్రు ౫౬
మెఱుఁగులకు నేమి ౨౫

మే

మేధావికి ౯౦

మొ

మొల్లజయంతినాఁడు ౯

మో

మోడయి నిల్చె భూసహము ౯౨
మోదముతోడఁ బెంచె ౧౩౧
మోమోటంబున కిచ్చు ౯౧

య

యతి యుటపాగసమంట ౬౨
యమునాతీరమరుత్కోరముల ౪౫
యము నిలుసొచ్చినట్టి ౪౫
యశము నర్థంబు నిడు ౭౪

యు

యుక్తమె విగ్రహదేవుని ౯౭

యో

యోగ్యుఁడ వీవు కాన నిటు ౧౦౦
యోపామణు లాద్యంబగు ౧౨౬
యోపాశగాద్రులకుఁ ౨౦

ర

రంగారాయని ౫
రమ్మని వార్ధినట్టి ౪౭
రవి రవినిఁజేరె ముక్తుఁడై ౨౩

రా

రాజతే రాణ్మహేంద్రస్య ౧౨౫
రాజుల్‌పోయిరి ౧౨౭
రాజేశ్వరి పార్థివరాజేశ్వరి ౩౪
రాజ్యము లేలినారు ౧౨
రాఁదగినంత వచ్చెను ౬౨
రాధాకృష్ణాచార్యుఁడు ౯౬
రాధా కృష్ణశ్రీమ మిగి ౧౧౬
రామస్వామి భవద్గురుండు ౭౭
రామస్వామి బుధుండు ౩౨
రాముఁడు సోముఁడంచు ౪౧
రాయఁడు మహామహోపాధ్యాయుఁడు ౨౩
రాసక్రీడయు ౪౬

రె

రెండును రెండుతోగవలు ౧౦
రెండు సగములు ౧౨౧
రెండును రెండు నాలుగు ౧౨

ల

లక్షణంచ తథాలక్ష్యం ౧౨౫

లా

లాభమని చేసి ౧౨౪

లి

లివతో డెబ్బది యెన్మ్రి ౪౨

లే

లేఖ్యామ్నాయము ౭
లేరనరాదు ౬౯
లేరు సత్పురుషులు ౨౭
లేశము శంకిలం జనదు ౧౦౬

లో

లోకానుగ్రహ ౭౦
లోపము, పాపము ౧౩౭

లౌ

లౌకికమైన లాభమె ౪౦

వ

వంగ రవీంద్రినాథుని ౯౧
వందలు వేలు ౬౫
వగవకుమంచు నెట్లకట ౧౩౭
వట్టి దేశాభిమానముల్ ౫౯
వరకోరాడసుధా ౩౭
వరదుఁడు శ్రీనివాసుఁడు ౧౦౯
పరబాలాంత్రిపు ౧౨౯
పర విజయవాడ ౭౩
వరసుకర నూత్నధర్మము ౧౧౦
వరుస దోషత్రియంబును ౧౧౯

వా

వాడలఁబోవునట్టి ౧౦౨
వాణిజ్యంబ యగున్ ౯౭
వాదముభేదముల్ మఱచి ౩౧

వి

వింతలు లేవు విజ్ఞులకు ౩౦
విత్తన మెంతయైన ౫౪
విత్తకారణంబు ౧౨౭
విదిత సకలసారం ౫౧
విద్యల విత్తము నేయక ౪౬
విద్యాగంధము ౨౪
విపక్షులాపతంసుఁడు ౧౪
విభులు పతితులైన ౧౩౨
విరహమునఁ గరుణరసమగు ౧౦౬
విష్ణుండీవఁట ౪౪

వీ

వీండను మాటమాత్రమున ౫౬
వీసము కల్లగాదది ౬౪

వె

వెతల నెన్నేనిఁ బడె మున్ను ౪౯
వెన్నల కంగలార్చిరను ౪౯
వెన్నల వెన్నెల ౪౫
వెన్నుని యంశముండు ౧౦౧
వెన్నుఁడ వని మునులందఱు ౪౯

వే

వేంకటశాస్త్రి ఫక్కీయని ౬౨
వేడుక కాదె యిక్కలిని ౧౦౨
వేడుకకత్తెయై మగని ౧౨
వేత్తల్ విత్తులు ౧౪
వేదముగాదనున్ ౨౫
వేదశాస్త్ర పురాణముల్ ౪
వేదము శాస్త్రముల్ గళలు ౩౧
వేదమునందు నున్నచె ౬౪
వేదమునందు భక్తియును ౧౧౧
వేదశాస్త్రాల నమ్ముచు ౧౩౩
వేదశాస్త్రాల గురువుల ౧౩౩
వేదమను మాటలే ౧౨౪
వేదముల చిక్కులెడ ౧౪
వేదాంతము చాదస్తము ౧౧౪
వేదాంత సార్వభౌముని ౨౪
వేదార్థ మితఁడు చెప్పును ౧౪
వేమగు తెల్ప విందము ౨౫

వై

వైదికవేష మూనియును ౯౧
వైదికుఁడు శౌర్తి ౧౩
వైరుల్ చూడఁగలేక ౧౪

వ్య

వ్యర్థచూ ధర్మరహిత ౧౧౪
వ్యపహారంబున కంచు ౧౯

వ్యా

వ్యాఖ్యాతా మల్లినాథశ్చ ౩౪
వ్యాసుని యంతవాని ౬౨

శ

శంకరులఁజేసి భర్తల ౧౩౫
శరణాగతరక్షణ ౫౦

శా

శాస్త్రముల నేర్చు ౭౦
శాస్త్రిభ్యాసము ౧౭

శి

శివదం శాంతిద ౫౦
శిష్టులఁగాచి ౪౩
శిష్టులలోన వాదయిన ౬౬

శు

శుకనాసోపన్యాస ౯౧
శునులు హనుమంతులు ౧౨౦

శృ

శృంగారం బన నాద్యచూ ౧౦౬

శ్రీ

శ్రీకరము కీర్తికరము ౩౩
శ్రీగోదావరి తీరవాసము ౧౨౬
శ్రీనగ కాననంబునను ౬౬
శ్రీపదాశ్రీపదాంభోజ ౩౩
శ్రీపాదుం డితఁడట్ల ౨౩
శ్రీమానాయక నీకుఁ ౧
శ్రీరాధారమణీ ౫౧
శ్రీలకు నాలవాలమయి ౪
శ్రీవిజయవాడ దుర్గా ౩౨
శ్రీవిద్య బ్రహ్మవిద్య ౩౭
శ్రీశైల శ్లేషశైలస్య ౩౪

శ్రు

శ్రుత్యర్థంబు స్మృతుల్ ౨౫

స

సంధియ మెందుఁదీరు ౫౪
సంసృతిమానిచేసెడు ౧౧౮
సకలోర్వీం జరియించి ౯౦
సతిబాలాంతర్గిపు ౧౩౩
సతుల నేడ్పించు పుణ్యులు ౧౨౦
సత్యము శౌచముఁ ౧౨
సన్న్యాసంబిది వచ్చెఁజూ ౧౩౪
సప్తదినములలోన ౩౬
సముఁడయి వాసనాత్రియ ౮౦
సమ్మతిమ్మేచ్ఛభాషలకు ౧౮
సరదాలఁ బరమార్థముల్ ౧౬
సరసము సంస్కృతం బది ౮౦
సర్వతంత్రిస్వతంత్రోఽయం ౩౪
సర్వజ్ఞుండన శంకరుండన ౩౬
సర్వోపల్లికులంబున ౯౧
సవ్యంబై కవివర ౭౯
సవ్యం బపసవ్యంబుఁ ౭౯

సా

సాంగం వేదమధీయ్తే ౩౪
సాఁకెఁ జిన్నతనాన ౯
సాటికపీశులఁ ౨౧
సాధనలేని సిద్ధియును ౪౯
సాధుబాధసేయు ౫౭
సాయము సేయువాఁడెవఁడు ౫౧
సార్థక్యంబుగనుఁ ౧౦౫
సావాసంబున ౧౦౬

సి

సిరియును విద్యయుఁ ౧౪

సీ

సీత దోవది దమయంతి ౧౨౩

సు

సులభంబు పెండ్లిమానుట ౧౩౨

సూ

నూరులు కొప్పరంపు ౭౧
నూరులు తొల్లిసత్యము ౯౯
నూరులు ముఁబ్రిధాన ౫౫

సౌ

సౌందర్యంబును ౧౩౪
సౌమ్యుఁడ వౌదు ౭౭

స్త్రీ

స్త్రీలనుభాగుచేయుటది ౧౨౯
స్త్రీలైయుండి ౧౩౩

స్థి

స్థిరతరకీర్తి సింహపురి ౭౪

స్థూ

స్థూలము నూక్ష్మమంచు ౧౯

స్ప

స్పర్ధల్ మానినఁ గాననౌ ౫౯

స్వ

స్వపద మూరయ ౧౨౨
స్వస్థానంబున ౬౭

స్వా

స్వాంతమునందు నమ్ముఁడు ౬
స్వాతంత్ర్యంబన ౧౪౨
స్వాధ్యాయంబది ౬౪

స్వై

స్వైరవృత్తియు గాలిలో ౧౧౪

హ

హంగగు గ్రంథరాజ ౯౪

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠమువారి సాహిత్యశాఖ.

కవితిలకగ్రంథమాల

శ్రీ పీఠస్థాపనాచార్య్య లగు నమృతానందనాథస్వామివారి బోధములు

శ్రీమతి కవితిలక, కవితావిశారద

కాంచనపల్లి కనకాంబగారిచే

నాంధ్రీకరింపఁబడినవి

1. శ్రీ జీవయాత్రి	....	2—8—0
2. అమృత సారము	....	1—0—0
3. ఆనందసారము	....	1—4—0
4. హంసవిజయము	....	1—8—0
(అద్వైతప్రతిపాదక మహానాటకము. సర్వ సమన్వయ సమర్థము)		
5. శ్రీ తోమాలియ	....	1—4—0
(అపూర్వ మనోహరమగు పారిస్తానిక పద్యప్రబంధము)		

కవితిలకానువాదము

6. అభిజ్ఞాన శాకుంతలము	....	1—4—0
(నాటక లక్షణాలతోఁ గూడిన యుపోద్ఘాత మున్నది)		
7. కందరామాయణ సంగ్రహము	...	0—4—0
8. రాధ—వచనము	....	0—15—0
(ఇదియొక కథ. ద్రావిడభాషనుండి ఛాయానువాదము. ఆధునిక ద్రావిడదేశ పరిస్థితులను దెలియపఱచును.)		
9. గౌతమచరిత్ర (వచనము)	....	0—10—0

పండితరాజు, దంటు సుబ్బావధాని విరచితములు.

10. ఆంధ్రీ భామినీ విలాసము — 1—0—0

(శ్రీ జగన్నాథ పండితరాయల యన్యోక్తుల కాంధ్రీను వాదము, లలితము, మనోహరము)

11. కవికంఠోక్తి ... 0—4—0

(కవిత్వము, భావభరితము, ధీరకవిత కిక్కాలమున నిది పరమ లక్ష్యము)

12. అమృత సందేశము ... 0—8—0

సంస్కృతగ్రంథము, ఆంధ్రీ టిప్పణిసహితము, కర్తవ్య పరిబోధకము, తెనుగువంటి సంస్కృత కవితామాధుర్య మిందున్నది)

13. చిత్రిమాధవ నాటకము ... 1—0—0

14. ధర్మధ్వజము ... 0—8—0

(ఇందు వ్యాకరణకేసరి, ధర్మస్థాపక, పుల్య ఉమా మహేశ్వర కవిరత్నకృతము లగు స్వధర్మబోధకము లగు శ్లోకము లున్నవి. నవపండితరాయని కవితా వీరావేశము నిందుఁ బ్రకటితము)

15. తులసీదాస చరిత్రిము ... 1—4—0

(ఇది మహాభక్తుని చరిత్రిము. ఆంధ్రీ పద్య పరిబంధము. ధర్మవాది, దంటు శ్రీనివాసశర్మ గారిచే రచింపఁబడినది)

16. పరిబోధసుధాకరము ... 0—8—0

(శ్రీ శంకర భగవత్పాదాచార్యులవారి సంస్కృతమున కాంధ్రీవచనానువాదము. కీ. శే. కాళ్ళకూరి మహాలక్ష్మీ సుందరమ్మగారిచే రచింపఁబడినది. ఇందు సగుణ నిర్గుణభక్తి సమన్వయము ప్రతిపాదింపఁబడినది. ఇది యొల్లరుఁ జదివి యానందింపఁదగినది.)